Prācīna ādhunika Telugubhāṣalo kāraka Prayōgam - pariśīlana

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the degree of

Doctor of Philosophy
In
Telugu

Researcher
GANGISETTY L NARAYANA
(11HTPH09)

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad- 500046

June- 2019

Prācīna ādhunika Telugubhāṣalo

kāraka Prayōgam - pariśīlana

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the degree of

Doctor of Philosophy
In
Telugu

Researcher
GANGISETTY L NARAYANA
(11HTPH09)

Supervisor
Prof. Remilla Venkata Ramakrishna Sastri

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad- 500046
June- 2019

ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారక ప్రయోగం - పరిశీలన

పిహెచ్. డి పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన గ్రంథం

పరిశోధన

గంగిశెట్టి లక్ష్మీనారాయణ

(11HTPH 09)

పర్యవేక్షణ

ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణశాస్త్రి

తెలుగుశాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు – 500046

జూన్- 2019

DECLARATION

I, **Gangisetty L Narayana** hereby declare that this Thesis **Prācīna ādhunika Telugubhāṣalo kāraka Prayōgam - pariśīlana**

submitted by me under the guidance and supervision of **Prof**.**R.V.Ramakrishna sastri** is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that this Thesis can be deposited in Shodhganga/INFLIBNET.

Signature of the Student

Date: Name: Gangisetty L Narayana

Registration No. 11HTPH09

CERTIFICATE

This is to certify that the thesis entitled **"Prācīna ādhunika Telugubhāṣalo kāraka Prayōgam - pariśīlana"** submitted by Gangisetty L Narayana bearing the registration No. 11HTPH09 in partial fulfilment of the requirements for the award of the degree of Doctor of Philosophy in Telugu,is a bona fide work carried out by him under my supervision and guidance.

This thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this or any other University or institution for the award of any degree.

Part of this thesis have been:

A. Published in the following publications:

1. Published a Research Paper entitled Nannya bharathamu karaka prayoga pariseelana in Sahitee samalochana book published by Roshan publications, Visakapatnam in october 2017 . **ISBN- 978-93-86251-87-9**
2. Published a Research article entitled Errana Aranya parva seshamu – Karaka prayoga vaichitri. In *BHAASHA* - International Journal of Telugu Linguistics, **ISSN 2348-3555,** Vol.: 11, September, 2018.
3. Published a Research article entitled Trilinga sabdaanusasanamu vaibhakthika vysishtyam In Bhavaveena Journal of Telugu Language,literature and culture **ISSN 2456- 4702,** Vol.: 16, issue6(2), June 2019.

B. Presented papers in the following conferences:

1. Presented a Research Paper entitled Telugu Vyakaranalu Vybhaktika Vaividhyam in 7th National Conference of TeLF 'Forum on 11,12-03-2016 in University of Hyderabad
2. Presented a Research Paper entitled Telugu Bhasha - vybhaktika vylakshanyam National seminar on Sublimity of Telugu Language and variations by Potti sriramulu Telugu University, Hyderabad Lexicography department in collaboration with SRLC , CIIL Mysuru on 11th, 12th January 2018.
3. Presented a Research Paper entitled Trilingasabdanusasanam vibhakti vaichitri in 9 th National Conference of TeLF on 07-03-2018 to 08-03-2018 Department of Dravidian and computational linguistics, Dravidian university, kuppam in collaboration with CIIL, Mysore.

Further, The Student has passed the following courses towards fulfilment of course work requirement for Ph.D. and was exempted from doing course work (recommended by Doctoral Committee) on the basis of the following courses passed during his M. Phil program and the degree was awarded.

Course Code	**Name**	**Credits**	**Pass/fail**
1. HT701	Research Methodology	5.00	PASS (A)
2. HT702	History of Telugu Research	4.00	PASS (A+)
3. HT703	Studies in Specialized Area	3.00	PASS (A+)
4. HT704	Broad Field	4.00	PASS (A+)
5. HT780	Dissertation	16.00	PASS (B+)

Dean	**Head**	
School of Humanities	Department of Telugu	**Research supervisor**

విషయసూచిక

	పుటసంఖ్య
కృతజ్ఞతలు	i
సంకేతాక్షరససూచి	v
1. పస్పశము	1
1.1. పరిశోధనాంశం	1
1.2. పరిశోధనకు మూల ఆకరం	1
1.3. పూర్వపరిశోధనలు	2
1.4. పరిశోధన ఆవశ్యకత	3
1.5. పరిశోధన వ్యాప్తి	3
1.6. పరిశధన లక్ష్యం	4
2. కారకము – విభక్తి - సంస్కృత వ్యాకరణాలు	5
2.1. భాషా విశ్లేషణ - వ్యాకరణశాస్త్రం	5
2.2. కారకం	6
2.3. విభక్తి	11
2. 4. కారకవిభక్తులు – పరస్పర సంబంధం	14
2.5. పాణినీయ వ్యాకరణ దృష్ట్యా కారక సిద్ధాంతపరిశీలన	18
2.5.1. కర్తృకారకం	22
2.5.2. కర్మకారకం	23
2.5.3. కరణకారకం	26
2.5.4. సంప్రదానకారకం	29
2.5.5. అపాదానకారకం	32
2.5.6. అధికరణకారకం	35

2.5.7 కారకత్వం లేని కొన్ని ఇతర అంశాలు 37

3. కారకము – విభక్తి - తెలుగువ్యాకరణాలు 39

3.1. కారకము – విభక్తి - సంస్కృతంలో ఉన్న తెలుగు వ్యాకరణాలు 41

3.2. కారకము – విభక్తి - పద్యాత్మక తెలుగు వ్యాకరణ గ్రంథాలు 49

3.3. కారకము - విభక్తి - సూత్రాత్మక తెలుగు వ్యాకరణ గ్రంథాలు 56

3.3.1. విభక్తులు - ప్రవర్తిల్లే అర్థాలు 57

3.3.1.1. ప్రథమావిభక్తి 57

3.3.1. 2. ద్వితీయా విభక్తి 57

3.3.1. 3. తృతీయావిభక్తి 57

3.3.1. 4.చతుర్థీవిభక్తి 57

3.3.1. 5. పంచమీవిభక్తి 58

3.3.1. 6. షష్ఠీవిభక్తి 58

3.3.1. 7. సప్తమీవిభక్తి 58

3.3.2. తెలుగువిభక్తి ప్రత్యయాలు (బాలవ్యాకరణం) 59

3.4. కారకము - విభక్తి - ఆధునికవ్యాకరణ గ్రంథాలు 59

3.5. ద్రావిడభాషలు – విభక్తులు 61

3.6. వివిధార్థాలలో విభక్తి ప్రత్యయాలు 62

3.7. విభక్తి ప్రత్యయాలు - పరివృత్తిసహత్వం 67

4. ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారక ప్రయోగం 68

4.1. కర్తృకారక ప్రయోగపరిశీలన 68

4.1.1. ప్రాచీన తెలుగు భాష - కర్తృకారక ప్రయోగం 71

4.1.1.1. ప్రాతిపదికార్థం 71

4.1.1.2. ఉక్తార్థం 73

4.1.1.3. సంబోధనార్థం 73

4.1.2. ఆధునిక తెలుగు భాష - కర్తృకారక ప్రయోగం 76

4. 2. కర్మకారక ప్రయోగపరిశీలన 82

4.2.1. ప్రాచీన తెలుగు భాష - కర్మకారక ప్రయోగం 84

4.2.2. ఆధునిక తెలుగు భాష - కర్మకారక ప్రయోగం 86

4.3. కరణకారక ప్రయోగపరిశీలన 89

4.3.1. ప్రాచీన తెలుగు భాష – కరణకారక ప్రయోగం 94

4.3. 2. ఆధునిక తెలుగు భాష - కరణకారక ప్రయోగం 101

4.4. సంప్రదానకారక ప్రయోగపరిశీలన 104

4.4.1. ప్రాచీన తెలుగు భాష - సంప్రదానకారక ప్రయోగం 106

4.4.2. ఆధునిక తెలుగు భాష – సంప్రదాన కారక ప్రయోగం 107

4.5. అపాదానకారక ప్రయోగపరిశీలన 109

4.5.1. ప్రాచీన తెలుగు భాష - అపాదానకారక ప్రయోగం 115

4.5.2. ఆధునిక తెలుగు భాష - అపాదానకారక ప్రయోగం 120

4.6 . అధికరణకారక ప్రయోగపరిశీలన 124

4.6.1 ప్రాచీన తెలుగు భాష - అధికరణకారక ప్రయోగం 126

4.6.2. ఆధునిక తెలుగు భాష - అధికరణకారక ప్రయోగం 129

4.7. శేష షష్ఠి 132

4.7.1. ప్రాచీన తెలుగు భాష – శేష షష్ఠి ప్రయోగం 135

4.7.2. ఆధునిక తెలుగు భాష – శేష షష్ఠి ప్రయోగం 140

5. విభక్తి విపరిణామము 143

5.1. ప్రాచీన తెలుగు భాష – విభక్తి విపరిణామం 151

5.1.1. ప్రథమావిభక్త్యర్థేతర స్థానంలో ప్రథమ 151

5.1.2. ద్వితీయావిభక్త్యర్థేతర స్థానంలో ద్వితీయ 153

5.1.3. తృతీయావిభక్త్యర్థేతర స్థానంలో తృతీయ 154

5.1.4. పంచమీవిభక్త్యర్థేతర స్థానంలో పంచమి 154
5.1. 5. షష్ఠీవిభక్త్యర్థేతర స్థానంలో షష్ఠి 154
5.1.6. సప్తమీవిభక్త్యర్థేతర స్థానంలో సప్తమి 156
5.2. ఆధునిక తెలుగు భాష - విభక్తి విపరిణామం 156
6. విభక్తి బోధక ప్రత్యయాలు 171
6.1 విభక్తిప్రతిరూపకావ్యయాలు 171
6.1.1. స్థానబోధకాలు 171
6.1.2. కాలబోధకాలు 172
6.1.3. కరణ కర్తృత్వ బోధకాలు 172
6.1.4. హేతు నిమిత్తాది బోధకాలు 173
6.1.5. సాదృశ్య ప్రకార బోధకాలు 173
6.1.6. తారతమ్య బోధకాలు 174
6.2. ప్రాచీన తెలుగు భాష – విభక్తి బోధక ప్రత్యయాలు 174
6.2.1. మెయిన్ 175
6.2.2. చేసి 177
6.2.3. కతంబు / కతమున 177
6.2.4. మీద / మీఁద / మీంద 178
6.2.5. పయిన్ / పయిన / పై / పైన్ 178
6.3. ఆధునిక తెలుగు భాష – విభక్తి బోధక ప్రత్యయాలు 178
6.3.1. పర్యంతార్థక విభక్తిబోధక ప్రత్యయాలు 178
6.3.2. అధికరణార్థక విభక్తిబోధక ప్రత్యయాలు 179
6.3.3. సమీపార్థక విభక్తిబోధక ప్రత్యయాలు 180
6.3.4. రీత్యర్థక విభక్తిబోధక ప్రత్యయాలు 181
6.4. ప్రాచీన ఆధునిక భాషలలో విభక్తి ప్రత్యయాల ప్రయోగ వైవిధ్యం 182

ముక్తాయింపు 184

పరిశోధనఫలితాలు 186

ఉపజీవ్యగ్రంథాలు 188

అనుబంధం

సదస్సులలో సమర్పించిన పత్రాలు 205

కృతజ్ఞతలు

''ప్రాచీన ఆధునిక తెలుగు భాషలో కారకప్రయోగం - పరిశీలన'' అనే అంశంపై పరిశోధన చేయడానికి సువర్ణావకాశం కల్పించిన హైదారాబాదు కేంద్రీయవిశ్వవిద్యాలయం తెలుగుశాఖ వారికి, నా పరిశోధనని, నా జీవితాన్ని శాస్త్రీయంగా తీర్చిదిద్దిన, దిద్దుతున్న, దిద్దబోతున్న పర్యవేక్షకులు, వ్యాకరణశాస్త్రనదీష్ణులు, మృదుమనస్వి, శాస్త్ర యశస్వి ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణ శాస్త్రి గారికి సవినయంగా శిరసు వంచి ఐదు పది చేసి నా ఆధమర్ణ్యాన్ని తెలియచేస్తున్నాను. అన్నపూర్ణాసమానురాలైన ఆచార్యాని శ్రీమతి లక్ష్మిగారికి కృతజ్ఞతలు

మానవీయశాస్త్రాల పీఠాధిపతి వర్యిణియైన ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి గారికి, ఆప్యాయంగా పలకరిస్తూ నా పురోగతిని సదాకాంక్షించే ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, కౌటుంబిక, వైయక్తిక ఆమయ కారణాల వల్ల నా పరిశోధన ఆలస్యమయినప్పుడు నన్ను వెన్నుతట్టి త్వరితగతిన పూర్తి చేయమని ప్రోత్సహించిన ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య దార్ల వేంకటేశ్వర రావుగారికి కృతజ్ఞతలు

డాక్టొరల్ కమిటీలో సభ్యులై మదీయ గవేషణాగమనానికి దోహదపడిన ఆచార్య జి.అరుణకుమారి గారికి, డా. డి. విజయలక్ష్మి గారికి, విషయపరిశీలనలో విశేష సహకారాన్ని అందించి నా విచికిత్సలకు చికిత్స చేసిన, డా. పమ్మి పవన్ కుమార్ గారికి, డా. బాణాల భుజంగ రెడ్డి గారికి కృతజ్ఞతలు

సమస్యల విషసర్పాలు నన్ను కల్లోలపరిచి చుట్టిముట్టిన వేళ తమ అభయహస్తం అనే సుదర్శన చక్రంతో నన్ను రక్షించే మాన్యులు శ్రీ వేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయ కులపతి వర్యులు ఆచార్య సన్నిధానం సుదర్శన శర్మ గారికి, సార్థకనామధేయురాలైన ఆచార్యాని అన్నపూర్ణగారికి కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను.

నేను ఎప్పుడు సంశీతుల్ని అడిగినా తమ సంస్కృతాంధ్రకావ్యవ్యాకరణవిశేషపరిజ్ఞానంతో నివృత్తిచేసే ఆచార్య రవ్వా శ్రీహరి గారికి, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి, ఆచార్య నడుప్లలి శ్రీరామ రాజు గారికి, ఆచార్య పరిమి రామనరసింహం గారికి కృతజ్ఞతలు

నన్ను సదా ప్రోత్సహించి నా సారస్వత వ్యాసంగానికి దిశానిర్దేశం చేస్తూ, అధ్యాపకరంగంలో మెలకువలు నేర్పుతున్న తిరుపతి రాష్ట్రియసంస్కృత విద్యాపీఠకులపతి వర్యులు వ్యాకరణశిక్షాశాస్త్ర నదీష్ణులు, ప్రశాసనకుశలులు ఆచార్య విరివెంటి మురళీధర శర్మ గారికి, గురుపత్ని శ్రీమతి ప్రసన్న గారికి విశేషకృతజ్ఞతలు.

సాహిత్యజీవితంలో, లౌకిక జీవితంలో నాకు మార్గదర్శనం చేస్తూ, నేను బాగా స్థిరపడాలని కాంక్షిస్తూ నా కాంక్షలు తీరాలని ఆకాంక్షించే రాష్ట్రియసంస్కృత విద్యాపీఠ శైక్షికసంకాయ ప్రముఖులు ఆచార్య రాణీ సదాశివమూర్తి గారికి, నా అభ్యున్నతిని కోరే తెలుగువిభాగ అధ్యాపకులు డా. డి. నల్లన్న గారికి, డా. వై. విజయలక్ష్మి గారికి కృతజ్ఞతలు

విశ్వమంతా విస్తరించిన తెలుగువారిని అందరినీ ఏకం చేస్తూ ఖండఖండాతరాల్లో తెలుగుభాషాసాహిత్యాల ప్రచార ప్రసారాల్లో కృతకృత్యులైన సిలికాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కూచిభొట్ల ఆనంద్ గారికి, భాషని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలగలిపి నూతనవిధానాలకు శ్రీకారం చుట్టే సిలికానంధ్రవిశ్వవిద్యాలయం విద్యాత్మకవ్యవహారాల ముఖ్య అధికారి శ్రీ రాజు చమర్తి గారికి, నా సారస్వతోన్నతిని, జీననోన్నతిని కాంక్షించే సిలికానంధ్రవిశ్వవిద్యాలయం విద్యావ్యవహారాల సలహామండలి అధ్యక్షులు డా. పప్పు వేణుగోపాల రావు గారికి, ఆచార్య మృణాళిని గారికి కృతజ్ఞతలు.

నా సాహిత్యాధ్యయనానికి, ఈ పరిశోధనకి విశేషసహకారాన్ని అందించిన ఆచార్య కె. సర్వోత్తమరావు గారికి, సంప్రదాయసాహిత్యంలోని విశేషాంశాలను తెలియచేసే ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు గారికి, వ్యాకరణాల్లో సంశయాల్ని తీర్చే ఆచార్య దావులూరి

కృష్ణకుమారి గారికి, భాషాశాస్త్రంలో విలువైన సూచనలిచ్చే ఆచార్య శివుని రాజేశ్వరి గారికి చెంగనాలతో నెనర్లు.

కవిత్రయమహాభారత ముక్తమృదుప్రతిని అందించిన వాడపల్లి శేషతల్పశాయి గారికి, వివిధగ్రంథాల మృదుప్రతుల్ని అందించినఅన్నమయ్య గ్రంథాలయ ఉద్యోగి గోపికి ధన్యవాదాలు.

ధనం మూలం ఇదం జగత్ అంటారు. కాబట్టి జె.ఆర్.ఎఫ్ ఫెలోషిప్ ని అందించి నాకు ఆర్థికసహకారాన్ని అందించిన విశ్వవిద్యాలయాల అనుదాన ఆయోగం వారికి కృతజ్ఞతలు. నా అభివృద్ధిని మనసారా కాంక్షించే విశ్రాంత ఎ.ఎస్.పి శ్రీ కాళహస్తి సత్యనారాయణ గారికి ప్రణతితతులు. నాలో, యువతరంలో స్ఫూర్తిని నిలిపే పితృభక్తితత్పరులు, ఐ.ఎ.ఎస్ అధికారి శ్రీ అద్దంకి శ్రీధర్ బాబు గారికి ఐదుపది చేస్తూ కృతజ్ఞతలు.

స్వర్గధామం నుండి నన్నెప్పుడూ ఆశీర్వదించే నాన్న గంగిశెట్టి బాలకోటయ్య గారికి, కష్టాల కడగండ్లు కల్లోలపరిచినా ఎప్పుడూ నా గురించే ఆలోచించే అమ్మ గంగిశెట్టి కనకవల్లీ గారికి, నా అభివృద్ధిని కాంక్షించే అక్కాబావలు సుధాసంతోష్‌లకు కృతజ్ఞతలు.

సూక్ష్మపరిశీలన నేర్పి నా ఉన్నతిని కాంక్షించే రాష్ట్రవిద్య పరిశోధన శిక్షణసంస్థ విశ్రాంత ఆచార్యవర్యిణి శకుంతల గారికి ధన్యవాదప్రసూనాలు.

తెలుగుశాఖ కార్యాలయ విభాగ అధికారి కొడాలి భవానీ శంకర్ గారికి, ప్రస్తుత కార్యాలయ విభాగ అధికారి బాలాజి గారికి, సిబ్బంది రాజశేఖర్, సంజీవయ్య, కృష్ణలకు కృతజ్ఞతలు.

పరిశోధనలో సహకరించిన తమ్ముళ్ళు సతీష్, గురజాడ, సుశీల్, గౌతమ్‌లకు, మిత్రుడు కె. రమేశ్ కు, శిష్యమిత్రుడు రమాకాంత్‌కి ఇలా చెబుతుంటే పుటలు సంపుటాలు అవుతాయి. కాబట్టి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అందరికీ నెనర్లు.

ఎందరో నైకశాస్త్రపండితులు "ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారకప్రయోగం – పరిశీలన" అనే అంశాన్ని నాకోసం వదిలిపెట్టి నన్ను అనుగ్రహించారు. వారందరికీ వేవేల వందనాలు.

ప్రాథమికపాఠశాల నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యాగంధాలను పంచిన గురుపంకజశ్రేణికి నమస్కారాలు. ఈ గవేషణాప్రసంగంలో కవిత్రయాన్ని మొదలుపెట్టి ఆధార గ్రంథాలుగా స్వీకరించిన ఆయా గ్రంథ రచయితందరికీ సాగిలపడి మొక్కుతున్నాను. వారి గ్రంథాలను పఠించడం వల్ల కలిగిన జ్ఞానమనే పునాదిపై ఈ సిద్ధాంత గ్రంథ భవనాన్ని నిర్మించానని సవినయంగా తెలియజేస్తున్నాను.

సంకేతాక్షరసూచి

సంకేతము		గ్రంథం
అ	-	అష్టాధ్యాయి
వాక్య	-	వాక్యపదీయం
పా.శి	-	పాణినీయశిక్ష
ధ్వ. ఆ	-	ధ్వన్యాలోకం
తె.వ్యా.వి	-	తెనుగు వ్యాకరణ వికాసము
రామా	-	రామాయణం
ఆం.శ	-	ఆంధ్రశబ్దచింతామణి
త్రి. శ. శా	-	త్రిలింగశబ్దానుశాసనము
సి. కౌ	-	సిద్ధాంతకౌముదీ
ఆ. రం.	-	ఆనందరంగరాట్ఛందము
ఆం.ల.ర	-	ఆంధ్రలక్షణ రత్నాకరము
ఆం.భా.శా	-	ఆంధ్రభాషానుశాసనము
సం. వ్యా	-	సంగ్రహవ్యాకరణము
సు.వ్యా	-	సులభవ్యాకరణము
కా. వృ	-	కాశికా వృత్తి
తె.వృ	-	తెలుగువృత్తి

తె.వ్యా	-	తెనుగు వ్యాకరణము
వ్యా. భా. వ్యా	-	వ్యావహారిక భాషావ్యాకరణము
న. వ్యా	-	నవ్యాంధ్ర వ్యాకరణం
సం.వా. చ	-	సంస్కృత వాఙ్మయ చరిత్రము
ఆ. ప్రా. వ్యా	-	ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం
ఆది	-	ఆదిపర్వము
సభ	-	సభాపర్వము
అరణ్య	-	అరణ్య పర్వము
విరాట	-	విరాట పర్వము
ఉద్యోగ	-	ఉద్యోగ పర్వము
భీష్మ	-	భీష్మపర్వము
ద్రోణ	-	ద్రోణ పర్వము
కర్ణ	-	కర్ణపర్వము
శల్య	-	శల్య పర్వము
సౌప్తిక	-	సౌప్తిక పర్వము
స్త్రీ	-	స్త్రీ పర్వము
శాంతి	-	శాంతి పర్వము
ఆను	-	ఆనుశాసనిక పర్వము

అశ్వ	-	అశ్వమేధపర్వము
ఆశ్రమ	-	ఆశ్రమవాసపర్వము
మౌసల	-	మౌసల పర్వము
మహా	-	మహాప్రస్థానిక పర్వము
స్వర్గ	-	స్వర్గారోహణ పర్వము

ప్రథమప్రకరణం

పస్ప్రశము

1.1. పరిశోధనాంశం

భావవ్యక్తీకరణకు ప్రబలోపకరణం భాష. భాషాసౌధానికి వాక్యనిర్మాణం మూలస్తంభం అయితే కారకం ఆ స్తంభగత అణుశక్తి. ఈ కారకాన్ని ప్రాచీన అర్వాచీన వ్యాకర్తలు విశ్లేషించారు. పరివర్తనం జీవద్భాష సహజలక్షణం. తెలుగులాంటి జీవద్భాషలో కాలపరిణామంతో పాటు భాషాపరిణామం జరగడం నిసర్గలక్షణం. తెలుగుభాషలోని కారక-విభక్తులని విశ్లేషించాలనే జిజ్ఞాసకి కార్యరూపమే ఈ పరిశోధన. **"ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారక ప్రయోగం – పరిశీలన"** ప్రకృతమదీయ సిద్ధాంత గ్రంథ శీర్షిక.

1.2. పరిశోధనకు మూల ఆకరం

తెలుగుభాషలోని కారకాన్ని విశ్లేషించే సందర్భంలో పరిశోధనకి కొన్ని గ్రంథాలను మూల ఆకరాలుగా స్వీకరించాను. కారక – విభక్తులని వ్యాఖ్యానించిన సంస్కృతాంధ్ర వ్యాకరణగ్రంథాలు, భాషాశాస్త్రగ్రంథాలు ఈ పరిశోధనకి సైద్ధాంతిక ఆకరాలు. ప్రాచీనభాషలోని కారకాన్ని విశ్లేషించేందుకు, వైభక్తిక వైలక్షణ్యాన్ని తెలిపేందుకు కవిత్రయభారతాన్ని ఆకరంగా తీసుకున్నాను. ఆధునిక భాషలోని కారకాన్ని విశ్లేషించేందుకు, విభక్తి వైచిత్రిని విశదపరచేందుకు ఆధునికవ్యాకరణ గ్రంథాలలోని ప్రయోగాలను,వ్యవహారప్రయోగాలను, ఆధునికకవిత్వంలోని కొన్ని కవితల్ని ఆకరాలుగా గ్రహించాను. అవి.

కిన్నెరసాని పాటలు, ఆంధ్రప్రశస్తి - విశ్వనాథ సత్యనారాయణ

ఆంధ్రావళి - రాయప్రోలు సుబ్బారావు

మహాప్రస్థానం - శ్రీరంగం శ్రీనివాసరావు

కృషీవలుడు	-	దువ్వూరి రామిరెడ్డి
ఖండకావ్యాలు	-	జాషువా
(శ్మశానవాటిక, భీష్ముడు,రాజరాజు భారతవీరుడు, శల్యసారథ్యము)		
పెన్నేటిపాట	–	విద్వాన్ విశ్వం
నవమి చిలుక	–	శిష్ట్లా ఉమామహేశ్వరరావు
ఎంకి పాటలు	–	నండూరి సుబ్బారావు
నయాగర కవిత్వం	–	నయాగర కవులు
శివతాండవం	–	పుట్టపర్తి నారాయణాచార్యులు
ముసలమ్మ మరణము	-	కట్టమంచి రామలింగారెడ్డి

ఈ కవిత్వగ్రంథాలు ఆంధ్రభారతి అంతర్జాలమృదుప్రతులు. ఈ పరిశోధనకి ద్వితీయాంతరంలో విశేషంగా ఉపకరించిన వివధశాస్త్ర నదీష్ణులు మేధాపుత్రికలైన గ్రంథాలను ఉపజీవ్యగ్రంథాలలో పేర్కొన్నాను.

1.3. పూర్వపరిశోధనలు

తెలుగులో కారకానికి సంబంధించిన పరిశోధనలు జరిగాయి. ఆచార్య కోరాడ మహదేవ శాస్త్రి గారి పర్యవేక్షణలో తిక్కన నామరూప విజ్ఞానం – వర్ణనాత్మక విశ్లేషణ అనే అంశంపై ఎం. సీత పరిశోధన చేసారు.(1980, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం). ఆచార్య పరిమి రామనరసింహం గారి మార్గదర్శనంలో పి. నాగరాజు ఆధునిక ప్రామాణికాంధ్రంలో కారకం – ఒక పరిశీలన - సిద్ధాంతం - అనువర్తనం అనే అంశంపై పరిశోధన చేసారు. (1987, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం). ఈ పరిశోధనలు కారకవిభక్తుల సిద్ధాంత - అనువర్తన సంబంధితాలు.

కవుల రచనలను భాషాపరిశీలన చేసిన సందర్భంలో ఆనుషంగికంగా చాలామంది పరిశోధకులు ఆయా కవుల కారకవిభక్తుల్ని విశ్లేషించారు.

1.4. పరిశోధన ఆవశ్యకత

ప్రాచీన ఆధునిక భాషల్లోని కారక – విభక్తులు సంప్రదాయ వ్యాకరాణలు చెప్పిన అర్థాలలోనే కాకుండా విలక్షణమైన అర్థాలలో ప్రవర్తిల్లుతున్నాయి. నదికి ప్రవహించే లక్షణం ఎంత సహజమో భాషకు పరిణామం అంతే సహజం. వ్యహారంలో ఉన్న భాషలు మార్పులకు లోనవుతాయి. అందుకే ప్రవాహినీ దేశ్యా అని ఆంధ్రశబ్ద చింతామణి పేర్కొంది.

ప్రాచీన ఆధునిక తెలుగుభాషలోని కారక-విభక్తుల్ని పరిశీలించి తౌలనాత్మకవివేవచన చేసి, ప్రాచీనాధునిక తెలుగుభాషలోని కారకవైచిత్రిని, వైభక్తిక వైవిధ్యాన్ని స్పష్టపరుచుకోవలసిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతో ఈ పరిశోధన చేయవలసిన అవసరం ఉంది. అటు సంప్రదాయ వ్యాకరణ గ్రంథాలు, ఇటు భాషాశాస్త్ర గంథాలు చెప్తున్న సైద్ధాంతిక అంశాలను, కవుల ప్రాయోగికాంశాలను, వ్యావహారిక ప్రయోగాలను సమన్వయించడం ద్వారా మన భాషలోని కారక – విభక్తి విజ్ఞానం విశదమవుతుంది. అందువల్ల ఈ అంశంపై పరిశోధన చేయవలసిన అవసరం ఉంది. కనుక ఈ అంశాన్ని పరిశోధనాంశంగా స్వీకరించాను.

1.5. పరిశోధన వ్యాప్తి

ప్రకృతపరిశోధన ప్రాచీనభాషలో కవిత్రయం వారి భాషను, ఆధునిత తెలుగు వ్యాకరణ గ్రంథాలలోని లక్ష్యాలను, స్వీకృత కవుల రచనల్లోని భాషని వ్యాపించి ఉంది. ప్రసంగానుసారం ఆధునిక వ్యవహారంలోని ప్రయోగాలపై కూడ వ్యాప్తిని కలిగి ఉంది.

1.6. పరిశోధన లక్ష్యం

ప్రకృతపరిశోధన ప్రాచీన ఆధునిక వ్యాకరణగ్రంథాల వెలుగులో విభక్తుల్ని చూస్తూ, ఆ వ్యాకరణగ్రంథాల సూత్రీకరణలకి అతిరిక్తంగా ఉన్న ప్రయోగాలను గుర్తించి ఆర్థిక వివేచన చేయటం పరిశోధన లక్ష్యం. ప్రాచీనప్రయోగాలకు ఆధునికంగా మనం ఎటువంటి ప్రత్యయాలను ఉపయోగిస్తున్నామో స్పష్టపరచడం కూడ పరిశోధనాలక్ష్యాంతర్గత విషయం.

ద్వితీయప్రకరణం

కారకము – విభక్తి - సంస్కృత వ్యాకరణాలు

2.1. భాషా విశ్లేషణ - వ్యాకరణశాస్త్రం

ఈసృష్టిలో భావనిమయ సందర్భంలో మానవాళికి బలమైన సాధనం భాష. భాషను విశ్లేషించే శాస్త్రం వ్యాకరణం. భారతీయశాస్త్రాలలో భాషావిశ్లేషణకు ప్రాధాన్యం ఎక్కువ. వేదాలకు అంగాలుగా చెప్పబడే వేదాంగాలు ఆరు. అవి శిక్షా , వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు, కల్పము, జ్యౌతిషం.

శిక్షా వ్యాకరణం ఛందః నిరుక్తం జ్యౌతిషం తథా

కల్పశ్చేతి షడంగాని వేదస్యాహుర్మనీషిణః (సం. వా.చ. ప్ర -296)

వీటిలో శిక్షా, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు అనే నాలుగూ భాషని విశ్లేషించే వేదాంగాలు. వర్ణముల ఉత్పత్తి, ఉచ్చారణలను వివరించేది శిక్ష. శబ్దాల యొక్క సమగ్రస్వరూపాన్ని వివరిస్తూ సాధుత్వాసాధుత్వాలను చెప్పేది వ్యాకరణం. పద్యనిర్మాణ నియమాలను తెలియచేసేది ఛందస్సు. వేదశబ్దాల అర్థాన్ని తెలియచేసే వైదిక నిఘంటువు నిరుక్తం. వేదాంగాలలో వ్యాకరణానికి అధికప్రాధాన్యం ఇవ్వబడింది.

ఛన్దః పాదౌ తు వేదస్య కల్పోఽథ పఠ్యతే

జ్యోతిషామయనం చక్షుర్నిరుక్తం శ్రోత్రముచ్యతే

శిక్షా ఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్

తస్మాత్ సాంగమధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే – (పా.శి -41,42)

వ్యాకరణశబ్దం వి, ఆఙ్ పూర్వకమైన కృ ధాతువుకు కరణార్థంలో ల్యుట్ ప్రత్యయం చేరగా నిష్పన్నమైంది. వ్యాక్రియన్తే శబ్దా అనేన ఇతి వ్యాకరణం.

భాషలోని పదజాలం యొక్క ప్రకృతిప్రత్యయ సంయోజనని విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం. వ్యాక్రియన్తే వ్యుత్పాద్యన్తే   పృథక్క్రియన్తే అసాధుశబ్దేభ్యః సాధుశబ్దాః అనేనేతి వ్యాకరణమ్ అనే వ్యుత్పత్తి కూడా వ్యవహారంలో ఉంది.

ప్రథమే హి విద్వాంసో వైయాకరణాః వ్యాకరణమూలత్వాత్ సర్వవిద్యానామ్ (ధ్వ.లో) అని ఆనందవర్ధనాచార్యులు తన ధ్వన్యాలోకమనే అలంకారశాస్త్ర గ్రంథంలో వ్యాకర్తలప్రాముఖ్యాన్ని చెప్పారు. ఇక్కడ వ్యాకర్తలంటే భాషని వ్యాకరించేవారు, భాషని విశ్లేషించేవారని అర్థం.

2. 2. కారకం

కృ ధాతువుకి కర్త్రర్థంలో ణ్వుల్ ప్రత్యయం చేరగా నిష్పన్నమైన రూపం కారకం.

సంస్కృతవ్యాకరణంలో కారకం మహాసంజ్ఞగా పరిగణించబడుతుంది. సంస్కృతవ్యాకరణంలో పాణిని మహర్షి శాస్త్రలాఘవం కోసం సృష్టించిన ప్రత్యేకమైన సంజ్ఞని మహాసంజ్ఞ అంటారు.

महासंज्ञा - a long term, as contrasted with the very short terms टि, घु, भ, इत् and others introduced by Panini in his grammar for the sake of brevity. These long terms as such as सर्वनाम, अव्यय...... (DSG)

కారక శబ్దానికి సంస్కృతాంధ్ర నిఘంటువులలో వివిధ అర్థాలు చెప్పబడ్డాయి.

కరోతి కర్తృత్వాదివ్యపదేశాన్ కృ + ణ్వుల్

కర్తృత్వాదిసంజ్ఞాప్రయోజకే కర్మణి క్రియాయామ్

కర్తృత్వాదివ్యవదేశకారిణ్యాం క్రియాయామిత్యర్థః (వాచస్పత్యం)

క్రియాభిరన్వితం ఇతి, భాష్యమతే తు కరోతి క్రియాం నిర్వర్త్యతీతి । కృ + కర్తరి ణ్వుల్ ।) క్రియానిమిత్తం లోకతః సిద్ధమ్ । ఇతి దుర్గసింహః । ఫణిభాష్యమతే పుం. యథా భవితుః స ప్రయోజకః కారకః । తత్తు షడ్విధమ్ ।

1.కర్మ -యథా రామం నమతి

2.కరణమ్ - యథా నేత్రైః శివో దృష్టః

3. కర్తా - యథా జనైః శివో దృష్టః

4. సమ్ప్రదానమ్ - యథా హరిః సద్భ్యః సుఖం దదాతు

5. అపాదానమ్ - యథా విభీషణః పదాద్భ్రష్టః

6. అధికరణమ్ - యథా రేమే శరది గోవిన్దః ......

(కల్పద్రుమం)

వాక్యాన్ని నిర్వచించే సందర్భంలో అమరసింహుడు కారక ప్రస్తావన చేశాడు.

తిఙ్సుబన్తచయో వాక్యం క్రియా వా కారకాన్వితా (శబ్దాదివర్గ శ్లో.2)

కారకాన్వితమైన క్రియ కలది వాక్యంగా చెప్పబడింది.

कारकम् - (IN Gram) The relation subsisting between a noun and a verb in a sentence, (or between a noun and other words governing it)

(Apte – Dictionary)

నామపదాలకు, క్రియాపదాలకు మధ్యగల సంబంధాన్ని వివరించేది కారకం

sysntax–section II- Government- The only portion of syntax treated separately is in Sanskrit grammars is the Karakaprakarana or the chapter on Governament Karaka is the name given to the relation subsisting between noun and verb in a sentence– (A Higher Skt. Gr. Kale – p.475)

సంస్కృతవ్యాకరణాల్లోని కారకప్రకరణం వాక్యంలోని నామ, క్రియాపదాల మధ్యగల సంబంధాన్ని వివరిస్తుంది.

కారకశబ్దానికి తెలుగునిఘంటువుల్లో వివిధ అర్థాలు చెప్పబడ్డాయి

కారకము సం.విణ. (అ.రికా.అ - సమాసాంతములందే) కర్త, చేయునది.

(ఉదా. శాంతికారకము, మొ.)

వి.అ.న. 1. (వ్యాక) క్రియానిష్పాదకమగు కర్తృకర్మాది షట్కము. (ఇవి కర్త, కర్మము, కరణము, సంప్రదానము, అపాదానము, అధికరణము అని ఆఱు)

2. కర్త్రాదులను గూర్చి చెప్పు వ్యాకరణవిభాగము.

3. కరజాలము, వడగండ్ల నీరు

(సూర్యరాయాంధ్ర నిఘంటువు – ద్వి.సం. పుట - 223)

కారకము సం.వి.అ.న. కర్మాది షట్కము. విణ. చేయునది

(శబ్దరత్నాకరము - పుట -200)

కారకము - క్రియాన్వయము గలిగించునది. అనఁగా గ్రియాన్వయముకలది.

ఇది ఆఱు విధములు

1. కర్మకారకము
2. కర్తృ కారకము
3. కరణ కారకము
4. సంప్రదాన కారకము
5. అపాదాన కారకము
6. అధికరణ కారకము

(వ్యాకరణ పదకోశము - పుట - 216)

క్రియాయాం నిర్వర్తకమితి కారకమ్ (4-1-మహాభాష్యమ్) అని పతంజలి మహర్షి వచనం

వాక్యంలో క్రియని కలిగించి నిర్వర్తించేది కారకం. క్రియాజనకత్వం కారకత్వమ్. క్రియాన్వయి కారకమ్ క్రియను అనుసరించునది కారకము అనికూడ నిర్వచించబడింది.

భర్తృహరి కారకాన్నే 'సాధనం అని నిర్వచించి వాక్యపదీయంలో కారక చర్చ చేసిన భాగానికి సాధనసముద్దేశంగా వ్యవహరించాడు.

క్రియాణామభినిష్పత్తౌ సామర్థ్యం సాధనం విదుః (వాక్య-3.7.1)

భర్తృహరి కారకాన్ని 'శక్తి' అని కూడా వ్యవహరించాడు.

తత్వే వా వ్యతిరేకే వా వ్యతిరేకి తదుచ్యతే

శబ్దప్రమాణకో లోకః సశాస్త్రేణానుగమ్యతే (వాక్య-3.7.38)

ఈ శక్తి ద్రవ్యాశ్రయం అయినప్పటికీ, ద్రవ్యం కన్నా విలక్షణమైనదనీ; అన్వయ వ్యతిరేకాలుగా ఇది వ్యవహరిస్తుందని భర్తృహరి పేర్కొన్నాడు.

కర్తా కర్మ చ కరణం సంప్రదానం తథైవ చ

అపాదానాధికరణమిత్యాహుః కారకాణి షట్

కారకాలు ఆరని సంస్కృతవ్యాకరణ గ్రంథాల ద్వారా తెలుస్తుంది.

1.కర్తృకారకం

2.కర్మకారకం

3.కరణకారకం

4.సంప్రదానకారకం

5.అపాదానకారకం

6. అధికరణకారకం

ఈ ఆరింటికి అతిరిక్తమైన ఏడొవ కారకాన్ని వ్యాకర్తలు పేర్కొనలేదు.

నిత్యాః షట్ శక్తయః (వాక్య - 3.7.35)

ఆరుశక్తులే అనగా ఆరుకారకాలే నియతములు.

ద్రవ్యాకారాది భేదేన తాశ్చాపరిమితా ఇవ

దృశ్యన్తే తత్త్వమాసాం తు షట్ శక్తీర్నాతి వర్తతే (వాక్య - 3.7.36)

ద్రవ్యం ఒక్కటైనప్పటికీ ఆకారాలు అనేకం ఉంటాయి. కాని శక్తి(కారకం) ఆరు విధాలుగా ఉంటుంది. వీటికి అతిరిక్తమైన శక్తి మరొకటి లేదు.

నిమిత్త బేధాదేకైవ భిన్నా శక్తిః ప్రతీయతే

షోఢా కర్తృత్వమేవాహుస్తత్ప్రవృత్తేర్నిబన్ధనమ్ (వాక్య - 3.7.37)

కర్తృశక్తి అనగా కర్త యొక్క సామర్థ్యమే కరణంగా, కర్మగా, సంప్రదానంగా, అధికరణంగా పరిణమిస్తుంది.

సర్వకారకాణామ్ ధాత్వర్థేఽన్వయః। (లఘు మంజూషా)

అన్ని కారకాలు ధాత్వర్థంలో అన్వయిస్తాయని నాగేశభట్టు పేర్కొన్నారు.

నిజానికి కర్తృకారకం ఒక్కటే అసలైన కారకం. కర్తృకారకమే క్రియా వ్యాపారానికి ప్రత్యక్షసాధనం. మిగతా కారకాలు కర్తృ కారకం ద్వారానే క్రియావ్యాపారంతో సంబంధించి ఉంటాయని మహాభాష్యంలో విపులంగా చర్చించబడింది.

'క్రియా ప్రకారీ భూతోஉర్థః కారకమ్'' ధాత్వర్థాంశే ప్రకారో యః సుబర్థః సోஉత్ర కారకమ్' కారకాలలో చేరని షష్ఠీవిభక్తికే 'శేషషష్ఠి' లేక 'సంబంధ షష్ఠి' అని వ్యవహారం. ఇది పరోక్షంగా క్రియతో సంబంధించినదే అయినప్పటికీ సాంప్రదాయకంగా ఈ పరిగణన ఏర్పడింది. భాషావిశ్లేషణలో కారకసిద్ధాంతం వాక్యస్థాయికి చెందినది.

క్రియా ప్రధానమైన సంస్కృతభాషలో కారకం అత్యంత కీలకమైన అంశం. వాక్యరచనకు కారక జ్ఞానమే స్రోతస్సు. అందువల్ల సంస్కృత భాషలో కారకసిద్ధాంతాన్ని వివరిస్తూ అనేక వ్యాకరణ గ్రంథాలు వెలువడ్డాయి. తెలుగుభాషలో సంస్కృతంలో ఉన్నంత కట్టుదిట్టమైన, విస్తృతమైన కారక ప్రణాళిక లేదు. అయినప్పటికీ తెలుగు భాష 'వికృతి' అవటం వల్ల 'ప్రకృతి వద్వికృతిః' అనే న్యాయం ప్రకారం, సంస్కృత కారకాన్ని అనుసరించటం తెలుగుభాషలో కనిపిస్తుంది.

2. 3. విభక్తి

వి ఉపసర్గపూర్వక భజ్ ధాతువుకు క్తిన్ ప్రత్యయం చేరగా విభక్తి పదం నిష్పన్నమైంది.

విభజ్యతే ప్రకృత్యర్థః అనయా ఇతి విభక్తిః

ప్రకృత్యర్థమును విభజించునది అని అర్థం.

సంస్కృతవ్యాకరణంలో సుప్పులకు, తిఙ్లకు రెండింటికీ విభక్తి అనే సంజ్ఞ ఉంది.

సుప్తిఙో విభక్తి సంజ్ఞౌ స్తః (అ - 1.4.104)

విభక్తి - 1) వి+ భజ్+ తి – విభజనము, వేఱుపాటు అని యర్థము. ప్రకృతిని వేఱుపఱచునది.

2) విభక్తి యనఁగా సాధారణముగాఁ నామవిభక్తియే స్ఫురించును.

కాని సంస్కృతమమునందు నామవిభక్తులనియు, క్రియావిభక్తులనియు విభజనము కలదు.

కతిపయ తద్ధిత ప్రత్యయములకుఁ గూడ విభక్తులను వ్యవహారము కలదు.

(తె. వ్యా. వి. పుట. 627)

3) శబ్దముల పరస్పర సంబంధమును దెలుపునది విభక్తి.

అర్జునుఁడు పాశుపతాస్త్రముచే సైంధవునిఁ దెగటార్చె

ఇటఁ బాశుపతాస్త్రమునకుఁ దెగటార్చు వ్యాపారకరణత్వ సంబంధము గలుగుచను, సైంధవునకుఁ దెగటార్చు వ్యాపార ఫలాశ్రయత్వ సంబంధమును గలుగుటను సొరిదిని – చేత –ని –డు(జ్) అను విభక్తుల వలననే యని తెలియును. (మ. ప. వ్యా . శబ్ద. 24)

(వ్యాకరణ పదకోశము. పుట - 499, 500)

ప్రత్యయం

అర్థ ప్రతీతిని కలిగించేది ప్రత్యయం.

ప్రత్యాయ్యతే అర్థః అనేనేతి ప్రత్యయః

అర్థం సంప్రత్యాయతి స ప్రత్యయః అని మహాభాష్యవచనం.

ఈ ప్రత్యయాలు సంస్కృతవ్యాకరణంలో ఆరురకాలుగా చెప్పబడ్డాయి.

అవి – 1. సుప్రత్యయం

2. తిఙ్ప్రత్యయం

3. కృత్ప్రత్యయం

4. తద్ధితప్రత్యయం

5. ధాతుప్రత్యయం

6. స్త్రీప్రత్యయం

విభక్తి బాహీరస్వరూపమే విభక్తిప్రత్యయం.

విభక్తిని ఆంగ్లంలో Case గా పేర్కొంటారు. ప్రధానంగా విభక్తులు ఏడురకాలు. సంబోధనప్రథమావిభక్తితో కలిపి ఎనిమిది.

1.ప్రథమావిభక్తి (Nomonative Case)

2. ద్వితీయావిభక్తి (Accusative Case)

3. తృతీయావిభక్తి(Instrumental Case)

4. చతుర్థీవిభక్తి(Dative Case)

5. పంచమీవిభక్తి(Ablative Case)

6. షష్ఠీవిభక్తి (Genitive Case)

7. సప్తమీవిభక్తి (Locative Case)

8. సంబోధన ప్రథమావిభక్తి (Vocative Case)

సంస్కృతవిభక్తి ప్రత్యయాలు

విభక్తి	ప్రత్యయాలు		
	ఏకవచనం	ద్వివచనం	ఏకవచనం
ప్రథమావిభక్తి	సు	ఔ	జస్
ద్వితీయా విభక్తి	అమ్	ఔట్	శస్
తృతీయావిభక్తి	టా	భ్యామ్	భిస్
చతుర్థీవిభక్తి	ఙే	భ్యామ్	భ్యస్
పంచమీవిభక్తి	ఙసి	భ్యామ్	భ్యస్
షష్ఠీవిభక్తి	ఙస్	ఓస్	ఆమ్
సప్తమీవిభక్తి	ఙి	ఓస్	సుప్

సంస్కృతభాషలో ఈవిభక్తి ప్రత్యయాలు నామపదాలలో అన్నిచోట్ల కనపించవు. విభక్తి ప్రత్యయం చేరిన తరువాత వివిధ సూత్రాలు ప్రవర్తిల్లి ఆగమ, ఆదేశాల జరిగి అంతిమంగా పదం నిష్పన్నమవుతుంది.

ఉదా – రామశబ్దం చతుర్థీవిభక్తి ద్వివచనంలో రామాభ్యామ్ అనే విధంగా రూపం ఉంటుంది. ఇక్కడ చతుర్థీవిభక్తి ద్వివచన ప్రత్యయమైన భ్యామ్ బాహిరంగా కనిపిస్తుంది.

రామశబ్దం సప్తమీవిభక్తి ఏకవచనంలో రామే అనే విధంగా రూపం ఉంటుంది. ఇక్కడ సప్తమీవిభక్తి ఏకవచన ప్రత్యయమైన జి బాహిరంగా కనిపించటం లేదు.

2. 4. కారకవిభక్తులు – పరస్పర సంబంధం

వాక్యంలో కారకం అర్థస్థాయికి సంబంధించిన ఆంతరిక విషయమైతే విభక్తి బాహిరస్వరూపం. ఆ బాహిరస్వరూపాన్ని తెలియచేసేదే విభక్తి ప్రత్యయం. వాక్యంలో కారకం గూఢనిర్మాణానికి సంబంధించినది అయితే విభక్తి వ్యక్తనిర్మాణానికి సంబంధించింది. కారకం ఆర్థిక విశేషమైతే విభక్తి శాబ్దిక విశేషం.

కారకచక్రం విభక్తి చట్రం వెరసి వాక్యావగాహన అని చెప్పవచ్చు. కారకాలారింటిని చెప్పి ఆయా కారకాలు ఏ ఏ విభక్తులలో వస్తాయనేది సంస్కృతవ్యాకరణాలు, సంప్రదాయ తెలుగువ్యాకరణాలు చెప్తున్నాయి. అలాగే ఆధునిక తెలుగు వ్యాకరణ గ్రంథాలు, భాషాశాస్త్రగ్రంథాలు తెలుగుభాషలోని వైభక్తిక వైలక్షణ్యాన్ని వివేచించాయి.

కారకం విభక్తి యొక్క అర్థాన్ని తెలియచేస్తుంది. అందువలనే కారకానికి వ్యాకరణాలలో విభక్త్యర్థమనే వ్యవహారం ఉంది. లఘుసిద్ధాంత కౌముదిలో కూడా కారకచర్చ విభక్త్యర్థాః అనే శీర్షిక క్రిందనే చెప్పబడింది. తెలుగువ్యాకరణాలలో కూడా కారకానికి బదులు విభక్త్యర్థమనే మాట వ్యవహరించబడింది. మంచెళ్ళవాసుదేవ కవి ప్రణీతమైన వైకృచంద్రికలో విభక్త్యర్థప్రకరణమే ఉంది.

కర్తృకారకానికి సమానార్థకంగా ప్రథమావిభక్త్యర్థం అనే మాట వ్యాకరణాల్లో చెప్పబడింది. మిగతా కారకాలు కూడా అవి ప్రవర్తిల్లే ఆయావిభక్తుల అర్థాలుగా అనగా విభక్త్యర్థాలుగా ప్రయోగించబడుతున్నాయి.

1. కర్మకారకం - ప్రథమావిభక్త్యర్థం

2. కర్తృ కారకము - ద్వితీయావిభక్త్యర్థం

3. కరణ కారకము - తృతీయావిభక్త్యర్థం

4. సంప్రదాన కారకము - చతుర్థీవిభక్త్యర్థం

5. అపాదాన కారకము - పంచమీవిభక్త్యర్థం

6. అధికరణ కారకము - సప్తమీవిభక్త్యర్థం

తొలితరం తెలుగు వ్యాకరణ గ్రంథాలు తెలుగు భాషలోని విభక్తివ్యవస్థ సంస్కృతభాషలోని విభక్తి వ్యవస్థ ఒకే విధంగా ఉంటాయని పేర్కొన్నాయి. ఆంధ్రశబ్ద చింతామణి సర్వవిభక్తిస్సంస్కృత తుల్యా(హలంత-36) అని పేర్కొంది. ఆంధ్రశబ్ద చింతామణి సంస్కృత కారకాన్ని అనుసరించి తెలుగువిభక్త్యర్థాన్ని వివరించింది.

సంస్కృతవ్యాకరణ సంప్రదాయాలు

సంస్కృతభాషలో అనేక వ్యాకరణ సంప్రదాయాలు ఉన్నాయి. శ్రీతత్త్వవివేకం అనే వైష్ణవగ్రంథంలో తొమ్మిది వ్యాకరణాలు చెప్పబడ్డాయి.

ఐంద్రం చాంద్రం కాశకృత్స్నం కౌమారం శాకటాయనమ్

సారస్వతం చాపిశలం శాకల్యం పాణినీయమ్

1. ఐంద్రం

2. చాంద్రం

3. కాశకృత్స్నం

4. కౌమారం

5. శాకటాయనం

6. సారస్వతం

7. ఆపిశలం

8. శాకల్యం

9. పాణినీయం

రామాయణంలో హనుమంతుడు తొమ్మిది వ్యాకరణాలలో విశేషజ్ఞానం కలవాడని చెప్పబడింది.

సోఽ యంనవవ్యాకరణార్థ వేత్తా (రామా - 7.36.47)

వ్యాకరణసంప్రదాయాల్లో పాణినీయం ప్రశస్తమైంది.

క్రియ పూర్తి అవటానికి క్రియ కారకంతో అనేక సంబంధాలను కలిగి ఉంటుంది .

హైమబృహద్వృత్తవచూర్ణిలో ఎనిమిది వ్యాకరణాలు చెప్పబడ్డాయి.

బ్రాహ్మమైశానమైంద్రం చ ప్రాజాపత్యం బృహస్పతిమ్

త్వాష్ట్రమాపిశలం చేతి పాణినీయమథాష్టమమ్

ఋగ్వేదకల్పద్రుమంలో బ్రాహ్మం, చాంద్రం, యామ్యం, రౌద్రం, వాయవ్యం, వారుణం, సౌమ్యం, వైష్ణవం అనే ఎనిమిది వ్యాకరణాలు చెప్పబడ్డాయి.

బోపదేవుడు తను రచించిన కవికల్పద్రుమంలో ప్రాచీనులైన ఎనిమిది మంది వ్యాకర్తలను పేర్కొన్నాడు.

ఇన్ద్రశ్చన్ద్రః కాశకృత్స్నాపిశలీ శాకటాయనః

పాణిన్యమరజైనేంద్రా జయన్త్యష్టాది శాబ్దికాః

పాణిని తన వ్యాకరణంలో ఆపిశలి, కాశ్యపుడు, గార్గ్యుడు, గలవుడు, చాక్రవర్మణుడు, భారద్వాడుడు, శాకటాయనుడు, శాకల్యుడు, సేనకుడు, స్ఫోటాయనుడు అనే పదిమంది వ్యాకరణాచార్యులను పేర్కొన్నాడు.

సంస్కృతవ్యాకరణసంప్రదాయంలో పాణిని సూత్రకారునిగా, కాత్యాయనుడు (వరరుచి) వార్తికకారునిగా , పతంజలి భాష్యకారునిగా ప్రశస్తి గాంచి మునిత్రయంగా గౌరవించబడుతున్నారు.

యేనాక్షరసమామ్నాయమధిగమ్య మహేశ్వరాత్,

కృత్స్నం వ్యాకరణం ప్రోక్తం తస్మై పాణినయే నమః.

యేన ధౌతా గిరః పుంసాం విమలైశ్శబ్దవారిభిః,

తమశ్చాజ్ఞానజం భిన్నం తస్మై పాణినయే నమః,

వాక్యకారం వరరుచిం భాష్యకారం పతఞ్జలిమ్,

పాణినిం సూత్రకారం చ ప్రణతోఽ స్మి మునిత్రయం.

ఓం నమః పాణిని కాత్యాయనపతంజలిభ్యః

శబ్దవిద్యాసమ్ప్రదాయకర్తృభ్యో వంశఋషిభ్యో

మహద్భ్యో మునిభ్యో గురుభ్యః

ఈ శ్లోకాలు సంస్కృతవ్యాకరణపఠనపాఠనాదులలో ప్రార్థనాశ్లోకాలుగా పఠించబడుతున్నాయి. భట్టోజీదీక్షితుడు సిద్ధాంతకౌముదిని రచిస్తూ మంగళాచరణంలో మునిత్రయాన్ని స్మరించాడు.

మునిత్రయం నమస్కృత్య తదుక్తీః పరిభావ్య చ

వైయాకరణసిద్ధాంతకౌముదీయం విరచ్యతే

(సి.కౌ – మంగళాచరణం)

ఈ విషయాల ద్వారా సంస్కృతవ్యాకరణ సంప్రదాయంలో మునిత్రయం పట్ల ఉన్న భక్తి, గౌరవం తెలుస్తున్నాయి.

2.5. పాణినీయ వ్యాకరణ దృష్ట్యా కారక సిద్ధాంతపరిశీలన

పాణిని మహర్షి ప్రపంచానికి అందించిన ఉపాయనంగా అష్టాధ్యాయి గ్రంథం వినుతి కెక్కింది. ప్రస్తుతం కారకసిద్ధంతాన్ని పాణినీయంగా ప్రశస్తి పొందిన అష్టాధ్యాయి ఆధారంగా పరిశీలిస్తున్నాను.

క్రియ పూర్తి అవటానికి క్రియ కారకంతో అనేక సంబంధాలను కలిగి ఉంటుంది .

దా ధాతువుకి లట్ లకారంలో ప్రథమపురుష ఏకవచనమైన దదాతి అనే క్రియా రూపాన్ని పరిశీలిస్తే కొన్ని విషయాలు ప్రస్ఫుటమవుతాయి.

దదాతి = ఇస్తున్నాడు అనే క్రియ పూర్తి కావటానికి స్పష్టత లేదు. మనం కొన్ని ప్రశ్నల్ని వేసి సమాధానాలు పొందినప్పుడే క్రియయొక్క సంపూర్ణ స్వరూపం అర్థమవుతుంది.

(1) కః దదాతి? ఎవడు ఇస్తున్నాడు? రాఘవః దదాతి - రాఘవుడు ఇస్తున్నాడు.

(2) కిం దదాతి? ఏమి ఇస్తున్నాడు? ఫలం దదాతి - ఫలాన్ని ఇస్తున్నాడు.

(3) కేన దదాతి? దేనితో ఇస్తున్నాడు? హస్తేన దదాతి - చేతితో ఇచ్చుచున్నాడు.

(4) కస్మై దదాతి? ఎవరి కోసం ఇస్తున్నాడు? బాలకాయ దదాతి బాలకుని కొరకు ఇస్తున్నాడు.

(5) కస్మాత్ దదాతి? ఎక్కడ నుండి ఇస్తున్నాడు? కరండకాత్ దదాతి - బుట్ట నుండి ఇస్తున్నాడు.

(6) కస్మిన్ దదాతి? ఎక్కడ ఇస్తున్నాడు? ఆపణే దదాతి – కొట్టు దగ్గర ఇస్తున్నాడు.

ఇస్తున్నాడు అనే క్రియకు కారకాలతో ఉన్న ఈ సంబంధాలన్నిటినీ కలిపి క్రియయొక్క పూర్ణస్వరూపం ఈ విధంగా ఉంటుంది.

రాఘవః హస్తేన కరండకాత్ బాలకాయ ఆపణే ఫలం దదాతి. రాఘవుడు (తన) చేతితో బుట్ట నుండి బాలుడి కోసం కొట్టు దగ్గర పండుని ఇస్తున్నాడు. ఈ సందర్భంలో క్రియను పూర్తిచేయటానికి ఆరుకారకాలు చెప్పబడ్డాయి.

(1) క్రియకు కర్తకు గల సంబంధం

క్రియకు కర్తతో ఉన్న సంబంధాన్ని కర్తృకారకం అంటారు.

స్వతన్త్రః కర్తా (అ.1-4-54)

క్రియను చేయటానికి చేయకపోవడానికి, అధికంగా చేయడానికి స్వాతంత్ర్యం కలవాడు కర్త. అలాంటి నామాన్ని, సర్వనామాన్ని కర్తృకారకమంటారు.

తిఙ్ సమానాధికరణే ప్రథమా (మహాభాష్యము)

క్రియతో సమానాధికరణానికి ప్రథమా విభక్తి వస్తుంది. కర్తయొక్క వచనానుసారంగా క్రియ ప్రయోగింపబడుతుంది.

కః దదాతి? ఎవడు ఇస్తున్నాడు?

రాఘవః దదాతి - రాఘవుడు ఇస్తున్నాడు.

ఈ ఉదాహరణలో కః? రాఘవః అన్న రూపాలు ప్రథమావిభక్తిలో ఉన్నాయి.

(2) క్రియకు కర్మకు గల సంబంధం

ఇది కర్మకారకము.

కర్తురీప్సితతమం కర్మ (సూ.1-4-49)

యస్యోపరి క్రియాయాః ప్రభావః పతతి తత్ కర్మ .

చేయడానికి బాగా ఇష్టపడిన సంబంధం కర్మకారకం. దేనిపై క్రియయొక్క ప్రభావం ఉంటుందో అది కర్మ.

కర్మణి ద్వితీయా (అ.2-3-2)

కర్మకారకానికి ద్వితీయావిభక్తి ప్రయోగించబడుతుంది. పై ఉదాహరణలో కిమ్? ఫలమ్ ద్వితీయావిభక్తిలో ఉన్నది.

(3) క్రియకు కరణంతో గల సంబంధం

కరణకారకము. **సాధకతమం కరణమ్** (అ.1-4-42)

యేన కర్తా కార్యం సంపాదయతి తత్ కరణమ్

క్రియాసిద్ధిలో కర్తకు అత్యంతసాధనంగా ఉండేది కరణకారకం. పై ఉదాహరణలో కేన? హస్తేన తృతీయావిభక్తిలో ఉన్నాయి.

కర్తృకరణయోస్తృతీయా (అ. 2-3-18)

కరణకారకానికి తృతీయావిభక్తి ప్రయోగింపబడుతుంది.

(4) క్రియకు, గ్రహించిన వారికి గల సంబంధం

ఇది సంప్రదానకారకం. కర్మణా యమభిప్రైతి స సమ్ప్రదానమ్ (అ. 1-4-32)

ఎవరిని తృప్తిపరటానికి కర్త కర్మను చేస్తాడో అది సంప్రదానం.

చతుర్థీ సమ్ప్రదానే (అ. 2-3-13)

సంప్రదానకారకమున చతుర్థీవిభక్తి ప్రయోగింపబడును. పై ఉదాహరణలో కస్మై?, బాలకాయ చతుర్థీ విభక్తిలోనున్నవి.

(5) క్రియకు, ఎక్కడ నుండి విడివడిందో దానికి గల సంబంధం

ఇది అపాదానకారకము**.**

ధ్రువమపాయే ఽపాదానమ్ (అ.1-4-24)

గ్రంథాలయం నుండి గ్రంథం విడిపోవటంచేత పై ఉదాహరణలో గ్రంథాలయం అపాదానకారకం.

అపాదానే పఞ్చమీ (అ.2-3-28)

అపాదానకారకమునకు పంచమీవిభక్తి ప్రయోగించబడుతుంది. పై ఉదాహరణలో కస్మాత్? కరండకాత్ అన్న దగ్గర కరండకాత్ అనేది కరండక శబ్దానికి పంచమీవిభక్తి ఏకవచనరూపం.

(6) క్రియకు ఆధారమైనవస్తువుకు గల సంబంధం

ఇది అధికరణకారకము.

ఆధారో ఽధికరణమ్ (అ.1-4-45)

ఆధారమే అధికరణము. సప్తమ్యధికరణే చ (అ.2-3-36)

అధికరణకారకంలో సప్తమీ విభక్తి ప్రయోగింపబడుతుంది. పై ఉదాహరణలో కస్మిన్?, ఆపణే దగ్గర ఆపణే అనునది ఆపణ శబ్దం యొక్క సప్తమీ ఏకవచనం.

విభక్తులలో సంబోధనాన్ని తెలిపే సంబోధన ప్రథమావిభక్తికి, సంబంధాన్ని తెలిపే షష్ఠీవిభక్తికి కారకాలతో సంబంధం లేదు.

సంబోధనసంబంధాలు క్రియతో అన్వయించవు కాబట్టి కారకాలు కావు.

2.5.1. కర్తృ కారకం

కృ ధాతువుకి (డుకృఞ్ కరణే,తనాది, ఉభయపది) కర్తృవాచకమైన తృచ్ ప్రత్యయం చేరగా కర్తా పదం నిష్పన్నమైంది.

కారకమనే సంజ్ఞ అన్ని కారకాలకు ఉన్నప్పటికీ కర్తృకారకమునకే పూర్తిగా అన్వయిస్తుందని భర్తృహరి అభిప్రాయం.

నిష్పత్తి మాత్రే కర్తృత్వం సర్వత్రై వాస్తికారకే

తదధీన ప్రవృత్తి త్వాత్ ప్రవృత్తానాం నివర్తనాత్ (వాక్య .3-99)

కారకాలన్నింటిలో కర్తృకారకానికి స్వతంత్ర కారకం అని పేరు. అందుకే వ్యాకరణమునిత్రయంలో సూత్రకారుడిగా ప్రశస్తికెక్కిన పాణిని **స్వతన్త్రః కర్తా** (అ.1-4-54) అన్నారు.

ప్రధానీభూతమైన ధాత్వర్థాన్ని ఆశ్రయించినవాడు కర్త. క్రియను చేయటానికి లేదా చేయకపోవటానికి, ఎక్కువగా చేయటానికి కర్త స్వతంత్రుడు.

ధాతుప్రత్యయప్రత్యయాంతభిన్నమైనట్టి అర్థవంతమైన శబ్దస్వరూపానికి ప్రాతిపదిక అని పేరు.

అర్థవదధాతురప్రత్యయః

కృదన్త, తద్ధితాన్త, సమాసాలకు ప్రాతిపదికమను సంజ్ఞ ఉంది.

కృత్తద్ధిత సమాసాశ్చ (అ.1.2.46)

ప్రాతిపదికని ఉచ్చరించగానే ఏ అవయవ సంస్థానవిశేషం నియంగా ఉపస్థితమవుతుందో దానిని ప్రాతిపదికార్థం అంటారు.

ప్రాతిపదికార్థ మాత్రంలో శబ్దంపై ప్రథమావిభక్తి వస్తుంది. తిజ్ చే అనగా క్రియావిభక్తిచే కర్తృ, కర్మలు చెప్పబడినట్లయితే ఆ కర్తృకర్మ వాచకాలపై 'ప్రథమావిభక్తి' వస్తుంది.

కర్తరి ప్రయోగంలో కర్త క్రియచేత చెప్పబడటం వల్ల, కర్తృవాచకంపై ప్రథమావిభక్తి వస్తుంది.

ఉదా - బాలకః పుస్తకం పఠతి. (బాలుడు పుస్తకాన్ని చదువుతున్నాడు)

పై వాక్యంలో పఠతి(చదువుతున్నాడు) అనే క్రియాపదం ద్వారా బాలకః (బాలకుడు) అనే కర్తృపదం తెలుస్తుంది. అందుకే ఇక్కడ బాలకః అనే కర్తృపదం ప్రథమావిభక్తిలో ఉంది.

బాలకః – బాలక శబ్దం యొక్క ప్రథమావిభక్తి ఏకవచన రూపం.

కర్మణిప్రయోగములో కర్మ క్రియ చేత చెప్పబడటం వల్ల కర్మవాచకపదంపై ప్రథమావిభక్తి వస్తుంది.

ఉదా - బాలకేన పుస్తకం పఠితమ్. (బాలకుడి చేత పుస్తకం చదువబడింది)

పై వాక్యంలో పఠితమ్ (చదువబడింది) అనే క్రియాపదం ద్వారా పుస్తకం అనే కర్మపదం తెలుస్తుంది. అందుకే ఇక్కడ పుస్తకం అనే కర్తృపదం ప్రథమావిభక్తిలో ఉంది.

ఇక్కడ పేర్కొన్న కర్తరి, కర్మణి వాక్యాలలో పుస్తకం బాహీరంగా ఒకటే అయినా వ్యాకరణపరంగా కర్తరి వాక్యంలో ఉన్న పుస్తకం ద్వితీయావిభక్తిలో ఉండగా, కర్మణివాక్యంలో ఉన్న పుస్తకం ప్రథమావిభక్తిలో ఉంది.

పుస్తకశబ్దం ప్రథమా, ద్వితీయావిభక్తులలో ఏకవచనంలో పుస్తకం అనే ఉంటుంది.

లిఙ్గపరిణామ వచనమాత్రే ప్రథమా (అ.2-3-46)

2.5.2. కర్మకారకం

కృ ధాతువుకి (డుకృఞ్ కరణే,తనాది, ఉభయపది) భావ వాచకమైన మనిన్ ప్రత్యయం చేరగా కర్మపదం నిష్పన్నమైంది. (కర్మన్ ప్రాతిపదిక)

1. ధాత్వర్థ వ్యాపారాశ్రయం కర్త. ధాత్వర్థవ్యాపారానికి అనగా క్రియకి ఆశ్రయుడైన వాడు కర్త.

కర్తృనిష్ఠ క్రియాజన్యఫలాశ్రయః కర్మ

కర్తలోని క్రియవలన కలిగిన ఫలానికి ఆశ్రయం కర్మ.

కర్తురీప్సితతమం కర్మ (అ.1-4-49)

2. కర్మణి ద్వితీయా (అ.2-3-2) అనభిహితమైన (అనగా, తిజాదులచే చెప్పబడని) కర్మవాచకంపై ద్వితీయావిభక్తి వస్తుంది.

బాలః హరిం భజతి --- ప్రీత్యనుకూల వ్యాపారం భజ్ ధాత్వర్థం. ఈ వాక్యంలో వ్యాపారాశ్రయుడు బాలుడు, తద్వ్యాపారజన్య ఫలమైన ప్రీతికి ఆశ్రయుడు హరి. కాబట్టి హరి కర్మ. తిజ్ కర్త్రర్థకమవటంచేత కర్మ చెప్పబడలేదు. కాబట్టి కర్మవాచకమైన 'హరి' శబ్దంపై ద్వితీయావిభక్తి వస్తుంది.

3. అపాదానాదులచే అవివక్షితమైన కారకానికి కూడ కర్మ సంజ్ఞ ఉంటుంది. కాబట్టి ద్వితీయావిభక్తి వస్తుంది . **అకథితం చ** (అ.1-4-51)

కృష్ణః గాం దోగ్ధి పయః

ఈ వాక్యానికి కృష్ణుడు ఆవును పాలను పితుకుతున్నాడని అర్థం. కృష్ణుడు కర్త. పితకడం క్రియ. ఆవునుండి విభాగం పొందిన పాలు కర్మ. ఆవు అపాదానం. అపాదానానికి పంచమీవిభక్తి రాగా 'గోః పయః దోగ్ధి' అని ఉండాలి. కాని అపాదానమైన గోవును అపాదానంగా భావించకపోయినప్పుడు ఈ సూత్రం వలన కర్మసంజ్ఞ వస్తుంది. అందువల్ల ఆ కర్మవాచచకపదానికి ద్వితీయరావటం వల్ల 'కృష్ణః గాం దోగ్ధి పయః' అని అయ్యింది..

బలిం యాచతే వసుధామ్
తణ్డులాన్ ఓదనం పచతి
వ్రజం అవరుణద్ధి గామ్
వృక్షమవచినోతి ఫలాని
దేవదత్తం శతం జయతి
దేవదత్తం శతం ముష్ణాతి
అవినీతం వినయం యాచతే
గర్గాన్ శతం దణ్డయతి,

మాణవకం పన్థానం పృచ్ఛతి,
మాణవకం ధర్మం బ్రూతే,
క్షీరనిధిం సుధాం మథ్నాతి
గ్రామమ్ అజం నయతి

ఇక్కడ గవాదిశబ్దాలకు అపాదానాద్యవివక్షచే ద్వితీయ వచ్చింది. ఇక్కడి దుహ్, యాచ్, పచ్ మొదలైన ధాతువులన్నీ ద్వికర్మకాలు.

4. అధిపూర్వకాలైన శీజ్, స్థా, అస్ ధాతువుల ప్రయోగంలో, వాటి ఆధారం కర్మసంజ్ఞకం అవుతుంది. కాబట్టి 'ద్వితీయావిభక్తి' వస్తుంది. (ఆధారానికి సప్తమీవిభక్తి రావలసి ఉండగా, కర్మసంజ్ఞ చెప్పటం వల్ల ద్వితీయావిభక్తి వచ్చింది)

అధిశీజ్‌స్థాసాం కర్మ (సూ.1-4-46)

హరిః వైకుణ్ఠమ్ అధిశేతే, అధితిష్ఠతి, అధ్యాస్తే వా.

5. అభి, ని, పూర్వక పిశ్ ధాతువుయొక్క ఆధారం వికల్పంగా కర్మ సంజ్ఞను పొందుతుంది.

అభినిశశ్చ (సూ.1-4-47)

ఉదా:- సన్మార్గమ్ అభినివిశతే. వ్యవస్థిత విభాషనాశ్రయించటం వల్ల కొన్నిచోట్ల ఇది వర్తించదు. ఉదా:- 'పాపే అభినివేశః'

6. ఉప, అను, అధి, అజ్ పూర్వక వసధాతువుయొక్క ఆధారం కర్మ సంజ్ఞకమవుతుంది.

ఉపాన్వధ్యాజ్ వసః (సూ.1-4-48)

ఉపవసతి, అనువసతి, అధివసతి, ఆవసతి వా వైకుణ్ఠం హరిః

7. ఉభయతః, సర్వతః, ఉపర్యుపరి, అధోఽధః, అధ్యధి, ధిక్, అభితః, పరితః, సమయా, నికషా, హో, ప్రతి, అన్తర, అన్తరేణ అనే పదాలయోగం వల్ల ద్వితీయా విభక్తి వస్తుంది.

ఉభయతః కృష్ణం గోపాః (కృష్ణస్య)

సర్వతః కృష్ణం గోపాః (కృష్ణస్య)

ఉపర్యుపరిలోకం హరిః (లోకస్య)

అధోఽధో లోకం హరిః (లోకస్య)

అధ్యధిలోకం హరిః (లోకస్య)

ధిక్ కృష్ణాభక్తమ్ (అభక్తస్య)

అభితః కృష్ణమ్ (కృష్ణస్య)

పరితః కృష్ణమ్ (కృష్ణస్య)

గ్రామం సమయా (గ్రామస్య)

నికషా లఙ్కామ్ (లఙ్కాయాః)

హా కృష్ణాభక్తమ్ (అభక్తస్య)

బుభుక్షితం న ప్రతిభాతి కిఞ్చిత్ (బుభిక్షితస్య)

అన్తరా త్వాం మాం హరిః (తవ,మమ)

అన్తరేణ హరిం న సుఖమ్ (హరేః)

2.5.3. కరణకారకం

కృ ధాతువుకి (డుకృఞ్ కరణే) కరణార్థంలో ల్యుట్ ప్రత్యయం చేరగా కరణ శబ్దం సిద్ధించింది.

1. ఫలనిష్పతి వరకు క్రియలో ఏది ఉపకరిస్తుందో అది కరణం

సాధకతమం కరణమ్ (అ.1-4-42).

క్రియా సిద్ధిలో మిక్కిలి ఉపకరించే సాధనానికి కరణం అని పేరు.

2. కర్తృకరణాలు తిజాదులచే చెప్పబడనప్పుడు, తద్వాచకపదాలపై తృతీయావిభక్తి వస్తుంది.

కర్తృకరణయోః తృతీయా (అ.2-3-18)

ఉదా:- రామేణ బాణేన హతో వాలీ.

ప్రాణవియోగానుకూలావ్యాపారము హనధాత్వర్థం. తద్వ్యాపారాశ్రయుడైన రాముడు కర్త. వ్యాపారజన్యమైన ఫలం ప్రాణవియోగం. అటువంటి ప్రాణవియోగ రూపఫలాశ్రయుడు వాలి. కాబట్టి వాలి కర్త. 'హతః అనుచోట కృత్ప్రత్యయం (క్త ప్రత్యయం) కర్మార్థంలో వాడబడింది. కర్మ చెప్పబడింది కాబట్టి కర్మవాచకమైన 'వాలిన్' శబ్దంపై ప్రథమావిభక్తి వచ్చింది. వాక్యంలో క్రియచేత కర్త చెప్పబడలేదు. కాబట్టి కర్తృవాచకమైన 'రామ' శబ్దంపై తృతీయావిభక్తి వచ్చింది. ప్రాణవియోగరూప ఫలనిష్పత్తి వరకు హననక్రియలో ఉపకరించిన 'బాణం' కరణం. కాబట్టి కరణవాచకమైన 'బాణ' శబ్దంపై తృతీయావిభక్తి వచ్చింది.

3. ప్రకృతి, ప్రాయ, గోత్ర, సమ, విషమ, ద్విద్రోణ, సుఖ, దుఃఖ శబ్దాలపై తృతీయావిభక్తి వస్తుంది.

ఉదా:- ప్రకృత్యాచారుః, ప్రాయేణ యాజ్ఞికః, గోత్రేణ గార్గ్యః, సమేన ఏతి, విషమేణ ఏతి, ద్విద్రోణేన ధాన్యం క్రీణాతి, సుఖేన దుఃఖేన వా యాతి.

4. 'దివ్' ధాతుప్రయోగంలో కరణం వికల్పంగా కర్మ సంజ్ఞను కలిగి ఉంటుంది.

దివః కర్మ చ (అ.1-4-43) అక్షైః అక్షాన్ వా దీవ్యతి.

5. ఫలప్రాప్తిని సూచించేటప్పుడు, కాలాధ్వవాచకాలకు తృతీయావిభక్తి వస్తుంది.

అపవర్గే తృతీయా (అ.2-3-6)

ఉదా:- అహ్నా క్రోశేన వా అనువాకః అధీతః

ఫలప్రాప్తి లేకున్నచో ద్వితీయావిభక్తి వస్తుంది

ఉదా – మాసం అధీతః, న ఆయాతః

6. సహార్థకశబ్దయోగంలో, అప్రధాన వాచకంపై తృతీయావిభక్తి వస్తుంది.

సహయుక్తేఽప్రధానే (అ.2-3-19)

ఉదా:- పుత్ర్యా సహ ఆగతా మాతా.- తల్లి కూతురితో వచ్చింది. ఈ వాక్యంలో తల్లి ఆగమనమే ప్రధానం . కూతురు అప్రధానం. కాబట్టి పుత్రీశబ్దంపై తృతీయావిభక్తి వచ్చింది.

కొన్ని సందర్భాలలో సహార్థకశబ్దయోగం లేకున్నప్పటికీ తృతీయావిభక్తి వస్తుంది.

ఉదా:- వృద్ధో యూనా ఆగతః . ముసలి వాడు యువకునితో వచ్చాడు.

7. వికృతమైన ఏ అంగంచే అంగియొక్క వికృతి గుర్తింపబడునో అట్టి అంగవాచకంపై తృతీయావిభక్తి వస్తుంది.

యేనఙ్గ వికారః (అ.2-3-20)

ఉదా:- అక్ష్ణా కాణః – కళ్ళచే గుడ్డివాడు. ఇక్కడ కళ్ళు లేకపోవడం వల్ల గుడ్డివాడిగా పరిగణింపబడుతున్నాడు.

8. ఏదైనా ఒక లక్షణాన్ని సూచించే శబ్దంపై తృతీయావిభక్తి వస్తుంది.

ఇత్థం భూతలక్షణే (అ.2-3-21)

ఉదా:- జటాభిః తాపసః

ఇక్కడ జటలచే తాపసత్వం సూచింపబడింది. కాబట్టి 'జటా' శబ్దంపై 'తృతీయా విభక్తి' వచ్చింది.

9. సంపూర్వక జ్ఞా ధాతువుయొక్క కర్మకు తృతీయావిభక్తి వికల్పంగా వస్తుంది.

సంజ్ఞోఽన్యత్వరస్యాం కర్మణి (అ.2-3-22)

పిత్రా సంజానీతే

తృతీయావిభక్తి రాని పక్షంలో పితరం సంజానీతే అని అవుతుంది.

10. హేత్వర్థంలో తృతీయా విభక్తి వస్తుంది.

హేతౌ తృతీయా (అ.-3-23)

ఫలం, ఫలకారణం కూడ హేతువుగానే గ్రహించబడతాయి.

వ్యాపార రహితమైన ద్రవ్యాదిసాధారణమైనది హేతువు

దణ్డేన ఘటః - ఘటోత్పతికి కారణం దండం

పుణ్యేన దృష్టః హరిః – హరిని దర్శించటానికి కారణం పుణ్యం

అధ్యయనేన వసతి - నివాసానికి ఫలం అధ్యయనం.

క్రియాపదం ప్రయుక్తం కానప్పటికీ, గమ్యమాన క్రియవలనకూడ కారకవిభక్తి కలుగుతుంది.

ఉదా:- అలం శ్రమేణ (సాధ్యం నాస్తి అని అధ్యాహార్యము) శతేన వత్సాన్ పాయయతి పయః (శతేన పరిచ్ఛిద్య అని అధ్యాహార్యము)

11. అశిష్ట వ్యవహారంలో 'దా' ధాతుప్రయోగంలో చతుర్థ్యర్థంలో తృతీయావిభక్తి వస్తుంది.

ఉదా:- దాస్యా సంయచ్ఛతే కాముకః

(కాముకుడు దాసికి ఇచ్చుచున్నాడు)

2.5.4. సంప్రదానకారకం

సమ్, ప్ర పూర్వక దా ధాతువుకి ల్యుట్ ప్రత్యయం చేరగా సంప్రదానం శబ్దం నిష్పన్నమైంది.

1. కర్త దానక్రియాకర్మచేత దేనిని ఉద్దేశిస్తున్నాడో అది సంప్రదానం అవుతుంది. దానప్రతిగ్రహీతకి సంప్రదాన సంజ్ఞ వస్తుంది.

2. అనభిహిత సంప్రదానవాచకంపై చతుర్థీవిభక్తి వస్తుంది.

చతుర్థీ సంప్రదానే (అ.2-3-13) ఉదా:- విప్రాయ గాం దదాతి. దానక్రియలో కర్మ గోవు. కర్త గోవుకు విప్రునితో సంబంధాన్ని కోరుతున్నాడు. కాబట్టి విప్రుడు సంప్రదానం.

అతడు తిఙ్గాదులచే చెప్పబడలేదు. కావున సంప్రదానవాచక విప్రశబ్దంపై చతుర్థీవిభక్తి వచ్చింది.

క్రియచే అభిప్రేతమైనది కూడ సంప్రదానమవుతుంది.

ఉదా:- జాయా పత్యే శేతే. భార్య భర్తకొరకు శయనించుచున్నది.

శయనక్రియాభిప్రేతుడైన 'పతి' సంప్రదానమవటం వలన చతుర్థీవిభక్తి వచ్చింది.

యజధాతు కర్మకు కరణసంజ్ఞ, సంప్రదానమునకు కర్మసంజ్ఞ వస్తుంది.

ఉదా:- పశునా రుద్రం యజతే. త్యాగానుకూల వ్యాపారం యజధాత్వర్థం. త్యాగరూపఫలాశ్రయమైన పశువు కర్మ. దానికి కరణసంజ్ఞచే తృతీయావిభక్తి వచ్చింది. కర్మోద్దిష్టుడైన రుద్రుడు సంప్రదానం. దానికి కర్మసంజ్ఞచే ద్వితీయావిభక్తి వచ్చింది.

3. రుచ్యర్థధాతుప్రయోగంలో సంతోషాన్ని పొందే వానికి సంప్రదాన సంజ్ఞ వస్తుంది.

రుచ్యర్థానాం ప్రీయమాణః (అ.1-4-33)

ఉదా:- హరయే రోచతే భక్తిః

భక్తిచే సంతోషాన్ని పొందే వాడు 'హరి' కాబట్టి హరి సంప్రదానం. అందువల్ల చతుర్థీ విభక్తి వచ్చింది.

4. కొన్ని విశేషధాతువుల ప్రయోగం వలన కర్మ సంప్రదానమై, చతుర్థీవిభక్తిని పొందుతుంది.

1. గోపే సశిరాత్ కృష్ణాయ శ్లాఘతే, హ్నుతే, తిష్ఠతి, శపతే వా.
2. పుష్పేభ్యః స్పృహయతి
3. హరయే క్రుధ్యతి, ద్రుహ్యతి, ఈర్ష్యతి, అసూయతి వా.
4. కృష్ణాయ రాధ్యతి, ఈక్షతే

5. ప్రతి, ఆజ్ పూర్వక శ్రుధాతు ప్రయోగంలో , పూర్వంలో ఉన్న ప్రవర్తన వ్యాపారకర్తకు

సంప్రదానసంజ్ఞ కలుగుతుంది.

విప్రాయ గాం ప్రతిశృణోతి, ఆశృణోతి .

ఇక్కడ విప్రప్రార్థనారూపమైన వ్యాపారానికి కర్త విప్రుడు. ఈ కర్తృపదం ప్రతిశ్రవణానికి ముందున్నది. కాబట్టి విప్రుడికి సంప్రదాన సంజ్ఞరావటం చేత చతుర్థీవిభక్తి వచ్చింది.

6. అను, ప్రతి పూర్వకమైన గృధాతు ప్రయోగంలో పూర్వ వ్యాపారకర్తకి సంప్రదానత్వం వస్తుంది. ఉదా:- హోత్రే అనుగృణాతి, ప్రతిగృణాతి.

మొదట హోత అడగగా, తర్వాత అధ్వర్యుడతనిని ప్రోత్సహిస్తాడు. కాబట్టి పూర్వ వ్యాపారకర్త అయిన 'హోతకు' సంప్రదానసంజ్ఞ కవగటం చేత చతుర్థీవిభక్తి వచ్చింది.

7. 'ధారయతి' ప్రయోగంలో ఉత్తమర్ణుడికి సంప్రదానసంజ్ఞ వస్తుంది.

ధారేరుత్తమర్ణః (అ.1-4-35)

భక్తాయ ధారయతి మోక్షం హరిః (భక్తుడు కొరకు మోక్షాన్ని ధరింపచేస్తున్నాడు హరి) ఈ వాక్యంలో భక్తుడు ఉత్తమర్ణుడు. అందువల్ల భక్తుడికి సంప్రదాన సంజ్ఞ వచ్చింది. సంప్రదాన సంజ్ఞ రావటం వల్ల చతుర్థీవిభక్తి వచ్చింది.

8. తాదర్థ్యంలో చతుర్థీవిభక్తి వస్తుంది.

తాదర్థ్యం అనగా దాని కొరకు అని అర్థం.

ముక్తయే హరిం భజతి. (ముక్తి కొరకు హరిని భజిస్తున్నాడు) ఈ వాక్యంలో హరిని ముక్తి కోసం భజిస్తున్నాడు. కాబట్టి ముక్తికి చతుర్థీవిభక్తి వచ్చింది.

9. క్రియార్థం క్రియ ఉపపదంగా ఉండగా వచ్చే తుమున్ అంత ప్రయోగం లేనప్పటికీ, దానియొక్క కర్మకు చతుర్థీవిభక్తి వస్తుంది.

క్రియార్థోపపదస్య చ కర్మణి స్థానినః (అ. 2-3-14)

ఫలేభ్యః యాతి, (ఫలాని ఆహర్తుం యాతి ఇత్యర్థః) పండ్లను తెచ్చుటకొరకు వెళ్తున్నాడు. 'తెచ్చుట' అనే క్రియకోసం వెళ్ళుట అనే క్రియ జరుగుతుంది. కాబట్టి 'తెచ్చుట' అనే క్రియావాచక ధాతువుకు 'తుమున్' వస్తుంది. (ఆహర్తుం) ఇక్కడ కర్మ పండ్లు, ఆ కర్మకు చతుర్థీవిభక్తి చెప్పబడింది.

10. నమః, స్వస్తి, స్వాహా, స్వధా, అలమ్, వషట్ – శబ్దాల యోగంలో చతుర్థీవిభక్తి వస్తుంది.

ఉదా:- హరయే నమః, ప్రజాభ్యః స్వస్తి; అగ్నయే స్వాహా; పితృభ్యః స్వధా; దైత్యేభ్యో హరిరలమ్, ఇన్ద్రాయ వషట్.

ఇటువంటి పదాలతో కలసి ఉండటంచేత వచ్చిన విభక్తి అవటం వలన దీనికి ఉపపదవిభక్తి అని పేరు.

ఉపపదవిభక్తి కంటె కారకవిభక్తి బలీయమైంది.

ఉపపదవిభక్తేః కారకవిభక్తిః బలీయసీ

ఉదా:- మునిత్రయం నమస్కృత్య

నమస్కరోతి దేవాన్

ఇక్కడ క్రియాపదప్రయోగం ఉండటం వల్ల, క్రియాజన్య ఫలాశ్రయమైంది కర్మ అవుతుంది. అందువల్ల కర్మవాచక 'దేవ' శబ్దానికి ద్వితీయావిభక్తి వస్తుంది. ఇది కారకవిభక్తి.

నమశ్శబ్దయోగం వల్ల (నమః దేవేభ్యః) వచ్చే చతుర్థీవిభక్తి ఉపపదవిభక్తి. ఇక్కడ ఉపపదవిభక్తిని బాధించి కారకవిభక్తే వచ్చింది.

2.5.5. అపాదానకారకం

అప, ఆ ఉపసర్గ పూర్వక దా ధాతువుకి భావవాచకమైన ల్యుట్ ప్రత్యయం చేరగా అపాదనం పదం నిష్పన్నమైంది.

1. అపాదీయతే పృథక్ క్రియతే అని అపాదానానికి నిర్వచనం. వేరు చేయునది అని అపాదానానికి అర్థం.

ధ్రువమపాయే అపాదానమ్ (అ.1-4-24)

విభాగక్రియలో (వేర్పాటు) అవధిభూతమైన దానికి అపాదాన సంజ్ఞ వస్తుంది.

విభాగానుకూల క్రియాశూన్యమైనదీ, విభాగాశ్రయమైనది అపాదానం.

2. అనభిహితమైన అపాదాన వాచకంపై పంచమీవిభక్తి వస్తుంది

అపాదానే పఞ్చమీ (అ.2-3-28).

ఉదా:- నగరాత్ ఆయాతి. నగరం నుండి వస్తున్నాడు.

పూర్వదేశ విభాగానుకూల వ్యాపారం 'ఆయాతి' ధాత్వర్థం. విభాగశ్రయమైన నగరం అపాదానం. కాబట్టి నగరానికి పంచమీ విభక్తి వచ్చింది.

అలాగే , ధావతో అశ్వాత్ పతతి. పరుగెత్తే గుఱ్ఱం నుండి పడుతున్నాడు.

ఇచట అధః పతనానుకూల వ్యాపారరహితం, విభాగాశ్రయం అయిన పరుగెత్తే గుర్రం అపాదానం . కాబట్టి అశ్వశబ్దానికి పంచమీ విభక్తి వచ్చింది.

3. జుగుప్సా, విరామ, ప్రమాదార్థక ధాతుప్రయోగాలలోని కారకం అపాదానం అవుతుంది.

పాపాత్ జుగుప్సతే, విరమతి. ధర్మాత్ ప్రమాద్యతి.

4. భీ, త్రార్థక ధాతుప్రయోగంలో భయానికి కారణమైనది అపాదానం అవుతుంది.

భీత్రార్థానాం భయహేతుః (అ.1-4-25)

చోరాత్ బిభేతి . దొంగ వలన భయపడుతున్నాడు.

ఈ వాక్యంలో భయానికి కారణం దొంగ(చోరుడు). కాబట్టి 'చోర' శబ్దంపై పంచమీ విభక్తి వచ్చింది.

5. పరాపూర్వక జి ధాతువు ప్రయోగంలో, ఏది సహింపకశక్యం కాదో, దానికి అపాదానసంజ్ఞ వస్తుంది. ఉదా:- అధ్యయనాత్ పరాజయతే.

ఇచట సహింపలేకున్నది అధ్యయనం. కాబట్టి అది అపాదానం. దానిపై పంచమీ విభక్తి వచ్చింది.

6. వారణార్థకధాతు ప్రయోగంలో వారణేప్సితమైనది అపాదానమవుతుంది.

వారణార్థానామీప్సతః (అ.1-4-27)

ఉదా:- యవేభ్యః గాం వారయతి.

7. అన్య, ఆరాత్, ఇతర, ఋతే శబ్దాలతో, దిగ్వాచకాలతో, అఞ్చూత్తర పదాలతో, ఆచ్, అహి ప్రత్యయాంతాలతో యోగం ఉన్నప్పుడు పంచమీవిభక్తి వస్తుంది.

కృష్ణాత్ అన్యః (ఇతరార్థకము కూడ గ్రహింపవచ్చును)

కృష్ణాత్ ఇతరః, భిన్నః

వనాత్ ఆరాత్, ఋతే కృష్ణాత్, పూర్వో గ్రామాత్, గ్రామాత్ ప్రాక్, ప్రత్యగ్వా, దక్షిణా గ్రామాత్, దక్షిణాహి గ్రామాత్.

8. పృథక్, వినా, నానా అనుశబ్దాలతో యోగం ఉన్నప్పుడు తృతీయా, పంచమీ, ద్వితీయలు వాడవచ్చు.

రామేణ పృథక్, రామం పృథక్, రామాత్ పృథక్

రామేణ వినా, రామం వినా, రామాత్ వినా.

9. దూర, అన్తికార్థాలపై ద్వితీయా, తృతీయా, పంచమీ, సప్తములు వస్తాయి. గ్రామస్య దూరం, దూరేణ, దూరాత్, దూరే (వా)

2.5.6. అధికరణకారకం

అధి పూర్వక కృ ధాతువుకి అధికరణార్థంలో ల్యుట్ ప్రత్యయం చేరగా అధికరణం పదం నిష్పన్నమైంది.

అధిక్రియన్తే(క్రియాః) యస్మిన్ అని అధికరణశబ్ద నిర్వచనం. క్రియకి నివాసమైంది లేదా ఆశ్రయమైంది అధికరణం

1. కర్తృ, కర్మద్వారా, తన్నిష్ట క్రియకు ఆధారమైనది అధికరణం అవుతుంది.

ఆధారోఽధికరణమ్ (అ.1-4-45)

ఆధారం మూడు రకాలు

1. ఔపశ్లేషికం. 2. అభివ్యాపకం; 3. వైషయికం

1. ఔపశ్లేషికం

ఆధేయంతో సాక్షాత్సంయోగసంబంధం కలది ఔపశ్లేషికాధారం.

కటే ఆస్తే – మంచము నందు కూర్చొన్నాడు.

స్థాల్యాం పచతి - పాత్రలో వండుతున్నాడు

2. అభివ్యాపకం

ఆధేయం కనిపించకుండా, దేనిలో అంతా వ్యాపించి ఉంటుందో అది అభివ్యాపకాధారం.

తిలేషు తైలం అస్తి - తిలలలో తైలం ఉన్నది.

సర్వస్మిన్ ఆత్మా అస్తి - అన్నిటిలోనూ ఆత్మ ఉంది.

3. వైషయికం

ఆధార, ఆధేయాలు రెండూ కనిపించకుండా, కేవలం ఆలోచన ద్వారా తెలుస్తుంటే అలాంటి ఆధారం వైషయికం.

మోక్షే ఇచ్ఛా అస్తి - వైషయికము

2. అధికరణ వాచకాలపై సప్తమీ విభక్తి వస్తుంది

సప్తమ్యధికరణే చ (అ.2-3-36)

3. ఏ క్రియచేత క్రియాంతరం తెలియబడుతుందో , అటువంటి క్రియాశ్రయవాచకమైన శబ్దంపై సప్తమీ విభక్తి వస్తుంది.

ఉదా:- గోషు దుహ్యమానాసు గతః . ఈ వాక్యంలో'గతః' అనే క్రియ క్రియాంతరం (వేరొకక్రియ) అయిన 'దుహ్' అను క్రియచే తెలియబడుతుంది. "ఆవులు పితుకబడుతున్నవి అవుచుండగా వెళ్ళెను" అని అర్థం. ఇందు గోషు దుహ్యమానాసు అనుసప్తమ్యన్తాలకు ప్రథమన్తార్థం చెప్పబడింది. దీనినే సతిసప్తమి అని వ్యవహరింతురు.

ఉదా: స్త్రీషు దుష్టాసు, హన్యమానే శరీరే, వయసి గతే,

శుష్కే నీరే, క్షీణే విత్తే, జ్ఞాతే తత్త్వే

4. జాతిగుణక్రియా సంజ్ఞలచే ఒక సముదాయం నుండి ఒకదానిని వేరుచేసి చెప్పడాన్ని నిర్ధారణం అంటారు. దేనినుండి వేరు చేయబడుతుంటే తద్వాచక పదానికి షష్ఠీ సప్తములు వస్తాయి.

యతశ్చ నిర్ధారణమ్ (అ.2-3-41).

నృణాం నృషు వా బ్రాహ్మణః శ్రేష్ఠః (నరులలో లేదా నరులందు బ్రాహ్మణుడు శ్రేష్ఠుడు)

గవాం గోషు వా కృష్ణా బహుక్షీరా (గోవులలో లేదా గోవులందు కృష్ణజాతి ఎక్కపవపాలనిచ్చేది)

గచ్ఛతాం గచ్ఛత్సు వా ధావన్ శీఘ్రః (వెళ్ళేవారిలో లేదా వెళ్ళే వారందు పరిగెత్తేవాడు ముందంజలో ఉంటాడు)

ఛాత్రాణాం ఛాత్రేషు వా రమాకాంతః పటుః (విద్యార్థులలో లేదా విద్యార్థులందు రమాకాంత్ పటుత్వం కలవాడు)

2.5.7 కారకత్వం లేని కొన్ని ఇతర అంశాలు

1. కారకప్రాతిపదికార్థవ్యతిరిక్తమైన, స్వస్వామి భావాది సంబంధ మాత్రమలో షష్ఠీ విభక్తి వస్తుంది.

షష్ఠీ శేషే (అ.2-3-50)

ఉదా:- రాజ్ఞః పురుషః

కర్మాదులకుకూడ సంబంధమాత్ర వివక్షచే షష్ఠీవిభక్తి వస్తుంది.

సతాం గతమ్

సర్పిషో జానీతే - కరణస్య సంబంధమాత్ర వివక్షా

మాతుః స్మరతి కర్మణః - కర్మణః సంబంధమాత్ర వివక్షా

ఏధోదకస్య ఉపస్కురుతే

భజే శమ్భోశ్చరణయోః

ఫలానాం తృప్తః

2. హేతుశబ్ద ప్రయోగంలో హేతువు సూచింపబడేటప్పుడు షష్ఠీవిభక్తి వస్తుంది..

అన్నస్య హేతోః వసతి, అన్నస్య వసతి.

3. నిమిత్తశబ్దం లేదా తత్పర్యాయపదం ప్రయోగించినప్పుడు దాదాపు అన్ని విభక్తులూ వస్తాయి.

కిం నిమిత్తం వసతి, కేన నిమిత్తేన వసతి, కస్మై నిమిత్తాయ వసతి,

కిం కారణం, కో హేతుః, కిం ప్రయోజనమ్, ఇత్యాది

4. కృదన్త యోగంలో కర్తృ కర్మ వాచకాలకు షష్ఠీవిభక్తి వస్తుంది.

కృష్ణస్య కృతిః, జగతః కర్తా (మనః)

5. కృద్ యోగంలో కర్తృ, కర్మ వాచకాలు రెండూ ఉన్నప్పుడు, కర్మ వాచకంమీదనే షష్ఠీవిభక్తి వస్తుంది.

ఆశ్చర్యో గవాం దోహో అగోపేన

6. అధికరణవాచకమైన ప్రత్యయాన్తయోగంలో షష్ఠీవిభక్తి వస్తుంది.

ఇదం ఏషాం ఆసితం, శయితం, గతం, భుక్తం వా.

తృతీయ ప్రకరణం

కారకము – విభక్తి - తెలుగువ్యాకరణాలు

తెలుగుభాషానిర్మాణాన్ని వింగడించి చెప్పిన తెలుగువ్యాకరణ గ్రంథాలను రచనావిధానం ఆధారంగా ఐదు రకాలుగా విభజించవచ్చు.

1. **సంస్కృత శ్లోకాత్మకాలు -** ప్రపంచంలో అమరవాణిగా గైర్వాణిగా వాసికెక్కిన సంస్కృతభాషలో శ్లోకాలరూపంలో తెలుగుభాషని విశేషంగా వ్యాకరించిన గ్రంథాలు ఉన్నాయి.

   ఉదా - ఆంధ్రశబ్దచింతామణి(11.శ)

   వికృతివివేకము(13.శ)

   ఆంధ్రకౌముది(18.శ)

   వైకృత చంద్రిక(18.శ)

   త్రిలింగశబ్దానుశాసనము(13.శ)

   హరికారికావళి(19.శ)

2. **ఆంధ్ర పద్యాత్మకాలు** – భావాన్ని భద్రపరచడానికి పద్యం భద్రపేటిక అని మన ప్రాచీన కవులు భావించారు. అందువల్లనే కావ్యవాఙ్మయం పద్యకళతో భాసిస్తుంది. వ్యాకర్తలు కూడా పద్యాలరూపంలో తెలుగుభాషని వ్యాకరించారు.

   ఉదా - ఆంధ్రభాషాభూషణము(13.శ)

   ఆంధ్రకౌముది (17.శ)

   కవిసంశయవిచ్ఛేదము (18.శ)

   పట్టాభిరామపండితీయము (19.శ)

   పద్యాంధ్రవ్యాకరణము ((19.శ)

3. సంస్కృతాంధ్ర సూత్రాత్మకాలు– సంస్కృతభాషలోని శాస్త్రవాఙ్మయంలో సూత్ర, వార్తిక, భాష్యసంప్రదాయాలు ఉన్నాయి. శాస్త్రాలకు సంబంధించిన మూల అంశాలు సూత్రాల రూపంలో ఉంటాయి. వాటిలోని అంశాలకు పూరణ,వివరణ, వ్యాఖ్యా గ్రంథాలుగా వార్తిక, భాష్యగ్రంథాలు భాసిస్తున్నాయి.

ఉదా - ఆంధ్ర వ్యాకరణ సంగ్రహము

ఆంధ్ర శబ్దశాసనము

బాలవ్యాకరణము

ప్రౌఢవ్యాకరణము

సులభవ్యాకరణము,

వ్యావహారికభాషా వ్యాకరణము

ముక్తలక్షణకౌముది.

4. ఆంధ్ర వచనాత్మకాలు - పద్యసూత్రాత్మకంగా కాకుండా వచనంలో రచించబడిన వ్యాకరణాలు ఈ విభాగానికి చెందుతాయి.

ఉదా. ఆంధ్రకావ్యార్ణవోడుపము,

ప్రామాణికాంధ్ర వ్యాకరణము

5. ఏకదేశి వ్యాకరణాలు – వ్యాకరణ గ్రంథాలు వివరించే నిర్దిష్ట అంశాలలో ఏదేని ఒక అంశాన్ని విషయంగా స్వీకరించి రచించబడిన వ్యాకరణ గ్రంథాలు ఏకదేశి వ్యాకరణ గ్రంథాలుగా పరిగణించబడుతున్నాయి.

ఉదా - అక్షరగుచ్ఛము

అర్ధానుస్వారతత్త్వము

విభక్తి చంద్రిక

లింగభేద శతకము

ఆంధ్రధాతుమాల

3.1. కారకము – విభక్తి - సంస్కృతంలో ఉన్న తెలుగు వ్యాకరణాలు

సంస్కృతంలో ఉన్న తెలుగువ్యాకరణాలలో మొదటిది ఆంధ్రశబ్దచింతామణి. ఈ గ్రంథానికి తెలుగులో అనేక వ్యాఖ్యానాలు వచ్చాయి.

నన్నయభట్టారకృతంగా చెప్పబడుతున్న వ్యాకరణ గ్రంథం ఆంధ్రశబ్దచింతామణి.

తొలితరం తెలుగు వ్యాకరణ గ్రంథాలు తెలుగు భాషలోని విభక్తివ్యవస్థ సంస్కృతభాషలోని విభక్తి వ్యవస్థ ఒకే విధంగా ఉంటాయని పేర్కొన్నాయి.

ఆంధ్రశబ్ద చింతామణి **సర్వవిభక్తిస్సంస్కృత తుల్యా** (హలంత-36) అని పేర్కొనింది. ఆంధ్రశబ్ద చింతామణి సంస్కృత కారకాన్ని అనుసరించి తెలుగువిభక్త్యర్థాన్ని తెలిపింది.

మండ లక్ష్మీనృసింహ కవి కూడా సంస్కృతవ్యాకరణంలోని కారకాలు తెలుగు వ్యాకరణంలోని కారకాలు సమానమి చెప్పాడు.

కర్తృ కర్మాదికం సమమ్. (త్రి.శ. శా - కారక.1)

అస్మిన్ త్రిలింగశాస్త్రే కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమం స్యాత్ (త్రి.శ. శా-కారక.1 వృత్తి)

తెలుగులోని తత్సమాల విషయంలోనే కాక తద్భవ, దేశ్యాల విషయంలో కూడా సంస్కృతంలోని కారక వ్యవస్థే ఉందని మండ లక్ష్మీనృసింహ కవి చెప్పాడు.

తత్సాదేశ్చ (త్రి.శ. శా -కారక.2)

తత్సమతద్భవదేశ్యానాం చ సమానం కారకాదికం స్యాత్. (త్రి.శ. శా -కారక.2 వృత్తి)

ఆంధ్రశబ్ద చింతామణి సంస్కృతకారక వ్యవస్థ లాగానే తెలుగు కారకవ్యవస్థ ఉంటుందని చెప్పినప్పటికీ తెలుగు కారకవ్యవస్థని దృష్టిలో ఉంచుకొని ఒకొక చోట మరొకవిభక్తిని విధించుకోవాలి అని కూడ నిర్దేశించింది .

అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా (ఆం. శ. చిం.హలం - 37)

తెలుగులోని విభక్తి వైవిధ్యాన్ని గ్రహించిన మంచెళ్ళ వాసుదేవ కవి తెలుగులోని విభక్తులు తమ స్వలక్షణాలతో పాటుగా సంస్కృత ప్రాకృత వ్యాకరణ లక్షణాలను కూడా కలిగి ఉన్నాయన్నారు.

బహుళం విభక్తి ర్యథాస్థానమ్ (వై. చం - విభక్త్యర్థ .1)

వృ: స్వకారాకస్థాన మనతిక్రమ్య సంస్కృతవత్ ప్రాకృతవచ్చ అత్ర బహులం విభక్తి ర్భవతి

ప్రథమా విభక్తి

డు, ము, వు, లు అనునవి ప్రథమ విభక్తి ప్రత్యయాలు. వీటిలో డు, ము, వు అనునవి ఏకవచన ప్రత్యయాలు కాగా లు అనేది బహువచన ప్రత్యయం.

డుమువులవః ప్రథమా స్యాత్ (ఆం. శ.చి - 3-1)

డుమువులవః ప్రథమాయాః (త్రి. శ. శా –శబ్ద.3)

ప్రథమావిభక్తేః డు,ము,వు,లు ఏతే స్యుః

తిఙాద్యభిహితే కర్తరి కర్మణి చ ప్రథమా.

తె.వృ:కర్తయు, కర్మయు తిఙ్ - కృత్-తద్ధిత-సమాసములచేఁ జెప్పఁబడినపుడు వానికి ప్రథమావిభక్తి వచ్చును. హరి రక్షింపుచున్నాఁడు(తిఙభిహితమునకు మాత్ర ముదాహరణము లీయఁబడినవి. తక్కినవాని కుదాహరణములు: కృత్-రాముఁడు. రక్షకుడు. తద్ధిత – రాముడు దాశరథి. సమాస-విష్ణువు చక్రపాణి).

సంబోధన ప్రథమావిభక్తి

ఓయి, ఓరి, ఓసి అనునవి సంబోధన ప్రథమావిభక్తి ప్రత్యయాలు

ఓయీత్యామంత్రణం చ వికృతౌ స్యాత్ (ఆం. శ. చిం - 3-2)

ఓదామంత్రణే (త్రి. శ. శా . శబ్ద-16)

వికృతౌ ఓత్స్యాదామంత్రణే. ఓ రామ, ఓ జానకీ

పూజ్యతుచ్ఛానాం చ యసిరయః

పూజ్యతుచ్ఛానాం చ సంబుద్ధౌ ఓకారాత్పరతః క్రమేణ యి,సి,రి స్యుః, ఓయి రామచంద్ర, ఓసి కులద్రోహి, ఓరి దుష్టాత్మ ఇత్యాది. (త్రి. శ. శా. శబ్ద-17)

ద్వితీయావిభక్తి

ని, ను, ల, కూర్చి, గురించి అనునవి ద్వితీయావిభక్తి ప్రత్యయాలు.

కూర్చిలనునయో భవేద్ద్వితీయా తు (ఆం.శ.చి-3-2)

కూర్చిలనునయో ద్వితీయాయాః (త్రి. శ. శా. - శబ్ద-4)

ద్వితీయోవిభక్తేః కూర్చి, ల, ను, ని – ఏతే స్యుః

తిజాద్యనభిహితే కర్మణి ద్వితీయా

తె.వృ: కర్మ తిజాదులచేఁ జెప్పఁబడునపుడు దానికి ద్వితీయావిభక్తి వచ్చును. హరిని భజింపుచున్నాఁడు.

వృ: హేతౌ విదీయామానాయాః టాస శ్చేసీతి కథ్యతే

కర్మప్రవచనీయస్య కూర్చీ త్యాదేశ ఉచ్యతే. (అం.శ. చిం. 3-18 "కర్మ ప్రవచనీయకే కూర్చిః" కర్మక్రియాం ప్రోక్తవంతః కర్మప్రవచనీయాః తేన సంప్రతిక్రియానద్యోతయం తీతి లభ్యతే. అనగా ఒక క్రియలోపించి యుండుటను సూచించునని కర్మప్రవచనీ యములు. జపముఁ గూర్చి – జపము (చేయుట) గూర్చి.)

జడతఁజేసి బద్దుఁడు జపముఁ గూర్చి వర్షము.

తె.వృ: హేతువున విధింపఁబడు తృతీయకు 'చేసి' వర్ణకమగును. కర్మ ప్రవచ నీయమునకు 'కూర్చి' వర్ణక మాదేశమగును. జడతఁజేసి బద్ధుఁడు . జపముఁగూర్చి వర్షము.

తృతీయావిభక్తి

చేత, తోడ, మై, అరు, పొంటె అనునవి తృతీయావిభక్తి ప్రత్యయాలు

తో చేత తోడ చే స్యుః తృతీయాయాః (ఆం.శ.చి - 3.1)

చేత, మై తృతీయాయాః(త్రి. శ. శా. – శబ్ద.5)

తృతీయావిభక్తేశ్చేత. మై ద్వావేతౌ స్తః

అరు,తోడ,పొంటె సహార్థే టాసః (త్రి. శ. శా. - శబ్ద.6)

తృతీయావిభక్తేస్సహార్థే అరు, తోడ, పొంటె స్యుః

అరు, తోడ, పొంటె సహార్థంలో ప్రవర్తిల్లుతాయి.

మండలక్ష్మీనృసింహకవి అరు, పొంటె, మై అనే విలక్షణమైన విభక్తి ప్రత్యయాలను పేర్కొన్నాడు.

వృ: రామునిచేత నసుర వధింపఁబడుచున్నాఁడు. బాణముచే వధింపఁబడుచున్నాఁడు. తిజాద్యనభిహితే కర్తరి కరణే చ తృతీయా

తె.వృ: కర్తయు, కరణమును తిజాదులచేఁ జెప్పఁబడునప్పుడు తృతీయావిభక్తి వచ్చును. రామునిచేత నసుర వధింపఁబడుచున్నాఁడు. బాణముచే వధింపఁబడుచున్నాఁడు.

సహార్థే తో తోడ (వై. చం. వి -9)

వృ: "సహయుక్తేఽప్రధానే" ఇత్యత్ర అప్రధానే విహితాయాః తృతీయాయాః స్థానే తో, తోడ ఇత్యేతౌ భవతః శిష్యులతో వచ్చె, శిష్యుల తోడ వచ్చె.

తె.వృ: "సహయుక్తేఽప్రధానే" (అ.2.3.19) అను సూత్రము ప్రకారము అప్రధానమునందు విధింపఁబడిన తృతీయావిభక్తి స్థానమునతో, తోడ అనునవి వచ్చును. శిష్యులతో వచ్చె; శిష్యులతోడ వచ్చెను.

వృ: క్వచి దాఖ్యాతృయోగేఽపి ధర్మశాస్త్రము వశిష్ఠునితోఁ జదివె.

తె.వృ: ఒకానొకనచో ఆఖ్యాతతో (గురువుతో) యోగమున్నపుడు గూడ తో, తోడలు వచ్చును. ధర్మశాస్త్రము వశిష్ఠునితోఁ జదివె.

చతుర్థీవిభక్తి

కొఱకు, కై, పొంటెన్ అనునవి చతుర్థీవిభక్తి ప్రత్యయాలు

కొఱకు, కై, చతుర్థ్యాః స్తః (ఆం. శ. చిం - 3.1)

కై, కొఱకూ చతుర్థ్యాః. (త్రి. శ. శా. – శబ్ద.9)

చతుర్థీవిభక్తేః కై, కొఱకూ ఏతౌ స్తః

వృ: విప్రునికొఱకు గోవు. వృ: విప్రునికొఱకు గోవు నిచ్చుచున్నాఁడు. సంప్రదానే చతుర్థీ.

(చతుర్థీ సంప్రదానే (అ. 2.3.13))

తె.వృ: సంప్రదానమున చతుర్థీ విభక్తి వచ్చును. విప్రుని కొఱకు గోవు నిచ్చుచున్నాఁడు.

పంచమీవిభక్తి

ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల, వలన, పట్టి, కంటె అనునవి పంచమీవిభక్తి ప్రత్యయాలు.

పట్టి వలన కంటె ఇతి పంచమీ (ఆం.శ.చిం - 3-2)

ఉంచ్యుండి, గుండా, వంక, వల్ల, వలనాః పంచమ్యాః (త్రి. శ. శా.. శబ్ద - 10)

పంచమీవిభక్తేః ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల, వలన ఏతే స్యుః

నిర్ధారణే కన్న, కంటె (త్రి. శ. శా.. శబ్ద-11)

అన్యారాద్యర్థవాచకపదే పరే నిర్ధారణార్థే పంచమీవిభక్తేః కన్న, కంటె ద్వౌ స్తః

పట్టిశ్చ గుణే హేతౌ

గుణే హేతౌ జసిసః పట్టిః స్యాత్

వృ: పాపమువలన విరతుఁడయ్యె. అపాదానే పంచమీ. (అపాదానే పంచమీ (అ. 2.3.28))

తె.వృ: అపాదానమున పంచమీ విభక్తి వచ్చును. పాపము వలన విరతుఁడయ్యె

కంటేఽన్యారాదాదేః (అం.శ. చిం.3-31 "కంటేఽన్యారాదాదేః") (వై. చం. వి -10)

వృ: అన్యారాదితరేత్యాదినా విహితాయాః పంచమ్యాః కంటె ఇతి స్యాత్. రాముని కంటె నన్యుఁడు, శత్రులకంటె నితరులు.

తె.వృ: "అన్యారాదితరర్తేదిక్ శబ్దాంచూత్తరపదా జాహియుక్తే" (అ.2.3.29) అను నాద్యవ్యాకరణ సూత్రముచే విధింపఁబడిన పంచమికి 'కంటె' వర్ణకమగును. రాముని కంటెనఁన్యుడు. శత్రుల కంటె నితరులు.

పట్టిగుణే హేతౌ (అం.శ. చిం. 3-30 "పట్టితి తు పంచమీ గుణే హేతౌ.") (వై. చం. వి -12)

వృ: గుణే హేతౌ సతి "విభాషా గుణేఽస్త్రియా" మిత్యనేన విహితాయాః పంచమ్యాః పట్టీతి స్యాత్.

తె.వృ: గుణము హేతువగునపుడు "విభాషా గుణేఽస్త్రియామ్" (అ.2.3.25) అను నాద్యవ్యాకరణ సూత్రముఁచే జెప్పబడిన పంచమీ విభక్తికి 'పట్టి' వర్ణక మగును.

అద్రుతే సుపి

వృ: అద్రుతే సుపి పరే నుమ్ స్యాత్. జాడ్యముఁబట్టి బద్ధుఁడు.

తె.వృ: ద్రుతముకాని సుబ్విభక్తి పరమైనప్పుడు నుమ్-ఆగమము వచ్చును. జాడ్యముఁబట్టి బద్ధుఁడు.

షష్ఠీవిభక్తి

కి, కు, లో, లోపల, యొక్క అనునవి షష్ఠీవిభక్తి ప్రత్యయాలు

అథ లోపల కి కు యొక్కాన్యా (ఆం. శ. చి - 3-2)

కి,కూ షష్ఠ్యా : (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద -14)

వృ: అన్నమునకు వసింపుచున్నాఁడు. హేతౌ ద్యోత్యే షష్ఠీ. (షష్ఠీ హేతు ప్రయోగే (పా. 2.3.26))

తె.వృ: హేతువు సూచింపఁదగినదగునప్పుడు షష్ఠీవిభక్తి వచ్చును. అన్నమునకు వసింపుచున్నాఁడు.

కి,కు

షష్ఠీవిభక్తేః కి,కూ ఏతౌ స్తః.

లో, లోపల

నిర్ధారణార్థంలో షష్ఠీవిభక్తి ప్రత్యయాలైన లో, లోపల వస్తాయి.

లో, లోపలౌ నిర్ధారణే (త్రి. శ. శా.. శబ్ద -15)

నిర్ధారణే షష్ఠీవిభక్తేః ఏతౌ స్తః రాజులలో రాముడు ఎక్కువ, చెలుల లోపల సీత మేటి.

నిర్ధారణార్థంలో షష్ఠికి లోపల వర్ణకం వస్తుంది.

యొక్క

శేషే యొక్కః (త్రి. శ. శా.. శబ్ద -16)

షష్ఠీసమాసవిగ్రహవాక్యే శేషషష్ఠ్యాః 'యొక్క' స్యాత్

సప్తమీవిభక్తి

అంద్వెందునాస్తు సప్తమీ (ఆం. శ. చిం - 3-2)

నాందూ చ (త్రి. శ. శా.. శబ్ద-19)

సప్తమీవిభక్తేః నాందూ స్తః వనమున, ఊరున

వృ: కటమం దున్నాఁడు. అధికరణే సప్తమీ. (సప్త మ్యధికరణే చ. (పా.2.3.36))

తె.వృ: అధికరణకారకమున సప్తమీ విభక్తి వచ్చును. కటమం దున్నాఁడు.

లో లోపలౌ నిర్ధారణే (వై. చం. వి -13)

జాతి గుణ క్రియాభిః సముదాయా దేకదేశస్య పృథక్కరణం నిర్ధారణమ్-కాశి. వృ. 2.3.4. (అం.శ. చిం. 3.22. "లోపల నిర్ధారణోద్భవా షష్ఠీ")

వృ: యతశ్చ నిర్ధారణే ఇతి విహితాయాః షష్ఠ్యాః స్థానే లో, లోపల ఇత్యాదౌ భవతః దేవతలలో బ్రహ్మ యధికుఁడు.

తె.వృ: "యతశ్చ నిర్ధారణమ్" (అ. 2.3.41) అను పాణిని సూత్రమున విధింపఁబడిన షష్ఠీ విభక్తిస్థానము లో, లోపల అనువర్ణకము లగును. దేవతలలో బ్రహ్మ యధికుఁడు.

జడ స్యాతో ను చ టాఙ్యోః (వై. చం. వి -14)

వృ: జడవాచక పదస్య అవర్ణతః కరణాధి కరణ విహితయోః టాఙ్యోః స్థానే 'ను' స్యాత్. రాముఁడు గదను మోదు. అయోధ్య నుండు. చకారాత్ గదచే మోదు . అయోధ్యయం దుండు.

తె.వృ: జడవాచక పదముయొక్క అపర్ణమునకు కరణాధి కరణముల వధింపబడిన తృతీయా సప్తమ్యేకవచనముల స్థానమున 'ను' వర్ణకము వచ్చును. రాముఁడు గదను మోదు. అయోధ్యనుండు. సూత్రమునందలి 'చ' కారము వలన తృతీయా సప్తమ్యేకవచనములును వచ్చు. గదచే మోదు అయోధ్యయం దండు.

ఉతో నః (వై. చం. వి -15)

వృ: జడ వాచక పదస్య ఉపర్ణాత్పరతః తయోరేవ 'న' స్యాత్. రాముఁడు వనమున నుండు. ఖడ్గముననఱుకు వనమునం దుండు. ఖడ్గముచే నఱుకు.

తె. వృ: జడవాచకము ఉకారమునకుఁ బరమగు (కరణాధికరణ) తృతీయా సప్తమీ విభక్తుల స్థానమున న - వర్ణక మగును. ఖడ్గమున నఱుకు. రాముఁడు వనమున నుండు. ఖడ్గముచే నఱుకు. రాముఁడు వనమునం దుండు.

వృ: కటమం దున్నాఁడు. అధికరణే సప్తమీ. (సప్త మ్యధికరణే చ. (పా.2.3.36))

తె.వృ: అధికరణకారకమున సప్తమీ విభక్తి వచ్చును. కటమం దున్నాఁడు

3.2. కారకము – విభక్తి - పద్యాత్మక తెలుగు వ్యాకరణ గ్రంథాలు

తెలుగుభాషలో తెలుగుభాషకి వచ్చిన తొలి వ్యాకరణ గ్రంథం కేతన రచించిన ఆంధ్రభాషాభూషణం. ఇందులో ఏ ఏ విభక్తులు ఏ ఏ అర్థాలలో ప్రవర్తిల్లుతాయో ఒక వచనంలో వివరించబడింది.

అనంతరంబ విభక్తులుఁ జెప్పెదఁ బ్రథమయుఁ ద్వితీయయుఁ తృతీయయుఁ జతుర్థియుఁ బంచమియు షష్ఠియు సప్తమియు సంబోధనంబు నన నెనిమిది తెఱంగుల విభజింపఁబడుటం జేసి విభక్తు లనంబరఁగె. చేయు వాడు ప్రథమయుఁ జేయంబడినది ద్వితీయయు నుపకరణంబు తృతీయయుఁ జేయించుకొనువాడు జతుర్థియుఁ బాయుటకు న్పట్టయినది పంచమియు నొడయండు షష్ఠియు నునికి పట్టు సప్తమియు సమ్ముఖంబు సేయునది సంబోధనంబును నగు. వానికి నేకవచన బహువచన భేదంబులన్ బ్రత్యేకంబు రెండు విధంబులఁజెందు నందు బ్రథమ యెట్లనిన

(ఆంధ్ర భాషాభూషణం – 67)

పట్టాభిరామ పండితీయంలో విభక్తికి వన్నియ శబ్దం ప్రయోగించబడింది.

సీ. డుమువులు నావర్ణకములు మొదటివన్ని

యలు కూర్చిల నినువన్నెలు దలఁపగ

రెండవయవి మరియుండచే చేత తో

తోడ నావన్నెలు మూడఁవ యని

కొఱకుకై యనునవి వరుస నాలవయవి

వలనకంటెను పట్టివర్ణకంబు

లైదవ యవి మరియారవయవి కి కు

యొక్క లో లోపల నొక్కమొగిని

అందు న యను రెండు నిందు వర్ణంబును

నెన్ని చెప్పుటకును నేడవయది

తే. డుమువు లేకవచనముపై నమరుచుండు

తక్కినవి రెండువచనాలఁ జక్కఁబడును

తుద వెలయునట్టి యవియివి మొదటినుంచి

నాణెముగఁ జూడ సంబోధనఁబునందు

చెలగునో మోయి యోసి నాపిలుపునందు (పట్టాభిరామపండితీయము - శబ్ద. 107)

ఈ పద్యంలో తెలుగువిభక్తి ప్రత్యయాలు చెప్పబడ్డాయి.

సీసమాలిక:-

కర్మప్రవచనీయకార్థంబునందు రెం

డవన్నె కూర్చివర్ణకమువచ్చు

కోవిదులజపముంగూర్చి వర్షించె ప

ర్జన్యుఁడు భక్తుండు చక్రి గూర్చి

గురిచి గురించినాబరఁగు నవ్యయములు

కూరిచియర్థంబుఁ గూర్చుచుండు

ఆవర్ణకమదియుఁ గాదని యంద్రు గురిచి గు

రించి నాతపమును నించె మహిని

నర్ణకమాగమంబును నమ్మహోదాఖ్య

మూడవపన్నియ మొదలుగాఁగ

పరములయిననాఁటి పలుకులు వచ్చు రా

మునిచేత వీరరామునికొరకని

యన్నిటను లవర్ణమాగమంబుగ బెక్కు

పలుకులు పరమునం బరఁగవచ్చు

మూడవవన్నెయ మొదలుగా జానకీ

రాములచే నగారములచేత

కర్తనయి నమరి కరణంబు నైననుం

జెప్పు మూఁడపవి చేచేతవన్నె

లతనిచే హతుఁడయ్యె నితఁడు బాణముచేత

నని సంప్రదానము నారయంగఁ

దెలుపు గైకొరకు వన్నెలు రాముకై యిచ్చె

రాజ్యము భరతుండు రాముకొరకు

మానుగా నౌనపాదానార్థమున వల్ల

వలన వన్నెలు తరువలన బడియె

నారవయది కువర్ణక మగునపుడు

దానికి పూర్వంబుగా నకార

మాగమంబుగ వచ్చు మాధవునకు రాము

నకు మరిశైలంబునకు నని యిఁక

స్త్రీలింగములయందు స్త్రీసమంబులయందు

నది రాదు సీతకు నన్నకునని

యాకువర్ణక మకారాంతములను దక్క

నన్నింటికిని వచ్చు నట్టులయిన

పక్షంబునను మహత్పదములకు నివర్ణక

మాగమంబుగ నుండ నౌకివర్ణ

కంబు రాఘవునికి కాలకంధరునికి

విష్ణువుకిని మఱి విష్ణువునికి

నాధారమును జెప్పు నందువర్ణకముశ్రీ

రామునియందు నారామునందు

దాపున నుండెడుదాని జెప్పుపదంబు

నందు నంతయు నౌను నిందుశబ్ద

మిచట కొందఱు విద్వాంసు లిట్లు సమ్మ

తింప రందుండె ననుచోట నింపుగాఁగ

నందు శబ్దమువలె నుండె నిందు నన్న

నిందుపదము నామాంతమే యని తలఁచి.

ఏడవది యగు నవర్ణక

మీడుగమంబులు గలవానిమీఁదను జెప్పం

గూడును పువర్ణకముతో

గూడు జడపదములపైని గోమలతదగున్

. వనమును వనంబున మిహిరవంశభవుఁడు

ధనువున శరము సంధించి ధనుజుఁ జంపె

మఱితెలుఁగున నుకారాంత మైనజడప

దంబు పైని పేరున ననఁదగును నిట్లు

అవని కొంద అంద్రు నివర్ణకాగమంబు

తొలుతఁ జెప్పఁబడిన యది తొలగియుండు

నని తృతీ యైకవచనాదులందు షష్ఠి

దక్క రాముచే రాముకై తార్క్ష్యవలన

సంబోధన ప్రయుక్తప

దంబులు మహదాఖ్య లైనదగదిలదుజ్జో

యంబుజనాభకనకపీ

తాంబర యనియుఁ బలుకుదురు ధరణి కవీంద్రుల్

. తోతోడవర్ణకంబులు

చేతోహరముగ సహార్థచింతనముననౌ

శ్రీతోడఁ గూడెఁ గృష్ణుఁడు

శ్రీతోడను వచ్చె నతఁడు శ్రీతోడవచ్చెన్

. తోడ యనువర్ణకమూనకు

నీడై యుండునది యైన నిక్కము ధరణిం

తోడుతపదమవ్యయ మని

పాడుదురు కవిప్రవరులు పాపణ్యమునన్.

(పట్టాభిరామపండితీయము – శబ్ద పరిచ్ఛేదము. 116-122)

ఈ పద్యాలలో వ్యాకర్త విభక్తిప్రత్యయాల అర్థాలు చెప్పాడు.

తెలుగులో కస్తూరి రంగయకవి ఆనందరంగరాట్ఛందము అనే గ్రంథంలో విభక్తులకు అధిదేవతల్ని పేర్కొన్నాడు. ఇది విలక్షణమైన అంశంగా కనిపిస్తుంది, ఛందోగ్రంథాలలో గణాలకి అధిదేవతల్ని చెప్పటం, అలంకార శాస్త్రంలో రసాలకు అధిదేవతల్ని చెప్పటం ప్రసిద్ధి.

1.ప్రథమావిభక్తి - వీరావళి

2. ద్వితీయావిభక్తి - కీర్తిమతి

3. తృతీయావిభక్తి - సుభగ

4. చతుర్థీవిభక్తి - భోగమాలిని

5. పంచమీవిభక్తి - కళావతి

6. షష్ఠీవిభక్తి - కాంతిమతి

7. సప్తమీవిభక్తి - కమల

8. సంబోధన ప్రథమావిభక్తి - జయపతి

(ఆ.రం – 4-137)

3.3. కారకము- విభక్తి - సూత్రాత్మక తెలుగు వ్యాకరణ గ్రంథాలు

తెలుగులో సూత్రాత్మకవ్యాకరణ గ్రంథాలైన బాల,ప్రౌఢ వ్యాకరణాలు, ముక్తలక్షణ కౌముది కారకాల చర్చని చేసాయి.

కారకాలనగా కర్మాదులని, క్రియాన్వయాన్ని కల్గించే దానిని కారకం అంటారని బహుజనపల్లి సీతారామాచార్యులు గారు సూత్రీకరించారు.

కారకంబులనం గర్మాదులు (ప్రౌ.వ్యా - కారక.1)

క్రియాన్వయమును గలిగించునది. అనఁగాఁగ్రియాన్వయము కలది యని కారకశబ్దార్థము.

(ప్రౌ.వా. కారక -1-వృత్తి)

కారక మనఁగాఁ గ్రియతో నన్వయించునది లేక క్రియను బుట్టించునది యని యర్థము.

(ఆం. భా. శా –కారక -7)

వాక్యంబునఁ గర్తకుఁ గ్రియకుఁ గల యన్వయ సంబంధమును దెలుపునది కారకము .

(సు. వ్యా - 1)

Karaka is the name given to the relation subsisting between a noun and a verb in a sentence.

విశేష్యములకుఁ గాని సర్వనామములకుఁ గాని ఏకవాక్యము నందలి వేఱుపదములతోఁ గలుగు సంబంధమును దెలిపెడి రూపము విభక్తి యనబడును అని కందుకూరి వీరేశలింగం గారు విభక్తిని నిర్వచించారు. (సం. వ్యా - పు. 17)

ఈ నిర్వచనాలు అన్నీ వాక్యంలో క్రియకు నామపదానికి గల సంబంధాన్ని తెలియచేసే దానిని కారకం అంటారని చెప్తున్నాయి. కారకార్థాన్ని బాహీరంగా తెలిపే స్వరూపాన్ని లేదా ప్రత్యయాన్ని విభక్తి అంటారని తెలుస్తుంది. కారకవిభక్తులు శబ్దార్థాలు లాంటివి. ఒక అర్థాన్ని చెప్పటానికి వివిధపదాలున్నట్లుగానే ఒక కారకార్థాన్ని చెప్పటానికి భిన్న ప్రత్యయాలు ఉంటాయి.

3.3.1. విభక్తులు - ప్రవర్తిల్లే అర్థాలు

3.3.1.1. ప్రథమావిభక్తి

డుమువులు ప్రథమ (బాల. తత్సమ-1)

ప్రథమ విభక్తి ప్రత్యయాలు అయిన డు, ము, వు, లు ప్రాతిపదిక, సంబోధన ఉక్తార్థాలలో ప్రవర్తిల్లుతున్నాయి. డు, ము, వు అనునవి ఏకవచనంలో ప్రవర్తిల్లే ప్రత్యయాలు కాగా లు బహువచనంలో ప్రవర్తిల్లే ప్రత్యయం

ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు (బాల.కారక-1)

3.3.1. 2. ద్వితీయా విభక్తి

ను వర్ణంబు ద్వితీయ(బాల.తత్సమ-2)

కర్మార్థంలో ద్వితీయా విభక్తి వస్తుంది.

కర్మంబున ద్వితీయ యగు. (బాల.కారక-2)

3.3.1. 3. తృతీయావిభక్తి

చేత-తోడ తృతీయ(బాల. తత్సమ-3)

చేత వర్ణకంబు కర్తకగు (బాల. కారక-3)

హేత్వర్థంలో, కరణార్థంలో, ఉపయోగార్థంలో తృతీయావిభక్తి ప్రవర్తిల్లుతుంది.

3.3.1. 4.చతుర్థీవిభక్తి

కొఱకు కయి చతుర్థి(బాల. తత్సమ-4)

సంప్రదానార్థంలో చతుర్థీవిభక్తి వస్తుంది.

చతుర్థికిం బొంటే వర్ణకంబునగు (ప్రౌఢవ్యాకరణం-కారక-9)

3.3.1. 5. పంచమీవిభక్తి

వలన కంటె పట్టి పంచమి(బాల.తత్సమ - 5)

వలన

అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామంతర్ధి వారణంబులెద్దాన నగు దానికి వలన వర్ణకంబగు (బాల.కారక - 9)

ఇక్కడ అపాయమంటే విశ్లేష వేర్పాటు. అలాగే ప్రమాదమనగా అజాగ్రత్త అని అర్థం.

3.3.1. 6. షష్ఠీవిభక్తి

కు యొక్క లోపల షష్ఠి (బాల.తత్సమ - 6)

శేషషష్ఠికి యొక్క వస్తుంది. శేషమనగా సంబంధంబు. ఈ సంబంధాలని వ్యాకర్తలు, భాషాశాస్త్రవేత్తలు భిన్నరకాలుగా వర్గీకరించారు.

3.3.1. 7. సప్తమీవిభక్తి

అందు న సప్తమి (బాల.తత్సమ - 7)

అధికరణార్థంలో సప్తమీవిభక్తి ప్రవర్తిల్తుంది.

అధికరణాన్ని మూడు రకాలుగా వ్యాకర్తలు పేర్కొన్నారు.

అధికరణమంటే ఆధారమని అర్థం.

1. ఔపశ్లేషికం

2. వైషయికం

3. అభివ్యాపకం

3.3.2. తెలుగువిభక్తి ప్రత్యయాలు (బాలవ్యాకరణం)

విభక్తి	ప్రత్యయాలు
ప్రథమావిభక్తి	డు,ము,వు,లు
ద్వితీయా విభక్తి	ను
తృతీయావిభక్తి	చేత, తోడ
చతుర్థీవిభక్తి	కొఱకు, కయి
పంచమీవిభక్తి	వలన, కంటె, పట్టి
షష్ఠీవిభక్తి	కు, యొక్క, లోపల
సప్తమీవిభక్తి	అందు,న
సంబోధనప్రథమావిభక్తి	ఓ

3.4. కారకము- విభక్తి - ఆధునికవ్యాకరణ గ్రంథాలు

ఆధునిక తెలుగుభాషకు, వ్యావహారిక భాషకు రచింపబడిన వ్యాకరణగ్రంథాలు కారకవిభక్తులని చర్చించాయి.

సంస్కృతవ్యాకరణాలు, సంప్రదాయ తెలుగు వ్యాకరణాలు నిర్వచించినవిధంగానే వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు క్రియతో అన్వయించేది కారకం అన్నారు.

క్రియాన్వయం కలది క్రియను పుట్టించేది కారకం . (వ్యా. భా. వ్యా - కారక -2)

వజ్ఝల వేంకటేశ్వర్లు గారు వాక్యంలో నామబోధిత వ్యక్తి వస్తువులకు, క్రియాబోధిత వ్యాపారాదులతో గాని ఇతర నామబోధిత వ్యక్తి వస్తువులతో గాని గల సంబంధం తెలుపుటకై ఆయా నామములు (సర్వనామములు, నామకల్పములైన ఇతరపదములును) పొందే రూపభేదములకు విభక్తి అని పేరు అన్నారు.

(ఆ. ప్రా. వ్యా – పుట .449)

తెలుగులో నామవిభక్తుల గురించి వజ్ఝల వేంకటేశ్వర్లు గారి దృక్కోణం పరిశీలింప దగింది,

తెలుగులో నామములు విభక్తులు ఐదు.

1. **నామవాచకవిభక్తి** – వాక్యంలో ఉద్దేశం గాని ఉద్దేశ సదృశమైన వేరొక అర్థవిశేషంలో గాని ఉపయోగపడే నామం నామవాచక విభక్తిలో ఉంటుంది.

   ఉదా - అతడు నా చిననాటి మిత్రుడు

   నీవు భాగ్యశాలివి

2. **కర్మవాచకవిభక్తి** - వాక్యంలో కర్మగా గాని కర్మ సదృశమైన అర్థవిశేషంలో గాని ఉపయోగపడే నామం కర్మవాచకవిభక్తిలో ఉంటుంది.

   ఉదా - ఔషధం సేవింతి అతడు తన జబ్బు కుదుర్చుకొన్నాడు.

   ఆయన బంధుమిత్రులను బాగుగా సత్కరించాడు.

3. **సంబంధవాచకవిభక్తి** – వ్యక్తి వస్తువులకు పరస్పర సంబంధం ఉండుటను సూచించే నామములు సూంధ వాచర విభక్తిలో ఉంటాయి.

   ఉదా - ఆ బాలుడు తండ్రి ఆజ్ఞను శిరసావహించాడు.

   పిల్లల అభ్యున్నతికి కుటుంబ నియంత్రణం అవసరం.

4. **కారకవాచకవిభక్తి** - కారకవృత్తం నిర్వహించే నామముల రూపభేదములు కారకవాచక విభక్తిలో ఉంటాయి.

   ఉదా - ఆయన విశాఖపట్నం వెళ్ళి అక్కడ మూడు రోజులు ఉన్నారు.

   అన్ని విధాల అతడు ఆమెకు తగిన వరుడు.

5. **సంబుద్ధివాచకవిభక్తి** – వ్యక్తి వస్తువులను సంబోధించడంలో ఉపయోగపడే నామముల రూపాలు సంబుద్ధివాచక విభక్తిలో ఉండును. ఈ విభక్తికి వాక్యంలోని ఇతర పదాలతో అన్వయం ఉండదు.

   ఉదా - అమ్మా అన్నం పెట్టు

తమ్ముడూ నా మాట విను (ఆ. ప్రా. వ్యా – పుట .449, 450)

సంప్రదాయవ్యాకరణాలు చెప్పిన కారకాల్లోని కర్తృ, కర్మ కారకాలని వేరు చేసి కారకవాచకవిభక్తి అని ప్రత్యేకంగా వజ్ఝల వేంకటేశ్వర్లు గారు పేర్కొన్నట్లు తెలుస్తుంది.

పిండితార్థంగా కారకం ఆర్థికపరమైన విషయం కాగ, విభక్తి శాబ్దికపరమైన విషయం అని తెలుస్తుంది.

3.5. ద్రావిడభాషలు – విభక్తులు

ద్రావిడ భాషాకుటుంబానికి చెందిన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషల విభక్తుల్ని పరిశీలించే కొన్ని విషయాలు స్పష్టపడుతున్నాయి.

ద్రావిడభాషలు - విభక్తుల పట్టిక

విభక్తి	తెలుగు	తమిళం	కన్నడం	మలయాళం
ప్రథమావిభక్తి	డు,ము,వు,లు	-	ను, వు, లు	-
ద్వితీయా విభక్తి	ను	ఐ	అన్ను	ఎ
తృతీయావిభక్తి	చేత, తోడ	ఓటు	ఇంద	అల్, ఓటు,ఒటు
చతుర్థీవిభక్తి	కొఱకు, కయి	కు	కె	కు
పంచమీవిభక్తి	వలన, కంటె, పట్టి	ఇన్	అత్తణిం	ఇల్, నిన్ను
షష్ఠీవిభక్తి	కు, యొక్క, లోపల	అదు	అ	ఉడయ, అదు
సప్తమీవిభక్తి	అందు,న	కణ్	అల్లి, ఒళే	ఇల్, కళ్
సంబోధనప్రథమావిభక్తి	ఓ, ఓయి, ఓరి, ఓసి	ఓ	ఎలే	ఏ

(బాలవ్యాకరణం - ఇతర ద్రావిడభాషావ్యాకరణాలు, పుట -33)

ద్రావిడభాషాకుటుంబంలోని తమిళ, మలయాళభాషల్లో ప్రథమావిభక్తి ప్రత్యయాలు లేవు. తెలుగులో ప్రథమావిభక్తి ప్రత్యయాలుగా చెప్తున్న డు, ము, వు అనేవి తెలుగుకు సహజమైన ప్రత్యయాలు కావని భాషాశాస్త్రవేత్తలు నిరూపించారు. అచ్చ తెలుగు శబ్దాలలో ఈ విభక్తి ప్రత్యయాల లేకపోవటం మనం గమనించవచ్చు. అందుకే తెలుగులో సంప్రదాయ వ్యాకర్తలు ప్రథమైకవచన ప్రత్యయం లోపించన అచ్చతెనుగు శబ్దం స్త్రీసమం అనే పరిభాషని కల్పించారు.

స్త్రీ సమము - ప్రథమైకవచన విభక్తులగు డు, ము, వు అనునవి లోపించునట్టి ఆచ్ఛిక శబ్దములు

(వ్యా. ప కో – పుట - 580)

సంస్కృతవ్యాకరణ వ్యాకరణసంప్రదాయం ప్రకారం ప్రత్యయయోగం లేకపోతే ప్రయోగార్హత ఉండదు. ఆ సంప్రదాయాన్ని అనుసరించిన తెలుగు వ్యాకర్తలు ప్రత్యయం చేర్చి లోపించే విధానంలో స్త్రీసమ పరిభాషని కల్పించారు.

3.6. వివిధార్థాలలో విభక్తి ప్రత్యయాలు

బాలవ్యాకరణం ఆధారంగా ఈ అర్థాలలో విభక్తి ప్రత్యయాలు ప్రవర్తిల్లుతున్నాయి. ఆయావిభక్తుల వద్ద ఉదాహరణలు ఇవ్వబడ్డాయి.

1. ప్రాతిపదికార్థం

2. సంబోధనార్థం

3. ఉక్తార్థం

4. కర్మార్థం

5. కర్త్రర్థం

6. హేత్వర్థం

7. కరణార్థం

8. గ్రహ్యార్థం

9. తుల్యార్థం

10. వచ్యర్థం

11. ఉపయోగార్థం

12. త్యాగార్థం

13. ఉద్దేశార్థం

14. అపాదానార్థం

15. భయహేత్వర్థం

16. జుగుప్సాహేత్వర్థం

17. పరాజయహేత్వర్థం

18. ప్రమాదహేత్వర్థం

19. గ్రహణహేత్వర్థం

20. భవనహేత్వర్థం

21. త్రాణహేత్వర్థం

22. విరామహేత్వర్థం

23. అంతర్ధిహేత్వర్థం

24. వారణార్థం

25. అన్యార్థం

26. ఉత్తరార్థం

27. పూర్వార్థం

28. జాత్యర్థం

29. గుణార్థం

30. క్రియార్థం

31. సంజ్ఞార్థం

32. నిర్ధారణార్థం

33. అధికరణార్థం

33.1. ఔపశ్లేషికార్థం

33.2. వైషయికార్థం

33.3. అభివ్యాపకార్థం

34. కాలార్థం

35. అధ్వార్థం

36. భవత్యర్థం

37. భావార్థకం

విభక్తి ప్రత్యయాలు	**అర్థాలు**
1. డు,ము,వు	1) ప్రాతిపదికార్థం
	2)సంబోధనార్థం
	3) ఉక్తార్థం

4) కాలవాచకం

5) అధ్వవాచకం

6) భావార్థకాది యోగంలో కర్తకు

7) భవత్యర్థవ్యవహితాలైన విశేషణాలు

8) జడవాచకముల ద్వితీయా సప్తములకు కొన్ని

2. ను

1) అనభిహిత కర్మవాచకం

2) జడవాచకానికి పరంగా చేరిన తోడ, అందు అనే వానికి కొన్ని సందర్భాలలో వాడబడుతుంది

3. చేత

1) అనభిహిత కర్త

2)హేతువాచకం

3) కరణవాచకం

4) గ్రహ్యాదియోగజమైన పంచమి

4. తోడ

1) అనభిహితమైన కరణవాచకము

2) సహార్థం

3) తుల్యార్థయోగం

4) వచ్యర్థాముఖ్య కర్మం

5) ఉపయోగంలో ఆఖ్యాతకు

5. కొఱకు, కయి

1) సంప్రదాన వాచకం

2) ఉద్దేశమాత్రం

6. వలన 1) అపాయం, భయం, జగుప్స, ప్రమాదం, అంతర్ధి, వారణాలు వేటి వలన కలుగుతాయో వాటికి వస్తుంది.

7. కంటె 1) నిర్ధారణార్థంలో వచ్చే పంచమికి

8. పట్టి 1) హేతువులైన గుణక్రియలకు

9. కు 1)ప్రాతిపదిక సంబోధనోక్తార్థాలు కాక ఇంచుమించు తక్కిన అన్ని అర్థాలలోను దీనికి యథాయోగ్యంగా ప్రయోగాలు ఉన్నాయి.

10. యొక్క 1) సంబంధార్థం (కావ్యభాషలో దీనికి ఇంచుమించు ప్రయోగమే లేదు)

11. లోపల 1) సంస్కృతంలోని నిర్ధారణార్థంలో వచ్చే షష్ఠిని ఈ ప్రత్యయం బోధిస్తుంది.

12. అందు 1) అధికరణార్థం

2) కొన్ని సందర్భాలలో నిర్ధారణార్థంలో ప్రయోగించబడుతుంది.

13. న 1) ఉదంత జడ వాచకాలకు అధికరణార్థంలో ఏకవచనంలో మాత్రమే వస్తుంది.

2) ఉదంత జడవాచకాలకు చేరిన చేత, తోడ లకు కూడా కొన్నిచోట్ల వస్తుంది.

14. ప్రత్యయలోపం 1) ఆధునిక తెలుగుభాషావ్యవహారంలో విభక్తిలోపప్రయోగాలు అధికం

3.7. విభక్తి ప్రత్యయాలు - పరివృత్తిసహత్వం

ఒక విభక్తిలో చెప్పిన ప్రత్యయాలు ఒక దాని స్థానంలో మరొకటి అర్థభేదం లేకుండా రావడాన్ని పరివృత్తిసహత్వం అంటారు.

విభక్తి ప్రత్యయం	పరివృత్తిసహత్వం
డు,ము,వు -లు	లేదు
చేత, తోడ	పాక్షికంగా ఉంది
కొఱకు, కయి	ఉంది
వలన, కంటె, పట్టి	లేదు
కు, కి	ఉంది
కు / కి, యొక్క	పాక్షికంగా ఉంది
కు / కి యొక్క / లోపల	లేదు
యొక్క	లోపల
అందు, న	పాక్షికంగా ఉంది

చతుర్థప్రకరణం

ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారక ప్రయోగం

4.1. కర్తృకారక ప్రయోగపరిశీలన

ప్రధానీభూతమైన ధాత్వర్థాన్ని ఆశ్రయించినవాడు కర్త. క్రియను చేయటానికి లేదా చేయకపోవటానికి, ఎక్కువగా చేయటానికి కర్త స్వతంత్రుడు.

కర్తృకారకాన్ని ప్రథమావిభక్త్యర్థంగా వ్యవహరించడం సంస్కృతాంధ్రవ్యాకరణ సంప్రదాయాల్లో ఉంది.

డుములు ప్రథమ (బాల.తత్సమ - 1)

డు - ము - వు - లు - ప్రథమా విభక్తి. (తె. వ్యా - విశేష్య ప్రకరణము - 84)

వీటిలో డు - ము - వు ఏకవచనప్రత్యయాలు. లు - బహువచన ప్రత్యయం.

ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు (బాల.కారక - 1)

ప్రాతిపదికార్థమునను, సంబోధనార్థమునను ప్రథమ వచ్చును. (ఆం.ల.ర. కారక - 2)

ప్రాతిపదికార్థ, పరిమాణ, సంబోధ, ఉక్తార్థంబులం బ్రథమ యగు. (సు. వ్యా. కారక - 2)
ప్రథమావిభక్తి ప్రాతిపాదిక, సంబోధన, ఉక్తార్థాలలో వస్తుంది.

ప్రాతిపదికార్థం అనగా నియతోపస్థితికమైన అర్థం. ప్రాతిపదికని ఉచ్చరించగానే ఏ అర్థం స్ఫురిస్తుందో ఆ అర్థాన్ని ప్రాతిపాదికార్థం అంటారు. సంబోధించటం సంబోధన. క్రియచేత చెప్పబడటాన్ని ఉక్తార్థం అంటారు.

క్రియా పదముచేఁ జెప్పబడిన కర్మార్థకమైనను దానికి ప్రథమ వచ్చును. (ఆం.ల.ర.కారక - 3)

ప్రథమావిభక్తిప్రత్యయములు లేనికొన్ని నామవాచకాదులు కలవు, అవియును ప్రథమావిభక్త్యంతములే యగును. – (ఆం. భా. శా. కారక -9)

ఆది పదముచే విశేషణములు సర్వనామములు గ్రహింపఁదగును. ఇట్టి రూపములు శబ్దప్రకరణమునఁ జూపఁబడినవి. ఇందు కొన్ని – ధాత -కవి -సీత -నది -రమణి; అమ్మ -అన్న -కొడుకు -కూఁతురు -పేద -గోనె -పల్లకీ -నేను -అంత -అన్ని -ఇద్దఱు -అందఱు -మొద -

క్రియాపదముచే జెప్పఁబడునది కర్తయైనను కర్మ యైనను దానికిఁ బ్రథమ వచ్చును.

(ఆం. భా. శా. కారక - 10)

ఉదా:- హనుమంతుఁడు సీతను చూచెను.

ఇందు చూచె నన్నపుడు ఎవడు? అని ప్రశ్నించినచో

హనుమంతుఁ డని బదులు వచ్చునుగావున నిదిక్రియచేఁ జెప్పఁబడుచున్నది. సీతనుజూచిన వాఁడు గావునఁ గర్త యగుచున్నది. అందుచే దీనికి, ఉక్తార్థమందు ప్రథమ వచ్చినది. ఉక్తమనఁగాఁ క్రియచేఁజెప్పఁబడుట. ఇట్లే, కిరీటిచే సైంధవుడు చంపఁబడెను. అనుచో నెవఁడు చంపఁబడెనన్నప్రశ్నకు సైంధవుఁడని బదులువచ్చును గావున నిది క్రియచేఁ జెప్పఁబడుచున్నది. క్రియాఫలమును జెందుచున్నది గావునఁ గర్మయైనది. అందుచే దీనికిని ఉక్తార్థమందు ప్రథమ వచ్చినది. ఇదియే కర్మార్థకప్రయోగ మనఁబడును. ఈ ప్రయోగమునఁగర్త తృతీయా విభక్తియందును కర్మ ప్రథమయందు నుండును.

అసమాపకక్రియచే జెప్పఁబడినను గొన్ని సందర్భములందు గర్తృపదమునకుఁ బ్రథమ వచ్చును.

ఉదా:- వానలు కురిసి పంట పండెను. నేను రాక యాపని జరగదు నీవు చెప్పఁగా వింటిని మొద –

భావార్థకాదులకుఁ గర్త యగుదానికిఁ బ్రథమ యగును.

ఉదా:- నీవు వచ్చుట చూచితిని. రాముఁ డుండఁగా లోప మేమి? భగవంతుఁడు కరుణించినఁ జూలును మొద –

భావర్థక యోగంలోను కర్తకి ప్రథమ వస్తుంది - రాముడు వచ్చుట, రాముఁడు రాగా లక్ష్మణుడు గాంచె (బా.వ్యా.కా -32) భావమంటే ధాత్వర్థము.

సంబోధననందు ప్రథమవచ్చును, కాని యది క్రియతో నన్వయింపదు. - (ఆం. భా. శా. కారక -11)

ఉదా:- ఓ రాముఁడా రక్షింపుము. ఇందు అధ్యాహార్యమైన 'నీవు' కర్తయగును. అదియే క్రియతో నన్వయించును. ఓరాముఁడా' యనది క్రియతో నన్వయింపదు.

అధ్వాలకి ప్రథమావిభక్తి వస్తుంది - వాడు నిన్న వచ్చె, వారుక్రోశము నడిచె (బాల.కా -25)

కాల, కాలాధ్వములకుఁ దఱుచుగఁ బ్రథమ యగు. (సు. వ్యా. కారక -3)
పరిమాణార్థమునఁ బ్రథమ వచ్చును. (ఆం.ల.ర -6)

ఉదా: తూమెఁడు బియ్యము. ఈ జొన్నలు మూఁడు కుంచములు.

పరిమాణార్థమునందును ప్రథమ వచ్చును. -(ఆం. భా. శా. కారక -12)

ఉదా:- వీసెఁడుపంచదార, పాలు రెండుసేర్లు కొంటిని. వీసె రాతితో సరిగాఁ దూఁగునంతటిపంచదార యని యర్థము. ఇట్లే యూహించునది.

ప్రథమావిభక్తి ప్రత్యయములు కనఁబడని హరి, సీత మొదలైన పదములు కర్తృవాచకములే.

(ఆం.ల.ర -4)

ఉదా: సీత వచ్చెను.

అమ్మ, అన్న, కొడుకు మొ.

విశేష్యానుగుణముగా విశేషములకును, సర్వనామములకును ప్రథమ వచ్చును. (ఆం.ల.ర -5)

ఉదా: మేఘశ్యాముఁడు రాముఁడు.

భీముడు బలశాలి. అతడు బకాసురునిఁ జంపెను. తఱచుగా విశేషణులు "అగు, ఆయిన, అయినట్టి" అను వానితోఁ గూడి వచ్చును.

విశేష్యము లన్యవిభక్తులలో నన్నను గొన్నింట విశేషణములు ప్రథమాంతము లగును. (ఆం.ల.ర -7)

ఉదా: రఘుకులాలంకారుఁడు రామునకు, లోకకంటకుఁడు రావణునకు యుద్ధమయ్యెను.

జడవాచకముల కర్మపదములకు ప్రథమ వచ్చును. (ఆం.ల.ర -8)

ఉదా: లక్ష్మి తిలకము దిద్దెను. అన్న పుస్తకము తెచ్చెను,

4.1.1. ప్రాచీన తెలుగు భాష - కర్తృకారక ప్రయోగం

ప్రాచీన కావ్యాలలో కర్తృకారక ప్రయోగం కేవలం వ్యస్తంగానే కాకుండా పూర్తి పద్యాలలో కనిపిస్తుంది. ఈవిధంగా పద్యం మొత్తాన్ని ఒకే విభక్తిలో రాయడం ఉదాహరణవాఙ్మయంలో కనిపిస్తుంది.

4.1.1.1. ప్రాతిపదికార్థం

నియతోపస్థితికార్థాన్ని ప్రాతిపదికార్థం అంటారు.

రాజకులైకభూషణుఁడు, రాజమనోహరుఁ, డన్యరాజతే
జోజయశాలిశౌర్యుఁడు, విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ, డపరాజితభూరిభుజాకృపాణధా
రాజలశాంతశాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్.

విమలాదిత్యతనూజడు,
విమలవిచారుఁడు, కుమారవిద్యాధరుఁ, డు
త్తమచాళుక్యుఁడు, వివిధా
గమవిహితశ్రముఁడు, తుహినకరుఁ దురుకాంతిన్.

(ఆది.1- 3,4)

పై రెండు పద్యాలలో ఉన్న విశేషణాల్నినీ ప్రథమావిభక్తి మహద్వాచకలగానే ఉన్నాయి.

ఇవి ప్రాతిపదికార్థాల కిందనే వస్తాయి.

రాజకులైకభూషణుఁడు

రాజమనోహరుడు

అన్యరాజతేజోజయశాలిశౌర్యుఁడు,

విశుద్ధయశశ్శరదిందుచంద్రికారాజితసర్వలోకుడు,

అపరాజితభూరిభుజాకృపాణధారాజలశాంతశాత్రవపరాగుఁడు

రాజమహేంద్రుఁడు

అనిలుడు పక్ష్మయుగ్మము (ఆది -2-56)

అపూర్ణతేజుజపగత (ఆది -2-160)

వేదవేదాంగ విదుడవు (అరణ్య 4-153)

మోహాంధులు ధార్తరాష్ట్రులు (అరణ్య- 4-159)

వేదములు ధర్మవాచకపదములు (ద్రోణ -5- 413)

అనిలజు, సారథియు (కర్ణ -1-110)

అనయములు రూపఱఁగ (స్త్రీ -2-23)

నీవు చుట్టంబుఁ బక్కంబు (శాంతి- 1-86)

మేటి కిరాతుడు (అను – 1-5)

అర్యముడు, వరణుడు (అశ్వ-2-156)

ధాత్రి శంతనుండు, విచిత్రవీర్యుడు (ఆశ్రమ -1-100)

చీరపూఁత (మౌసల – 1-31)

సుఖసాధనుండు దుర్యోధనుండు (స్వర్గ-1-3)

4.1.1.2. ఉక్తార్థం

ఉక్తమంటే క్రియావిభక్తిచేత చెప్పబడేది అని అర్థం – ఆఖ్యాతం అంటే చెప్పబడేది.

అక్కథకుండ వెండియు నమ్మౌని సంఘంబునకు నమస్కారంబు సేసి (ఆది 1-29)

నాళీక జంఘనుండు పేరి ఒక వల్లభుండు వలియించు (అరణ్య 4-363)

సమీర సఖుడు దనదుమేను విడిచె (అరణ్య – 5-171)

కృశానుండు అంతార్ధానంబయ్యె (మహా -1-29)

4.1.1.3. సంబోధనార్థం

సంబోధన ప్రథమావిభక్తి

ఓ యామంత్రణంబునందగు (బాల.తత్సమ-1)

ఓ శబ్దంబునకుం బురుష నీచ స్త్రీపురుషామంత్రణంబులందు యి,సి,రి, వర్ణంబులు విభాషనంతాగ-మంబులగు.

ఓయి రాముఁడ, ఓ రాముఁడ, ఓసి దుష్టురాల, ఓ దుష్టురాల

భూ సురోత్తమ , భార్గవ పుత్రియైన (ఆది 3-97)

మహీవల్లభ! యప్డ రూపఱదె వారక వైరి కులంబు సర్వమున్ అరణ్య- (4-157)

రాజకులాగ్రగణ్య! మృగరాజపరాక్రమ! రాజరాజ! వి
భ్రాజితశుభ్రకీర్తి పరిపాండుర సర్వదిగంతరాళ! ఘో
రాజి ముఖోపలబ్ధ విజయ ప్రమదాశ్రిత బాహుదండ!ని
స్తేజిత వైరివీర! కులదీప! మృడప్రియ! విష్ణువర్ధనా!

ఆదిక్షత్త్ర చరిత్ర! ధ
రాదేవాశీఃపరంపరావర్ధిత ని
త్యోదయ! సత్యోదిత! విమ
లాదిత్యతనూజ! విక్రమాదిత్యనిభా!

నిరవద్య! నరేశ్వర! నిత్యనిరం
తర ధర్మమతీ! గుణధామ! జగ
త్పరిపూరిత కీర్తి విభాసి! విభా !
కరతేజ! నృపోత్తమ! కాంతినిధీ!

(ఆది. 1-161, 162,163)

ఈ మూడుపద్యాలలో ఉన్నపదాలన్నీ సంబోధనలే.

రాజకులాగ్రగణ్య!
మృగరాజపరాక్రమ!
రాజరాజ!
విభ్రాజితశుభ్రకీర్తి పరిపాండుర సర్వదిగంతరాళ!
ఘోరాజి ముఖోపలబ్ధ విజయ ప్రమదాశ్రిత బాహుదండ!
నిస్తేజిత వైరివీర!
కులదీప!
మృడప్రియ!

విష్ణువర్ధనా!

ఆదిక్షత్ర చరిత్ర!

ధరాదేవాశీఃపరంపరావర్ధితనిత్యోదయ!

సత్యోదిత!

విమలాదిత్యతనూజ!

విక్రమాదిత్యనిభా!

నిరవద్య!

నరేశ్వర!

నిత్యనిరంతర ధర్మమతీ!

గుణధామ!

జగత్పరిపూరిత కీర్తి విభాసి!

విభా !

కరతేజ!

నృపోత్తమ!

కాంతినిధీ!

భారతంలో ఆశ్వాసాది పద్యాలలో, ఆశ్వాసాంతపద్యాలలో సంబోధనలు నియతంగా ఉన్నాయి.

సంచిత పుణ్య! (ఆది -2-200)

కౌరవ్యవంశాగ్రణీ! (ఆది-2-225)

దనుజాహిత! (సభా-1-133)

అనఘ! (అరణ్య -1-367)

విపులగుణాభరణ! (అరణ్య- 4-222)

పరమకారుణికా! (విరాట- 1-333)

శ్రీ సంపాదన చాతుర్య! (విరాట-5-1)

శ్రుతితి మౌళి రత్నమూర్తీ! (ఉద్యోగ -1-384)

పుండరీకాక్ష!(భీష్మ -1-216)

విహరించె ధరణినాథ ! (ద్రోణ – 1-76)
పాండుసుత బలంబు నధిప! (కర్ణ -1-114)
దివ్యచిత్త హరిహరనాథా !(శల్య -1-1)
మహామహిత స్ఫురిత వక్ష! (సౌప్తిక - 1-1)
కరుణామయకీర్తి! (స్త్రీ - 1-1)
వృకోదర! (స్త్రీ– 1-162)
సైరింపు భరతముఖ్య! (శాంతి -1-86)
వ్యామోహవిదూరయుక్త! (అను -1-1)
అనఘ! (అను - 1-43)
సంశ్రితాభిరక్షణవ్రత నిరతాంతరంగ! (అశ్వ -3-6)
నరవరముఖ్యా! (ఆశ్రమ -1-26)
అనవద్యచరిత ! (మౌసల -1-139)
అధిపముఖ్య! (మహాప్రస్థానిక)
మహావిద్యోన్మేషగాత్ర ! (స్వర్గ -1-1)
మహితాత్మకులార! (స్వర్గ - 1-5)

4.1.2. ఆధునిక తెలుగు భాష - కర్తృకారక ప్రయోగం

ఆధునిక తెలుగు వ్యాకరణాలు కర్తృకారకానికి సంబంధించిన చర్చని సంప్రదాయ తెలుగువ్యాకరణాల దృష్టిని అనుసరించి చేసాయి.

ప్రథమా విభక్తి

ప్రాతిపదికార్థంలో ప్రథమ వస్తుంది. –(వ్యా.భా.వ్యా – కారక -4)
నియతోపస్థితికం ప్రాతిపదికార్థం
నియతమైన స్ఫురణకలది లేదా నిత్యమైన ఉనికికలది నియతోపస్థితికం – అదే ప్రాతిపదికార్థం.

ఈ నిర్వచనం సిద్ధాంతకౌముదికి అనుకరణగా కనిపిస్తుంది. ఆయా పదాలకు గల అర్థాలలోనే ప్రథమావిభక్తి ఉంటుంది.

డు – ము – వు – అనేవి వస్తాయని తాత్పర్యం .

బుద్ధుడు – వనము – వనం – ధేనువు – భృగువు – మొదలైనవి. హరి – శ్రీ – గిరి – అమ్మ – అక్క – అన్న – కూతురు – కొడుకు – పేద – బీద – మొదలైనవాటికి దీనిచేత ప్రథమవచ్చి లోపించిందని గ్రహించాలి. ఈసూత్రంలో వ్యాకర్త తత్సమాలను దృష్టిలో ఉంచుకొని డు,ము, వు లను ప్రథమావిభక్తి ప్రత్యయంగా పేర్కొన్నాడు.

ఆధునిక తెలుగుభాషలో ప్రథమావిభక్తి ప్రత్యయం లేకుండానే ప్రయోగాలు విరివిగా ఉన్నాయి. పదాంశశూన్యత్వం లేదాప్రత్యయశూన్యత్వం ప్రథమవిభక్తిలక్షణంగా చెప్పవచ్చు.

రాముడు బడికి వెళ్ళాడు.

ప్రాచీనంలోనూ, గ్రాంథికంలోను రాముడు అని ప్రయోగించగా ఆధునిక తెలుగులో డు వర్ణకం లోపించిన ప్రత్యయాలే అధికంగా కనిపిస్తున్నాయి.

రాము బడికి వెళ్ళాడు.

ఉక్తార్థంలో ప్రథమ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక - 6)

ఉక్తమంటే చెప్పబడింది. క్రియా పదోక్తమైన కర్తకుగాని కర్మకుగాని ప్రథమవస్తుంది.

బుద్ధుడు హింసను మాన్పించాడు.

మహాత్ముడు దాస్యాన్ని పోగొట్టాడు.

ఇక్కడ అఖ్యాతం అనగా క్రియాపదం కర్తను చెప్పింది కాబట్టి బుద్ధుడు, మహాత్ముడు అన్నప్పుడు ప్రథమావిభక్తివచ్చింది.

ఎవడు మాన్పాడు? ఎవడు పోగొట్టాడు? అని ప్రశ్నిస్తే బుద్ధుడు – మహాత్ముడు – అని సమాధానం వస్తుంది. కాబట్టి యివి క్రియాపదోక్తాలయ్యాయి.

బుద్ధుడిచేత అహింసాసిద్ధాంతం ప్రవేశపెట్టబడింది.

మహాత్ముడిచే స్వాతంత్ర్యోద్యమం నడిపించబడింది.

ఈ వాక్యాలలో క్రియను కర్మను చెప్పింది కాబట్టి, అహింసాసిద్ధాంతం – స్వాతంత్ర్యోద్యమం అన్నప్పుడు ప్రథమావిభక్తి వచ్చింది.

ఏమి ప్రవేశపెట్టబడింది? ఏమి నడిపించబడింది? అన్న ప్రశ్నలకు అహింసాసిద్ధాతం స్వాతంత్ర్యోద్యమం అని సమాధానం వస్తుంది కాబట్టి యివి క్రియాపదోక్తాలవుతున్నాయి.

క్రియాఫలం అహింసా సిద్ధాంతం – స్వాతంత్ర్యోద్యమం అనేవాటిని పొందుతున్నది. కాబట్టి ఇవి కర్మలయ్యాయి. అందువల్ల ఇవి ఉక్తార్థాలైనాయి. ఆ కారణంచేత ప్రథమవచ్చింది.

కర్తరి, కర్మణి వాక్యాలలో క్రియచేత ఎవరు చెప్పబడితారో(కర్తృకర్మలు) వారికి ప్రథమావిభక్తి వస్తుంది.

భావార్థకాదుల కర్తకు ప్రథమ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక -7)

భావార్థకం చెప్పే సందర్భంలో ప్రథమావిభక్తి వస్తుంది.

వాడు రావడం చూసాను.

నీతిని ఆచరించటం చాల గొప్ప.

అతడు చెప్పడం విన్నాను.

పరిమాణార్థంలో ప్రథమ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక -8)

గిద్దెడు నెయ్యి

మూరెడు జడ

తట్టెడు గోధుమలు

సోలెడు పెసలు

ఇటువంటి పరిమాణార్థకపదాలు వేటిని సూచిస్తున్నాయో వాటికి ప్రథమావిభక్తి స్తుంది.

భవత్యర్థక వాచక యోగం

విశేషణానికి అగు ధాతు వనుప్రయుక్తమైతే ప్రథమ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక -9)

కవికులగురువైన కాళిదాసుని అభిమానిస్తాను.

ప్రజారంజకుడైన నాయకుణ్ణి ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు.

సంయమి అయిన భారతీతీర్థులని అనుసరిస్తాను.

కాలాధ్వవాచకాలు

కాలవాచకాలకు – అధ్వవాచకాలకు ప్రథమ బహుళంగా వస్తుంది

కాలాధ్వవాచకాలకు ప్రథమ బహుళం. (వ్యా.భా.వ్యా – కారక -14)

అధ్వమంటే మార్గం.

రేపు వస్తాను.

మొన్న వెళ్లాడు.

మూడేళ్లు చూచాను –

బందరు నాలుగుమైళ్లు

మేం కిలోమీటర్ నడిచాము.

సూత్రంలో బహుళం చెప్పటం వల్ల వేకువున వెళ్లాను, రాత్రివేళ వచ్చాను ప్రయోగాలలో సప్తమి వస్తుంది.

ఆశీశ్శాపాదులు

ఆశీస్సలను, శాపాలను ఇచ్చేప్పుడు, ప్రార్థించేప్పుడు, విశేషణాలు చెప్పేప్పుడు, ప్రశనించేప్పుడు ప్రథమ వస్తుంది.

ఆశీశ్శాప సంప్రార్థన విశేషణ ప్రశ్నార్థంబులందునం బ్రథమయగు (న. వ్యా. కారక -1)

నీ యిల్లు బంగారం గాను (ఆశీస్సు)

నీ నోరు పడ (శాపం)

దేవుడా రక్షించు (సంప్రార్థన)

రాముడు మంచి బాలుడు. (విశేషణం)

గుమ్మడేడే గోపితల్లీ, గుమ్మడేడే రాగవల్లీ గుమ్మడేడమ్మా

ప్రథమావిభక్తి యోగంలో వ్యాకరణకార్యాలు

ప్రథమపురుషలో ఏకవచన సర్వనామాల యొక్క డు వర్ణానికి ను - వర్ణం విక్పంగావస్తుంది.

ప్రథమపురుషైక వచన సర్వనామంబుల డు వర్ణకంబునకు ను వర్ణంబు గౌరవార్థంబున వికల్పంబుగా నగు (న. వ్యా.కారక - 2)

ఇతడు – ఇతను

అతడు - అతను,

నాకు అసలతను సమస్యే కాదు

ఒకవేళ సర్వనామాల ప్రథమాక్షరం దీర్ఘమైతే డు వర్ణానికి ను - వర్ణం వికల్పంగా రావటం రాదు.

సర్వనామంబుల ప్రథమాక్షరంబు దీర్ఘంబగుచో నీ కార్యంబు గలుగదు (న. వ్యా. కారక -3)

ఈతడు, ఆతడు

(భీష్ముడు)

మాతాత సత్యవంతుండు (రాజరాజు)

వనదేవతలు పూలు పై క్రుమ్మరించారు (కిన్నరసాని పాటలు)

ముగ్ధపరితోషములు సుఖభోగ్యములగు (కృషీవలుడు – 22)

దయ్యము వట్టినదేమొ? (పెన్నేటిపాట -79)

సంబోధన ప్రథమావిభక్తి

సంబోధనలో క్రియాన్వయం లేకుండానే ప్రథమావిభక్తి ప్రవర్తిల్లుతుంది.

సంబోధనార్థంలో క్రియాన్వయ రహితంగా ప్రథమ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక -5)

గోపాలా!రక్షించు

స్వామీ! దయతలచుచు.

ఈ వాక్యాలలో అధ్యాహార్యమైన నీవు అనేది క్రియతో అన్వయిస్తుంది. అదే కర్త అవుతుంది. వ్యాకరణ పరిభాషలో లేని పదాన్ని తెచ్చుకోవడాన్ని అధ్యాహారం అంటారు.

ఓ తరుణీ నీ కంఠ శ్రీ తారుణ్యము (కిన్నెరసాని పాటలు)

ఓనాథ ఓనాథ

నీయందు తప్పింక నేను చెయ్యను లేర (కిన్నెరసాని పాటలు)

అన్నాహాలిక, నీదు జీవితము నెయ్యంబార (కృషీవలుడు -60)

ఓకృషీవల! నీవు కష్టోత్కటంపు దుర్భరావస్థ యందె (కృషీవలుడు -77)

రారా సైరిక, కనుగొమ్ము రమ్యమైన సస్య కేదార ఖండంబు!   (కృషీవలుడు -79)

గంగమ మామా! యని, బిగ్గం గౌగిలి హత్తి గుండె గంటలు మ్రోయన్ (పెన్నేటిపాట. పుట -84)

రంగడు పిల్లా! యని బిగ్గం గౌగిలి హత్తి గుండె కన్నుల పూయన్, (పెన్నేటిపాట. పుట -84)

శ్రీరామచంద్రమూర్తీ! రామ రామ నా పేరు లీల! (నవమిచిలుక.పుట - 21)

స్ఫుర దురు మణిగణ తేజో భరభాసిత దివ్యపాదపద్మా! కాళీ (ముసలమ్మ మరణము -25)

తల్లి! నీకుఁ గోటి దండంబు లర్పించి (ముసలమ్మ మరణము -26)

4. 2. కర్మకారక ప్రయోగపరిశీలన

ధాత్వర్థం యొక్క ఫలాన్ని ఆశ్రయించి ఉండేది కర్మ

ధాత్వర్థ ఫలాశ్రయం కర్మ

క్రియా ఫలాశ్రయ కర్మ. క్రియతో చెప్పఁబడని యట్టి కర్మకు ద్వితీయ యగు. (ఆం.ల.ర-11)

కర్మంబున ద్వితీయ యగు. (బాల.కారక-2)

కర్మబున ద్వితీయ (సు. వ్యా. కారక -4)

The accusative denotes the object i.e. the person or thing upon whom or which the effect of an action takes place

క్రియచేఁ జెప్పఁబడని కర్మవాచకపదమునకు ద్వితీయ వచ్చును. ఇదియే కర్మకారకమనఁబడును

ను వర్ణంబు ద్వితీయ(బాల.తత్సమ-2)

ని-ను-ల- కూర్చి-గురించి-ఇవి ద్వితీయా విభక్తి (తె. వ్యా. విశేష్యప్రకరణము -84)

వీటిలో – ని-ను ఇవి ఏకవచన ప్రత్యయాలు కాగా ల- బహువచనప్రత్యయం. కూర్చి-గురించి-గురిఁచి-అనునవి ఏకవచన ప్రత్యయాలు, బహువచన ప్రత్యయాలు.

(ఆం. భా. శా. కారక-23)

ఉదా:-రాముఁడు రావణుని సంహరించెను. ఇందు సంహారఫలము చెందినవాఁడు రావణుఁడు గావున రావణపదమునకు ద్వితీయ వచ్చినది. ఇది క్రియచేఁ జెప్పఁబడదు. ఇట్లే గోపాలుఁడు గోవులను మేపెను. మొద –

కోరు మొదలగు ధాతువులకర్మపదములకు సంబంధించిన వానికిని ద్వితీయ వచ్చును.

(ఆం. భా. శా. కారక-24)

ఉదా:- యాచకుఁడు రాజును ధనము గోరెను.

గొల్లవాఁడావును పాలు పితికెను.

మొద - కోరు - వేఁడు - యాచించు - అడుగు - పితుకు - కోయు - మొద -

ఉద్దేశార్థమందు ద్వితీయమీఁద - కూర్చి - గుఱించి - గుఱిచి - చేరును. (ఆం. భా. శా. కారక - 25)

ఉదా:- వర్షముఁగూర్చి జపము - దేవును గుఱించి తపస్సు - మొద - గుఱిచి పూర్వకావ్యములఁ గనవచ్చును.

క్రియకు వ్యాపారం, ఫలం అనే రెడు అర్థాలు ఉన్నాయి.

వీనిలో వ్యాపారాన్ని ఆశ్రయించినవాడు కర్త. కాబట్టి ప్రథమావిభక్తి వచ్చింది

ఫలాశ్రయమైన కర్మకుద్వితీయవిభక్తి వస్తుంది.

ఉదా: శ్రీకృష్ణుడు వెన్నను తిన్నాడు.

లత పండ్లని తెచ్చింది.

కొన్ని ధాతువులకు రెండేసి కర్మపదములుండును. రెండింటికిని ద్వితీయ వచ్చును. (ఆం.ల.ర - 12)

ఉదా: వామనుఁడు బలిని భూమిని యాచించెను.

ఇట్లే కోరు, పితుకు, వేడు మొ

ఉద్దేశార్థంలో కూర్చి, గుఱించి ప్రత్యయాలు వస్తాయి.

ఉద్దేశార్థమునందు ద్వితీయకు గురించియు ననుప్రయుక్తంబగు (ప్రౌ.వ్యా - కారక - 2)

కర్మప్రవచనీయ యోగంబునఁగూర్చి విభక్తి వాగనుశాస నసమ్మతంబు (ముక్త - 1)

ఉద్దేశార్థములో ద్వితీయమీఁద కూర్చి - గుఱించి యగును. (ఆం.ల.ర - 13)

ఉదా: నీవు దేనినిగూర్చి యాలోచించుచున్నావు? నీ ఉద్యోగమును గుఱించియే యధికారితో మాట్లాడినాను

కర్మప్రవచనీ యోద్దేశార్థంబుల ద్వితీయ కుఁ గూర్చి - గుణిచి - గుఱించు లగు.

(సు. వ్యా. కారక -5)

తొట్టికోలె శబ్దంబులతోడి యోగంబున ద్వితీయా సప్తములగు.(ము. ల. కౌ -18)

హిమకరుఁదొట్టి (ఆది 8-118) గో గ్రహణంబునఁ గోలె (ఉద్యో 3-92)

4.2.1. ప్రాచీన తెలుగు భాష - కర్మకారక ప్రయోగం

ద్వితీయావిభక్తి

నన్నుపార్యుఁ జూచి (ఆది - 1-9)

మహోక్షంబు నెక్కి (ఆది -1-93)

నీకునభివాంఛితమమయ్యెది దానిఁ జెపుమ చేయుదనవినన్ (ఆది -1-109)

నీకు సంపూర్త మనోరథంబులను (ఆది – 2-226)

మనః పరితాపముఁ బొందియుంజగన్ (ఆది -4- 179)

జనులాశ్రితులను సాధుజనులన్ (సభ - 1-47)

నమ్మహాముని మార్కండేయునిం జూచి (అరణ్య - 4-167)

సజ్జనామ్రేడిత కీర్తినిమ్మని నమిత్రనిషూదను నాశ్రయించెదన్ (అరణ్య - 4-357)

శతానీకుఁ జూచి (విరాట -3-153)

మానముఁ బ్రాణముఁ గాచితి (విరాట - 3-223)

విహీనవృతి వారొప్పమిఁ బొందఁ జూచి (ఉద్యోగ -1-371)

హరినీలములఁ జేర్చు కాంతి (భీష్మ -1-96)

ఘనయోధులఁ జూచి (ద్రోణ -1-383)

సూతులఁ దెగటార్చి (కర్ణ - 1-140)

కోదండంబును ఖండించిన (కర్ణ-3-232)

ధనంజయాగ్రణిన్ బటుతర (శల్య -1-188)

సంతృప్తిఁ బొంది తాఁ బ్రశాంతిఁ బొందుగాత (సౌప్తిక -2-77)

హితులఁ బేరుకొని (స్త్రీ – 1-98)

అమ్మేదినీవరుండు భూసురవరుం బ్రార్థించి (శాంతి-1-163)

ననుఁజూచియైన (అను – 1-210)

అత్తాపసోత్తమునాననంబాలోకించి (అశ్వ -3-100)

కనకంబు బండ్లను నిడికొని రండని (ఆశ్రమ- 2-28)

ఘనరథమును దారుకుండు గైకొని (మౌసల -1-30)

రోకళ్ళనుఁ జూచి నిలువు (మహా -1-20)

ఏనును వాసవుండును నిన్నుం గడుఁ గీడగు (స్వర్గ-1-49)

4.2.2. ఆధునిక తెలుగు భాష - కర్మకారక ప్రయోగం

ద్వితీయావిభక్తి

ను కర్మార్థంలో నామానికి చేరుతుంది. ను స్థానంలో ని కూడా ప్రయోగించబడుతుంది.

ఇకారాంతశబ్దాల తరవాత ని అనే రూపాలున్నాయి.

ఉదా - కవిని ఆహ్వానించాము.

ఇక్కడ కవిను ఆహ్వానించాము. ఇదంతాలకు ను ప్రత్యయం చేరదు.

విభక్తి ప్రత్యయం చేరినప్పుడు సర్వనామ రూపాల్లో కొన్ని మార్పులు జరుగుతున్నాయి.

నా + ను > నన్ను

నీ+ను > నిన్ను

మా+ను> మమ్మల్ని

మీ+ను> మిమ్మల్ని,

మన+ను> మనని, మనల్ని.

ఇకారేతర స్వరం తరవాత ని, ను లు ఏదైనా రావచ్చు.

ఉదా -రాజుని చూసి ప్రజలు నేర్చుకుంటారు.

రాజునుచూసి ప్రజలు నేర్చుకుంటారు.

ని, ను రెండూ రావటానికి అవకాశం ఉంది.

కర్మార్థంలో ద్వితీయ వస్తుంది.- (వ్యా.భా.వ్యా – కారక -16)

బుద్ధుడు నందుణ్ని చేరదీశాడు.

ఇక్కడ చేరదీయడమనే ఫలాన్ని పొందినవాడు నందుడు కాబట్టి నందశబ్దానికి ద్వితీయ వచ్చింది.

ఇది క్రియాపదోక్తం కాదు. ఇలాగే మహాత్ముడు దేశాన్ని ఉద్ధరించాడు .

కోరు ప్రభృతుల కర్మపద సంబంధ వాచకాలకు ద్వితీయ వస్తుంది - (వ్యా.భా.వ్యా – కారక -17)

కోరు – అడుగు – యాచించు – పితుకు – కోయు – ఇత్యాదులు కోరు ప్రభృతులు – మహాత్ముడు ప్రజలను శాంతంగా ఉండవలసిందని కోరాడు – వాడు ఆవును పాలు పితికాడు – మొదలైనవి.

ఉద్దేశార్థంలో ద్వితీయకు కూర్చి గురించి లు అనుప్రయుక్తాలవుతాయి. -(వ్యా.భా.వ్యా – కారక -18)

దేశక్షేమాన్ని గూర్చి మహాత్ముడు నిరశనవ్రతం చేశాడు - విశ్వశాంతిని గురించి ప్రజలు తపస్సు చేస్తున్నారు. పూర్వోక్తవిధిచేత కూర్చిగురించు లు పరమైతే దాని దీని దేను లకు తప్ప తక్కిన అన్నిచోట్లా ద్వితీయకు ప్రథమ పాక్షికంగా వస్తుంది.

వచ్యర్థకాల అముఖ్య కర్మకు కొన్నిచోట్ల ద్వితీయ వస్తుంది. - (వ్యా.భా.వ్యా – కారక -19)

వచించు – భాషించు – అను – పలుకు – చెప్పు – విన్నవించు – మొదలైనవి వచ్యర్థకాలు.

మహాత్ముణ్ణి అలా అడిగారు – వాణ్ని ఇలా అన్నారు – మొదలైనవి.

ఉద్దేశార్థంలో కొన్నిచోట్ల కర్మవాచకానికి ద్వితీయ కనిపిస్తున్నది. - (వ్యా.భా.వ్యా – కారక -20)

అతణ్ని అడిగారు – వాణ్ని అన్నారు – మొదలైనవి – అతణ్ని ఉద్దేశించి – వాణ్ని ఉద్దేశించి – అని అర్థం.

మంచిని గురించి,

మర్యాద, మప్పింతం గురించి, (మహాప్రస్థానం – వ్యత్యాసం)

నీ సుగుణము న్నుతియింపఁ దరంబె భానుజా (భారతవీరుడు)

నీరక్తమున్

బొలయున్ గాకులు గ్రద్దలున్ గుడుచునేమో! నేఁడు సూతాత్మజా! (శల్యసారథ్యము)

చీకటి

ముళ్లను

తొలగించిందట (నయాగరకవులు – నా గీతం)

కదలింది కిన్నెరా ముత్యాలు

వదలింది (కిన్నెరసాని పాటలు. పుట - 31)

వనములను దాటి 'వెన్నెల బయలు' దాటి

తోగులను దాటి దుర్గమాద్రులను దాటి (కిన్నెరసాని పాటలు. పుట - 31)

బిఱ్ఱుకడుపుగ నన్నంబుఁ బెరుఁగుఁ గుడిచి (కృషీవలుడు – 11)

ప్రాణిలోకంబు మాంద్యమ్ముఁ బాసె; నింక (కృషీవలుడు – 17)

వేకువనె లేచి వైకుంఠవాకిళులను ముంగిట రచించి (కృషీవలుడు – 19)

పట్టణ నివాసకుల శుష్కభావములను (కృషీవలుడు – 22)

పిల్లికూన బెదరి చల్ల ముంతను ద్రోసె (పెన్నేటిపాట. పుట - 81)

చెంగున చేతులను నెత్తి చేటిచె చాపన్. (పెన్నేటిపాట. పుట - 82)

ఱెక్కల నార్చుకొంచు నీదిక్కయి కోడికూసినది (పెన్నేటిపాట. పుట - 84)

మేనత్త పాటలను పాడేది (నవమి చిలుక. పుట - 6)

లేనగవును గన్నీళ్ళునుగా, నెద తటతటయనంగఁ గాంతుని యెదుటన్ (ముసలమ్మ మరణము - 44)

4.3. కరణకారక ప్రయోగపరిశీలన

తృతీయావిభక్తి

చేత -తోడ తృతీయ(బాల. తత్సమ)

చేత -చే -తోడ -తో -తోడుత -అఋ -అఋత -పొంటె -మై -మెయి - ఇవి తృతీయా విభక్తి.

(తె. వ్యా. విశేష్యప్రకరణము -84)

చేత వర్ణకంబు కర్తకగు (బాల.కారక -3)

కర్తృ, కరణ, హేతు, ప్రకృతి, గోత్ర, గ్రహ్యా దులకుం జేత యగు .—(సు. వ్యా.కారక -6)
చేత వర్ణకంబు హేతు కరణంబులకు గ్రహ్యాది యోగజంబగు పంచమికి బహుళంబుగానగు.

(బాల, వ్యా - కారక -4)

చేత హేతువైన గుణక్రియలకు వస్తుంది.(ముక్త -4)

కరణార్థంలను, సహార్థంలోను, తుల్యార్థంలోను తృతీయావిభక్తిలో తోడ ప్రత్యయం వస్తుంది.

కరణసహార్థ తుల్యార్థయోగంబులం దృతీయకుం దోడ వర్ణకంబగు. (బాల, వ్యా - కారక -5)

వచ్యర్థ అముఖ్య కర్మకి తోడ ప్రత్యయం వస్తుంది.

వచ్యర్థాముఖ్య కర్మంబునకుఁ దోడ కు వర్ణకంబులు ప్రాయికంబుగా నగు. (బాల, వ్యా - కారక -5)

సంస్కృతంలో ఈ సందర్భంలో ద్వితీయావిభక్తి వస్తుంది.

ఉపయోగంబునందాఖ్యాతకం దోడ వర్ణకంబగు. (బాల, వ్యా - కారక -6)

ఉపయోగంలో అంటే నియమపూర్వక విద్యాస్వీకారం.

ఆఖ్యాతకి అనగా ఉపాధ్యాయుడికి తోడ ప్రత్యయం వస్తుంది. సంస్కృతంలో ఈ సందర్భంలో పంచమీ విభక్తి వస్తుంది.

రామకృష్ణులు సాందీపని తోడ వేదంబులం జదివిరి.

ఉపయోగంబునందాఖ్యాతకుఁజేత వర్ణకంబునకు. (ముక్త - 3)

అని చేత నక్షహృదయమున్

హేతువునకు చేత వర్ణకమగును. (ఆం.ల.ర – 15)

ఉదా: విద్యచేత జ్ఞానము కలుగును.

ఈ యర్థమున 'వలనన్' వర్ణముకూడ పక్షమున వచ్చును. విద్య వలన వినయము - వియము వలన పాత్రత మొ.

విద్యాభ్యాసము తోఁచునపుడు గురువాచక పదమునకు పంచమ్యర్థమున 'తోన్' వచ్చును

(ఆం.ల.ర – 20).

ఉదా: వ్యాసునితో జైమిని శాస్త్రంబులు చదివెను

ఉపయోగంబునం దాఖ్యాతకుఁ దృతీయా వలన లగు. (సు. వ్యా. కారక – 11)

సహార్థమున 'తోడన్' వచ్చును. (ఆం.ల.ర – 16)

గురువు శిష్యులతోడ వచ్చెను.

తుల్యార్థక పదములు పరమైనపడు తోడన్ బహుళముగా వచ్చును. (ఆం.ల.ర – 17)

ఈ కవి కాళిదాసునితో సమానుఁడు.

(పక్షమున షష్ఠి) ఈ మంత్రి బుద్ధిని బృహస్పతికి ఉద్ది.

జడవాచకముల ద్వితీయాది రూపముల మీఁద చేతన్ విభక్త్యర్థమున 'చేసి' యనునదియుఁ గన్పట్టును.

(ఆం.ల.ర – 18)

ఉదా: భక్తింజేసి ఈశ్వరానుగ్రహము కలిగెను.

నియమపూర్వక విద్యాభ్యాసము తోఁచునపుడు గురువాచక పదమునకుఁ బంచమ్యర్థమున 'తోడన్' వచ్చును. -(ఆం. భా. శా. కారక -35)

ఉదా:-"ఆస్తీకుఁడు ప్రమతితోఁ జదివె సకలవేద వేదాంగములు"

"రామకృష్ణులు సాందీపనితోడ వేదంబులం జదివిరి" ఇట్టి ప్రయోగ మిపుడు వాడుకలో లేదు.

కర్తృ కరణార్థములందు తృతీయ వచ్చును. (ఆం.ల.ర – 14)

క్రియచేఁ జెప్పఁబడిన కర్తృవాచకమునకును, ఒక పనిని సాధించుటయందు సాధనమైన కరణమునకును తృతీయ వచ్చును. ఇదియే కరణ కారకము.

ఉదా: (అ) బాలునిచేత పాఠము చదువఁబడెను. (కర్తృ)

ఇట చదివినది బాలుఁడు, కర్త, క్రియచేఁజెప్పఁబడలేదు. క్రియచే జెప్పఁబడినది పాఠము కాని బాలుఁడు కాఁడు. కావున తృతీయ వచ్చినది.

ఉదా: (ఆ) ఉపాధ్యాఁయుడు కలముచే వ్రాయుచున్నాఁడు.

వ్రాయుటకు సాధనమైనది కలము కావున తృతీయ వచ్చినది. ఈ యర్థమున 'తో' కూడ ప్రయోగింపబడును.

క్రియచేఁ జెప్పఁబడనికర్తకు చేత ప్రత్యయ మగును. ఇదియే కర్తృకారక మనఁబడును.

(ఆం. భా. శా. కారక - 27)

ఉదా:- హనుమంతునిచేత సీత చూడఁబడెను. ఇందు క్రియచేఁ గర్మ చెన్పఁబడినది కాని కర్త చెప్పఁబడలేదు. కావునఁ గర్తృపదమనకుఁదృతీయ వచ్చినది. క్రియచేఁ జెప్పఁబడిన కర్మ పదమునకుఁ బ్రథమవచ్చినది.

క్రియచేఁ జెప్పఁబడని కరణమునకు చేత - తోడ - ప్రత్యయములగును. ఇదియే కరణకారక మనఁబడును. (ఆం. భా. శా. కారక - 28)

కార్యసిద్ధికి మిక్కిలి యుపయోగించుపదార్థము కరణ మనబడును.

ఉదా:- రాముఁడు బాణముచేత వాలిని గూల్చెను. రాముఁడు బాణముతోడ వాలిని గూల్చెను. కుమ్మరి మట్టితోఁ గుండ చెసెను. మొద –

హేతువునకును కొనుట - వినుట - ఎఱుఁగుట - మొదలగు నర్థములయందును చేత ప్రత్యయము బహుళముగ నగును. - (ఆం. భా. శా. కారక - 29)

ఒక ఫలమును సాధించుటకుఁ దగినపదార్థము హేతు వనఁబడును.

ఉదా:- ధనముచేత సౌఖ్యము గలుగును. బహుళ మనుటచే 'వలన' కూడ హేత్వర్థమున రావచ్చును.ధనమువలన సౌఖ్యముగలుగును. ఇట్లు, రాజు ప్రజలచేఁ బన్ను గైకొనియె. ప్రజలవలనఁ గైకొనియె. మొద –

సహార్థమునందును తుల్యార్థకపదములు పర మగునపుడును తృతీయకు 'తోడన్' బహుళముగా నగును.

(ఆం. భా. శా. కారక - 30)

ఉదా:- తల్లి పిల్లలతో వచ్చినది. పిల్లలతోఁ గూడి – భోజరాజు కర్ణునితో సమానుఁడు. నీతో సాటి యగువాఁడు లేఁడు - మొద - బహుళ మనుటచే తుల్యార్థకపదములు పర మగుచో షష్ఠియువచ్చును.

ఉదా:- అతని కతండె సాటి. రామునకుఁ దుల్యుఁడయిన వీరుఁడేఁడి? మొ –

అనుట' యర్థము గలక్రియలు ప్రయోగించునపుడు అప్రధానకర్మకు 'తోడ' బహుళముగా నగును.

(ఆం. భా. శా. కారక - 31)

ఉదా:- నేను వానితోడ నిట్లంటిని. ఇందు 'ఇట్లు' కర్మ-వాఁడు'అప్రధానకర్మ. బహుళ షష్ఠియు రావచ్చును. నేను వాని కిట్లంటిని. అను-పలుకు-చెప్పు-విన్నవించు-మొద-వీఁడు వానితో మాట్లాడఁడు. నీ వేల నాతోఁ బలుకవు. ఇత్యాదులందు ఉద్దేశించి యనునర్థమున 'తోన్' వచ్చినది.

జడవాచకముల ద్వితీయాదిరూపముమీఁద చేతన్ విభక్తి యర్థమున 'చేసి' వచ్చుటయు గలదు.

(ఆం. భా. శా. కారక - 32)

ఉదా:- విప్రసంబోధనఁజేసి

గద్గదభాషితములఁజేసి

భక్తింజేసి,

అమహత్తులైన అది-ఇది-శబ్దముల కాదేశములగు దాని-దీని-యనువాదిమీఁది 'చేతను' విభక్తికి 'అను' వర్ణకాదేశమును దానిమీఁద 'చేసి' యును బహుళముగా నగును.

(ఆం. భా. శా. కారక - 33)

ఉదా:- దాని+అను=దానను. (ఇకారసంధి నిత్యము) దానన్-దానిచేతన్, దీనను-దీనన్-దీనిచేతన్, దానంజేసి-దీనంజేసి.

అచేతనంబుల మీది తోడకు మై మెయిలు విభాష నగు. (సు. వ్యా. కారక – 12)

జడవాచకములమీఁది తోడన్ విభక్తికి బదులుగా మైన్-మెయిన్-అనునవి చేరుటయుఁ గలదు.

(ఆం. భా. శా. కారక - 34)

ఉదా:- నేర్పుమైన్-నేర్పుతో, భక్తిమెయి-భక్తితోన్-మొ- తోడ అనుటకుఁ దఱుచుగా "తోన్"

4.3.1. ప్రాచీన తెలుగు భాష – కరణకారక ప్రయోగం

కరణకారకానికి తృతీయావిభక్త్యర్థం అనే వ్యవహారం ఉంది.

తోడన్ / తోడ / తో / తోడుతన్

వరచాళుక్యాన్వయాభరణుండిట్టులనియె గరుణ తోడ (ఆది-1-9)

గురుదయనణిమాదికాష్ట గుణములతోడన్ (ఆది-1-92)

భక్తితోడ ఘోర తపము సేయుచున్న (ఆది-2-169)

ధారణిప్రజనెల్లన్ దయతోడ ధర్మచరితం బాలించుచుం (ఆది -2-224)

దయతోడ వర్ణధర్మాభిరక్షఁ జేసి (ఆది -3-23)

నిజగురు చిత్తవృతికిఁ గడు ననుకూలుండై వినయంబుతోడ (ఆది -3-110)

సంజీవనితోడ శుక్రదయఁ జేయుము నాకుఁ బ్రియంబు (ఆది -3-129)

దనుజాధిరాజసుతయుఁ దోడ రాగ (ఆది -3-182)

నాతపముతోడ సరిగా వంటిన్ (ఆది -2-216)

శిష్యగణంబుతోడ సమిత్కుసుమ ఫలహారాణర్ధం (ఆది-4-48)

తత్వవిదుండగు వానితోడ మూర్ఖునకు (ఆది-5-204)

కాజసుతులతోడ రమణఁ బాండవ ధృత రాష్ట్ర సుతులు (ఆది -6-12)

రయంబుతోడ రథమధ్య గతుండగుఁ దతణంబు (ఆది -6-27)

విదురుండను నీవు నుండుడుతోడ ముదముతోడ (సభా-2-127)

ధర్మరాజుఁ బ్రీతితోడ దావించి (సభా-2-147)

నన్నుఁ దోడ్కొనితేర నీవును వచ్చితి నెమ్మితోడ (సభా -2-157)

కరుణతోడ నాకు వరము ప్రసాదింప బుద్ధియేని (సభా -2-259)

ఆయుధముల దను వర్మ వరుధమ్ములయుఁ దోడ సకలహితమ్ముగ (సభా -2-261)

పరిధానముతోడ (సభా -2-307)

పదునాలుగువేల రథంబులతోడను సుభద్రాభిమన్యు (అరణ్య-1-2)

ఇట్లు తమతోడ వనవాసంబు సేయనచ్చువారల (అరణ్య-1-10)

....శిష్యులుఁ దోడరా మహిసురవరులెల్లఁ (అరణ్య-1-11)

కమలబాంధవుండు గరుణతోడ (అరణ్య -1-38)

కార్యవిధులందు సహాయం డయ్యె నతని తోడ హతుండయి (అరణ్య -1-72)

వీఁకతోడ వాని మస్తకంబు (అరణ్య -1-159)

మిత్రబలము తోడ భేదించి (అరణ్య -1-250)

అది యిప్పు డక్షయశరుధులతోడ (అరణ్య -1-327)

ధనేశ ధర్మవరుణేశ్వరులతోడ (అరణ్య -1-337)

అర్జునునితోడ నెయ్యమెనర (అరణ్య -1-360)

గంధర్వపతితోడ గారవమున (అరణ్య -1-369)

అధిక విభవ యుక్తితోడ (అరణ్య -2-8)

అట్లెని మీ తోడ వచ్చేదనని (అరణ్య -2-108)

అంతిపురమున వనతా నివబంబుతోడ (అరణ్య -2-147)

ప్రీతితోడ విధియుక్తముగా నుపదేశమిచ్చెన్ (అరణ్య -2-177)

భీముఁ గానవచ్చెఁ బ్రియముతోడ (అరణ్య -2-183)

బౌహుక వార్ణేయుల తోడ వచ్చిన ఋతుపర్ణుం జూచి (అరణ్య -2-186)

పయోజసంభవుం డమరులతోడ సన్నిహితుఁడై (అరణ్య -2-245)

బహుతీర్థ సేవనముతోడ సమానము నైమిశంబునందు (అరణ్య -2-23)

కావున మీతోడ వచ్చెదము (అరణ్య -2-306)

పిలిచె రమ్మని వాతాపి ప్రియముతోడ జీవింతుడయి (అరణ్య -2-323)

తోడ దయాళుఁడై ప్రియంబుతోడ (అరణ్య -333)

వేఁడెఁ బుత్త్రార్థియై కడువేడ్కతోడ (అరణ్య -3-50)

వారితోడ సరః ప్రవేశంబు సేసెన్ (అరణ్య -3-186)

శరీరంబునుందోడ భూమి నొక్క హనువును దినంబున (అరణ్య -3-195)

పురుహూతుతోడ భీమ సంగ్రామంబుఁ జేసెఁ (అరణ్య -3-206)

వరుణపుత్తుండైన వందితోడ సిక రాముష్టి పరంపరన్ (అరణ్య -3-257)

రైభ్యుకొడుకుతోడ నిర్మత్సరుండవయి యుండుమనిన్ (అరణ్య -3-261)

లఘుజనంబులయుఁ దోడ మంత్రంబు సేయవలదు (అరణ్య -3-349)

విస్మయంబుతోడ వీక్షించుచుం జని త్సరోజవమంబునన్ (అరణ్య -3-360)

జటసురు వీఁకతోడ భీమాసురులకు (అరణ్య -3-394)

తమ్ములయుఁ దోడ ధర్మతనయుండు (అరణ్య 4-43)

నెమ్మిచోడ నన్ను సంస్తుతించి (అరణ్య -4-77)

తోడ – ఉపయోగార్థం

చిత్రసేను డన్గంధర్వపతితోడ గారవమున, వజ్రధరుడు గీత వాద్య నృత్యంబులు గఱవపంచె

(ఆది. 1 – 369).

చ్యవన సుతుఁడైన సుమతితోఁ జదివి సకలవేద వేదాంగములు. (ఆది. 2–162)

సాంగంబు లగుచుండ సకల వేదంబులు సదివె వసిష్ఠుతో సకల ధర్మ శాస్త్రాది బహువిధ శాస్త్రముల్

(ఆది. 4 – 168)

విలువిద్యఁ గఱచుచుండిరి... కుమారకులు కృప ద్రోణాచార్యుల తోడ (ఆది. 5–181)

వేదంబుల్ సదివించె భూసురులతో విఖ్యాతిగా(ఆది. 5 – 190)

ధనుర్వేద మగ్ని వేశుల తోడ నర్థింగఱచి (ఆది. 7 – 5)

ధౌమ్యుతో వేద మంగయుతంబుగాఁ జదివెన్; ధనుంజయుతో ధనుర్వేదమిమ్ముగ నభ్యసించె

(ఆది. 8 – 227)

చేతన్ / చేత / చే

తృతీయావిభక్త్యర్థంలో ప్రయోగించబడ్డాయి.

మన పక్షంబున వా రద్దనుజులచే నిహతులయ్య (ఆది-3-104)

తండ్రిచే విడువబడితి (ఆది-4-108)

వరుణుఁ దన్నునిచే బహు పణ్యకర్మ సుస్థితి (ఆది-4-157)

మాండువ్యచే శప్తడై (ఆది-4-261)

గాద్పు పట్టిచే దుశ్శాసనాదులేల్ల (ఆది-5-166)

కాము శర్మమ్ములచే విద్ధుడై (ఆది-5-186)

వీనిచే ద్రుపదుండు (ఆది-5-259)

అతగులచే ద్రుపదుఁ డనవహితుడై పట్టువడ్డ హీనుడె (ఆది-6-69)

పరచక్రపతులచే భీకరుడై ధనరాసు లదిమి కప్పము గొని (ఆది-6-126)

పితృ పితామహలచే భృతపూర్వమై (ఆది-6-143)

ఒరులచే విద్యయను జయంబు విత్తచయము గొనగ నొల్ల(ఆది-7-54)

సరసిజగుర్భుచే వరము వడిసి (ఆది-8-98)

గదుడను వానిచే వింటి (ఆది-8-164)

కృష్ణుచే దయ నావృతండయి (ఆది-8-227)

ఘనాఘనములచే బాధితుయి వనజుజు కడ కరిగి (ఆది-8-249)

వారలచే ధనము గొని (సభా-1-42)

అవజితులయి రొరులచే మహబలులయ్యన్ (సభా-1-191)

మొగి జరాసంధుచే నిగృహితులయి యున్న (సభా -1-215)

ఈ క్షణుం సర్వభక్షుచే భక్షింతునగదు (సభా -2-127)

ధృతరాష్ట్ర పట్టచే సభదలపట్టి యొడ్వబడి (అరణ్య-1-136)

ఘోరదర్శన సుదర్శనపావకుచే దహింపగాబడి (అరణ్య -1-198)

ఆమిషము సింహములచే గోమావుగొన్న యట్లు (అరణ్య-1-288)

ఈర్వరుచే వరములు వరసెం గరుణ (అరణ్య-3-386)

తిరముగ వేల్పులుచే దుష్కరతపమున బడయదురు (అరణ్య -1-356)

ఏను దమయంతిచే పరియింపఁ బడుదునని (అరణ్య -2-58)

నీచే ధృతిఁ గానఁగఁ బడితి (అరణ్య -2-288)

విధిచే నిర్మూలితు లగుదురు (అరణ్య -2-314)

వాని యశ్వంబు సగర తనయులచే రక్షితంబై (అరణ్య -3-61)

దూతచే వినీతయై (అరణ్య -3-83)

వృత్రాంతకుచే దయం బడసెన్ (అరణ్య -3-93)

తండ్రచే సమనుజ్ఞాతులై (అరణ్య -3-274)

రైభ్యచే హంసింతుడనైతి (అరణ్య -3-281)

కడువడి గాడ్పుచే విఱుగఁగాఁబడి (అరణ్య -3-295)

నీచే మును హతులయిన సురారాతులకు (అరణ్య -3-392)

శంతనుఁ డతనిచే సంతర్పింతుడయి (అరణ్య -4-35)

చేఁత:దానికి సమము సేఁత మధ్యము (ఆది-6-244)

పునర్దారసంగ్రహంబు సేఁత శాస్త్రమతము (ఆది-6-258)

సూతసుతుండుఁ జేయఁ గల శూరులు... పాండునందనులచేc దెగటారినన్(శల్య-1-1-40)

నాచే నీ ప్రాణంబులు నీ చే నా జీవితంబు నిజమున్నవి (శల్య -1-2- 77)

కార్యసూత్ర మతనిచే వినవలయున్ (సౌప్తిక- 1- 41)

ధర్మ సంగరమున ధర్మజుచేఁ జచ్చి పొలిచె (శల్య 1-1-287)

వానిచే జచ్చి త్రిదివ సౌఖ్య మొందుము (శల్య-2-108)

వికల రిపులచే వీఁటి బోయెం గుమారోత్కరమింకే మందున్ (సౌప్తిక -1-2-15)

అవ్వనము దివ్యమునులచే...అయ్య శేష వృత్తమును నేర్పడఁగ వింటి (ఆశ్ర -2-156)

మడిపె వారిచే వృష్ణి సమాజ మెల్ల (మౌసల-1-1-60)

కిరీటిచే నఱుక శాంతత నొందిన సోమదత్త నందను తల ద్రుంపవే(మౌసల- 1-60)

చేత –ఉపయోగార్థం

పరశురాము చేత దివ్యాస్త్రములు (ఆది-5-202)

ఎవ్వరి చేత విలువిద్య గఱచి తన (ఆది-5-236)

అతని చేత అక్ష హృదయమ న్విద్య జేకొని (అరణ్య-2-129)

ఒరులచే విద్యయు (ఆది-7-54)

4.3. 2. ఆధునిక తెలుగు భాష - కరణకారక ప్రయోగం

ఆధునికతెలుగుభాషలో తృతీయావిభక్తి ప్రత్యయాలు విభిన్నార్థాలలో ప్రవర్తిల్లుతున్నా.

(ఎ) కరణార్థంలో, ఉదా: నోటితో మాట్లాడి నొసలుతో వెక్కిరిస్తాడు.

(బి) సహార్థంలో. ఉదా: వాడు ఆ అమ్మాయితో పారిపోయాడు.

(సి) వచ్యర్థధాతువుల అముఖ్య కర్మగా. ఉదా: అతనితో మాట్లాడాను. వారితో చెప్పాను.

(డి) రీత్యర్థంలో (Manner) ఉదా: శ్రద్ధతో చదువుతాడు.

(ఇ) కర్తృవిశేషణంగా, ఉదా: అతను ఆకలితో వచ్చాడు. ఆమె జ్వరంతో పరీక్ష రాసింది.

(ఎఫ్) ప్రతి క్రియాపేక్షక క్రియలతో. ఉదా: ఇండియా పాకిస్తాన్ తో యుద్ధం చేసింది, ఆమె పక్కవాళ్లతో ఎప్పుడూ పోట్లాడుతుంది.

(జి) మూలపదార్థార్థంలో. ఉదా: కర్రతో చేసినకుర్చీ, పిండితో చేసిన రొట్టె, మట్టితో పెట్టిన గోడ.

(తెలుగువాక్యం పుట – 107)

కర్త్రర్థ ప్రయోగంలో కరణానికి తృతీయ వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక -21)

క్రియాసిద్ధిలో బాగా ఉపకరించేది కరణం – ఆ కరణవాచకానికి తృతీయ వస్తుంది. దీన్నే కరణకారకం అంటారు. తృతీయవస్తుందనడంచేత చేత తోడ వర్ణకాలు రెండూ గ్రాహ్యాలు.

మహాత్ము డహింసాపూరితమైన సత్యాగ్రహంచేత తెల్లవాళ్ళను జయించాడు.

మహాత్ముడహింసాపూరితమైన సత్యాగ్రహంతో తెల్లవాళ్ళను జయించాడు.

ఉపవాసంచేత ఆత్మపారిశుద్ధ్యాన్ని సంపాదించాడు.

ఉపవాసంతో ఆత్మపారిశుద్ధ్యాన్ని సంపాదించాడు .

వ్యవహారానుగుణంగా చేత తోడలు పరిగ్రాహ్యాలు.

సహార్థంలో తోడ వర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక - 22) బుద్ధుడు శిష్యులతో పర్యటించాడు – మహాత్ముడు ప్రజలతో ముందుకు నడిచాడు. శిష్యులతోసహా పర్యటించాడు. ప్రజలతోసహా నడిచాడు అని అర్థం.

అనుసరణార్థంలో తోడవర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక - 23)

మహాత్మునితో ప్రజలు నడిచారు

మహాత్మున్ని అనుసరించి – మహాత్మునితోపాటు – మహాత్మునివెంట అని అర్థం. ఇలాగే నాతోవచ్చాడు – నీతో వస్తాను. – ఇత్యాదిప్రయోగాలు లోకవ్యవహారానుగుణంగా గ్రాహ్యాలు.

తుల్యార్థయోగంలో తోడ వర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక - 24)

బుద్ధునితో మహాత్ముడు తుల్యుడు

శాంతితో పంచశీల సాటి – వాటితో అదే దీటు వస్తుంది. మొదలైనవి వక్ష్యమాణవిధిచేత కు వర్ణకం పాక్షికంగావస్తుంది. బుద్ధునికి మహాత్ముడు తుల్యుడు – శాంతికి పంచశీల సాటి – దాని కదే దీటు వస్తుంది – ఇత్యాదులూహ్యాలు.

వచ్యర్థకాల అముఖ్య కర్మకు తోడ, కు వర్ణకాలు బహుళంగా వస్తాయి. - (వ్యా. భా. వ్యా - కారక - 25)

మహాత్ముడు ప్రజలతో యిలా అన్నాడు

మహాత్ముడు ప్రజలకిట్లా చెప్పాడు

వచ్యర్థకాలయోగంలో ఉద్దేశార్థంలో కర్మవాచకాలకు తోడ కు వర్ణకాలు బహుళంగా వస్తాయి.

(వ్యా. భా. వ్యా - కారక - 26)

ప్రజలతో చెప్పాడు – ప్రజలకు చెప్పాడు - వాడితో అన్నాడు – మహాత్మునితో విన్నవించారు – మహాత్మునికి విన్నవించారు – మొదలైనవి – బహుళగ్రహణంచేత భాషించు – అను – పలుకు క్రియలయోగంలో కు వర్ణకంరాదు.

చేతవర్ణకంబగునపుడికారంబు కర్తకగు. (న.వ్యా. కారక - 6)

దేవదత్తుడి చేత వంట వండబడింది.వాడి చేతనే ఈ పనౌతుంది .

జడపదంబైన సహార్థంబునందును తో యగు (న. వ్యా. కారక – 7)

కాలంతో అనుభవం వస్తుంది.ధనంతో గౌరవం పెరుగుతుంది .

ఉపయోగంబునందాఖ్యాతకుం దోడ వర్ణకంబునకు మారుగా వద్దనగు(న. వ్యా. కారక -8)

గురువు వద్ద విద్యా నేర్వాలి.బలరామకృష్ణులు సాందీపని వద్ద చదివారు .
పక్షంబున దగ్గరదగ్గిరయు నగు ,
గురువు దగ్గర విద్యనేర్వాలి.నా దగ్గిర ఏముంది బూడిద .

సహార్థంబున తోకు మారుగా కూడయు నగు (న. వ్యా.కారక -9)

నా కూడా తమ్ముడూ బడికి వస్తున్నాడుఅను బంధువుల కూడ పెళ్ళి ,కి వెళ్ళాడు

కూడా రావద్దంటే ఎత్తుకోమని ఏడ్చినట్లు

చిత్రదాస్యముచే చరిత్రలచెటిగిపోయెనె(తమ్ముడా– ఆంధ్రావళి)

అబద్ధాలతో, స్తోత్రాలతో, వంచనలతో, అనుకూల దుష్ట ప్రచారంతో, ఆత్మ శ్లాఘనలతో

(యెగ్యతాపత్రం – మహాప్రస్థానం)

కన్నీళ్ళతో

చల్లారిన సంసారాలూ (మహాప్రస్థానం – దేశ చరిత్రలు)

భండనంబున నీచేతఁ బడినయపుడు (భారతవీరుడు)

అతివ తన కెరటాల హస్తాలతో చుట్టి (కిన్నెరసాని పాటలు)

మరల నాతో నీవు మాటాడబోవురాపిలిచింది (కిన్నెరసాని పాటల)

రస మేలు రూపుతో పసమేలు రూపుతో (కిన్నరసాని పాటలు)

తెలుగు వెలుగులు క్రమ్మెనోకంచు గీసినయట్లు కదలు తరగలతోన (కిన్నెరసాని పాటలు)

ముంగిట రచించి గుమ్మడిపూలతోడ (కృషీవలుడు - 19)

నెండవేడిమి తొలగించు నిచ్చతోడ (కృషీవలుడు - 45)

కూటిదుత్తతో పాటలగంధి వచ్చెడిని, (కృషీవలుడు - 47)

అనెన్ పోవువారితోడ (పెన్నేటి పాట .పుట - 67)

4.4. సంప్రదానకారక ప్రయోగపరిశీలన

సంప్రదానకారకానికి మరొక పేరు చతుర్థీవిభక్త్యర్థం

కొఱకు కయి చతుర్థి(బాల.తత్సమ - 4)

సంప్రదానంలో చతుర్థి వస్తుంది.

త్యాగోద్దేశం మే సంప్రదానం. కొన్నిసందర్భాలలో ఉద్దేశంలో కూడా అవుతుంది. కాని తెలుగులో చతుర్థికి బదులుగా షష్ఠీ విభక్తి రావడం గమనించదగిన విషయం.

చతుర్థికిం బొంటె వర్ణకంబునగు (పౌ. వ్యా - కారక - 9)

కై - కొరకు - కోసము - కోసరము - పొంటె – ఇవి చతుర్థీవిభక్తి. (తె. వ్యా. విశేష్యప్రకరణము -84)

దానాదిక్రియలకు ఉద్దేశ్యమగుదానికిఁ జతుర్థివచ్చును. ఇదియే సంప్రదానకారక మనఁబడును.

(ఆం. భా. శా - 36)

ఉదా:- జనకుఁడు రామునికొఱకు సీత నిచ్చెను. బుద్ధుఁడు నిర్వాణముకొఱకు యత్నించెను. సన్యాసి భిక్షకై వెడలెను. మొద – ఇపు డిట్టిస్థలముల షష్ఠియే వాడఁబడుచున్నది.

ఉదా:- వానికిఁ బిల్ల నిచ్చెను. పురుషార్థమునకు యత్నించెను.

సంప్రదానమున చతుర్థి వచ్చును.(ఆం.ల.ర -21)

దానక్రియకు ఉద్దేశమైన దానికి చతుర్థి వచ్చును. ఈ వస్తువు తిరిగి నాకు రావలెనను ప్రత్యాశ లేకుండఁగా అచ్చముగా ఇచ్చి వేయుట సంప్రదానము.

ఉదా: రాజు బ్రాహ్మణుని కొఱకు గోవు నిచ్చెను.

(సంప్రదానము కాకపోయిన) సరసయ్య ముచ్చెవానికి చెప్పులిచ్చెను.

సంప్రదానంబునకుం జతుర్థీ– కు షష్ఠు లగు –(సు. వ్యా. కారక – 13)

ఇచ్చు ధాతువున కముఖ్యకర్మమునకును ఎవనిని లేక, దేని నుద్దేశించి యీయబడుచున్నదో వానిని లేక ,దానిని బోధించుపదమునకు చతుర్థీ విభక్తి ప్రత్యయములు గాని, షష్ఠి కు వర్ణకముగాని వచ్చును .

హేతు ప్రయోగంబునఁ జతుర్థి, కుషష్ఠు లగు .– (సు. వ్యా. కారక – 14)

నిమిత్తార్థమునందు చతుర్థ్యర్థమున -కోసము -కోసరము -పొంటెన్-అనుననవి వచ్చును.

(ఆం. భా. శా -36)

ఉదా – నీకోసము -దానికోసరము -లోకహితముపొంటెన్.

"వసుదేవకుమారకు ముక్తికోసమై-అని, నీకోసమేకదా నీరజాక్ష-భూసుతకోస మేను-ఉ-రా, ఎవ్వరికోస మీవగలకేమి యిఁక – అనిరు, దానికోసమై గుఁపులుగూడి – హంస, కర్ణాటాంధ్రకవులు 'కోసరము' వాడియున్నారు.

నిమిత్తార్థమున చతుర్థ్యర్థమందు కోసము – కోసరము, పొంటెన్ అనునవి వచ్చును. (ఆం.ల.ర -22)

ఉదా: నీ కోసము వచ్చినాను. ఇట్లే నీ కోసరము – లోక హితము పొంటెన్.

తాదర్థ్యమున చతుర్థియగు. (ఆం.ల.ర -23)

ఉదా: దానికొఱకు అను నర్థమున చతుర్థి వచ్చును.

భక్తుఁడు ముక్తికొఱకు హరిని సేవించుచున్నాడు. ఈ బంగారము చంద్రహారము కొఱకు కొన్నాను.

కర్మపదముతో సంబంధ మున్నపుడు నిమిత్తార్థమందు చతుర్థి గాని షష్ఠిగాని వచ్చును.

(ఆం. భా. శా-36)

ఉదా:- బొగ్గులకొఱకుఁ జెట్టు నఱికెను. బొగ్గులకుఁ జెట్టునఱికెను మొ

4.4.1. ప్రాచీన తెలుగు భాష - సంప్రదానకారక ప్రయోగం

చతుర్థీవిభక్తి

సంజీవనోపదేశంబు గరుణఁ గశ్యపునకునిచ్చె నఖిల లోక హితంబు పొంటె (ఆది-2-183)

కార్య సంప్రయోగము పొంటెన్ (సభా-1-27)

గోశతంబునుత్తమ బహువదవిప్రులకు దానము సేసిన(ఆది- 1-15)

గిరి సుతాదిక దేవతాతతికిన్ (ఆది-1-21)

దాశరాజునకిచ్చిరి తత్ క్షణంబ వైరిఁ గూల్చితిఁ గాని నీకొఱకుఁ గాదు (అరణ్య 7-147)

త్యాగోద్దేశమే సంప్రదానం. కొన్నిసందర్భాలలో ఉద్దేశంలో కూడా అవుతుంది. కాని తెలుగులో చతుర్థికి బదులుగా షష్ఠీ విభక్తి రావడం గమనించదగిన విషయం.

4.4.2. ఆధునిక తెలుగు భాష – సంప్రదాన కారక ప్రయోగం

ఆధునికతెలుగుభాషలో కు వర్ణమే అధికంగా వస్తుంది.

సంప్రదానానికి కువర్ణకం వస్తుంది. – (వ్యా. భా. వ్యా - కారక - 32)

దానం యెవరి కివ్వాలనుకుంటామో వారు సంప్రదానం -

భావేకు స్వాగతం యిచ్చాము

ప్రజలకు భూమి నిచ్చాను. వారికి ధన మిచ్చాను. మొదలైనవి.

ఉద్దేశ్యమాత్రానికి కువర్ణకం వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక - 33)

పురోభివృద్ధికి ప్రయత్నించాలి

విశ్వశాంతికి కృషిచెయ్యాలి. మొదలైనవి.

నిమిత్తార్థంలో కువర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక - 34)

వాళ్లకు పంపాను.

అతనికి పల్లిచ్చాను.

నా కిచ్చారు.

ఇక్కడ వాళ్ల నిమిత్తం – అతని నిమిత్తం – నా నిమిత్తం అని అర్థం.

కర్మపద యోగంలో నిమిత్తార్థంలో కువర్ణకం వస్తుంది.- (వ్యా. భా. వ్యా - కారక - 35)

పువ్వులకు కొమ్మ వంచాడు – కాయలకు చెట్టెక్కాడు మొదలైనవి.

ప్రతిఫలార్థంబునందందుకు యగు (న. వ్యా. కారక - 10)

ధనమిచ్చినందుకు సరుకులిచ్చాడు.

వచ్చినందుకు పనయ్యింది.

ప్రతీక్షా సంప్రదానార్థంబులందు కోసమగు. కొన్ని యెడల నుద్దేశ మాత్రంబున కగు.

(న. వ్యా. కారక -11)

బస్సు కోసం యెదురు చూస్తున్నాను.

పురుషార్థాల కోసం యత్నించాలి

మిట్టెక్కి చూచెనూమిసమిసని మింటికై పొంగెనూ (కిన్నరసానిపాటలు 12– పుట-)

సొగసు కిన్నెరసాని చూ పందుకొనుటకై (కిన్నెరసానిపాటలు. పుట -13)

ఓయి హాలిక! యెంత ప్రొద్దాయెఁ జూడు

మింత నిదురేల? పాలకై గొంతురాయ (కృషీవలుడు -9)

పాలకై కుములుచు నేడ్చునేమొ (కృషీవలుడు -49)

పునప్రవృష్టికిన్. (కృషీవలుడు -85)

వారి సంపదకై యీసు గూరబోవ (కృషీవలుడు -66)

రవంత విరామము గూడ లేక, వారుం బరువెత్తి రింటికయి (పెన్నేటి పాట . పుట -32)

పెద్దదైన పిల్ల పుట్టింటికై పోయి మాట పట్టింపుతో మళ్ళీ రాలేదు (నవమి చిలుక. పుట -15)

బుల్ బులుల హాయికై (నవమి చిలుక. పుట -23)

కిల కిలల జోలకై (నవమి చిలుక. పుట -23)

తనకుఁ గడుఁగూర్చు ప్రజలకై తాను (ముసలమ్మ మరణము - 43)

4.5. అపాదానకారక ప్రయోగపరిశీలన

అపాదానకారకారకానికి పంచమీవిభక్త్యర్థం అనే వ్యవహారం ఉంది.

వలన కంటె పట్టి పంచమి(బాల.తత్సమ - 5)

వల్ల – వలన - కంటె - గుండా - నుండి - నుంచి - పట్టి - పట్టుఁడి - చేసి - పొరుడి - ఇవి - పంచమీవిభక్తి.

(తె. వ్యా. విశేష్యప్రకరణము - 84)

అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామంతర్ధి వారణంబులెద్దాన నగు దానికి వలన వర్ణకంబగు (బాల.కారక - 9)

అపాయ, జుగుప్సా, విరామ, ప్రమాద, గ్రహణ, భీ, త్రాణ, జన్మ, పరాజ, యాంతర్ధి , వారణ, హేతవులందు వలన వర్ణకం బగు. – (సు.వ్యా. కారక - 15)

విశ్లేషమున అవధియైన దానికి అపాదాన మని పేరు. అట్టి దానికి పంచమి వచ్చును. (ఆం.ల.ర - 24)

ఉదా: రాజు రాజ్యమువలన భ్రష్టుఁడయ్యెను

ఇట రాజు, రాజ్యములకు ఎడబాటు కలిగినది. రాజు తొలఁగినాఁడు. రాజ్యము నిల్చియే యున్నది. కావున దానిపై పంచమి వచ్చినది.

భయార్థకములు – రక్షణార్థకములు నయిన క్రియల ప్రయోగమున భయహేతువైన వానిపై పంచమి వచ్చును. (ఆం.ల.ర - 25)

ఉదా: బాటసారులు దొంగలవలన భయపడిరి. రాజు జనులను దుష్టులవలనఁ గాపాడెను.

డస్సిపోవు – పరాకుపడు – కైకొను – దాఁగు – విను – నేర్చు – పుట్టు – మొదలగువాని ప్రయోగమున పంచమి వచ్చును. (ఆం.ల.ర - 26)

ఉదా:

1. బాలుఁడు చదువులవలన డస్సిపోయెను.

2. గర్వితుఁడు ధర్మములవలన పరాకు పడును.

3. యతి శిష్యులవలన భిక్ష గైకొనెను.

4. దొంగ రక్షకభటుని వలన దాఁగెను.

5. ఋషులు సూతుని వలనఁ బురాణ కథలు వినిరి.

6. అర్జునుఁడు ద్రోణాచార్యునివలన విలువిద్య నేర్చెను.

7. బ్రహ్మవలన ప్రజలు పుట్టిరి.

విరమించు – ఏవగించ – వారించు మొదలగువాని ప్రయోగమున పంచమి వచ్చును.

(ఆం.ల.ర - 27)

ఉదా:

1. జ్ఞాని లౌకిక భోగసుల వలన విరమించును.

2. మహాత్ముఁడు హింసవలన ఏవగించెను.

3. గురువు శిష్యుని చెడుత్రోవ వలన వారించెను.

విశ్లేషార్థమునను, కాలాధ్వ పరిమాణములందును ద్వితీయాదులపై 'ఉండి - ఉంచి' అనునవి బహుళముగా వచ్చును. (ఆం.ల.ర - 28)

ఉదా:

1. లంచగొండి పదవి నుండి తొలగింపఁబడెను (విశ్లేషార్థము)

2. వాఁడు గుఱ్ఱము నుండి పడెను. (విశ్లేషార్థము)

3. చైత్రమునుండి క్రొత్త సంవత్సర మారంభిచును. (కాలార్థము)

4. గోదావరి నుండి మాగ్రామము రెండు క్రోసులు (అధ్వము)

ఇట్లే 'నుంచి' యు నగును.

మామ యూరి నుంచి వచ్చెను.

(సప్తమిపై ఉండి) ఉదా: వృక్షమున నుంచి పండు పడెను.

(పంచమిపై ఉండి) ఉదా: హిమగిరి వలన నుండి గంగ ఉద్భవించెను.

అన్యపూర్వాది శబ్దముల సంబంధమున 'కంటె ప్రాయికముగా వచ్చును. (ఆం.ల.ర-29)

ఉదా:

1. హరి కంటె నన్యుఁడు రక్షకుఁడు లేఁడు.

2. నలుఁడు ధర్మరాజుకంటెఁ బూర్వుఁడు

ఇతరము – పెఱ – వేఱు – దిగ్వాచకములు – నిర్ధారణ – దూర – సమీపార్థములకు నిట్లే 'కంటె' వచ్చును.

కొన్ని విభక్తులపై పంచమ్యర్థమున 'పట్టి' వచ్చును. (ఆం.ల.ర-30)

ఉదా:

1. భగీరథుఁడు పెద్దకాలమునంబట్టి తపమాచరించు చుండెను.

2. తా మాధ్యక్షత వహించుటంబట్టి సభ చక్కఁగా జరిగినది

3. ధనముంబట్టి పలుకుబడి.

అధ్వ కాల నిర్మాణంబుల నుండి యగు. –(సు. వ్యా. కారక - 16)

వలన లకు - న - నుండి యనుప్రయుక్తంబునగు. (సు. వ్యా. కారక - 17)

ఎడఁబాటు - భయము - మొదలగువాని కేది యవధి యగునో దానికి 'వలనన్' వచ్చును. ఇదియే అపాదానకారకము. (ఆం. భా. శా. కారక - 39)

ఉదా:- రాజ్యమువలన భ్రష్టుఁడయ్యె

దొంగవలన భయపడె

చదువు వలన శ్రమపడె

ధర్మమువలనఁ బరాకుపడెను

ప్రజలవలనఁ బన్ను గైకొనియె

సూర్యునివలనఁ గుంతికిఁ గర్ణుఁడు పుట్టె

కృష్ణుడు తల్లివలన దాఁగె - రాజు

శత్రువులవలనఁ గాచె

నీవలన వింటిని.

రాముఁడు కౌశికునివలన విలువిద్య నేర్చె - మొద -

ఇట్టియెడఁ గొన్నిటికి షష్ఠియు వచ్చును.

ఉదా:- దశరథునకు రాముడు పుట్టె

చోరులకు జడిసెను. మొద – వలన రూపాంతర మైనల్లనను దాని కనేకప్రయోగములు కలవు. కొన్ని –

"నేరము నావల్ల నెమకినలేదు, రంగ - చలిమలవల్ల నుల్లసిలుచల్లదనంబు, మును, ఎవ్వనివల్నఁ బుట్టి జగ మెల్లను, శివర - కల్ల నావల్ల గోరంత కలిగెనేని. సారం - ఈకళానిధివల్లనే కదా దిక్కులు,

బిల్హ-ఆదియు నావల్లఁ దెలిసి యయ్యధిపవర్యు-కువ-నీలఘనపుంజమువల్ల బలాకమాలికల్, ఆము-జళిపించువిచ్చుకత్తులవల్లఁ దులకించు, ఉ-రా-ఒచ్చెము నావల్లఁ గలిదె యొకనాఁ డైనన్, రాధా-వీణామౌనిం బచరించి తుంబురునివల్నం గన్న, చంద్రభా-చేడియవల్ల నించుక ప్రసిద్ధి వహించెను, చెన్నబ" (వలనన్-వల్న-వల్లన్ -ఇది క్రమము)

జడవాచకముల సప్తమీరూపముపై పంచమ్యర్థమున ఉండి-ఉంచి-బహుళముగా నగును.

(ఆం. భా. శా. కారక - 40)

ఉదా:- వృక్షముననుండి-ఆకాశముననుండి- నీరిలోననుండి – మొదలయినవి భారతాదిప్రాచీన గ్రంథములందు గలవు. బహుళమనుట యాధునికులు ద్వితీయారూపముపై ఉండి ప్రయోగించుట సాధు వనుటకు.

ఉదా:- ఇంటినుండి-ఊరినుండి-మొద – నానుండి-నీనుండి-యనియుఁ గొందఱు ప్రయోగించుచున్నారు. కాని యది సరిగాదు. 'ఉంచి' ప్రయోగ మసాధు వని కొంద అందరుకాని పూర్వ లాక్షణికులు దీనిని సమ్మతించిరి. కవులు దీనిని బ్రయోగించిరి-శాసనములలో నిది యున్నది.

అధర్వణుఁడిచ్చిన 'కుండా' గుండా యని వాడఁబడుచున్నది. (దానిగుండా) వలనమీఁదనే ఉండి చేరుటయుఁ గలదు. ఉదా – హిమగిరివలననుండి గంగ వొడమె- మొద- కొన్ని యెడలఁ బంచమ్యర్థమునఁ దృతీయము వచ్చును. ఉదా – కొడుకు తండ్రితో వేఱు పడెను. మొ –

అన్యపూర్వాదిశబ్దముల సంబంధమునందు "కంటె" బహుళముగా నగును.

(ఆం. భా. శా. కారక - 41)

ఉదా:- రామునికంటె నన్యుఁడు శూరుఁడు లేఁడు. వాఁడు వీని కంటెఁ బూర్వుఁడు-లేమికంటె లాఁతి లేదు పీడ-మొద –

ఆదిశబ్దముచే ఇతరము - పెఱ - వేఱు - దక్షిణము - ఉత్తరము - పడుమఱ - పరము - దవ్వు - దూరము - సమీపము - మొద - ప్రాచీనలిఖిత పుస్తకములందు 'పడుమఱ' రూపము కనఁబడును. ఇది క్రమముగా 'పడుమర' యని మాఱినది.

నిర్ధారణార్థమందు కంటె వచ్చును. (ఆం. భా. శా. కారక - 42)

కంటె వర్ణకంబు నిర్ధారణంబున నగు - (సు. వ్యా. కారక -20)

అన్య, దూర, సమి పే, తరోత్తరాద్యర్థ యోగంబునఁ గంటె - కు వర్ణకంబు లగు.

(సు. వ్యా. కారక -19)

ఉదా:- మానహానికంటె మరణము మేలు.

లేని దాతకంటె నున్న లోభి మేలు. మొద

రెండువస్తువులను బోల్చి యిది యిట్టిదని నిశ్చయించుట యిక్కడ నిర్ధారణమున కర్థము. "ఎల్ల ధర్మంబులకంటెఁ గులంబు నిలుపుట మిక్కిలిధర్మంబు" భార -

హేతువు లగు గుణక్రియలకు, నన్నంత క్రియల మీఁదను పట్టివర్ణకం బగు. - (సు. వ్యా.కారక -21)

కొన్నియెడల సప్తమీరూపముపై 'పట్టి' బహుళముగా నగును. (ఆం. భా. శా. కారక - 43)

ఉదా:- పెద్దకాలమునంబట్టి

చిరకాలంబునంబట్టి

దానంబట్టి - ఇత్యాదులు పూర్వకావ్యముల నున్నవి. బహుళ మనుట ద్వితీయా రూపములపై 'పట్టి' వచ్చిన యాధునికప్రయోగములు సాధించుటకు.

ఉదా – జ్ఞానముంబట్టి మోక్షము

నీవు వచ్చుటం బట్టి ధన్యుఁడ నైతిని – మొద – ఇట్టియెడ 'వలనన్' కూడ రావచ్చును. జ్ఞానమువలన ముక్తి కలుగును. ఇది కొన్ని యవ్యయములమీఁదను గనవచ్చును. ఇటవట్టి-అటవట్టి. ఇటఁ బట్టి యనరాదు.

4.5.1. ప్రాచీన తెలుగు భాష - అపాదానకారక ప్రయోగం

అపాదానకారం లేదా పంచమీవిభక్త్యర్థం అనే వ్యవహారం వ్యాకరణ సంప్రదాయంలో ఉంది.

బహుజనముల వలన వినుచు (ఆది-1-17)

నా వలన నెక్కథ వినవలతు (ఆది-1-29)

నారదుని వలన లోకపాల సభా శ్రవణంబును(ఆది- 1-37)

వాని వలన రక్షితముగఁజేసి చనుమము రవినిభతేజా (ఆది-1-98)

ఏనును నీ వలన నిజము గానిది (అరణ్య – 5-292)

మా వలనఁగదరుణ గలిగి తీర్పవె యిందఱ గౌరవేంద్ర(అరణ్య – 6-29)

ఉపయోగార్థంలో వలన

నియమపూర్వకవిద్యాస్వీకారానికి వ్యాకరణపరిభాషలో ఉపయోగం అని పేరు.

విద్యాస్వీకార సమయంలో గురువుకు పంచమీ విభక్తి ప్రత్యయమైన వలన వర్ణకం వస్తుంది. చిన్నయసూరి ఉపయోగంలో తృతీయనే చెప్పాడు. (బాల. కారక- 7)

కానీ సంస్కృతంలోఆఖ్యాతోపయోగే (అ. 1.4.29) అనే పాణినీయసూత్రం వల్ల పంచమీవిభక్తి వస్తుంది. ఈ ప్రభావం వల్ల తెలుగు కవులు పంచమావిభక్తిని ప్రయోగించారు.

మృతసంజీవిని దేవలయును శుక్రువలన ధృతిబడసి తపశ్శీ విభవ (ఆది. 3-105)

మహాముని వలన ధనుర్విద్యా పారగుండై (ఆది-5-196)

తన వలన విలువిద్య గఱచి (ఆది-7-6)

బ్రాహ్మణుల వలన వేదార్థంబు లెరుంగుచువిని(అరణ్య-2-317)

కంటె అన్యార్థంలోను, నిర్ధారణార్థంలోను వస్తుంది.

రెండు వస్తువులని పోల్చి వాటిలో ఒకదాని ప్రత్యేకతని తెలపటాన్ని నిర్ధారణం అంటారు. అదే సమూహంలోంచి ఒకదానిని వేరు చేసి చెప్పడాన్ని నిర్ధారణం అంటారు.

తత్సుత శతకంబు కంటె (ఆది– 4-94)

యిది వడి గలదు మనము కంటె (ఆది – 1-1)

దన్వి యా సుభద్ర తన పుత్త్రుకంటె నీ తనయులందు . (అరణ్య 4-162)

అనఘ ఇంద్రలోకమున కంటె (అరణ్య – 6-132)

తనయుండని మీఱఁ జూచుఁ దానాతని కంటెను (అరణ్య – 7-120)

భూపతికంటె మిగులంగనియెడు వారు లేరు (విరాట-4-237)

తన తనయుకంటె నెమ్మనమున నాకుంగూర్చువి(విరాట-5-120)

అమాత్యుcడవై న పదంబుకంటె మేలై నుతి కెక్కు (ఉద్యోగ-1- 98)

వాని యన్నింటి కంటె మేలైన శాంతి కారణము (ఉద్యోగ-2-84)

నరునకెక్కుదు దైవము పౌరుషముకంటె దరణీనాథా (ఉద్యోగ-2-99)

పరాజయము మరణముకంటె హృదియపుట ఖేదనముసేయుఁ దథ్యం బనఘా (ఉద్యోగ-3-18)

ఊcకొనుచుండుట యంతకంటె మేలు (ఉద్యోగ-3-94)

వారు వీరు నని నీల్గుటకంటె భవద్బలంబులై యంద ఱుcగూడుటొప్పదె జనాధిప(ఉద్యోగ-3- 264)

సూతసుతుండు వీcడనక సూనుల తమ్ములకంటె నాకు సంప్రీతి యెనర్చి(ఉద్యోగ-4-39)

ఇట్టి యకృత్యం బాచరించుకంటె నీచేత నెట్లయినను లెస్స (ఉద్యోగ-4 -308)

ఇంతకంటె దుర్యశంబు గలదె (ఉద్యోగ-4-400)

భీష్మ బలదర్పమహోగ్రతగంటె యింక నేబిరుదొకొ నీలమేఘమనcబేర్చి యనిం దెగటార్చు నాతనిన్

(భీష్మ-2-5)

కంటె గాంగేయు నతని చక్కటి శిఖండిc బెట్టుము (భీష్మ-3-190)

కౌరవపతి దుశ్శాసనుతో నిట్లనియెcగంటె శాంతనవునిపై ఘనసేన దోcచెc (భీష్మ-3- 287)

చుట్టఱికంబుకంటె సుస్థిరతరమైన సంగడముచే నగు బాంధవ మెక్కుడు(ద్రోణ- 1-50)

దై వమగ్గలంబు పౌరుషము కంటె (ద్రోణ -1-1-80)

ధరణీశ పాఱుటగలిగినేని నింతంకంటె మేలు (ద్రోణ-1-217)

నీవు ప్రసన్నుండ వగు నంతకంటె మిక్కిలి వలయునది యెయ్యది(ద్రోణ-2-218)

పడయc దలచునట్టి గతులకంటె సౌఖ్య కారిణియగు గతిcబొందె (ద్రోణ-2-324)

వారలకంటె మాకంటె నెక్కుడు సుహృజ్జనులు (ద్రోణ-5-371)

అత్యధికబలుండై తొల్లింటికంటె వెలిcగెన్ (కర్ణ-1-281)

క్రూరతc బోరి మగcటిమి వాసిన యంగార వర్ణుకంటె (కర్ణ- 2-24)

మానమేదిన చిత్రసేనుకంటె (కర్ణ- 2-24)

అయ్యిరువురం బొదివి పెనంగం గనుటకంటె మేలునుంగలదే (కర్ణ-2-46)

నిన్నుంబొందు బాహ్లికులకంటె మద్రదేశ జాతు లవినీతులని యార్యులు సెప్పుదురు (కర్ణ-2-109)

భీమునికంటె గదయందలి కౌశలమెక్కుడీ మహేశ్వరునకు (శల్య-2-116)

అతనికంటె శల్యుc డధికుc డందురు (సౌప్తిక-1-286)

ప్రాణాంతకర వేదనాతిశయముకంటె నన్నరేంద్రు (సౌప్తిక-1-27)

గజముఖషణ్ముఖులకంటె నర్మిలికిం బట్టగు భవ్యులు దివ్యజనస్తవ్యులు (సౌ-1-116)

పాశుపతంబుcగొనియెc బ్రాణంబులకంటె నే నతనికింగూర్తున్ (సౌ- 2-50)

గుణభద్రునిcగంటె సుభద్రసుతున్ (స్త్రీ-2 -14)

భోగిజనముల మృదుగాత్రములు ముకుందకంటె వరుసని ధరణిభాగమునఁ గూలియున్నవి

(స్త్రీ-2-50)

కౌరవనృపతి తనూజశతంబు గంటె పవనసుతుపటుభుజలీలాఘోరతcదడcబడమేదిని మీcదంగూలె

(స్త్రీ -2 -88)

పగఱునటికివై చినఁ బడియున్న తెఱఁగుకంటె (స్త్రీ-2-12)

దుర్యోధనాదులకు నంతకంటె విభవం బెనంగ (శాంతి-1-382)

పౌరుషంబులకంటె దైవంబు ముఖ్యంబు (శాంతి-4- 41)

బుద్ధి పెద్ద మనసుకంటె (శాంతి-4- 196)

జలము పృథివికంటె జలముకంటెను దేజము (శాంతి-4-196)

అంతకంటె వాయువు (శాంతి -4-196)

ధరణి మొదలైన పంచభూతములకంటె (శాంతి-4-197)

భూజమునకుc దొంటి పొల్పుకంటె మిగుల నెలమి సేసె (అను-1-158)

వీరశయనంబు మేలంద్రు వీనికంటె మఱియుc (అను - 2 - 337)

తిలదాన మఖిలదానంబులకంటె విశిష్టము(అను - 2 - 392)

కాన యుత్తమ మన్నంబుకంటె జలము (అను - 2 - 405)

తమలోకంబుకంటె గోలోకము సజ్జనవినుత చరిత మీcదై యునికి వెలుcగ జేసెన్ (అను - 3 - 124)

అంతకంటె గుగ్గిలము లెస్స (అను - 4 - 12)

అది యెల్లపాపములకంటె నరేశ్వరవర యాయుస్సంక్షయకరంబు (అను - 4 - 92)

మహేంద్రుకంటె నిను ధనవంతునిcగా నొనర్చి క్రతువు నడపుదు(అశ్వ - 1 - 58)

జంగమమనస్సుగా నెగడుదానికంటె నీవెక్కుడు (అశ్వ - 2 - 20)

విష్ణుcడెక్కుడు నాకంటె వినుcడు (అశ్వ - 2 - 162)

భూమి ముఖచతుష్కమునకంటె దివి (అశ్వ - 2 - 196)

అహంకార తత్త్వమంతకంటె దానికంటె బుద్ధి (అశ్వ - 2 - 196)

దానికంటె బుద్ధి బుద్ధికంటెc బ్రకృతి యెక్కుడు (అశ్వ - 2 - 196)

అప్పాండవాగ్రజువలన నిజాత్మజు వలనికంటె నక్కురురాజు ప్రియంబందున్ (ఆశ్ర - 1 - 16)

అశ్వమేధప్రముఖాధ్వరంబులు పెక్కులాచరించుటకంటె నధికంద్రు (ఆశ్ర - 1 - 77)

కరుణామయాదరవిశేషంబుకంటెను మేలు గల్గునే (ఆశ్ర - 2 - 84)

మీ ప్రియంబుకంటె ననఘ మిగులు కోర్కి యును గలదే నాకున్ (ఆశ్ర - 2 - 95)

నీకన్నకంటె నొప్పియుండుదురువారు (ఆశ్ర 2 - 130)

వీcడు దనకంటెc బ్రాజ్ఞుండులేcడు జగతి నెందునని (మహా - 1 - 36)

ఇట్టి నీకంటె నెఱుఁగుదునే సదసత్ప్రకారములు (మహా-1-57)

ఎల్లలోకకంబుల మీఁదనుగలుగు వేదుకకంటెను (మహా-1-71)

నాదువలన వచ్చుచున్న వాఁడుగంటె (స్వర్గ- 1-62)

పట్టి

చేష్టఁ డయిన యసురఁ జిక్కఁ బట్టి (చేష్టఁ డయిన యసురఁ జిక్కఁ బట్టి (ఆది -7-218)

పలికిన నయ్యశ్రుబిందువులు దోయిటం బట్టి యద్దేవుం దమ్ముద్దియతో (శాంతి- 6-205)

మునిముఖ్యుల శాపం బట్టి చేఁతకుం దగియుండన్ (మౌసల -1-201)

4.5.2. ఆధునిక తెలుగు భాష - అపాదానకారక ప్రయోగం

నుంచి ఈ కింది అర్థాల్లో ప్రయుక్తమవుతుంది.

(ఎ) గమనార్థక ధాతువులతో దేశకాలాల్లో వ్యాపారాది. ఉదా: అతను వాళ్ల ఊరినుంచి వస్తున్నాడు. ఆ పిల్లవాడు 8 గంటల నుంచి చదువుతున్నాడు.

(బి) పర్యంతార్థంలో, ఉదా: అతను 10 ఏళ్ల నుంచి మెడిసిన్ చదువుతున్నాడు.

(సి) హేత్వర్థంలో, ఉదా: నీ నుంచి నాకీ కష్టాలు వచ్చినాయి.

(డి) మూలస్థలార్థంలో. ఉదా: చెట్టునుంచి పువ్వులు కోశాడు. - ఈ పైవికాక దగ్గర, వరకు, కోసం, మీద, పైన, కింద, పక్క, గురించి వల్ల, బట్టి మొదలైన శబ్దాలు భిన్న విభక్త్యర్థాల్లో వస్తాయి. (తెలుగు వాక్యం – పుట. 107)

ఈ మూలస్థలార్థం సంప్రదాయవ్యాకరణాలు చెప్పిన అపాయానికి దగ్గరగా ఉంది.

అపాయ గ్రహణ త్రాణ విరామ వారణాల అవధికి ద్వితీయ బహుళంగా వస్తుంది - (వ్యా. భా. వ్యా- కారక -32)

అపాయ - ఎడబాటు

గ్రహణ – తీసుకొనడం

త్రాణం -రక్షించడం

విరామం - విరమించడం

వారణం -వారించడం

భయ జుగుప్సా పరాజయ ప్రమాదార్థంబులందు వల్ల యగు. (న. వ్యా. కారక - 12)

భయం వల్ల పారిపోయాడు.

ఏవగింపు వల్ల కక్కుకున్నాడు.

చదవడం వల్ల చిక్కి పోయాడు.

మరపువల్ల అప్పగించ లేక పోయాడు.

.

ఆఖ్యాతకు ఉపయోగంలో వలన వర్ణకం బహుళంగా వస్తుంది. – (వ్యా. భా. వ్యా - కారక – 27)

ఉపయోగమంటే నియమపూర్వకమైన విద్యాభ్యాసం – ఆఖ్యాత అంటే చెప్పేవాడు అని అర్థం. మహాత్మునివల్ల అహింసాపాఠం నేర్చుకున్నాము – మొదలైనవి – పక్షంలో వక్ష్యమాణవిధులచేత మూలాదులయోగంలో యొక్క షష్ఠి ప్రథమలు పర్యాయంగా వస్తాయి.

అన్యార్థాది సంబంధంలో కంటె కన్న వర్ణకాలు బహుళంగా వస్తాయి.

(వ్యా. భా. వ్యా - కారక – 28)

బలంలో అతనికంటె అన్యుడెవడూ లేడు. పౌరుషంలో భారతీయులకన్నా గొప్పవారు లేరు. మొదలైనవి. అదిశబ్దంచేత ఇతరం – పరం – వేరు – దక్షిణం – ఉత్తరం – తూర్పు – పడమర – సమీపం – గొప్ప – తప్పు – మొదలైనవి గ్రాహ్యాలు.

నిర్ధారణార్థంలో కంటె కన్న వర్ణకాలు వస్తాయి. - (వ్యా. భా. వ్యా - కారక – 29)

ఉన్నలోభికంటే లేనిదాతే గొప్పవాడు – రాజ్యంకన్నా కవిత్వం గొప్పది – యాగంకంటే త్యాగం గొప్పది – భోగ రాగాలకన్నా యోగం గొప్పది – నాగరకుల కన్న జానపదులు నిష్కల్మష హృదయులు.

హేతువులైన గుణక్రియలకు పట్టివర్ణకం వస్తుంది.

(వ్యా. భా. వ్యా - కారక – 30)

హేతువులైన గుణవాచకాలకు,హేతువులైన క్రియావాచకాలకు పట్టి వర్ణకం వస్తుందని తాత్పర్యం. జ్ఞానంబట్టి ముక్తుడయ్యాడు

రావడంబట్టి బాగైంది మొదలైనవి

ఇక్కడ చేత తోడ వలన వర్ణకాలూ వస్తాయి

హేత్వర్థంలో అన్నంత క్రియలకు పట్టి అనుప్రయుక్తమౌతుంది. –

(వ్యా. భా. వ్యా - కారక – 21)

అనబట్టి – ఉండబట్టి – కనబట్టి – తినబట్టి – వినబట్టి – చూడబట్టి – చేయబట్టి – రాబట్టి – పోబట్టి – కాబట్టి – తేబట్టి – తేవబట్టి – కొట్టబట్టి – మొదలైని.

వల్ల వర్ణకంబు హేతు కరణంబులకుగ్రహ్యాది యోగజంబులకును బహుళంబుగానగు ,

(న. వ్యా. కారక - 13)

ధనం వల్ల సౌఖ్యం వస్తుంది .

సైకిలు తొక్కడం వల్ల ఆరోగ్యం వస్తుంది .

వినడం వల్ల విషయం అర్థమౌతుంది ,

బహుళంబున – వింటే సరిపోదు.కత్తిపీటతో కూరలు తరుగుతారు .

కొన్నియెడల చేతతరచుగానగు -మారుగా నుండి వల్లలకు - (న. వ్యా. కారక - 14)

నీ నుండి నేర్చుకోవాలి.నుంచియునగు ,పక్షంబున నుంచి.నా నుండి నీకేం కావాలి .

కంటె వర్ణకంబధికార్థంబులందగు. (న. వ్యా. కారక - 15)

రాముని కంటె కృష్ణుడు చమత్కారి.నీ కంటె ఎక్కువ మార్కులు తెచ్చుకుంటాను .

గుణక్రియలకు మారుగా జడంబునందును పట్టి వర్ణకంబగు(న. వ్యా. కారక - 16)

వయస్సును బట్టి పెద్దరికం రాదు.

అభిరుచిని బట్టే కెరియర్.

అగాథం లోంచి బైలుదేరే నల్లని అలలు (యోగ్యతా పత్రం – మహాప్రస్థానం)

తన కన్నా శవం నయం.

పడిపోయెను జబ్బుచేసి;(భిక్షువర్షీయసి – మహాప్రస్థానం)

యుగాల నుంచీ

నడిచే

నియమపు రైళ్ళకు (నా గీతం – నయాగారకవులు)

తల్లి దగ్గరనుండి (కిన్నెరసాని పాటలు – పుట.10)

కొండయంచులనుండి కురిసినది ఊష్మమ్ము (కిన్నెరసాని పాటలు - పుట - 12)

యూటగజెమ్మటల్ మొగమునుండిదొరంగగ (కృషీవలుడు – 47)

తనకేమో నెలనుండి పై దిరుగు (పెన్నేటిపాట. పుట – 77)

తెడ్డు చూరినుండి తీయుచుండ, (పెన్నేటిపాట. పుట – 76)

అంతకంటె వార లందింపగల సాయమేమి గలదు? (పెన్నేటిపాట. పుట – 80)

ఆనాటినుంచీ యీనాటి వరకూ చిలుకలను రామచిలుక లంటున్నారు! (నవమి చిలుక.పుట - 5)

వెనకనుంచి చురుగ్గా చరిచే తల్లికి (నవమి చిలుక.పుట - 9)

నీ చెఱువు బొరినుండి మమ్మెల్ల నెట్లు

శుభముగా నేలుకొందువో చూడవలయు (ముసలమ్మ మరణము -28)

పెద్దలనాఁటినుండి కడు వేడ్కవసించిన (ముసలమ్మ మరణము -55)

4.6 . అధికరణకారక ప్రయోగపరిశీలన

అధికరణకారకానికి మరొక వ్యవహారం సప్తమీవిభక్త్యర్థం

అందు న సప్తమి (బాల.తత్సమ - 7)

అందు - న – లో - లోపల - విషయము, నిమిత్తము – ఇవి సప్తమీవిభక్తి

(తె. వ్యా. విశేష్యప్రకరణము -84)

అధికరణార్థంలో సప్తమి వస్తుంది. అధికరణం మూడు రకాలు

ఔపశ్లేషికము - ఆధార ఆధేయము

వైషయికము - లక్ష్యభూతమైన విషయానికి ఆధారమైంది.

అభివ్యాపకము-వ్యాపించి ఉండటం.

నిర్ధారణార్థమున షష్ఠికి 'లోన్-లోపలన్' 'అందు' వచ్చును. (ఆం.ల.ర -33)

ఉదా: కవులలో కాళిదాసు శ్రేష్ఠుడు.

ధర్మముల లోపల యహింస మిన్నయైనది.

పర్వతములయందు మేరువు మేటి.

నిర్ధారణమందు లోపల అందు న వర్ణకంబులగు .(సు. వ్యా.కారక -25)

అధికరణమున సప్తమి వచ్చును. (ఆం. ల.ర -34)

ఒక వస్తువునుఁగాని గుణమునకుఁగాని ఆధారమైనది అధికరణ మనఁబడును. అట్టియెడ సప్తమి వచ్చును.

అధికరణము మూఁడు విధములు : 1. ఔపశ్లేషికము, 2. వైషయికము, 3. అభివ్యాపకము.

ఉదా: రాముఁడు గృహమునం దున్నాఁడు (ఔప)

జ్ఞానికి మోక్షమం దిచ్ఛ కలదు. (వైష)

భగవంతుఁ డన్నిటియందును వ్యాపించియున్నాడు. (అభి)

దూరాన్తికార్థములకును సప్తమి వచ్చును. (ఆం. భా. శా. కారక - 52)

ఉదా:- ఊరికి దూరమందు నది యున్నది. ఇంటికి సమీపమందు పూలతోఁట యున్నది. మొద –

అధికరణ దూరాంతి కార్థంబుల సప్తమి యగు. –(సు. వ్యా. కారక -26)

దూర-సామీపార్థములకును సప్తమి వచ్చును. (ఆం. ల.ర -35)

ఉదా: మా పొలము గ్రామమునకు దూరమునందున్నది. బడికి సమీపమునందే వైద్యశాల గలదు.

ఉకారాంతములైన జడవాచకముల మీఁదఁ దృతీయకు బదులు 'నన్' విభక్తియు వచ్చును.

(ఆం. ల.ర -33)

ఉదా: సాధనమునఁ బనులు సమకూరు చుండును.

వీరుఁడు ఖడ్గమునఁ గొట్టెను.

అధికరణవాచకమునకు సప్తమి వచ్చును. ఇదియే అధికరణ కారకము. (ఆం. భా. శా. కారక - 51)

అధికరణ మనఁగా ఆధారము. ఒక వస్తువునకుఁ గాని కోరిక మొదలగు గుణములకుఁ గాని యాశ్రయమైనది యధికరణ మనఁబడును.

ఉదా:- సర్వమునిం దీశ్వరుఁ డున్నాడు. ఏటియందు జల మున్నది. ముక్తియందు వాంఛ కలదు. పాలయందు వెన్న కలదు. వనమున మును లున్నారు. మొద –

ఉకారాంతజడవాచకములమీఁదఁ దృతీయకు బదులుగా 'నన్' విభక్తియు వచ్చును.

(ఆం. భా. శా. కారక - 53)

ఉదా:-సత్యమున సకలార్థములు సిద్ధించు. వాఁడు ధనమున మత్తుఁ డయ్యె. మిత్రుఁడు న న్నాదరమునఁ జూచెను. మొ

4.6.1 ప్రాచీన తెలుగు భాష - అధికరణకారక ప్రయోగం

సప్తమీవిభక్తి

వెలయు సుకవి పండితసభలన్(ఆది -2-76)

అంతరిక్షంబున సద్భువనంబున (ఆది -3-211)

అధమాన్వయమునఁ బుట్టునె చెపుమా (ఆది -6-59)

నియోగమున నకుంఠిత శత్రు ప్రళయ (ఆది – 1-188)

మల్లయుద్ధమున జయించు (సభ- 1-198)

ద్వైతవనంబుననుండునంత (అరణ్య- 1-201)

నిలిచి బదరికాశ్రమునన్ (అరణ్య- 4-167)

గతాగత భ్రమణంబుల నలయం దొడంగి రిట్లు దిరుగుచున్న సంసార చక్రంబునందు.

(అరణ్య- 4-169)

కాలంబున నెట్టి భంగి యగు అరణ్య- (4-239)

సంతోషామృతమునఁదేలి రంతరంగములఁ దగన్ (అరణ్య – 7-306)

మహానుభావతయును నతనియంద కాని యన్యులయందు లేదింత(అరణ్య – 7-181)

పాలిసూనుండు సాలవృక్షంబున (అరణ్య – 7-122)

అమ్మహాభయంకర సంకులసమరంబున(విరాట- 5-60)

అనుజవర్గానుగతుండై మరలె నయ్యవసరంబున (భీష్మ 1-161)

తదీయతురంగములనేసె నా సమయంబున (శల్య-1-291)

శిరంబున దానిఁ బ్రీతుడై (సౌ -2-99)

మనమునఁగృప పుట్టెడు (స్త్రీ -1-50)

క్రోశమాత్రంబు చనిరాసమయంబున (స్త్రీ -1-104)

పాండవశిబిరంబున (స్త్రీ -1-115)

మస్తకంబునఁగడు నర్మిలి (శాంతి -2-156)

ద్రోణ శర్మపదంబున (అను -2-79)

ఆనందరసమునఁ దేలి (అశ్వ – 4-157)

తదవసరంబున దివికినరిగె (మౌసల-1-26)

అర్థాసనముననేకాంత నిరతి (మహా-1-207)

అని చెప్పి యమ్మహాయుద్ధంబున (స్వర్గ- 1-72)

అందు

గురుకులమునందు (ఆది -1-92)

విప్రులయందు నిక్కమీ రెండును (ఆది -1-100)

ఆ యాంబిక యందు బలపరాక్రమవంతుడయిన కొడుకు పుట్టు (ఆది- 4-254)

వార్త యందు జగము వర్తిల్లుచున్నది (సభ- 1-51)

అనఘ గృహస్థ ధర్మమున యందు (అను -1-43)

మనుజయోనులందు (ఆశ్రమ-2-110)

అ

సభల సంస్తుతించి (సభ -1-46)

మీ మనంబుల (ఆశ్రమ -2-114)

4.6.2. ఆధునిక తెలుగు భాష - అధికరణకారక ప్రయోగం

4. లో ఈ కింది అర్థాల్లో ప్రయుక్తమవుతుంది.

(ఎ) ఔపశ్లేషికార్థంలో. ఉదా: గిన్నెలో పాలున్నాయి.

(బి) కాలార్థంలో. ఉదా: విశాలాంధ్ర 1956లో ఏర్పడింది.

(సి) దేశకాలాల వాతావరణార్థంలో. ఉదా: బెజవాడలో ఎండలెక్కువ. సెప్టెంబర్లో వానలెక్కువ.

(డి) అభివ్యాపకార్థంలో. ఉదా: ఇండియాలో వరి పండుతుంది. సముద్రంలో చేపలుంటాయి.

(ఇ) వైషయికార్థంలో. ఉదా: అతనికి తెలుగులో ప్రవేశం ఉంది. ఈతలో అతనికి నేర్పుంది

నిర్ధారణార్థంలో లోపలవర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా –కారక - 48)

మానవుల్లో మహాత్ముడు గొప్పవాడు – జ్ఞానుల్లో బుద్ధుడు మహాజ్ఞాని – కళల్లో కవిత్వం గొప్పది – మొదలైనవి.

అధికరణ వాచకానికి లోపల వర్ణకం బహుళం. (వ్యా. భా. వ్యా –కారక - 49)

అధికరణమంటే ఆధారం.

ఔపశ్లేషికాది భేదాలతో అధికరణం త్రివిధం. (వ్యా. భా. వ్యా –కారక - 50)

ఔపశ్లేషికం – వైషయికం – అభివ్యాపకం – అని అధికరణం మూడు విధాలు – సమీపసంబంధానికి ఔపశ్లేషిక మని పేరు – విషయసంబంధం కలది వైషయికం – విషయ మంటే పదార్థం – అభివ్యాపక మంటే ఒక వస్తువుకి సర్వాధార పదార్థం – చెరువులో నీరుంది – దాంట్లో కోరికుంది – సర్వంలోను దేవుడున్నాడు – మొదలైనవి

దురాద్యర్థాల్లో లోపల వర్ణకం వస్తుంది. - (వ్యా. భా. వ్యా –కారక - 51)

దానికి దూరంలో ఏముంది? దగ్గరలో ఏముంది – తూర్పులో ఉంది – దక్షిణంలో ఏముంది? మొదలైనవి.

ఉత్వాంత జడవాచకానికి నవర్ణకం వస్తుంది. (వ్యా. భా. వ్యా –కారక - 52)

తూర్పున – దక్షిణాన – నడాన – నట్టనడాన – మానాన – ఎవరిమానాన వారుపొండి – మొదలైనవి.

నిర్ధారణార్థంబున లో వర్ణకంబగు (న. వ్యా.కారక - 20)

సృష్టిలో స్నేహం తియ్యనిది .

చదువులో వాడు సరస్వతి. డబ్బులో దేవుడున్నాడు.

అంతర్థి, వచ్యర్థబులం దందు వర్ణకంబగు (న. వ్యా.కారక - 21)

పని యందు ప్రావీణ్యం, చెరువు నందు నీరు

ఆధారంబైన ఉకారాంత జడంబునకు న వర్ణకంబగు. (న. వ్యా.కారక - 22)

గుణమున మిన్న, భవనమున కాపురం

అమరావతీపట్టణమున బౌద్ధులు (ఆంధ్రావళి – ప్రబోధము)

చల్లు డాంధ్ర లోకమున నక్షతలు నేడు (ఆంధ్రావళి – ప్రబోధము)

నిను మోచె ఈ తల్లి కనకగర్భమున (ఆంధ్రావళి – జన్మభూమి)

నీ పుత్ర పుత్రీ లోకమ్మున . (ఆంధ్రావళి – ఆంధ్రమాత

రోదించెద నడవులందు (కిన్నెరసాని పాటలు. పుట - 8)

వెలది కిన్నెరసాని గలగలా తిరిగిందితాను నదిగా నేల

నైనా ననుచు లోన (కిన్నెరసాని పాటలు. పుట - 9)

యేమానందముభూమీతలమున(శివతాండవం) !

వార్ధిలో ముత్యాలు పండెరా యిచట,(జన్మభూమి – ఆంధ్రావళి)

విశాఖ పట్నం సముద్రంలో (యొగ్యతాపత్రం – మహాప్రస్థానం)

అపూర్వశక్తి మీ చేతులో పుస్తకం(యొగ్యతాపత్రం – మహాప్రస్థానం)

దేవునిగుడిలో, బడిలో, మడిలో,

ప్రాణము మ్రోగే ప్రతిస్థలములో,

నీ హృదయములో, నా హృదయములో

గంటలు! గంటలు!

గంటలు! గంటలు! (మహాప్రస్థానం – గంటలు)

కౌరవుని యాస గంగలోఁ గలసిపోయె (భీష్ముడు)

పాతాళపు

చీకటి

మంటల్లో

ఆకలి

ఎండల్లో

పడిమ్రగ్గిన (ఈ రోజున – నయాగర కవులు)

సింగారములు వొలికినేసురగాలిలో (కిన్నరసాని పాటలు)

దవ్వులో జాబిల్లి

నవ్వులో క్రొక్కారు (కిన్నరసాని పాటలు .పుట - 16)

తూర్పులో తెల్లనై తోచిన దుషఃకాంత (కిన్నరసాని పాటలు .పుట - 28)

వరియెన్నుగంప గేహమున (కృషీవలుడు - 6)

సంబరమున నెగురుచు సరసఁజేరు (కృషీవలుడు - 6)

కొప్పులోపలి పూలరేకులు (కృషీవలుడు - 24)

కనంబడ రెవ్వరు దారులందు (కృషీవలుడు - 46)

అతుల సంసారసాగర మందు (కృషీవలుడు - 54)

భాస్కర కిరణాళిలో గలదు సస్యసముద్ధరణైకశక్తి (కృషీవలుడు - 85)

కట్టకుడువను కఱవె యెక్కాలమందు! (కృషీవలుడు - 70)

ఆకుమూటలో నున్న పొగాకు దీసి. (పెన్నేటిపాట. పుట - 67)

మొగమున నీరుగొట్టి (పెన్నేటిపాట. పుట - 79)

ఎఱుక మఱపు దారి యిఱుకులందు (పెన్నేటిపాట. పుట - 81)

ఆ క్షణమందు రంగడు, (పెన్నేటిపాట. పుట - 83)

పూలరంగడి పురిటి నీటిలో పున్నాగ మొలిచింది (నవమి చిలుక. పుట - 6)

దారిలో ఓరోజు కఱ్ఱకాబూలీవాడు పరకాయించి (నవమి చిలుక. పుట - 6)

గుండె గొంతుకలోన కొట్లాడుతా దీ(యెంకి పాటలు . పుట - 1)

పూతోరి పందిట్లో (యెంకి పాటలు . పుట - 5)

4.7. శేష షష్ఠి

షష్ఠీవిభక్తి

శేషషష్ఠికి యొక్క వస్తుంది. శేషమనగా సంబంధంబు.

కు యొక్క లోపల షష్ఠి(బాల.తత్సమ - 6)

కి - కు - యొక్క - లో - లోపల - ఇవి షష్ఠీవిభక్తి. (తె. వ్యా. విశేష్యప్రకరణము - 84)

సంబంధంబున షష్ఠిని యెక్క కు లగు. (సు. వ్యా.కారక -22)
నామంబులకుం కాలావధియందు కి కువర్ణకంబు లగు. (సు. వ్యా.కారక -23)

నిర్ధారణార్థంలో షష్ఠికి లోపల వర్ణకం వస్తుంది.

సంబంధార్థమున 'యొక్క' 'కిన్' 'కున్' వచ్చును. (ఆం.ల.ర - 31)

ఉదా: వాఁడు భూపతి యొక్క సేవకుఁడు. వాఁడు భూపతికి సేవకుఁడు. వానరులకు సుగ్రీవుఁడు రాజు.

దిగ్వాచకములు, దూర-సమీపార్థములు పరమైనప్పుడు కిన్, కున్ వచ్చును. (ఆం.ల.ర -32)

ఉదా: విజయవాడకు దక్షిణమునఁ గృష్ణ యున్నది.

బడికి దగ్గఱగాఁ దోఁట యున్నది.

కాలువకును మాయింటికి దూర మెక్కువ.

సంబంధార్థమున 'యొక్క' వచ్చును. (ఆం. భా. శా. కారక - 44)

ఇంతదనుకఁ జెప్పినకారకములకంటె వేఱయిన స్వస్వామిభావము జన్యజనకభావము గుణగుణిభావము మొదలయినవి సంబంధము లనఁబడును. దీనిని శేషషష్ఠి యందురు. విగ్రహము చెప్పునవుడిది వాడఁబడును. దీనికిఁ గారకత్వము లేదు.

ఉదా:- రామునియొక్కదూత – రామునిదూత – సీతయొక్క పతిభక్తి – సీతపతిభక్తి. వానియొక్క తెలివి – వాని తెలివి –మొద –

వ్యస్త బైన కర్తృపదప్రథమకు సమాసంబున యొక్క షష్ఠి యగు .యొకచో వ్యవహితంబును నగు అది . ఇట యొక్క కు లోపంబు నిత్యంబు. - (సు. వ్యా. కారక – 24)

కొన్ని యెడల సంబంధార్థమున -కి -కు -వచ్చును - (ఆం. భా. శా. కారక - 45)

"రామునికిఁ దమ్ముఁడు-రామా, పార్థునకుఁ జెలికాఁడు – నీకు నెచ్చెలి – కరుణానిపుణుఁడవై నీమఱఁదికి।నపరాధశతంబు పైఁపుమయ్య ముకుందా" భార-

కిన్-కున్ విభక్తులకుఁ గారకత్వము కనవచ్చును. (ఆం. భా. శా. కారక - 46)

ఉదా:- రామునికి భూమి యున్నది. గోవిందున కిల్లు లేదు. వాని కిమ్ము-నీకుఁ జెప్పుచున్నాను. మొద

దిగ్దూరాన్తికాదివాచకములు పర మగునపుడు కి-కు వచ్చును. (ఆం. భా. శా. కారక - 47)

ఉదా:- మాయింటికిఁ దూర్పుగా-వారిమేడను దక్షిణమున – అతని తోఁటకు సమీపమున – ఏటికి దూరమందు మొ

కొననియెడల, అప్రేరణమునఁ గర్త లగువానికిఁ బ్రేరణమున కిన్-కున్- వచ్చును.

(ఆం. భా. శా. కారక - 48)

ఉదా - రాముఁ డస్త్రరహస్య మెఱిఁగెను-విశ్వామిత్రుఁడు రాముున కస్త్రరహస్య మెఱిఁగించెను, -

పిల్లవాఁడన్నము తినెను –తల్లి పిల్లవాని కన్నము తినిపించెను. ఇట్టిచోట్ల ద్వితీయ-తృతీయ గూడ రావచ్చును. తల్లి పిల్లవాని నన్నము తినిపించెను – పిల్లవానిచే – మొద –

క్రియాజన్యవిశేషణములకర్తలకుఁ కొన్నియెడల సమాసమున షష్ఠి యగును.

(ఆం. భా. శా. కారక - 49)

ఉదా:-"నేను రచించినకావ్యము" అనుటకు నారచియించిన కావ్యము-అనుట ప్రాచీనసంప్రదాయము. ఇట్లే భీముని చేసిన ప్రతిజ్ఞ.

నిర్ధారణార్థమున -లోన్ -లోపలన్ -అందు -వచ్చును. (ఆం. భా. శా. కారక - 50)

వీరులలో రాముఁడు మహావీరుఁడు -దానములలోపల నన్న దానము గొప్పది. శిల్పకలలయందు చిత్రలేఖనము శ్రేష్ఠము.

వీప్సయందును గాలపరిమియందుని నామంబులకుఁగు వర్ణకంబగు (ప్రౌ.వ్యా -కారక -14)

కు వర్ణకంబు కొన్ని యెడల నిర్ధారణ షష్ఠికగు - (ముక్త -కారక -16)

దానార్థంలో సంస్కృతంలో చతుర్థీవిభక్తి వస్తుంది.కానీ తెలుగులో షష్ఠీవిభక్తే వస్తుంది.

4.7.1. ప్రాచీన తెలుగు భాష – శేష షష్ఠి ప్రయోగం

షష్ఠీవిభక్తి

వినతకు మ్రొక్కి వీడ్కొని (ఆది -2 -62)

కు / కున్

చింతించుచున్న యన్నాగరాజునకు నాగకుమారులత్యుద్ధతులై యిట్లనిరి (ఆది -2 -131)

పాండవులకు నఱయ చేయన్ (ఆది - 3 -12)

మహీపతులకు నొగి నాయుర్వర్ధనము (ఆది -3 -25)

వారలకుఁబుత్త్రదీనంబు సేసిన (అరణ్య – 6 -273)

మత్స్యాధిపునకు వినతుండై (విరాట - 1 -260)

క్రీడనములకు నలవరింతు (విరాట -2 -310)

కౌరవసేనకు నావహిల్లగన్ (విరాట - 5 -139)

నిజజనకునకు నర్జునుంజూపి (విరాట -5 -334)

గగనంబునకు లంఘించి(భీష్మ -3-102

సంఘుంటించె దురమునకుఁ దగన్ (ద్రోణ-1-52)

వినోదంబు సేసెకొనె ప్రజకున్ (ద్రోణ -1-279)

తెలియునంతయు నాకున్ (కర్ణ -3-12)

జయమునొసగిరి ప్రీతి నా షణ్ముఖునకు (శల్య -2-184)

వినిపింపుము వారలకు సవిస్తారముగాన్ (శల్య -2-390)

ఉత్తరకుం బరీక్షితుండు పుట్టె (ఆది -4-116)

విజయకు సుహోత్రుండు పుట్టె (ఆది -4-116)

భేదిల్లవలయు కొండుకునైనన్ (సౌప్తిక-1-96)

కరుణకుఁ బాత్రములగుటయు (సౌప్తిక -2-2-128)

కుంతియున్న దెసకుఁజన (స్త్రీ – 1-176)

అనవుడు నద్దిననాథ నందనకును (శాంతి – 1-18)

నిజనివాసంబున కరుగ వీడ్కొలిపి (శాంతి-1-378)

ధాత్రీవల్లభునకు (మౌసల – 1-2)

వత్సరంబునకుఁ బ్రజకు భయంబొనర్చు (మౌసల -1-3)

కి / కిన్

అధమగతికి మార్గం (ఆది -3-220)

మాండవ్యునికి ధర్మరాజిట్లనియె (ఆది -4-175)

తండ్రిపాలికి వచ్చి యిట్లియె (ఆది -4-179)

పృథివీ పతికిఁ బుట్టెఁ బృథుఁడనంగఁ (అరణ్య – 4-379)

నాకు నెఱిగింపకునికి యన్యాయముగ (అను -2-212)

పురాతన పుణ్యవృద్ధికిన్ (విరాట -2-26)

కృతవర్మపాలికింజని –(ఉద్యోగ -1-84)

నీకునతనికి మీలో విజయము దక్కదు (ఉద్యోగ -1-133)

ఎట్టివారికేను అశక్యంబేను (భీష్మ -1-161)

ఉదగ్రత భీమునికిఁ దాకి (భీష్మ- 2-110)

ఎట్టివారికి అశక్యంబేను(భీష్మ- 1-161)

వీటికిన్ రాజనగా (విరాట -2-254)

తల్లి లేకునికిఁ బుట్టిన (అను -4-57)

దానికర్చనలిచ్చెన్ (అశ్వ -3-154)

రాజగురుండు ఎల్లవారికి (ఆశ్రమ -1-28)

నిర్జరనాథు పాలికిన్ (స్వర్గ -1-29)

పరీక్షితుని రాజుఁ జేసె ధరణికిన్ (మహా – 1-19)

లో / లోన్ / లోపల / లోపలన్

అనిన వారలలోఁగొందఱు బుద్ధిమంతులయిన (ఆది -2-131)

గణములలోన నగ్రగణ్యమైన (ఆది -4- 36)

అపత్యశోకమన్వననిధిలోన (ఆది - 4-37)

పలికిరి తమలోనన్ (ఆది -3-18)

పథ్యము కాఁగ దలంపుఁ డాత్మలోమ్ (ఆది -6-134)

పోఁడిమి యాలఁగ నొక్క మాత్రలోన్ (కర్ణ 3-65)

వనితల లోపలఁ జనియెదు (అశ్వ -4-98)

యొక్క

మండలక్ష్మీనృసింహ కవి యొక్కని షష్ఠీవిభక్తి ప్రత్యయంగా పేర్కొన్నాడు.

శేషే యొక్కః (త్రి. శ. శా – శబ్ద-16)

సంబంధార్థంలో యొక్క వస్తుందని శేషే అనటం ద్వారా తెలుస్తుంది**.**

వ్యస్తంగా ప్రయోగం ఉండదని సమాసాల విగ్రహవాక్యాల సందర్భంలో యొక్క ప్రయోగించబడుతుందని పైసూత్రవృత్తిలో పేర్కొన్నాడు.

షష్ఠీసమాసవిగ్రహవాక్యే శేషషష్ఠ్యాః యొక్క స్యాత్

మండలక్ష్మీనృసింహ కవి యొక్క కావ్యప్రయోగానికి అనర్హమని సూత్రీకరించాడు.

ప్రయోగానర్హశ్చ (త్రి. శ. శా – శబ్ద-17)

కావ్యేషు యొక్క శబ్దః ప్రయోగానర్హః స్యాత్.

రాముని యొక్క చరిత్ర ఇత్యత్ర రాముని చరిత్ర, దేవతల యొక్క వీడుఇత్యత్ర దేవతల వీడు ఇత్యాది.

ఆధునికవ్యాకర్తలు కూడ యొక్క విగ్రవాక్యాలలో వాడతరాని చెప్పారు.

లౌకిక విగ్రహప్రతిపదార్థ నిరూపణంబులందు యొక్క విభక్తి వాడంబడు. (ము. ల. కౌ -14)

రాముని బాణము – రాముని యొక్క బాణము. తవ – నీయొక్క (పండితా)

నైకప్రాచీనవ్యాకర్తలు యొక్కని షష్ఠీవిభక్తి ప్రత్యయంగా పేర్కొన్నప్పటికీ ప్రయోగాలు చూపించలేదు.

లక్ష్యం లేని లక్షణంగా యొక్క తెలుగువ్యాకరణాల్లో ఉంది.

కవిత్రయభారతంలో చాలా చోట్ల కనిపించే యొక్క - ఒక్క శబ్దానికి యడాగమ రూపమే కాని, షష్ఠీవిభక్తి ప్రత్యయరూపం కాదు. అందువల్ల కవిత్రయభారతంలో ఎక్కడా షష్ఠీవిభక్తి ప్రత్యయమైన యొక్క ప్రయోగించబడలేదు.

పండితారాధ్యచరిత్రలో సంస్కృతానికి అర్థం చెప్పే సందర్భంలో యొక్క ప్రయోగించబడింది.

అవిరలసూక్తభాష్యార్థమెట్లనిన

హేరుద్ర యనగ తానో రుద్ర యనుట
వారక మరియుఁ దవప్రణితా వ
నంగఁ బూర్వార్థమనంగా **నీయొక్క**
సంహతి లింగపూజావేళలందు.

(పండితారాధ్యచరిత్ర –1-89)

4.7.2. ఆధునిక తెలుగు భాష – శేష షష్ఠి ప్రయోగం

ఆధునిక తెలుగు భాషలో కు విభిన్నార్థాలలో ప్రయోగబాహుళ్యాన్ని కలిగి ఉంది.

షష్ఠీవిభక్తికి ప్రయోగబాహుళ్యం ఎక్కువ. తెలుగుభాషలో విభక్త్యర్థభారాన్ని షష్ఠీవిభక్తి అధికంగా వహిస్తుంది.

చేకూరి రామారావు గారు ఈ విభిన్నార్థకతని గుర్తించారు. వారి పరిశీలనలో ఆధునికతెలుగు భాషలో కు ప్రత్యయం 13 అర్థాలలో ప్రయోగించబడుతుంది.

(ఎ) 'ఉండు' క్రియతో స్వామ్యార్థంలో. ఉదా: నాకు కళ్లజోడు ఉంది.

(బి) దేహామనస్ స్థితి బోధకాఖ్యాతాలతో. ఉదా: నాకు ఆకలిగా ఉంది, వాడికి తలతిక్కగా ఉంది.

(సి) 'అని' కాంక్షార్థంలో వచ్చినప్పుడు. ఉదా: నాకు వెళ్లాలని ఉంది.

(డి) దానార్థక క్రియ ఉన్నప్పుడు గ్రహీతకు, ఉదా: వాడికి రెండు రూపాయలిచ్చాను.

(ఇ) కొన్ని జ్ఞానార్థక క్రియలతో. ఉదా: నాకు వాళ్లు తెలుసు. నాకు హిందీ రాదు.

(ఎఫ్) కొనుగోలు, మార్పిడి మొదలైన అర్థాల్లో ఉదా: రూపాయికి నాలుగు మామిడిపండ్లు,

(జి) బాంధవ్యార్థంలో. ఉదా: వాళ్లకు ఇద్దరు పిల్లలు, ఆయన నీకేమవుతాడు?

(ఎచ్) సామాన్య సంబంధార్థంలో. ఉదా: ఈ' గదికి రెండు కిటికీలున్నాయి. ఆవుకు రెండు కొమ్ములుంటాయి.

(ఐ) ప్రయోజనార్థంలో. ఉదా: చల్లకు వచ్చి ముంతదాచటం ఎందుకు.

(జె) గమ్యార్థంలో. ఉదా: రేపు ఊరికి వెళ్తున్నాను.

(కె) హేత్వర్థంలో, గమ్యార్థంలో. ఉదా: పిల్లికి భయపడతాడు. ఆకలికి తట్టుకోలేదు. రేపు ఊరికి వెళుతున్నాడు.

(ఎల్) కాలార్థంలో. ఉదా: రేపటికి వస్తాడు. ఎల్లుండికి ఈపని అవుతుంది.

(ఎమ్) వచ్యర్థధాతువులకు అముఖ్య కర్మగా. ఉదా: నాకు చెప్పాడు.

(తెలుగు వాక్యం – పుట.106)

సంబంధార్థంలో యొక్కవర్ణకం వస్తుంది. – (వ్యా. భా. వ్యా –కారక - 45)

దీన్నే శేషషష్ఠి అంటారు. శేషమంటే సంబంధం. సంబంధమనగా – స్వస్వామిభావం – జన్యజనకభావం – గుణగుణిభావం – ఇత్యాదులు – పదాలను విభజించి చెప్పేటప్పుడే యీప్రత్యయం ఉంటుంది. బుద్ధుని – యొక్క – శిష్యుడు – బుద్ధునిశిష్యుడు – నా – యొక్క – అది – నాది – మొదలైనవి.

సంబంధార్థంలో కువర్ణకం అరుదుగా వస్తుంది. - (వ్యా. భా. వ్యా –కారక - 46)

వాడికి తమ్ముడు – నాకు మిత్రుడు – నీకు బావ – నాకు మామ – మొదలైనవి.

సంబంధ షష్ఠికి తరుచుగా కారకత్వంలేదు. -(వ్యా. భా. వ్యా –కారక - 47)

సంబంధార్థంలో వచ్చే యొక్కకు కు వర్ణకానికి తరుచుగా కారకత్వం లేదని తెలుస్తుంది. తరచుశబ్దం వల్ల – వాడి కిల్లుంది

యద్ధోన్మాదులకు జ్ఞానం వుండదు.

శాంతివాదులకు విజయం లభిస్తుంది.

మొదలైన వాటిలో కారకత్వం రక్షించబడింది.

ప్రాధాన్యతార్థమునం గర్తకు కి వర్ణకంబగు.(న. వ్యా.కారక - 17)

యశోదకి కృష్ణుడంటే మక్కువ ఎక్కువ.

రాధ ప్రమకి రుక్మిణి కూడా చాలదు.

ఇంటికి పెరిగిన కర్చు తిరిగి రాదు.

బలానికి టానిక్కు వాడాలి.

ఉ వర్ణాంతాన్య పదాలకు కు వర్ణకంబగు. (న. వ్యా.కారక - 18)

రాజుకు ప్రజాక్షేమమే ముఖ్యం. గురువుకు ఎదురు చెప్పకు .చెట్టుకు నీళ్ళు పొయ్యి .

సంబంధార్థంబున యొక్క వర్ణకంబగు. (న. వ్యా.కారక - 19)

చదువు యొక్క ఫలం సంస్కారం.

దేశం యొక్క భవితవ్యం యువకులది(పక్షంబున దేశ భవితవ్యం)

అభివ్యాప్తమైన తన రసాత్మ యొక్క ఆవిష్కారమునకై (ఆంధ్రప్రశస్తి - దర్శిని)

విశ్వనాథయొక్క రసధర్మమైన వాక్కు (ఆంధ్రప్రశస్తి - దర్శిని)

ఆ గదిలోనే ఆరిపోయాడు. (మహాప్రస్థానం - ఆకాశదీపం)

ఒకపాంచాలికి భర్త లేవురని మర్త్యుల్‌గూడిమాటాడు (భారతవీరుడు)

అహిమస్తములకు నొయ్యారంబు నేర్పించు (శల్యసారథ్యము)

ప్రభుత్వానికి పట్టు గొమ్మలు (చెరసాల – నయాగర కవులు)

నా యాత్మయందు నిప్పటికి దాని సంగీతమే నదించు (కిన్నరసానిపాటలు . పుట -1)

పిట్టల యీలలకు క్రొత్తసాటిగా (కిన్నరసానిపాటలు . పుట - 16)

ఒకనీటిబొట్టయిన ఉరలి నేలకు రాక(కిన్నరసానిపాటలు . పుట - 19)

పొలముల కేగు పల్లెతలు (కృషీవలుడు - 21)

సిరియె భోగోపలబ్ధికి జీవగఱ్ఱ (కృషీవలుడు - 69)

ప్రకృతి భావంబునకు నూత్నపథము గాదు (కృషీవలుడు - 75)

కృషి సకల పరిశ్రమలకు కీలుచీల (కృషీవలుడు - 68)

పంచమప్రకరణం

విభక్తి విపరిణామం

వ్యాకరణాలు ఏఏ విభక్తులు ఏఏ అర్థాలలో ఏఏ ప్రత్యయాలతో ఉంటాయనే విషయం చెప్పినప్పటికీ సూత్రీకరణకి లొంగని ప్రయోగాలు చాలానే ఉన్నాయి. అందుకే సంప్రదాయవ్యాకరణ గ్రంథాలు ఒక విభక్తికి మరొకవిభక్తి అగును అని చెప్పాయి.

అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా (ఆం. శ. చిం - 4- 37)

విభక్తిపరిణామము - విభక్తి ప్రయోగము నందు మార్పు

ఈతని తోటి సాటి యనఁగ మేలన – అనుచో ఈతనితోసాటి, ఈతని కంటె మేలను నర్థము వచ్చును. ఇక్కడ తృతీయకు తొలుత తృతీయార్థము, పిమ్మట పంచమ్యర్థము గలిగెనని తెలియును.

(ప్రౌ. వ్యా. కారక - 26)

(వ్యాకరణ పదకోశము. పుట - 500)

విభక్తివిపరిణామానికి విభక్తిపరిణామము, విభక్తి పల్లటము, విభక్తి ఆదేశం అనే వ్యవహారం ఉంది.

విభక్తి పల్లటము

విభక్తి విపరిణామాన్ని కోరాడ మహదేవ శాస్త్రి గారు విభక్తి పల్లటము అని వ్యవహరించారు.

(భాష- సంస్కృతి – పుట. 50)

విభక్తి పల్లటము అనే పదాన్ని సంప్రదాయవ్యాకరణాలలో దాదాపు కనిపించటం లేదు.

పల్లట శబ్దానికి నిఘంటువుల్లో వివిధ అర్థాలు కనిపిస్తున్నాయి.

పల్లట. (రూ. పల్లటము.) దే. వి.

1. చలనము;

2. వ్యత్యాసము.

(శబ్దరత్నాకరము)

సంస్కృతంలోని పర్యస్త (తలక్రిందులవటం) పదానికి తెలుగులో పల్లటము అనేది సమానార్థక పదమని తెలుగు వ్యుత్పత్తికోశం చెప్తుంది.

pallaṭa [Tel.] n.

1. Movement. చలనము.

2. Difference, వ్యత్యాసము.

3. Confusion, perturbation, perplexity, agitation.

తారుమారు, తల్లడము, దొర్లడము.

"చిటిపొటితేనెవానలకు జేసిన కాల్వల తేటనీటి పల్లటముల నిక్కు నక్కొలకు లచ్చికి వచ్చిరి వచ్చి నెచ్చెలుల్." Bahulas. ii.85.

(బ్రౌణ్య తెలుగు – ఇంగ్లీషు నిఘంటువు)

పల్లట, పల్లటము n.

1. motion, agitation;

2. difference, disagreement, disorder, influence or effect, as of change of water on health.

(శంకర నారాయణ తెలుగు – ఇంగ్లీషు నిఘంటువు)

ఈ విభక్తిపరిణామాన్ని గురించిన చర్చని మంచెళ్ళవాసుదేవకవి చేసాడు.

ఉతో నః (వై. చం. 15)

వృ: జడ వాచక పదస్య ఉపర్ణాత్పరతః తయోరేవ 'న' స్యాత్. రాముఁడు వనమున నుండు. ఖడ్గముననఱుకు వనమునం దుండు. ఖడ్గముచే నఱుకు.

తె. వృ: జడవాచకము ఉకారమునకుఁ బరమగు (కరణాధికరణ) తృతీయా సప్తమీ విభక్తుల స్థానమున న - వర్ణక మగును. ఖడ్గమున నఱుకు. రాముఁడు వనమున నుండు. ఖడ్గముచే నఱుకు . రాముఁడు వనమునం దుండు.

జడవాచకాలైన ఉదంతాలకు కరణ అధికరణకారకార్థాలలో వచ్చే తృతీయా, సప్తమీవిభక్తులకు నవర్ణకం వస్తుందని వ్యాకర్త సూత్రీకరించాడు. న వర్ణకం సప్తమీవిభక్తి ప్రత్యయం అయినప్పటికీ ఇక్కడ అందు స్థానంలో వ్యాకర్త ఉదాహరించాడు.

జడస్య నువత్ (వై. చం. 16)

వృ: జడవాచకపదస్య ఇవర్ణాత్పరతః తయోరేవ 'ని' స్యాత్. రాముఁడు మహిని జన్మించె. హేతిని నఱికె. మహియందు జన్మించె. హేతిచే నఱికె.

తె.వృ: జడవాచకపదముయొక్క ఇకారమునకుఁ బరమగు తృతీయా సప్తములకు (నుపద్భావము) 'ని' – వర్ణకము వచ్చును. హేతిని నఱికె. రాముఁడు మహిని జన్మించె. హేతిచే నఱికె. రాముఁడు మహియందుజన్మించె.

జడవాచకాలైన ఇదంతాలకు కరణ అధికరణకారకార్థాలలో వచ్చే తృతీయా, సప్తమీవిభక్తులకు ని - వర్ణకం వస్తుందని వ్యాకర్త సూత్రీకరించాడు. ని వర్ణకం ద్వితీయావిభక్తి ప్రత్యయం. హేతిచే రావాల్సి ఉండగా హేతిని అని ద్వితీయ చెప్పాదు వ్యాకర్త. ప్రత్యయం ద్వితీయావిభక్తి అయినప్పటికీ తృతీయావిభక్త్యర్థం అయిన కణార్థంలోనే హేతిచే అనే అర్థం స్ఫురిస్తుంది.

అనౌపవిభక్తికే చ టాజ్యో రద్వా (వై. చం. 17)

(అం.శ. చిం.3-30 "ఔపవిభక్తిత నామ్నా మత్వం స్యాత్సప్తమీ తృతీయార్థే")

వృ: ఔపభక్తికా దనౌపవిభక్తికాత్ పరతః తయో రద్వాస్యాత్. కాలఁ దన్ని; ఊర నుండి; క్రీఁసగంటఁ జూచి; మింట నుండి

తె.వృ. ఔపభక్తిముకంటెను, అనౌపవిభక్తికముకంటెను బరమగు తృతీయా సప్తమీ విభక్తుల స్థానమున అకారము వికల్పముగా వచ్చును. కాలఁ దన్ని; ఊర నుండి; క్రీఁగుంటఁ జూచి; మింట నుండి.

ఇక్కడ అకారాన్ని వికల్పంగా సప్తమీ, తృతీయాస్థానాలలో చెప్పాడి మంచెళ్ళ వాసుదేవ కవి.

వృ: దాన్యాదే రపీతి కేచిత్. దాన ఖండించు; దాన నుండు.

తె.వృ: 'దాని' మొదలగు పదమునకును తృతీయా సప్తముల స్థానమున అకారము వచ్చునని కొందఱి మతము. దాన ఖండించు. దాన నుండు.

జడస్యభిస్సుపోర్న్వాదివత్ (వై. చం. 18)

వృ: న్వాదివత్ జడవాచకస్య భిస్సుపోః స్థానే లవర్ణకఃస్యాత్. రాముఁడు వనముల విహరించు. బాణముల నఱకు. వనములందు విహరించు. బాణములచే నఱకు.

తె.వృ: పైని జెప్పఁబడిన ను, ని, అకారములవలె జడవాచకము యొక్క భిస్, సుప్ – ప్రత్యయముల స్థానమున ల – వర్ణకము వికల్పముగా వచ్చును. రాముడు బాణముల నఱకు. వనముల విహరించు. బాణములచే నఱకు. వనములందు విహరించు.

సంస్కృత భాషలో తృతీయాబహువచనంలో ప్రత్యయం భిస్, సప్తమీబహువచన ప్రత్యయం సుప్. అందుకే వ్యాకర్త ఈ సూత్రంలో భిస్, సుప్ లని వ్యవహరించాడు.

బాలవ్యాకర్త విభక్తివిపరిణామాన్ని కొన్ని సూత్రాలలో తెలియచేశాడు.

జడంబు తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబుగా నగు.

ఉదంతజడంబు తృతీయకు నవర్ణకంబగు.

జడంబు ద్వితీయకుం బ్రథమ బహుళంబుగానగు.

కాలాధ్వములకుం బ్రాయికంబుగా బ్రథమయగు.

సర్వనామ సంఖ్యాభిధాన తద్విశేష్యం బులయం దెయ్యది ముందు ప్రయోగింపంబడు దాని ద్వితియాదులకుం బ్రథమ బహుళకంబుగానగు.

ఒకానొకచో విశేషణంబుల షష్ఠికిం బ్రథమ విభాషనగు.

భవత్యర్థవ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథమ యగు.

(బాల. కారక. 22-28)

ఈ సూత్రాలు తెలుగులో విభక్తి ప్రత్యయాల ప్రయోగ బాహుళ్యాన్ని తెలియచేస్తున్నాయి.

తెలుగువ్యారర్తలు వీలైనంత వరకు ఏ విభక్తులు ఏ విభక్తుల స్థానంలో వస్తాయో చెప్పినప్పటికీ ప్రయోగాల బాహుళ్యం వల్ల విభక్తివిపరిణామం సూత్రీకరణకి లొంగలేదు.

అందుకే విభక్తివిపరిణామాన్ని యథాప్రయోగంబుగా గ్రాహ్యంబు అని తెలియచేశాయి.

కొన్నియెడల విభక్తి విపరిణామంబు గ్రాహ్యంబు(ప్రౌఢ. కారక -26)

ఒకానొకచో నొకవిభక్తికి మఱొక విభక్తియునగు (బాల. కారక -21)

కొన్ని యెడల నొక విభక్తికి మఱియొక విభక్తియు నగు (సు. వ్యా.కారక - 29)

ఒక విభక్తికి మరొక విభక్తియునగు. (న. వ్యా.కారక - 23)

బాల ప్రౌఢ వ్యాకరణాలలో విభక్తి ఆదేశాల వివరణ

బాల ప్రౌఢ వ్యాకరణాలలో విభక్తి ఆదేశాలని ఆదేశవిభక్తి వైచిత్రిగా భావిస్తే, ఆ వైచిత్రికి మంజూషీకరణ ఈవిధంగా ఉంటుంది.

	ప్రథమవిభక్తి	ద్వితీయావిభక్తి	తృతీయావిభక్తి	చతుర్థీవిభక్తి	పంచమీవిభక్తి	షష్ఠీవిభక్తి	సప్తమీవిభక్తి
ప్రథమవిభక్తి							
ద్వితీయావిభక్తి	బాల.కా.24,26 ప్రౌఢ.కా.19,22					బాల.కా.6	
తృతీయావిభక్తి		బాల.కా.22					బాల.కా.23
చతుర్థీవిభక్తి						బాల.కా.8	
పంచమీవిభక్తి		బాల .కా.11	బాల.కా.4				బాల.కా.11
షష్ఠీవిభక్తి	బాల.కా.27 ప్రౌఢ.కా.21,24	ప్రౌఢ.కా.23				బాల.కా.9	
సప్తమీవిభక్తి	ప్రౌఢ.కా.21	బాల.కా.22 ప్రౌఢ.కా.18					బాల.కా.16

బాలవ్యాకర్త చెప్పిన విధంగా ఆదేశవిభక్తులను ఈవిధంగా మంజూషీకరణ చేయవచ్చు.

విభక్తి ప్రత్యయం	ఆదేశంగా వచ్చే విభక్తి ప్రత్యయాలు
ను	కు
చేత	వలన, న
కొఱకు	కు
వలన	కు, ను
కంటె	కు
పట్టి	
కు	యొక్క
యొక్క	లోపల
లోపల	అందు

పరివృత్తి సహత్వ విచారం

విభక్తి ప్రత్యయాలు ఒకదాని స్థానంలో మరొకటి అర్థభేదం లేకుండా రావడాన్ని పరివృత్తి సహత్వం అంటారు.రామ ప్రాతిపదికకు ఉత్వ, డుజ్ లు చేరి రాముడు అనే పదం నిష్పన్నమయింది. రామ ప్రాతిపదికకి ము ప్రత్యయం రాదు. కాబట్టి పరివృత్తి సహత్వం లేదని చెప్పవచ్చు.

విభక్తి ప్రత్యయం	పరివృత్తిసహత్వం
డు,ము,వు -లు	లేదు
చేత, తోడ	పాక్షికంగా ఉంది
కొఱకు, కయి	ఉంది
వలన, కంటె, పట్టి	లేదు
కు, కి	ఉంది
కు /కి, యొక్క	పాక్షికంగా ఉంది
కు /కి యొక్క /లోపల	లేదు
యొక్క	లోపల
అందు, న	పాక్షికంగా ఉంది

5.1. ప్రాచీన తెలుగు భాష – విభక్తి విపరిణామం

వ్యాకర్తలు నిర్దేశించిన విభక్తులలో కాకుండా ప్రాచీన తెలుగుకావ్యాలలోని ప్రయోగాలు భిన్న విభక్తులలో ఉన్నాయి. వీటిలో కొన్నిటిని వ్యాకరణ గ్రంథకర్తలు, వ్యాకరణగ్రంథాల వ్యాఖ్యాతలు పేర్కొన్నారు.

ఉదా - ద్వితీయకి ప్రథమ - రథమెక్కెను(చింతామణి హృదయం)

ద్వితీయకి షష్ఠి-మాసమునకు చదివెన్, సారెకు వచ్చెన్(అహో)

తృతీయకి ప్రథమ-నగమేగి కాశినుందురు(కవిజనాశ్రయం)

ఆర్థికస్పృహతో భారతాన్ని పఠించడం వల్ల విభక్తివిపరిణామ విస్తృతి స్పష్టపడుతుంది.

5.1.1. ప్రథమావిభక్త్యర్థేతర స్థానంలో ప్రథమ

ద్వితీయకు ప్రథమ

అమ్మదనాగ మెదిర్చి క్రమ్మరించిన పరికాఁడ పోలెఁ (అ - 4.207) (అమ్మదనాగమును)

దేవదత్తంబు పూరించె(దేవదత్తంబును) –(ఉద్యో 4-125)

నిజతనయుని జీవితంబు దానంబుగాఁ గొని వాని బ్రదికించెన్ (ఉద్యో. – 2-8) (జీవితంబును)

ఈ వెండ్రుకలు వట్టియాడ్చిన యాచేయి (ఉద్యో. – 2-127) (వెండ్రుకలను)

అతని వచన రచన యాత్మలోఁ దలపోసి (ఉద్యో. – 3-244) (వచన రచనను)

చంద్రకాంతతల్పము సేరెన్ (తల్పమును) (విరాట - 308)

దేవదత్తంబు పూరించిన (దేవదత్తంబును) (ద్రోణ-1-238)

ప్రయాణోచితాలంకారాలంకృతులై, రథంబెక్కి (రథంబును) (అశ్వ -3-5)

తృతీయకు ప్రథమ

కార్యోక్తులు నెఱుగంగ వేడుక వచ్చిరి వీరలెల్ల (వేడుకతో) ఉద్యో3-145

చతుర్థికి ప్రథమ

తచ్ఛీకరాంబు కణముల చల్లని గాడ్పాస పడి దానిఁజెంది సుఖంబున్న సింహములయు (ఆది-4.23)

కాలంబు వేచెదను - జయంబునకు (కాలంబు కొఱకు) ఉద్యో1-175

పంచమికి ప్రథమ

విప్రవర్గము చనవున్ (ఉద్యో. – 2-86) (విప్రవర్గము పట్ల)

సైరంధి నిచ్చోటు నాపవలయు (ఇచ్చోటునుండి) (విరాట3-30)

షష్టికి ప్రథమ

ఉదయగిరి శిఖరంబు కరకరుండు వచ్చె సౌప్తిక (శిఖరంబునకు)1-237

సప్తమికి ప్రథమ -

తగుమాట లేవియ సెవులు సొరవు (సెవులలో) (ఉద్యో-3-368)

పేరోగలంబున్న (నిండుసభలో ఉన్న సమయంలో) (ఉద్యో. – 1-270)

శరమై హృదయంబు నాటి (హృదయం నందు) (ఉద్యో. – 1-352)

అరదంబెక్కించుకొని (అరదంబు నందు) (ఉద్యో. – 4-190)

శంతనుపుణ్యవంశంబంకురించిన (పుణ్యవంశంలో) (ఉద్యో. – 4-79)

సర్వనామసంఖ్యావిశేషాలకు ప్రథమరావటం:

ఏడు విడిచి వర్తించువాడు **(ఏడింటిని విడిచి వర్తించువాడు)** (244-3 – .ఉద్యో)

5.1.2. ద్వితీయావిభక్త్యర్థేతర స్థానంలో ద్వితీయ

తృతీయకు ద్వితీయ -

ఒరులకు గాండీవమిమ్మని నన్నెవరుండు పలికె (నాతో) కర్ణ 3-68

భూరి దనంబులను రత్నములనుఁ బూజించెన్ (రత్నములతో) (సభా-2-274)

విప్రసభాసీనుం గాంచి యిట్టులనియెనం బ్రీతిన్ (ప్రీతితో) (అరణ్య- 4-149)

చెదరఁ గాలం గేలన్ (కేలతో) (ద్రోణ -5-62)

నిశిత ప్రదరంబున నాతఁడుద్ధతిన్ (ఉద్ధతితో) (కరణ- 1-111)

చతుర్థికి ద్వితీయ

పురోహితు నన్వేషించుచు (ఆది- 1.86)

షష్ఠికి ద్వితీయ

అట్లర్జునుని బోధించునప్పుడు (అర్జునునికి) (ద్రోణ 5-249)

సప్తమికి ద్వితీయ

సమభాషణమెవ్వనికిని నెఱింగింపకుండు వాఁడయ్యె మదిన్ (అరణ్య – 6-51)

5.1.3. తృతీయావిభక్త్యర్థేతర స్థానంలో తృతీయ

పంచమికి తృతీయ

బంధుల కగపడ్డ బాయు నన్వయమును కలక మై (కలక వలన) (విరాట 2-71)

తక్షకుచేతఁగుండలంబులు గొని (ఆది-1-113)

షష్టికి తృతీయ

ఇ వ్విధంబున విసరి కాలతో వేసి (కాలకు వేసి) (విరాట 2-18)

5.1.4. పంచమీవిభక్త్యర్థేతర స్థానంలో పంచమి

సప్తమికి పంచమి

నీకున్ జూపి యన్వయ నామధేయంబులడిగిన యప్పొలతి వలనన్ జిక్కి (పొలతియందు)

(విరాట 2-61)

5.1. 5. షష్ఠీవిభక్త్యర్థేతర స్థానంలో షష్ఠి

ద్వితీయకు షష్ఠి

వీనికి మార్కొన జాలెదు దానికి డాగు వాని (వీనిని) (విరాట 2-8)

పదివేవురు రాజులు దన కెదిరి పొలిసిరి(భీష్మ – 1.48)

తనను ఎదిరి అని ద్వితీయావిభక్తి ప్రవర్తిల్లవలసిన చోట దన కెదిరి అని షష్ఠీవిభక్తి ప్రవర్తిల్లింది.

తృతీయకు షష్ఠి

వారలకు ధర్మ సూతు డిట్లనియెన్ (వారలతో) (విరాట 1-154)

సముద్రంబునం బెట్టిన నది వానికిట్లనియె . (వానితో) (అర-4-221)

వారలకు ధర్మసుతుడిట్లనియె (విరాట-1.47)

ఇక్కడ వారలతో అని తృతీయావిభక్తి ప్రవర్తిల్లవలసిన చోట వారలకు అని షష్ఠీవిభక్తి ప్రవర్తిల్లింది

ఇక్కడ కి షష్ఠీవిభక్తి ప్రత్యయం. కానీ ఈ కి సంబంధార్థంలోనిది కాదు. వచ్యర్థ అముఖ్య కర్మకు చెప్పిన తృతీయావిభక్తి ప్రత్యయమైన తోడ స్థానంలో వచ్చింది. అందుకే వ్యావహారికంలో అతనితో చెప్పాడు అనే ప్రయోగాన్ని మనం చూడవచ్చు.

వచ్యర్థాముఖ్యకర్మంబునకుం దోడ కువర్ణంబులు ప్రాయికంబుగానగు (బాల.వా.కారక -6)

మైత్రుఁడు చైత్రునితోడ నిట్లనియె. ప్రాయికంబనుటచే నొకానొకచో ద్వితీయయునగు - మైత్రుండు చైత్రునికిట్లనియె

- బాల వ్యాకరణంలో చిన్నయసూరి వచ్యర్థ అముఖ్యకర్మకు ద్వితీయా విభక్తి వికల్పంగా వస్తుందని సూత్రవృత్తిలో చెప్పాడు.

చతుర్థికి షష్ఠి

సూతునింటికి సురకుంబోయిన (సుర కొఱకు) విరాట 2-173
సింహబలుఁడు గంధర్వుల చేత నొక్కసతికిగా నిట్లు ఘోరంపుఁ జావు చచ్చె (వి - 3-71)

పంచమికి షష్ఠి

సకల దురితంబులకు దొలగింతు నిన్ను (విరాట 1-49) (దురితంబులనుండి)

విత్తరక్షకుఁగడుమేలు వృత్తరక్ష (విత్తరక్ష కంటె) (అరణ్య 4-130)

ఎల్లవారికి నత్యున్నతుండవు(ఎల్లవారల కంటె) (అరణ్య 2-238)

వాని కెల్లను బెద్దమనసు (శాంతి 4-196)

సకలదురితంబులకు దొలగింతు నిన్ను (దురితంబుల నుండి) (భీష్మ-1-224)

సత్యంబు పలుకుట సర్వధర్మములకు మిక్కిలి (సర్వధర్మముల కంటె) (శాం - 3.45)

సప్తమికి షష్ఠి

వంటకు మిగిలిన మాంసంబుల (వంటలో) విరాట 2-2

5.1.6. సప్తమీవిభక్త్యర్థేతర స్థానంలో సప్తమి

ద్వితీయకు సప్తమి

ఎవ్వరి యంద్రురింకఁబరిభవంబున బొందన బ్రదుకువారి (పరిభవంబును) (విరాట- 2-141)

రాగంబునంబొంద (రాగంబును) (ఆది - 4-190)

దైన్యాతిరేకఁబునంబొందు (దైన్యాతిరేకంబును) (స్త్రీ- 188 ప)

తృతీయకు సప్తమి

సర్వవేదశాస్త్రముల యశేషసారము ముదంబున బొందను(ఆది 1-20).

ఇక్కడ ముదంబుతోడ అని తృతీయ రావలసి ఉండగా సప్తమి వచ్చింది

తుషార సంహతిందన యుదయప్రభావమున- (ఉదయప్రభావము చేత) (ఆది -4-231)

తెలివక ఉండె భయమున (భయముతో) (ఆది -4-254)

ద్యూతవ్యాజమునన్ సభాంగణమునన్ (ద్యూతవ్యాజముచే) (అరణ్య-4-156).

ఇక్కడ వ్యాజమునన్ అనగా వ్యాజము చేత అని తృతీయ రావాలసి ఉండగా సప్తమి వచ్చింది

కడఁగి బుద్ధిబలంబునంద యకంటకంటగఁ జేసి (బుద్ధిబలంబుతో) (అరణ్య 6-32)

అవ్విప్రుండు గోపంబున శాపంబిచ్చిన (కోపంబుతో) (శాంతి -1-20)

సాంత్వన స్వరంబున (స్వరంబుతో) (శాంతి -2-324)

దుర్యోధనుండు అతిలోభంబున (అతిలోభంబుతో) (అను – 2-4)

సాంత్వన స్వరంబున నిట్లనియె (స్వర్గ-1-35)

కొన్ని యెడలఁ గువర్ణంకంబును నిర్ధారణ షష్ఠికగు.(ము. ల. కౌ – 12)

ఛందములకు గాయత్రి యగ్గలము. (అశ్వ 2-161)

ఇతఁడువో కురుసేనకు మేటి (ద్రోణ 2-206)

కు వర్ణకంబు దూరాంతిక శబ్దార్థయోగంబునగు. (ము. ల. కౌ – 13)

మాకు సమీపస్థుండవ (సభా 2-82)

5.2. ఆధునిక తెలుగు భాష - విభక్తి విపరిణామం

ద్వితీయకి ప్రథమ

దున్నుచు విత్తులు మన్ను గలిపి (విత్తులను) (కృషీవలుడు – 95)

తేనె రంగళించి (తేనెను) (పెన్నటిపాట. పుట -77)

మాదీర్ఘ నిశ్వాసాలు పదివేలు పద్మవ్యూహాలు దాటినా (పద్మవ్యూహాలను) (నమవిచిలుక. పుట -17)

తల్లి! నీకుఁ గోటి దండంబు లర్పించి (దండంబులను) (ముసలమ్మ మరణము -26)

షష్ఠికి ప్రథమ

విశేషణాల షష్ఠికి ప్రథమ బహుళం - (వ్యా. భా. వ్యా- కారక-53)

అహింసావీరుడు బుద్ధుడికి నమస్సులు

అహింసావీరుడికి బుద్ధుడికి నమస్సులు

బహుళగ్రహణంచేత విశేష్యంషష్ఠి సమాసగతమై ఉండగా దాని విశేషణాల షష్ఠికి ప్రథమ నిత్యంగా వస్తుంది.

అహింసావీరుడు మహాత్ముని సత్యాగ్రహం

సత్యవ్రతుడు మహాత్ముని నిరశనవ్రతం

అగు ధాతువనుప్రయుక్తమైన సందర్భంలో

అహింసావీరుడైన మహాత్ముని సత్యాగ్రహం

సత్యవ్రతుడైన మహాత్ముని నిరశనవ్రతం .

కాలాధ్వవాచకాల ప్రథమకు సప్తమి బహుళం. - (వ్యా. భా. వ్యా - కారక - 54)

అధ్వమంటే మార్గం అని అర్థం.

కాల, అధ్వవాచకాలకు ప్రథమరావటాన్ని చిన్నయసూరి పేర్కొన్నాడు (బాల. కారక - 25)

ఆధునిక భాషలో ఇటువంటి ప్రయోగాలు ఉన్నాయి.

ఉదా - రవి ప్రొద్దుటవెళ్ళాడు

సతీష్ ఆవేళవచ్చాడు

రమాకాంత్ మార్గమందు కలిశాడు

రాధిక ఆ మార్గాన పోతుంటే .....

ఇతర విభక్త్యర్థాల్లో అమహద్వాచకాలకు కొన్నిచోట్ల ప్రథమ కనిపిస్తున్నది.

(వ్యా. భా. వ్యా - కారక - 55)

ప్రతాప్ గుర్రం దిగాడు.

నేను మేడెక్కాను.

సముద్రం తూర్పుగా వుంది.

షణ్ముఖ ఇల్లుచేరాడు

పై వాక్యాలు ప్రథమరానిపక్షంలో ఈ క్రింది విధంగా ఉంటాయి.

ప్రతాప్ గుర్రంనుంచి దిగాడు

నేను మేడ నెక్కాను

సముద్రం తూర్పులో వుంది

సర్వనామ విశేష్యాల్లోను సంఖ్యావాచక విశేష్యాల్లోను మొదట ప్రయుక్తమైనదాని ద్వితీయాదులకు ప్రథమ బహుళం. - (వ్యా. భా. వ్యా - కారక - 56)

అన్నిదేశాలకు - దేశాలన్నిటికి

అందరు ప్రజలతో – ప్రజ లందరితో

రెండు దేశాలకు – దేశాలకు రెండింటికి

లక్ష సైన్యానికి – సైన్యం లక్షకు

బహుళ గ్రహణంచేత కొన్నిచోట్ల ప్రథమేతరవిభక్తిసైతం పూర్వోక్తపదానికి వస్తుందని గ్రహించాలి. విదేశాల కన్నిటికి వ్రాశారు.

మనిషి కొక్కటికి రూపాయి.

తల కొక్కటికి రెండు రూపాయలు.

ఇంటి కొక్కటికి నాల్గు రూపాయలు.

జడానికి సప్తమ్యర్థంలో ప్రథమ కనిపిస్తున్నది. - (వ్యా. భా. వ్యా - కారక - 57)

తీర్థమాడి - తీర్థాలాడి – తీర్థమందాడి – తీర్థాలందు ఆడి – అని అర్థం. ఇక్కడ తీర్థంలో ఆడి తీర్థాల్లో ఆడి అని లోపల వర్ణకం సైతం ఉంది. ఇలాగే నీళ్లాడి మొదలైనవి.

విశేష్యం ద్వితీయాంతమైనా అన్నంత అగుధాత్వాదులను ప్రయుక్తమై విశేషణం కొన్నిచోట్ల ప్రథమాంతం కూడా అవుతుంది. (వ్యా. భా. వ్యా - కారక -58)

బుద్ధుణ్ని దేవుడుగా భావించారు .

గాంధీని మహాత్ముడని వర్ణించారు.

వాణ్ని మంచివాడనేవిన్నాను .

ఈ వాక్యాలలో ప్రథమరాని పక్షంలో ఇతరవిభక్తులు ఈ విధంగా వస్తాయి.

బుద్ధుణ్ని దేవుణ్నిగా భావించారు.

గాంధీని మహాత్మునిగా వర్ణించారు.

వాణ్ని మంచివాణ్నిగా విన్నాను –ఈ విధంగా ద్వితీయ సాధారణంగా వస్తుంది.

విధేయవిశేషణం ద్వితీయకు ప్రథమ బహుళం. - (వ్యా. భా. వ్యా - కారక -59)

సేవాతత్పరత కలవాడిని నాయకుడుగా ఎన్నుకోవాలి.

సేవాతత్పరత కలవాడిని నాయకునిగా ఎన్నుకోవాలి.

పై సూత్రంలో బహుళం అనటం చేత అను ధాతుయోగంలో ప్రథమనిత్యంగా వస్తుంది.

సమదృక్పథం కలవారిని మంచిపండితులని గ్రహించాలి.

రాఘవనారాయణ శాస్త్రి గొప్ప గాయకులని విన్నాను.

విశేషణాల ద్వితీయాదులికి ప్రథమ వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక -60)

శాంతికాముకులు వాళ్ళను అభినందించు.

శాంతికాముకులు వాళ్ళతో స్నేహం చెయ్యి.

శాంతికాముకులు వాళ్ళకోసం యెదురుచూడు.

శాంతికాముకులు వాళ్లవల్ల చాలామేలు జరుగుతుంది.

శాంతికాముకులు వాళ్లకు స్వాగతం చెప్పు.

శాంతికాముకులు వాళ్లలో చేరు .

శాంతికాముకులు వాళ్లయందు ఏదోషమూ లేదు.

జడం సప్తమికి ద్వితీయ బహుళం. (వ్యా. భా. వ్యా - కారక - 61)

వాడు నేలకూలాడు – అది తూర్పునుంది – యిది ఉత్తరము నుంది – ఉత్తరం నుంది – మొదలైనవి – పక్షంలో నేలయందు – తూర్పున – ఉత్తరమున – ఉత్తరాన – ఇత్యాదులూహ్యాలు – బహుళపదప్రయోగం చేత సప్తమికి ద్వితీయ విరళమని గ్రహించాలి.

తూర్పున ఉంది, కలిపితే తూర్పునుంది అనే సంధిపదం అవుతుంది. సంధివల్ల వచ్చిన ను వర్ణాన్ని వ్యాకర్త వర్ణకంగా భావించారు.

హేతు పంచమికి గ్రహ్యాది యోగజమైన పంచమికి చేత వర్ణకం బహుళంగా వస్తుంది.

(వ్యా. భా. వ్యా - కారక - 62)

ఫలాన్ని సాధించడానికి యోగ్యమైన పదార్థం హేతువు. ఆ హేతుపంచమికి చేతవర్ణకం వస్తుందని సూత్ర సారాంశం .

గ్రహించడం – తెలుసుకోవడం – తీసుకోవడం – పుచ్చుకొనడం – వినడం – మొదలైన అర్థాల్లో వచ్చేపంచమిని గ్రహ్యాదియోగజమైన పంచమి అంటారు. ఆ పంచమికూడా చేతవర్ణకం వస్తుందని భావం.

హేతుపంచమి

శాంతిచేత సౌఖ్యం కలుగుతుంది.

పంచశీలచేత శాంతి కలుగుతుంది.

గ్రహ్యాదియోగజమైన పంచమి

ఈ సంగతి నీచేత తెలుసుకున్నాను.

అది వాడిచేత గ్రహించాను.

ఈ తృతీయ ప్రయోగం తెలుగుభాషకు స్వాభావికం కానందున ప్రయోగాలు తక్కువని వ్యాకర్త పేర్కొన్నారు.

ఈ సందర్భంలో కొన్నిటికి వలన వర్ణకం , మరికొన్నిటికి ఉంచియుక్తమైన ద్వితీయ స్వాభావికంగా వస్తుంది.

క్రియాపదోక్తం కాని కర్తకు చేతవర్ణకం వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక - 63)

వాక్యంలో క్రియాపదంచేత చెప్పబడని కర్తృవాచకానికి చేత అనే ప్రత్యయం వస్తుంది.

దీన్నే కర్తృకారకం అంటారు. ధాత్వర్థవ్యాపారానికి ఆశ్రయమైనది కర్త.

క్రియాపదం చేత చెప్పబడిన కర్తకి ప్రథమావిభక్తి వస్తుంది. కాబట్టి దీన్ని కర్మార్థక ప్రయోగం అని వ్యవహరిస్తారు. ఈ వాక్యాలకు కర్తరి వాక్యంగా, కర్తృవాచ్యంగా కూడా వ్యవహారం ఉంది.. పొట్టి

పొట్టి శ్రీరాములు చేత నిరాహారదీక్ష చెయ్యబడింది.

నిరాహారదీక్ష చేయడానికి ఆశ్రయుడైనందువల్ల పొట్టి శ్రీరాములు అయ్యాడు. కాబట్టి పొట్టి శ్రీరాములు శబ్దానికి చేతవర్ణకం వచ్చింది. ఈ కర్మార్థక ప్రయోగం తెలుగుకి అసహజం.

పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేశాడు

అని అనడమే తెలుగుకి సహజం.

ఉపయోగంలో ఆఖ్యాత పంచమికి మారు వద్దాదు లను ప్రయుక్తా లౌతాయి.

(వ్యా. భా. వ్యా - కారక - 64)

సుదర్శన శర్మ గారి వద్ద కాళిదాస కావ్యాలు నేర్చుకున్నాను.

రామకృష్ణశాస్త్రి గారి దగ్గర సంస్కృతాంధ్ర వ్యాకరణాలు అధ్యయనం చేసాను.

వద్ద-దగ్గర వంటి పదాలు వద్దాదుల కిందకి చేరతాయి.

వద్ద దగ్గరలకు ద్వితీయవస్తే ఉంచి ఉండు లను ప్రయుక్తాలౌతాయి –

మహాత్ముని వద్ద నుంచి – మహాత్మనిదగ్గర నుంచి.

మూలాదుల యోగంలో పంచమికి ప్రథమా యొక్క షష్ఠులు పర్యాయంగా వస్తాయి.

(వ్యా. భా. వ్యా - కారక -65)

మహాత్ముని మూలంగా నేర్చుకున్నాను.

మహాత్ముడి మూలంగా నేర్చుకున్నాను.

మహాత్ముడు మూలంగా నేర్చుకున్నాను.

మహాత్మునివల్ల నేర్చుకున్నాను – మొదలైనవి - యొక్కకు వక్ష్యమాణవిధిచేత లోపం – యిక్కడ మూలాదులకు ప్రయోగదశలో అన్నంత అగు ధాతువు నిత్యంగా అనుప్రయుక్తమౌతుంది.

మూల – కారణ – ప్రయత్నాదులు మూలాదులు – మూలాదుల యోగంలో పంచమి రాదని పై సూత్రం ద్వారా రాదని తెలుస్తుంది.

సంప్రదానషష్ఠికి చతుర్థి బహుళంగా వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక -66)

సతీష్ కొరకు పుస్తకం ఇచ్చాను.

పిల్లల కోసం చాక్లెట్లు ఇచ్చాను.

లత కోసం ఇచ్చాను.

కొరకు, కైల ప్రయోగం తెలుగుభాషావ్యవహారంలో విరళం .

కోసం వ్యవహారంలో కనిపిస్తుంది. కాని వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు కోసం కూడ తెలుగులో విరళంగా కనిపిస్తుంది అన్నారు.

దానసందర్భంలో తెలుగులో కుషష్ఠి సహజం.

సుబ్బారావుకి వెయ్యిరూపాయలు దానం చేసాను.

ఉద్దేశ్య మాత్ర షష్ఠికి చతుర్థి బహుళంగా వస్తుంది. - (వ్యా. భా. వ్యా - కారక -67)

దేశాభివృద్ధికోసం ప్రయత్నించాలి.

విశ్వశాంతికోసం కృషిచెయ్యాలి.

దేశాభివృద్ధికై ప్రయత్నించాలి.

విశ్వశాంతికై కృషిచెయ్యాలి మొదలైనవి.

నిమిత్తార్థంలో షష్ఠికి చతుర్థి బహుళం. (వ్యా. భా. వ్యా - కారక -68)

వాళ్ల కొరకు పంపాను

అతనికోసం పట్లిచ్చాను

నాకై యిచ్చాదు – మొదలైనవి

ఇక్కడ వాళ్లనిమిత్తం వాళ్ల ప్రయోజనం కోసం – అతనినిమిత్తం అతని ప్రయోజనం కోసం – నా నిమిత్తం నా ప్రయోజనం కోసం అని అర్థం – ఇలాగే – దానికోసం – నాకోసం – నాకొరకు – దానికై – దీనికై వంటివి.

కర్మపదయోగంలో నిమిత్తార్థంలో షష్ఠికి చతుర్థి బహుళం. - (వ్యా. భా. వ్యా - కారక -69)

పువ్వులకొరకు కొమ్మవంచాడు

పువ్వులకోసం కొమ్మవంచాడు

పువ్వులకై కొమ్మవంచాడు – మొదలైనవి.

కువర్ణానికి చతుర్థికి క్త్వాంతమైన అను ధాతువు బహుళంగా అనుప్రయుక్తమౌతుంది

(వ్యా. భా. వ్యా - కారక -70)

నాకని – దానికని – దానికొరకని – దానికోసమని – దానికైయని

నాకోస మనితెచ్చారు.

నా కనియిచ్చాడు. ఇవి వ్యవహారప్రయోగాలు.

దిగ్ద్వారాదివాచకాల యోగంలో కువర్ణకానికి యొక్క బహుళంగా వస్తుంది.

(వ్యా. భా. వ్యా - కారక -71)

దాని (యొక్క) తూర్పుప్రక్కన

అయింటి (యొక్క) దాపులో

తోట (యొక్క) దగ్గర – మొదలైనవి.

లోపల వల్న నువర్ణకాలకు ఉంచి ఉండులు బహుళంగా అనుప్రయుక్తా లౌతాయి. –

(వ్యా. భా. వ్యా - కారక -72)

నీళ్ళుదానిలోపలనుంచి వస్తున్నాయి.

నీళ్ళు దానిలోపల నుండి వస్తున్నాయి.

దానిలో నుంచి , దానిలో నుండి , దానివల్నుంచి , దానివల్ల నుంచి , దాన్నుంచి మొదలైన ప్రయోగాలు కనిపిస్తున్నాయి.

బహుళప్రయోగం చేత పరాజయ ప్రమదాదులకు ఉంచి ఉండులు అనుప్రయుక్తాలు కావు – అధ్యయనంలో దశ్శాడు – న్యాయంలో పొరపడ్డాడు – మొదలైనవి – ఇలాగే వల్నను వర్ణకాలకు ఉంచి ఉండుల అననుప్రయుక్తత్వం వ్యవహారానుగుణంగా గ్రహించాలి అని వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు పేర్కొన్నారు.

అంతే కాకుండా వలన గ్రహించకుండా వల్న గ్రహించడంచేత వల్న వల్లకేగాని వలనకు ఉంచి ఉండులు ప్రయోగం వ్యవహారంలో లేదని వ్యాకర్త ఆశయం. ఉంచి ప్రయోగం బహుళంగా, ఉండి ప్రయోగం విరళంగాను లోకంలో కనిపిస్తుందని సూతృవృత్తిలో పేర్కొన్నారు.

అందు న వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తా లౌతున్నాయి.

(వ్యా. భా. వ్యా - కారక - 73)

నాకలోకంనందుంచి – నాకలోకంనందుండి – నడాననుండి – నడాననుండి – నడాన్నుంచి – నడాన్నుండి – మొదలైనవి.

లోపల లో వర్ణం మీది ఉంచి ఉత్వానికి లోపం వైకల్పికం (వ్యా. భా. వ్యా - కారక - 74)

అందులోంచి – అందులోనుంచి – దానిలోంచి దానిలో నుంచి – మొదలైనవి.

తృతీయకి సప్తమి

కరము కష్టించు నిను గాంచి కనికరమున (కనికరముతో) (కృషీవలుడు – 45)

పూరావేగమునం జలించి (కృషీవలుడు – 77)

లోపలకు అర్థవిశేషంలో గుండా బహుళంగా అనుప్రయుక్తమౌతుంది.

(వ్యా. భా. వ్యా - కారక - 75)

దానిలోపలగుండా – దానిలోగుండా – గుహలోపలగుండా – గుహలోగుండా – సొరంగంలోపలగుండా – మొదలైనవి – లోపల వర్ణకానికి అనక లోపలకు అనడంచేత అనుప్రయుక్తంకాని లోపలకు సైతం గుండా అనుప్రయుక్తమౌతుందని గ్రహించాలి. లోపలగుండా – పక్షంలో ఉంచి ఉండులు ఈ అర్థవిశేషంలో పర్యాయంగా అనుప్రయుక్తా లౌతాయి.

ఈ వాక్యాలలో లోపలవర్ణకానికి లోపం వైకల్పికంగా వస్తుంది.

గుండా పరమైతే లోపల వర్ణకానికి లోపం వైకల్పికం - (వ్యా. భా. వ్యా - కారక - 76)

దానిగుండా – గుహగుండా – సొరంగంగుండా – మొదలైనవి. వర్ణకానికి అనడంచేత అనుప్రయుక్తంకాని లోపలకు లోపంరాదు – లోపలగుండా.

నిర్ధారణార్థంలో షష్ఠికి అందు వర్ణకం అరుదుగా కనిపిస్తున్నది. (వ్యా. భా. వ్యా - కారక -77)

కవులందు కాళిదాసు మహనీయుడు.

గాయకులందు ఘంటశాల మేటి.

మానవులందు మహాత్ముడు గొప్పవాడు.

జ్ఞానులందు బుద్ధుడు మహాజ్ఞాని .

ఇక్కడ వ్యాకర్త అరుదు అనడానికి కారణం అందు ప్రయోగం వ్యవహారంలో విరళంగా ఉంటుంది. గ్రాంథికభాషాప్రయోగంలో అందు వర్ణకం కనిపిస్తుంది.

అధికరణవాచకానికి అందు వర్ణకం బహుళం. (వ్యా. భా. వ్యా - కారక -78)

దానియందు వాంఛవుంది – అందుకుమారు కొన్నిచోట్ల మీదాదిశబ్దాలు అనుప్రయుక్తాలవుతున్నాయి – దానిమీద వుంది – దానిపైని కోరికవుంది – అధికరణార్ధంలో యొక్క షష్ఠిమీద మీదాదు లనుప్రయుక్త మౌతున్నాయి – మేడమీద – మేడయొక్కమీద అనిఅర్ధం.

మీదాదులు అనుప్రయుక్తాలు కావటం తెలుగు భాషకి సహజమని చెప్పవచ్చు.

కవిత్వం మీద మక్కువ ఎక్కువ.

ఇంటి పైన ఇల్లు కడుతున్నాము.

దూరాద్యర్థాల్లో లోపలకు అందువర్ణకం అరుదుగా వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక -79)

దూరమందున్నది – తూర్పునందుంది –

అరుదుగా అనడంచేత వ్యవహారంలో ప్రయోగవైరళ్యం సూచించబడింది.

ఉత్వాంతజడంతృతీయకు నవర్ణకం కొన్నిచోట్ల కనిపిస్తున్నది. (వ్యా. భా. వ్యా - కారక - 80)

ఒక్కపెట్టున పడ్డాడు.

ఒక్క పెట్టుతో పడ్డాడు

నిట్టనిలువునా కూలాడు.

నిట్టనిలువుతో కూలాడు.

పక్షంలో ప్రథమవస్తే ఒక్క పెట్టుగా పడ్డాడు – నిట్టనిలువుగా పడ్డాడు

క్రియాన్వయంలో పదద్వయానికి స్వస్వామి సంబంధం వుంటే సంబంధి పదం షష్ఠికి ద్వితీయ వైకల్పికంగా వస్తుంది. (వ్యా. భా. వ్యా - కారక - 81)

నన్నుచెట్టపట్టాడు.

నా చెట్టపట్టాడు.

సత్యాగ్రహం చేసినవారిని చేతులు కట్టారు.

సత్యాగ్రహం చేసినవారి చేతులు కట్టారు.

యుద్ధోన్మాదుల్ని గుండెలు చీల్చి చెండాడాలి.

యుద్ధోన్మాదుల గుండెలు చెండాడాలి.

యొక్కకు లోపం బహుళం. (వ్యా. భా. వ్యా - కారక - 82)

ఆధునికభాషలో యొక్క వర్ణం అధికంగా లోపిస్తుంది. వాస్తవానికి యొక్క ప్రయోగం తెలుగు వారి నిసర్గలక్షణం కాదు.

వారివి – మీవి – నాది – బుద్ధునిది –మేడమీద –మేడపైని – మొదలైనవి.

వారి యొక్క అవి – వారివి

మీ యొక్క ఇవి – మీవి

నా యొక్క అది – నాది

బుద్ధుని యొక్క ఇది – బుద్ధునిది

మేడ యొక్క మీద – మేడ మీద

మేడ యొక్క పైన – మేడ పైన

అప్రేరణ కర్తృకాలకు ప్రేరణంలో చేత తోడ కు ను వర్ణకాలు బహుళంగా కొన్నిచోట్ల వస్తాయి.

(వ్యా. భా. వ్యా - కారక - 83)

పిల్లవాడు అన్నంతిన్నాడు.

పిల్లాడిచేత అన్నం తినిపించారు

పిల్లాడితో అన్నం తినిపించారు

పిల్లవాడికి అన్నం తినిపించారు

పిల్లవాణ్ని అన్నం తినిపించారు. ఇత్యాదులు వ్యవహారవశాన గుర్తించాలి.

నిజానికి కర్మణివాక్య ప్రయోగాలు తెలుగుభాషలో నిత్యవ్యవహారంలో తక్కువ.

ఏకవాక్యంలో సర్వపదాలు క్రమ నిరపేక్షతో బహుళంగా ప్రయోగ్యయోగ్యా లౌతాయి.

(వ్యా. భా. వ్యా - కారక - 90)

గాలి చల్లగా వీచింది

చల్లగా గాలి వీచింది

వీచింది చల్లగా గాలి

సాధరణాంగా మనం దేనికి ప్రాధాన్యం ఇస్తామో దానిని ముందు పేర్కొవటం జరుగుతుంది

విశేష్యానికి లాగానే విశేషణానికి లింగవిభక్తి వచనాలౌతాయి

(వ్యా. భా. వ్యా - కారక -91)

అహింసావీరుడు బుద్ధుడు ఆరాధనీయుడు .

శాంతినేతల్ని నెహ్రూ కృష్ణ మీనన్ చౌఎన్ లై నాజర్ ప్రభృతుల్ని అభినందిస్తాను

భువనవంద్యను భారతమాతను ప్రస్తుతిస్తాను.

తెలుగులో ఈ విశేష్యవిశేష్యభావం ప్రయోగంలో తక్కువ.

సంస్కృతభాషలో ఉన్న ఈ విశేష్యవిశేషణ భావాన్ని వ్యాకర్త తెలుగులోకి తేవటం వల్ల తెలుగుప్రయోగాలు కృత్రిమంగా అనిపిస్తాయి. కృత్రిమత్వం అంటే వ్యవహారంలో లేని ప్రయోగాలు అని అర్థం.

యల్లింగం యద్వచనం యా చ విభక్తిర్విశేషణస్య

తల్లింగం తద్వచనం సా చ విభక్తిర్విశేషణస్యాపి

విశేష్యం ఏ లింగ, వచన, విభక్తులలో ఉంటుందో విశేషణం కూడ అదే లింగ వచన విభక్తలలో ఉండాలి. ఇది సంస్కృతభాషామర్యాద. తెలుగుభాషలో ప్రాచీనకావ్యాలలో ఇటువంటి ప్రయోగాలు ఉన్నా ఆధునికభాషలో ప్రయోగ వైరళ్యం కనిపిస్తుంది.

సూత్రీకరణకి లొంగని అనేక ప్రయోగాలు తెలుగుభాషలో ఉన్నాయి. అందుకే ఆధునిక వ్యాకర్తలు కూడ ఒక విభక్తి స్థానంలో మరొక విభక్తి వస్తాయని. ప్రయోగానుసారం స్వీకరించాలి అనే మాటల్ని చెప్పాయి.

ఇతరాలు విభక్తి ప్రయోగ విశేషాలు శిష్టవ్యవహారానుగుణగ్రాహ్యాలు. (వ్యా. భా. వ్యా - కారక -95)

ఒక విభక్తికి మరొక విభక్తియునగు. (న. వ్యా.కారక - 23)

కొన్నియెడల నొకవిభక్తికి మఱియొక విభక్తియునగు (ఆం. భా.శా . కారక - 54)

షష్ఠప్రకరణం

విభక్తి బోధక ప్రత్యయాలు.

తెలుగభాషలో కొన్ని ప్రత్యయాల, పదాలు విభక్త్యర్థాన్ని బోధిస్తున్నాయి. వీటికి విభక్త్యర్థభిదాయకాలు, విభక్తిరూపకావ్యయాలు, విభక్తిప్రతిరూపకావ్యయాలు, వైభక్తికాలు, అనుస్థానులు అనే వ్యవహారం కూడ ఉంది. గురించి, కింద, మీద, పైన, వరకు, వెనక, వెలుపల, తరువాత, కోసం, దాక, గుండా, ద్వార, పట్ల, వైపు, తోబాటు, దగ్గర, మధ్య, నడుమ, చివర మొదలైనవి.

6.1 విభక్తిప్రతిరూపకావ్యయాలు

విభక్తుల వలె నుండి, వానియర్థమిచ్చునవి.

i. ద్వితీయావిభక్తి ప్రతిరూపములు – కూర్చి, గుఱించి, గుఱించి
ii. తృతీయావిభక్తి ప్రతిరూపములు - మెయిన్, మైన్ ; చేసి
iii. చతుర్థీవిభక్తి ప్రతిరూపములు – కోసరము, కోసము, పొంటెన్
iv. పంచమీవిభక్తి ప్రతిరూపములు – ఉండి, ఉంచి, పట్టి

(ఆం. భా.శా . అవ్యయ. 14)

(వ్యాకరణపదకోశము. పుట - 500)

ఈ ప్రత్యయాలని అవి ప్రవర్తిల్లే అర్థాలను బట్టి కొన్ని రకాలుగా వర్గీకరించవచ్చు.

6.1.1. స్థానబోధకాలు – ప్రదేశాన్ని బోధించే ప్రత్యయాలు ఈ కోవకు చెందుతాయి.

కొండమీద

చెట్టు కింద

గుడి పక్కన

బావిలోపల

బడి ముందు

కొట్టు వెనుక

ఊరి వెలుపల

చెరువు దగ్గర

6.1.2. కాలబోధకాలు – కాలాన్ని బోధించే ప్రత్యయాలు ఈ వర్గానికి చేరుతాయి.

సంవత్సరం తరువాత

నెల ముందు

వారం లోపు

నెల వరకు

రెండళ్ళ ముందట

పదిరోజుల లోగా

6.1.3. కరణ కర్తృత్వ బోధకాలు

కట్టెతో కొట్టాడు

ఫోన్ ద్వారా

సింహం చేత చచ్చింది.

6.1.4. హేతు నిమిత్తాది బోధకాలు

పాము కాటుచే

నీ మూలాన

వాడి కోసం

ఉపన్యాసాల ద్వారా

కోపంతో

బాధతో

6.1.5. సాదృశ్య ప్రకార బోధకాలు – పోల్చే సందర్భంలో, విధానాన్ని, పద్ధతిని చెప్పే సందర్భంలో ఈ ప్రత్యయాలు ఉపయోగిస్తాము.

చంద్రుని లాగా

దేవుడి వలె

ఉత్తర్వుల ప్రకారం

చట్టరీత్యా

ఆజ్ఞానుసారం

కోపంగా

వేడిగా

ముందు మాదిరిగా

ఆవిధాన

6.1.6. తారతమ్య బోధకాలు – ఇరువురిలో ఒకరు అని చెప్పేప్పుడు తర అనే ప్రత్యయం, పలువురిలో ఒకడు అని చెప్పేప్పుడు తమ అనే ప్రత్యయం సంస్కృతంలో వస్తాయి. దీనినే తెలుగులో తరతమ భావం అని వ్యవహరిస్తారు.

నీకన్న

వాడి అపేక్షయా

ప్రత్యయాల అర్థాల్ని దృష్టిలో ఉంచుకొని ఇంకా వర్గీకరించవచ్చు.

ఉదాహరణకు ఇత్యర్థంలో అని ప్రయోగింపబడుతుంది.

6.2. ప్రాచీన తెలుగు భాష – విభక్తి బోధక ప్రత్యయాలు

ప్రాచీనతెలుగుభాషలో ఉన్న విభక్తిబోధక ప్రత్యయాలను సంప్రదాయవ్యాకరణాలు కొంత చర్చించాయి. మండలక్ష్మీనృసింహకవి హేత్వర్థంలో తృతీయా విభక్తి ప్రత్యయంగా మైని పేర్కొన్నాడు.

తృతీయావిభక్తేశ్చేత మై ద్వావేతౌ స్తః (త్రి. శ - శబ్ద.5)

కీర్తి చేత వెలసె. గుణముమై యొప్పె అనే ఉదాహరణల్ని కూడా ఇచ్చాడు. మైకి కావ్యప్రయోగంగా తిక్కన సోమయాజి భారతం నుండి ప్రయోగాన్ని ఇచ్చాడు.

సింగంబాకటితో గుహాంతరమునన్ జేడ్పాటు మైనుండి మా
తంగ స్ఫూర్జితయూథయూథదర్శనసముద్యత్క్రోధమై వచ్చు (విరాట.4.95)

అరు,తోడ,పొంటె సహార్థే టాసః (త్రి. శ - శబ్ద.6)

మండలక్ష్మీనృసింహకవి సహార్థంలో అరు, తోడ, పొంటె అనే ప్రత్యయాలు వస్తాయని సూత్రీకరించాడు.

సహార్థంలో తోడ ప్రత్యయాన్ని వ్యాకరణాలు పేర్కొన్నాయి. కానీ మండలక్ష్మీనృసింహకవి అరు, పొంటె ప్రత్యయాల్ని సహార్థంలో తృతీయావిభక్తి ప్రత్యయాలుగా పేర్కొన్నాడు. పొంటె ప్రత్యయాన్ని చతుర్థీవిభక్తి ప్రత్యయంగా ప్రౌఢవ్యాకరణం చెప్పింది.

చతుర్థికిం బొంటె వర్ణకంబునగు. (ప్రౌ.వ్యా – కారక.9)

కానీ లక్ష్మీనృసింహకవి పొంటెని తృతీయావిభక్తి ప్రత్యయంగా పేర్కొని ఉదాహరణని ఇచ్చాడు.

రాముని పొంటె నేగె.

అరు ప్రత్యయం గురించి ఇతర వ్యాకర్తలెవ్వరూ ప్రస్తావించలేదు.

రాముని యరు వచ్చె అనే ఉదాహరణని కూడా లక్ష్మీనృసింహకవి పేర్కొన్నాడు.

6.2.1. మెయిన్

మెయిన్ ప్రత్యయం తృతీయావిభక్త్యర్థంలో వస్తుంది.

ప్రాచీన సంప్రదాయవ్యాకరణాలు మెయిన్ ని తృతీయావిభక్తి ప్రత్యయంగా పేర్కొనలేదు.

తెలుగుభాషకి తెలుగుభాషలో మొదటి వ్యాకరణం రచించిన కేతన కూడ తృతీయావిభక్తి ప్రత్యయంగా మెయిన్ ని పేర్కొనలేదు. కాని ఆంధ్రభాషాభూషణంలో మెయిన్ ప్రత్యయాన్ని తృతీయావిభక్త్యర్థంలో ప్రయోగించాడు.

తెనుగుపదంబులపైఁ బెం

పొనరఁగ సంస్కృతము చెల్లు నొక్కొక చోటన్

మును సుకవీంద్ర గృతులన్

బనిగొని రచించినట్టిపరిపాటి మెయిన్. (ఆం. భా. భూ - 133)

పరిపాటితో అనే అర్థంలో పరిపాటిమెయిన్ అని ప్రయోగించాడు కేతన.

ఆధునికుల్లో చలమచర్ల వారు మెయిన్ ప్రత్యయాన్ని పేర్కొనినారు.

జడవాచకముల మీఁద తోడన్ విభక్తికి బదులుగా మైన్, మెయిన్ అనునవి చేరుటయుఁగన్పట్టును.

(ఆం.ల.ర – 19)

ఉదా: దశరథుడు భక్తిమెయి గాథేయుఁబూజించెను

కవిత్రయభారతంలో మెయిన్ చాలా చోట్ల ప్రయోగించబడింది.

రచియింపుమధికధీయుక్తి మెయిన్ (ధీయుక్తితో) (ఆది -1-16)

యుద్ధముసేసిరి కడిమిమెయిన్ (కడిమితో) (ఆది-2-94)

కృష్ణుఁడయి లీల మెయిఁగృష్ణద్వైపాయనుడన (లీలతో) (ఆది-3-45)

హవిషాజ్యము దాఁగొనియెడు వాఁడయ్యె నధికగుణయుక్తి మెయిన్ (గుణయుక్తితో)

(అరణ్య – 5-154)

తపమెప్పం జేసె సద్భక్తిమైన్ (సద్భక్తితో) (అరణ్య – 6-254),

నరవరయాతనికి నిమ్మునునుఁబ్రీతి మెయిన్ (ప్రీతితో) (అరణ్య – 7-179)

పేడితనంబు తోఁచె నిమ్మెయిన్ (ఈవిధంగా) (విరాట-4-263)

ఇమ్మెయిఁగిట్టి వాయు సుతుడే పున (ఈవిధంగా) (భీష్మ-3-77)

ఎమ్మెయి నిల్వరింత మన్నీతి విధింపుమా (ఏ విధంగా) (కర్ణ 2-146)

గురుముఖ్యుడెమ్మెయిన్ (ఏ విధంగా) (శల్య-1-77)

లోకమున నీసుమెయిన్ (ఈర్షతో) (స్త్రీ -1-77)

చెప్పిన కార్యమెమ్మెయిన్ (ఏ విధంగా)   (ఆశ్ర -2-24)

6.2.2. చేసి

చేయు ధాతువుకి క్త్వార్థక రూపం చేసి.

క్త్వార్థకం అనగా భూతకాల అసమాపకక్రియ. ప్రాచీనసాహిత్యంలో చేసి ప్రయోగం క్త్వార్థంలోనే కాకుండా హేత్వర్థంలో ప్రయోగించినట్లు తెలుస్తుంది. ఆంధ్రభాషాభూషణంలో హేత్వర్థంలో (వలన బదులు) చేసి ప్రయోగించాడు.

ఎనిమిది తెఱంగుల విభజింప బడుటం జేసి విభక్తులనబరిగె (ఆం. భా. భూ. 67)

మొదలి పదంబు విభక్తులఁ బుచ్చి మీది పదంబులతోడ సమ్యక్సంసక్తంబులగుటం జేసి సమాసంబులయ్యె. (ఆం. భా. భూ109)

పాండు మహీశుల పేర్మిఁ జేసి (ఆది – 3-88)

పేర్మి వలన అని ఇక్కడ చేసికి అర్థం. హేత్వర్థకంగా చేసి ప్రయోగించబడింది.

6.2.3. కతంబు/ కతమున

ప్రాచీనతెలుగులో కతమున హేత్వర్థంలో ప్రయోగించబడింది.

నా కతంబున బొలిసిరి (స్త్రీ -1-12)

దర్వీకరకతంబునకు (స్త్రీ -1-49)

నిర్భర స్నేహంబు కతమున విడువక (మహా-1-28)

నీదుగుణ విశేషము కతనన్ (స్వర్గ -1-37)

6.2.4. మీద/ మీఁద /మీంద

ప్రాచీనతెలుగులో సప్తమీవిభక్త్యర్థంలో మీద / మీఁద / మీంద ప్రయోగించబడ్డాయి.

వికల రథుడగు నా వృష్ణి వీరు మీఁద నేయ (భీష్మ-2-300)

తన మీఁద మగధుఁ డేయగ (అశ్వ -4-101)

6.2.5. పయిన్/ పయిన/పై / పైన్

ప్రాచీనతెలుగులో సప్తమీవిభక్త్యర్థంలో **పయిన్ / పయిన / పై / పైన్** ప్రయోగించబడ్డాయి.

వానలు గురిసి రొక్క మొగి నతని పయిన్ (ద్రోణ -1-376)

రథంబుపై నిడికొని (కర్ణ-3-135)

పాండవేయాగ్రజుపై నల్కమానుచు (స్త్రీ -1-151)

మునివర యితనిపై ననుజుల మీఁద వత్సలము (ఆశ్ర -2-80)

ఈ ప్రయోగంలో పై, మీద రెండు ప్రయోగించబడ్డాయి.

6.3. ఆధునిక తెలుగు భాష – విభక్తి బోధక ప్రత్యయాలు

ఆధునికతెలుగుభాషలో విభక్తిబోధకప్రత్యయాలు ఎక్కువగా ప్రయోగించబడుతున్నాయి.

6.3.1. పర్యంతార్థక విభక్తిబోధక ప్రత్యయాలు

సూర్యుని వెలుతురుల్ సోకునందాక (ఆంధ్రావళి – జన్మభూమి)

గురువు గొడ్డలి ద్రిప్పుకొని తప్పుకొనుదాఁక- (భీష్ముడు)

అమ్మా! నేఁటివఱకు మము (ముసలమ్మ మరణము -23)

ఇంటి దాక వెళ్ళి వెనక్కి వచ్చాను.

ఇక్కడ దాక, వరకు పర్యంతార్థంలో ఉపయోగించబడ్డాయి.

6.3.2. అధికరణార్థక విభక్తిబోధక ప్రత్యయాలు

దారిపక్క, చెట్టుకింద (మహాప్రస్థానం – భిక్షువర్షీయసి)

పక్క, కిందలు స్థలనిర్దేశక విభక్తిబోధక ప్రత్యయాలు.

క్రొత్త సమాధిమీదఁ బై

బొదలు మిణుంగురుంబురువు పోలిక వెల్గుచునున్న (శ్మశాన వాటిక)

పారుటాకుల మీద పసిమి యూదినయట్లు (కిన్నెరసాని పాటలు. పుట - 29)

కట్టమీద గూరుచుండి (పెన్నటి పాట. పుట - 67)

పై ప్రయోగాలలో మీద ఔపశ్లేషికాధికరణంలో ప్రయోగించబడింది.

నాకు వ్యాకరణం మీద అభిమానం ఎక్కువ.

నహహ! మామపైఁగలభక్తి, (ముసలమ్మ మరణము -39)

యాత్మవిభుని మీదిఁ మక్కువ (ముసలమ్మ మరణము -39)

మఱఁదుల మీఁదికూర్మి (ముసలమ్మ మరణము -39)

ప్రజలమీఁది వాత్సల్యంబు (ముసలమ్మ మరణము -39)

ఈవాక్యాలలో వైషయికాధికరణంలో మీద, మీది ప్రయోగించబడ్డాయి.

భూమిపైన ప్రాణ వాయువు ఉంది. ఈవాక్యంలో పైన అభివ్యాపకాధికరణంలో ప్రయోగించబడింది.

గత సాంఘిక

నరబలి నగరంపై

బాంబులు

దూకించిన

నా గీతం (నయాగర కవులు – నా గీతం)

ఇసుక నేలలపైన బుసబుసా పొంగింది (కిన్నెరసాని పాటలు .పుట -5)

పతి రాయిగా మారి పడియున్న గుట్టపై (కిన్నెరసాని పాటలు .పుట - 9)

పై వాక్యంలో పై, పైన ఔపశ్లేషికాధికరణంలో ప్రయోగించబడింది.

6.3.3. సమీపార్థక విభక్తిబోధక ప్రత్యయాలు

బాలఋతిగో

రీకడఁ బారవేయఁబడి (శ్మశాన వాటిక)

తలగుడ్డ చుట్టనీ, చెర్నాకోలందుకో! సిగ్గొయ్య జాగ్రత్త! ఇంటికాడ బద్రం! (నవమి చిలుక. పుట -18)

సందకాడ జొన్న సంగటి గెలకంగ (పెన్నటి పాట. పుట - 75)

మధురాంతర భూమిక చెంత నిల్చి. (పెన్నటి పాట. పుట - 83)

రామచంద్రమూర్తి దగ్గరకు పోయినవి! (నవమి చిలుక. పుట - 5)

బండువెన్నెల తేఁడు కొండపైజలజల - మని పాఱు నది తాన మాడువేళఁ

(ముసలమ్మ మరణము -75)

పై ప్రయోగాలలోని కడ, కాడ, చెంత, తాన సమీపార్థంలో వాడబడిన విభక్తిబోధక ప్రత్యయాలు.

6.3.4. రీత్యర్థక విభక్తిబోధక ప్రత్యయాలు

మండియారిన నిప్పుమాద్రిగా నారింది (కిన్నెరసాని పాటలు. పుట - 6)

సత్వహీనముగ, చూపులు (కృషీవలుడు - 44)

సైదోడుగా మారినంతా కోర్కె (కిన్నెరసానిపాటలు . పుట - 27)

మూలము సమూలముగా త్రెంచి హృదయ (నవమి చిలుక. పుట - 2)

అప్పుడే ప్రాహ్లాదకవిత్వ మాహ్లాదముగా ఉద్భవిస్తుంది. (నవమి చిలుక. పుట - 2)

కఠినంబుగా నిట్లు మందలించె (ముసలమ్మ మరణము - 53)

దిష్టికన్ను గాదు దిగులుకన్నుతో కన్నుబడ్డది పూలరంగడిమీద! (నవమి చిలుక. పుట - 7)

పై ప్రయోగాలలో గా, తో - రీత్యర్థంలో వాడబడ్డాయి.

అన్యార్థనిర్ధారణార్థవిభక్తి ప్రత్యయాలు

నెరతావి తర మెంచెనోతలిరాకుకన్న (కిన్నెరసానిపాటలు . పుట - 15)

ఈ ప్రయోగంలో కన్న అన్యార్థంలో వాడబడింది.

ఉత్తయాసల కన్న మేలుద్యమంబు.   (కృషీవలుడు - 42)

లత కన్న గీత పొట్టి.

ఇక్కడ కన్న నిర్ధారణార్థంలో ప్రయోగించబడింది.

6..4. ప్రాచీన ఆధునిక భాషలలో విభక్తి ప్రత్యయాల ప్రయోగ వైవిధ్యం

ప్రాచీన ఆధునిక విభక్తి భాషల్లోని ప్రత్యయవైవిధ్యాన్ని గంటిజోగి సోమయాజి గారు రేఖామాత్రంగా పేర్కొన్నారు.

నాఁటి భాష		నేఁటి భాష (వాడుకభాష)	
1	వేదములు వసిష్ఠునితోఁ జదివె	1	దగ్గర-వద్ద-చదివెను
2	శకుని నాకై కడంగి	2	నాకోసము పూని
3	అన్వేషించు పొంటెన్	3	అన్వేషించుటకు
4	జనమేజయుని చేయు సర్పయాగము	4	జనమేజయుడు చేయు సర్పయాగము
5	యయాతికి నలిగి	5	యయాతిమీద నలిగి
6	మీకుం గరుణించి	6	మీ (యందు) (పయి) మీద గరుణించి
7	వానికి మార్కొనంగన్	7	వానితో మార్కొనఁగన్
8	నాకు సంతసిల్లి	8	నావల్ల సంతసించి
9	సంహార మొడంబడవలసెన్	9	సంహారమున కొడంబడవలసెను
10	వేటవచ్చి	10	వేటకువచ్చి
11	కార్యము గడంగు	11	కార్యంబునకుం గడంగు
12	వాని కడంగుము	12	వానికే కడగుము
13	అంతికంబున వచ్చి విహరించు	13	అంతికంబునకు వచ్చి విహరించు
14	ఇట యేల వచ్చితి	14	ఇట కేల వచ్చితి
15	ఎక్కడం గదలనేర	15	ఎక్కడికిం గదలనేర

(ఆంధ్రభాషావికాసము – పుట. 222)

గంటిజోగిసోమయాజి గారు వ్యావహారానికి పేర్కొన్న ప్రయోగాలు ఇప్పటి వ్యవహారానికి దూరంగా ఉన్నాయి.

మల్లాదిసూర్యనారాయణ శాస్త్రి గారు ప్రాచీన ఆధునిక కారకాల్ని పేర్కొన్నారు. భాష గ్రాంథికంలో ఉన్నప్పటికీ ప్రత్యయాలు ఆధునిక అర్థాలలో ప్రయోగించారు.

మనభాషలో, కారకములకు సంపూర్ణ మైనయనుశాసన మేర్పడలేదు. ప్రాచీనకారకములు కొన్ని యర్వాచీనకృతులయందు మాఱినవి. అవియును మరల మాఱుచున్నవి.

ప్రాచీనకారకములు	**అర్వాచీనకారకములు**
అతండు ఱేని కనియె	అతండు ఱేనితో ననియె
వారల నధ్యయనంబు సేయించును	వారిచే నధ్యయనంబు
విలువిద్య నిన్నుఁ గఱవుదును	విలువిద్య నీకుఁ గఱవుదును (నీకు నేర్పుతాను)
	(ఆం. భా. శా . కారక - 45)

ముక్తాయింపు

సంప్రదాయతెలుగువ్యాకర్తలు సంస్కృతవ్యాకరణాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగు వ్యాకరణాల రచన సాగించారు. సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా అన్న ఆంధ్రశబ్దచింతామణికారుడి నుండి ఆధునికవ్యాకర్తల వరకు తెలుగుభాషని వ్యాకరించినవారంతా తమతమ దృక్కోణాలలో భాషని పరిశీలించారు. వ్యాకరణాలు కావ్యభాషని శాసించగలుగుతాయే కాని వ్యవహారభాషని శాసించలేవు. సంప్రదాయవ్యాకరణాలు సంస్కృతవ్యాకరణపద్ధతిలో తెలుగుభాషని వ్యాకరించాయి. ఈవిధంగా వ్యాకరించటం వల్ల శాస్త్రవిధానంలో తెలుగువ్యాకరణం పరిపుష్టిని పొందింది. తెలుగువ్యాకరణాన్ని అర్థం చేసుకోవలాంటే సంస్కృతవ్యాకరణప్రవేశం తప్పనిసరి అనేలా ప్రాచీన తెలుగువ్యాకరణాలు ఉన్నాయి.

" తెలుగు తెలుగని యద్దాన దిగుటె కాని

సంస్కృతమ్మన కన్న గష్టమ్ము హెచ్చు

ఒక్కదానపరిశ్రమమున్న జాలు

దానికిద్దానికో రెంట దగుల వలయు"

అన్న తిరుపతివేంకట కవుల పద్యం తెలుగుసాహిత్యానికే కాదు, తెలుగు వ్యాకరణానికీ వర్తిస్తుంది.

కారకం అర్థం కాకపోతే తారకం అంటుతుంది అన్న సామెత కారకానికి సమాజంలో ఉన్న ప్రాధాన్యాన్ని తెలుపుతుంది.

భాషాసాహిత్యాలలో తలస్పర్శి పాండిత్యం కలవారు గతంలో తము ఈ శీర్షికపై పరిశోధన చేయకుండా నాకు అనుగ్రహించారని భావిస్తున్నాను.

సంప్రదాయ వ్యాకరణాలలో ఆంధ్రశబ్ద చింతామణి నుండి ముక్తలక్షణ కౌముది వరకు ఉన్న వ్యాకరణ గ్రంథాలు ఒకే విధమైన విభక్తి ప్రత్యయాలని చెప్పలేదు. మండలక్ష్మీనృసింహ కవి తన త్రిలింగశబ్దానుశాసనంలో పంచమీవిభక్తి ప్రత్యయాలుగా ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల,

వలనల్ని పేర్కొన్నాడు. అలాగే విభక్తుల అర్థాలలోని మార్పులను కూడా వ్యాకరణాలు సూచించాయి. సంస్కృతకారకసిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగు కారక వ్యవస్థని విశ్లేషించినప్పటికీ తెలుగు విభక్తిప్రత్యయాలనే తెలుగువ్యాకర్తలు చెప్పారు. అలాగే తెలుగుభాషామర్యాదకు పొసగని సంస్కృత వ్యవస్థని చొప్పించలేదు. ఉదాహరణకి సంస్కృతంలో సంప్రదానార్థంలో చతుర్థీవిభక్తి వస్తుంది. తెలుగులో తరచుగా షష్ఠియే కనిపిస్తుందని చెప్పారు. సంప్రదాయ తెలుగు వ్యాకరణాలు తెలుగుభాషలోని వైభక్తిక వైవిధ్యాన్ని నిశితంగా పరిశీలించి విశ్లేషించాయి.

ఆరుప్రకరణాలుగా ప్రకృత సిద్ధాంతగ్రంథాన్ని విభజించి పరిశోధనని చేసాను.

ప్రథమ ప్రకరణమైన పస్పశప్రకరణంలో పరిశోధన ఆకరాలని, పూర్వపరిశోధనల్ని, పరిశోధోన వ్యాప్తిని, పరిశోధన లక్ష్యాన్ని , పరిశోధన ఆవశ్యకతని వివరించాను.

ద్వితీయప్రకరణంలో సంస్కృతవ్యాకరణం దృష్ట్యా కారక సిద్ధాంతప్రయోగాల చర్చని చేసాను. సంస్కృతవ్యాకరణంలో పాణినీయవ్యాకరణదృష్టితో కారక సిద్ధంతాన్ని సమీక్షించాను.

తృతీయప్రకరణంలో తెలుగువ్యాకరణాలు చర్చించిన కారకసిద్ధాంతాన్ని, విభక్తి విధానాన్ని విశ్లేషించి వివిధార్థాలలో విభక్తి ప్రత్యయాల ప్రవృత్తిని తెలియచేసాను.

చతుర్థప్రకరణంలో ప్రాచీన ఆధునిక తెలుగుభాషలోని కారకప్రయోగాన్ని పరిశీలించాను. కర్తృ, కర్మ, కరణ, సంప్రదాన, అపాదాన, అధికరణ కారకాలను ప్రాచీన ఆధునికభాషాలక్ష్యాలతో పరిశీలించాను. సిద్ధాంత - అనువర్తన విధానంలో ముందు వ్యాకరణాలు చర్చిస్తున్న అంశాలను చెప్పి ఆ తరువాత ప్రయోగాలను పరిశీలించాను.

పంచమ ప్రకరణంలో విభక్తివిపరిణామాన్ని పరిశీలించాను. ఏ విభక్తి స్థానంలో ఏ విభక్తి వస్తుందో తెలిపి భారతలక్ష్యాలతో, ఆధునిక లక్ష్యాలతో సమన్వయించాను.

షష్ఠ ప్రకరణంలో విభక్త్యర్థకాభిదాయకాలని ప్రాచీన అర్వచీన ప్రయోగాలతో విశ్లేషించి తెలుగు భాషలోని వైభక్తికాలు బాహుళ్యాన్ని తెలియచేసాను. అనుబంధంగా పరిశోధనలో అంతర్భాగంగా సమర్పించిన పత్రాలు చేర్చాను.

పరిశోధనఫలితాలు

తెలుగుభాషలోని కారక సిద్ధాంతాన్ని, తెలుగు భాషలోని కారకప్రయోగాన్ని పరిశీలించి పరామర్శించే ఉద్దేశంతో చేసిన అనురూపమే ప్రకృత సిద్ధాంతగ్రంథం. కారకం ఆరురకాలుగా ఉంటుందని సంస్కృతాంధ్ర వ్యాకరణాలు తెలియజేస్తున్నాయి. అందుకే నాపరిశోధనాంశమైన **"ప్రాచీన ఆధునిక తెలుగుభాషలో కారక ప్రయోగం – పరిశీలన"** ని ఆరుప్రకరణాలుగా విభజించి పరిశోధన చేసాను.

ఈ ఆరు ప్రకరణాలలో చర్చించిన విషయాల ద్వారా నా పరిశోధన ఫలితాలను తెలియజేస్తున్నాను.

1. భారతంలో అనేకచోట్ల ప్రయోగింపబడిన మెయిన్ ప్రత్యయాన్ని తెలుగువ్యాకర్తలలో ప్రాచీనులు ఎవ్వరూ పేర్కొనకపోవటం ఆలోచించవలసిన విషయం. కేతన తన ఆంధ్రభాషాభూషణంలో మెయిన్ ప్రయోగించినప్పటికీ తృతీయావిభక్తి ప్రత్యయంగా పేర్కొనలేదు. కవిత్రయ భారతంలో ప్రయోగింపబడిన మీద, పైన, పట్ల, కతన, కోలెన్, పొంటెన్ వంటి విభక్త్యరకాభిదాయాకల్ని గుర్తించవలసిన అవసరం ఉంది. ఆధునికభాషలో ఇటువంటి విభక్త్యర్థకాభిదాయకాల ప్రయోగబాహుళ్యాన్ని గుర్తించాలి.
2. డు, ము, వు ప్రథమావిభక్తి ప్రత్యయాలు అచ్చతెలుగు శబ్దాలలో చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. వీటిని తత్సమపదాలతో కలిసే తెలుగుభాషావ్యవహారంలో సంచరిస్తున్నాయి. ఆధునిక తెలుగుభాషలో ప్రథమావిభక్తిప్రత్యయశూన్యత్వం ఉంది.
3. ప్రాచీన అర్వాచీన తెలుగుభాషల్లోని విభక్తి ప్రత్యయాల్లో భేదం కనిపిస్తుంది. ప్రాచీనకాలంలో ఉపయోగించిన కొన్ని విభక్తి ప్రత్యయాలు నేటి కాలంలో వాడుకలో లేవు. ఉదా- మెయిన్

ప్రాచీనకాలంలో తృతీయావిభక్త్యర్థంలో ఉపయోగించబడింది. నేటి వాడుకలో మెయిన్ దాదాపుగా లేదు.

4. యొక్క సమాసాల విగ్రహవాక్యాలలోనే ప్రయోగించబడుతుంది. సాధారణవ్యవహారంలో లేదు.
5. మండలక్ష్మీనృసింహ కవి పేర్కొన్న అరు, పారుడి విభక్తి ప్రత్యయాలకు లక్ష్యాలు కనిపించటం లేదు.
6. చిన్నయసూరి ఉపయోగార్థంలో చెప్పిన తోడ నేడు వాడుకలో లేదు. వద్ద, దగ్గర అనే విభక్త్యర్థకాభిదాయకాలు ఉపయోగర్థంలో వ్యవహరిస్తున్నాము.
7. కాడ, తాన, సంది, కడ వంటి విభక్త్యర్థకాభిదాయకాలు ఆధునికతెలుగుభాషలో విలక్షణంగా ప్రయోగించబడుతున్నాయి.
8. ప్రాచీనాధునిక తెలుగుభాషలో కు - ప్రత్యయప్రయోగబాహుళ్యం కనిపిస్తుంది.
9. ప్రాచీన వ్యాకరణాలు లో- ప్రత్యయాన్ని నిర్ధారణ షష్ఠికి చెప్పినప్పటికీ, ఆధునికభాషలో అధికరణార్థక ప్రయోగాలే ఎక్కువ.
10. ప్రాచీన అర్వాచీన వ్యాకరణ గ్రంథాలు విభక్తివిపరిణామాన్ని యథాప్రయోగంగా గ్రహించాలని చెప్పాయి. ఇది భాషలోని ప్రయోగబాహుళ్యానికి నిదర్శనమే కాని వ్యాకర్తల భాషావిశ్లేషణా సామర్థ్యానికి గీటురాయి కాదు. పర్జన్యవత్ సూత్రం అన్నారు. ఒక్కొక ప్రయోగానికి ఒక్కో సూత్రం రాస్తే అసలు వ్యాకరణం రాయాల్సిన అవసరం లేదు.

వ్యాకరణం అంటే భాషని శాసించేది కాదు. భాషలోని నిగూఢనిర్మాణాన్ని శాస్త్రీయంగా వివేచించేది. వ్యాకరణలక్ష్యం భాషాశాసననం కాదు, భాషావర్ణనం అనడం సమంజసం. భాష మారుతున్నప్పుడు వ్యాకరణం కూడా మారవలసి ఉంటుంది. మారుతున్నభాషకి అనుగుణంగా వ్యాకరణాలరచన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలంకారశాస్త్రప్రమేయాల దృష్ట్యా అందునా ఔచిత్యసిద్ధాంత దృష్ట్యా కారకవిభక్తులని భవిష్యపరిశోధకులు పరిశోధించవచ్చు.

ఉపజీవ్యగ్రంథాలు

తెలుగు గ్రంథాలు

1. అధర్వణుడు, 1992. ***త్రిలింగశబ్దానుశాసనమ్***, పరిష్కర్త, అంబడిపూడి నాగభూషణం
2. అనంతామాత్యుడు. ***ఛందోదర్పణము***. 1968. తత్త్వదర్శినీ వ్యాఖ్య, వేంకట నరసింహభాష్యకారాచార్యులు, శ్రీభాష్యం. విజయనగరం.
3. ---------. 2006***ఛందోదర్పణము.*** .శ్రీరామశర్మ, చిత్రావూరి (వ్యాఖ్యాత). రాజమండ్రి: రోహిణిపబ్లికేషన్స్
4. అప్పకవి, కాకునూరి. 1934.***అప్పకవీయము.*** మద్రాసు: వావిళ్ళరామస్వామి అండ్ సన్స్
5. ఓంకార శర్మ, చింతా. 2007. ***నవ్యాంధ్రవ్యాకరణం .*** పాయకారావు పేట.
6. కవిత్రయం (నన్నయ,తిక్కన, ఎఱ్రన.) .1968***శ్రీమదాంధ్రమహాభారతము.*** (సంశోధితముద్రణము) . హైదరాబాదు: ఉస్మానియావిశ్వవిద్యాలయము.
7. -----------.2014. ***శ్రీమదాంధ్రమహాభారతము.*** (15 సంపుటములు) తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానములు.
8. కృష్ణకుమారి, గూడపాటి. 1974. ***బాలవ్యాకరణ సంజ్ఞాచంద్రిక***. విజయనగరం: నవభారతి.
9. ----------- .2003. ***కవిజనాంజన పరిశీలనం***. తిరుపతి: నవభారతి ప్రచురణ.
10. -----------.2012. ***ఆంధ్రశబ్దచింతామణి తద్వ్యాఖ్యానాలు***. తిరుపతి: నవభారతి ప్రచురణలు.
11. కృష్ణమాచార్యులు, కె. ఎ. 1990. ***సంస్కృతవ్యాకరణ ప్రకాశిక*** (చతుర్థ ముద్రణ). విజయవాడ: గంగాధర పబ్లికేషన్స్.
12. కృష్ణమూర్తి, భద్రిరాజు (ప్రధాన సంపాదకులు). 2010. ***తెలుగు భాషాచరిత్ర***. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

13. -----------. 2004. ***భాష సమాజం సంస్కృతి.*** హైదరాబాదు: నీల్ కమల్ పబ్లికేషన్స్

14. కృష్ణశాస్త్రి, ఆర్. వి. ఆర్. 2005. ***సంస్కృత వ్యాకరణమ్.*** హైదరాబాదు: శ్రీ కృష్ణానందమఠము.

15. కృష్ణాచార్యులు, గరణి. 1978. ***శబ్దరత్నావళిః.*** సుబ్బరామశాస్త్రి, ఉడాలి. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

16. కేతన, 1953. ***ఆంధ్రభాషాభూషణము.*** దివ్యప్రభావివరణము. సూరయ్య, దేవినేని. తెనాలి.

17. కేతన, 2014. ***ఆంధ్రభాషాభూషణము.*** ఉషాదేవి అయినవోలు (వ్యాఖ్యాత) హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణ,

18. కేతన, మూలఘటిక. 1932. ***ఆంధ్రభాషాభూషణము..*** చెన్నపురి: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు &సన్స్.

19. గోపాలకృష్ణయ్య, వడ్లమూడి. 1958. ***వ్యావహారిక భాషా వ్యాకరణం.*** రాజమహేంద్రవరము: అద్దేపల్లి అండ్ కో.

20. చంద్రశేఖర రెడ్డి, డి. 2003. ***మన భాష.*** హైదరాబాదు: మీడియా హౌస్ పబ్లికేషన్స్.

21. చక్రధరరావు, లకంసాని (ప్రధాన సంపాదకులు). 1987. ***తెలుగు వ్యుత్పత్తి కోశం***(సంపు. 1-8). విశాఖపట్టణం: ఆంధ్రాయూనివర్సిటి.

22. చినసీతారామస్వామి శాస్త్రి, వజ్ఝల. 1951. ***ఆంధ్రవ్యాకరణ సంహితా సర్వస్వము*** (మొదటి సంపుటము). విశాఖపట్నం: ఆంధ్రవిశ్వకళాపరిషత్.

23. చినసీతారామస్వామి శాస్త్రి, వజ్ఝల. 1952. ***ఆంధ్రవ్యాకరణ సంహితా సర్వస్వము*** (రెండవ

సంపుటము). విశాఖపట్నం: ఆంధ్రవిశ్వకళాపరిషత్.

24. చినసీతారామస్వామి శాస్త్రి, వజ్ఝల. 1955. ***ద్రావిడ భాషాపరిశీలనము*** (రెండు సంపుటములు). విశాఖపట్నం: ఆంధ్రవిశ్వకళాపరిషత్.

25. చినసీతారామస్వామి శాస్త్రి, వజ్ఝల. 1957. ***వైయాకరణ పారిజాతము***. విశాఖపట్నం: ఆంధ్రవిశ్వకళాపరిషత్.

26. చినసీతారామస్వామి శాస్త్రి, వజ్ఝల. 1959. ***ద్రావిడ భాషా సామ్యము.*** విజయనగరము.

27. ------------. 1977. ***బాలవ్యాకరణోద్ద్యోతము***. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

28. -------------. 2014. ***నవీనాంధ్ర వ్యాకరణము***. కృష్ణకుమారి, దావులూరి.(సం) తిరుపతి: నవభారతి ప్రచురణలు.

29. చిన్నయసూరి, పరవస్తు, 1871. ***బాలవ్యాకరణము***. (చతుర్థ సంస్కరణము). మద్రాసు.

30. ------------. 1949. ***బాలవ్యాకరణము***. పరిభాషావివరణయుక్తము, వేంకటసుబ్రహ్మణ్య శర్మ, జనమంచి. కడప : రాయలు & కో.

31.------------.. 2000. ***బాలవ్యాకరణము.*** సుబోధినీ వ్యాఖ్యానము.విశ్వేశ్వరయ్య, ఉప్పులూరు. కర్నూలు.

32. ------------.. 1915. ***బాలవ్యాకరణము***. గుప్తార్థప్రకాశిక వ్యాఖ్యానము. వేంకట రామ శాస్త్రి, కల్లూరి. రాజమహేంద్రవరము.

33. ------------.. 1950. ***బాలవ్యాకరణము***. గ్రాంథికాంధ్ర కల్పక వ్యాఖ్యానము.చెన్నపురి:

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

34. ------------.. 1970. ***బాలవ్యాకరణము***. రమణీయము(బాలవ్యాకరణ సమీక్ష).
వేంకట రమణ శాస్త్రి, దువ్వూరి. వాల్తేరు: ఆంధ్రవిశ్వకళాపరిషత్తు.

35. ------------.. 1970. ***బాలవ్యాకరణము***. సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానము
(వివృతికర్త). నెల్లూరు: సిటీ పబ్లిషిఙ్గ్ హౌస్.

36. ------------.1977. ***బాలవ్యాకరణము***. కల్పద్రుమ వ్యాఖ్యానము
శ్రీరామచంద్రమూర్తి, యంజిపీ.హైదరాబాదు.

37. ------------.. 1997. ***బాలవ్యాకరణము.*** గుప్తార్థప్రకాశినీ వ్యాఖ్యానము.
రామగోపాలకృష్ణమూర్తి, కంభంపాటి. విజయవాడ: క్వాలిటీ పబ్లిషర్స్.

38. ------------.. 2000. ***బాలవ్యాకరణము***. దీపికావ్యాఖ్యానము. ఉమ, పుల్లూరి. మద్రాసు

39. ------------.. 2005. ***బాలవ్యాకరణము.*** వేంకటేశ్వర్లు, వారణాసి (వ్యాఖ్యాత).
గుంటూరు: టెక్నికల్ పబ్లిషర్స్.

40. ------------.. 2015. ***బాలవ్యాకరణము.*** కర దీపికావ్యాఖ్యానము. మోహన్ రెడ్డి, ఆకేటి.
హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణలు.

41. ------------. 2016. ***బాలవ్యాకరణము***. శాస్త్రీయవ్యాఖ్య. సిమ్మన్న, వెలమల &
సాంబశివరావు, గుమ్మా. విజయవాడ: పరవస్తు చిన్నయసూరి సాహితీపీఠం.

42. ------------. 2000. ***బాలవ్యాకరణము***. అర్థదీపిక వ్యాఖ్య . నాగభూషణం, అంబడిపూడి.

గుంటూరు.

43. ------------.2007. ***బాలవ్యాకరణము***. శ్రీప్రభ వ్యాఖ్య . నరసింహారెడ్డి, పి. హైదరాబాదు: తెలుగు అకాడమీ.

44. ------------..1977. ***బాలవ్యాకరణము***. వికాస వ్యాఖ్య . పురుషోత్తం, బొడ్డుపల్లి. నరసరావు పేట: స్టూడెంట్సు ఫ్రండ్సు.

45. ------------..2005. ***బాలవ్యాకరణము.*** ఘంటాపథవ్యాఖ్యానము. రామకృష్ణారావు, వంతరాం. హైదరాబాదు:విశాలంధ్ర ప్రచురణ.

46. జోగన్న శాస్త్రి. అప్పల్ల. 1942. ***కౌముదీశరదాగమము***.(ప్రథమ భాగము) విజయనగరము: వేదవ్యాసముద్రణాలయము.

47. దక్షిణామూర్తి, పోరంకి. 2000. ***భాష ఆధునిక దృక్పథం***. హైదరాబాదు: నీల్ కమల్ పబ్లికేషన్స్ ప్రై.లి.

48. దొణప్ప, తూమాటి. 1972. ***భాషాచారిత్రక వ్యాసావళి.*** హైదరాబాదు: ఆంధ్రసారస్వత పరిషత్తు.

49. నన్నయ భట్టు, ***ఆంధ్రశబ్దచింతామణి***. 1932. కాకినాడ: ఆంధ్రసాహిత్యపరిషత్తు.

50. నరసింహారెడ్డి, పాపిరెడ్డి.2014. బాలవ్యాకరణ ప్రసాధని. హైదరాబాదు: తెలుగు అకాడమి.

51. నాగభూషణం, అంబడిపూడి. 1988. ***బాలవ్యాకరణసూక్తులు***. (మూడు భాగములు). గుంటూరు.

52. నారాయణ శాస్త్రి, చర్ల. 1969. ***నారాయణీయాంధ్ర వ్యాకరణము***. హైదరాబాదు.

53. నారాయణ శాస్త్రి, జొన్నలగడ్డ.1993. ***బాలవ్యాకరణ పరిశోధనము.*** మచిలీపట్నం

54. పట్టాభిరామశాస్త్రి, వేదము. 1951. **ఆంధ్ర వ్యాకరణము** (పట్టాభిరామ పండితీయము). చెన్నపురి: వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

55. పున్నారావు, ఆకురాతి.1982. ***సంస్కృతంలోని ప్రసిద్ధాంధ్ర వ్యాకరణాలు***. గుంటూరు: పద్మాప్రచురణలు.

56. పురుషోత్తం, బొడ్డుపల్లి. 1969. **తెనుఁగు వ్యాకారణమువికాసము** (రెండు సంపుటములు). గుంటూరు: గిరిజాప్రచురణలు.

57. ------------.1982. ***భాషాశాస్త్ర పరిచయము***. నరసరావు పేట: నాగలక్ష్మి గ్రంథమాల.

58. పెద్దన, విన్నకోట. 1936. ***కావ్యాలంకార చూడామణి***. మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.

59. ప్రకాశం, వెన్నెలకంటి. 2007. ***భాష – సాహిత్యం***. హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణలు.

60. బాలకృష్ణ అనంత పద్మనాభ శాస్త్రి, వారణాసి. 1985. ***ఆంధ్రవ్యాకరణ వివేకము***.అనంతపురము.

61. బాలసరస్వతి. 1932. బాలసరస్వతీయము. చెన్నపురి: వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

62. బ్రహ్మానంద, హెచ్. ఎస్.1994. ***శబ్దయోగ భూమిక***. అనంతపురం: అక్షరప్రసార ప్రచురణ.

63. బ్రహ్మానందరావు, మాదిరాజు. 2015. ***తత్సమపదనిరూపణ***. హైదరాబాదు.

64. భర్తృహరి. 2001. ***వాక్యపదీయము***. (రెండు భాగాలు). సూర్యనారాయణ శాస్త్రి, పేరి అప్పలాచార్యులు, శ్రీభాష్యం. శ్రీరామచంద్రుడు, పుల్లెల, సోమేశ్వర శర్మ అప్పల్ల. (అను). హైదరాబాదు: తెలుగు అకాడమి.

65. భాస్కరరావు, టి. 1979. ***తెలుగుభాషా చరిత్ర***. (చతుర్థ ముద్రణ - పరివర్ధిత) గుంటూరు: మహతీ

గ్రంథమాల.

66. ------------.1977. ***బాలప్రౌఢ వ్యాకరణ సర్వస్వము***. ద్వితీయసంపుటి(ద్వితీయ ముద్రణ). గుంటూరు: మహతీగ్రంథమాల.

67. ------------.1992. ***బాలప్రౌఢ వ్యాకరణ సర్వస్వము***. ప్రథమసంపుటి(అయిదొవ ముద్రణ). కాకినాడ: ప్రశాంతి పబ్లిషర్స్.

68. ------------.. 2014***. భాష - సంస్కృతి***. అనంతపురము : సరస్వతీ ప్రచురణములు.

69. ------------..2000. ***వ్యాకరణ దీపిక***. విజయవాడ : గంగాధర పబ్లికేషన్స్.

70. రంగాచార్యులు, చెలమచెర్ల. 1977. ***ఆంధ్రలక్షణ రత్నాకరము***.హైదరాబాదు : శ్రీ శ్రీనివాస పబ్లికేషన్స్.

71. రంగాచార్యులు, పి.టి.జి.వి. 2003. ***నవవ్యాకరణములు***.(ఐదొవ సంస్కరణ). శ్రీకాకుళం: భారత భారతీ ప్రచురణలు.

72. రఘునాథ శర్మ , శలాక. 1996. ***సహృదయభావలహరి***. అనంతపురం. ఆనందవల్లీ గ్రంథమాల.

73. రమణయ్య వి. మందలపు & తోమాసయ్య కర్నాటి (సం). 2005. ***తెలుగుభాష సిద్ధాంతం అనువర్తన*** . హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

74. రాజన్న శాస్త్రి, కె. . 1998. ***సంస్కృత పథ ప్రదర్శిని.*** హైదరాబాదు: సురభారతీ సమితి.

75. రాజేశ్వర శర్మ , అమరేశం. 1973. ***ఆంధ్రవ్యాకరణ వికాసము*** (రెండు భాగములు). కామారెడ్డి: ప్రాచ్య విద్యా పరిషత్తు.

76. రాజేశ్వర శర్మ , అమరేశం. 2012. ***తెలుగు వ్యాకరణం ప్రాదుర్భావవికాసాలు:*** హైదరాబాదు:

తెలుగు అకాడమి.

77. రాజేశ్వరి, శివుని. 2012. ***ఆధునిక తెలుగు భాషానిర్మాణం***. తిరుపతి.

78. రాధాకృష్ణ, బూదరాజు. కోరాడ . 2001. ***భాషాచారిత్రకవ్యాసములు***. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

79. రాధాకృష్ణమూర్తి, భాగవతుల. 2015. ***ప్రాథమిక సంస్కృత వ్యాకరణము***. తిరుపతి: శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయము.

80. రామకృష్ణయ్య, కోరాడ . 1954. ***భాషాచారిత్రకవ్యాసములు***. మద్రాసు: కోరాడ ప్రచురణాలయం.

81. రామకృష్ణరావు, వంతరాం. 1974. ***ముక్తలక్షణకౌముది***, రాజమండ్రి.

82. రామకృష్ణారావు, అబ్బూరి & కృష్ణమూర్తి, భద్రిరాజు,& వేంకటావధాని, దివాకర్ల (సం). 1971. ***తిక్కన పదప్రయోగకోశము***. (మొదటి సంపుటము) హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

83. -----------------------1977. ***తిక్కన పదప్రయోగకోశము***. (మూడవ సంపుటము) హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

84. ------------------------1974. ***తిక్కన పదప్రయోగకోశము***. (రెండవ సంపుటము) హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

85. రామకృష్ణారావు, అబ్బూరి & వేంకటావధాని, దివాకర్ల (సం). 1960. ***నన్నయ పదప్రయోగకోశము***. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

86. రామనరసింహం, పరిమి. 2002. ***ఆధునిక భాషలో –కు.*** తెలుగు వ్యాకరణం – భాష విద్వద్గోష్ఠి

పత్రాల సంకలనం. హైదరాబాదు: తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

87. రామబ్రహ్మం, బేతవోలు. 1983. *తెలుగు వ్యాకరణాలపై సంస్కృతప్రాకృత వ్యాకరణాల ప్రభావం*. గుంటూరు.

88. రామానుజాచార్యులు, కర్రి. 1983. *మహాభాష్యవివర్తము*. హైదరాబాదు: తెలుగు అకాడమి.

89. రామారావు, చేకూరి. 2000. *భాషాంతరంగం*: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

90. -------------.. 2003. *తెలుగు లో వెలుగులు.(* పునః ప్రచురణ) హైదరాబాదు.

91.-------------.. 2003. *భాషాపరివేషం*. ఖమ్మం: సాహితీ స్రవంతి.

92. -------------.. 2013. *తెలుగువాక్యం.* హైదరాబాదు: కావ్య పబ్లిషింగ్ హౌస్.

93. రెడ్డి, జి.యన్ . 1997. *భాషావిజ్ఞాన పరిచయం*. తిరుపతి: ఆచార్య జి. యన్. రెడ్డి షష్ట్యబ్ది సన్మాన సంఘం.

94. లక్ష్మీకాంతం, పింగళి .1968. *సంస్కృతకుమార వ్యాకరణము*.

95. లక్ష్మీనృసింహకవి, మండ. 1990. *సారస్వతత్రిలింగ శబ్దానుశాసనము*. భూషణవ్యాఖ్యనం. నాగభూషణం, అంబడిపూడి. హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం – పరిశోధనాలయం.

96. లక్ష్మీరంజనము, ఖండవల్లి & రంగాచార్యులు, చెలమచెర్ల & రాజేశ్వరశర్మ, అమరేశం. 1976. *అహోహలపండితీయము.* హైదరాబాదు : ఆంధ్రరచయితల సంఘము.

97. లలిత, జి. 1996. *తెలుగు వ్యాకరణముల చరిత్ర*, చెన్నై : వెలగపూడి ఫౌండేషన్.

98. వరదరాజాచార్యులు, *లఘుసిద్ధాంతకౌముది*.1998. బాలనన్దినీవ్యాఖ్య. (చతుర్థ ముద్రణము). శ్రీరామచంద్రుదు, పుల్లెల. హైదరాబాదు: సంస్కృతభాషాప్రచారసమితి.

99. వరదరాజు. 1981. ***లఘుసిద్ధాంత కౌముది.*** మార్గదర్శినీవ్యాఖ్య. రఘునాథశర్మ, శలాక. అనంతపురం.

100. వాసుదేవకవి, మంచెళ్ళ. ***వైకృత చంద్రిక***. 1975. వేంకటాచార్యులు, యన్. సి. యస్ & రాజేశ్వరశర్మ, అమరేశం. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్.

101. వెంకటేశ్వర్లు, ఉన్నం. 2016. ***వాడుక భాష రాసే భాష***. విజయవాడ: ప్రజాశక్తి బుక్ హౌస్.

102. వేంకట కృష్ణమూర్తి కుప్పా. 2017. ***సంస్కృత ప్రాయోగిక వ్యాకరణము***. హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణలు.

103. వేంకట రాజగోపాలాచార్యలు, తిరుమల. 2014. ***వ్యాకరణ తత్త్వదర్శనము***. విశాఖపట్నం : పరవస్తు పద్యపీఠం.

104. వేంకట రామకృష్ణశాస్త్రి, రేమిల్ల(సం). 2009. ***తెలుగువ్యాకరణాలు – పునస్సమీక్ష***. హైదరాబాదు: తెలుగు శాఖ, హైదరాబాదు కేంద్రీయవిశ్వవిద్యాలయం.

105. వేంకట రామకృష్ణశాస్త్రి, రేమిల్ల(సం). 2009. ***తెలుగువ్యాకరణాలు – పునస్సమీక్ష***. హైదరాబాదు: తెలుగు శాఖ, హైదరాబాదు కేంద్రీయవిశ్వవిద్యాలయం.

106. వేంకట రావు, నిడుదవోలు. 1968. ***ఉదాహరణ వాఙ్మయ చరిత్ర***. హైదరాబాదు: విజయ భాస్కర పబ్లికేషన్స్.

107. వేంకట లక్ష్మణరావు, కొమఱ్ఱాజు, 1989. ***తెలుగుభాషాతతత్త్వము***, హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

108. వేంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, లంక. 2006*. సంస్కృత వైయాకరణ తరంగిణి*. హైదరాబాదు.

109. వేంకటరమణ కవి, పొత్తపి. 1979. ***లక్షణశిరోమణి.*** దొరసామి శర్మ, రావూరి (సం). .

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

110. వేంకటావధాని, దివాకర్ల. 2005. *సంస్కృత వ్యాకరణ సంగ్రహం*.(ఐదొవ సంస్కరణ).

హైదరాబాదు: తెలుగు అకాడమీ.

111. వేంకటేశ్వరాచార్యులు, వైద్యం (సం). 2007. పరవస్తు చిన్నయసూరికృత

ఆంధ్రవ్యాకరణములు (బాలవ్యాకరణేతరములు) **పద్యాంధ్రవ్యాకరణము, సూత్రాంధ్రవ్యాకరణమ్,**

ఆంధ్రశబ్దానుశాసనము, శబ్దలక్షణ సంగ్రహము. కర్నూలు.

112. వేంకటేశ్వర్లు, బూదాటి. (సం) 2009. ***ఆధునిక భాషాబోధన - చిన్నయసూరి***.కుప్పం: ద్రావిడ

విశ్వవిద్యాలయం.

113. -------------.2014. ***సంప్రదాయతెలుగు వ్యాకరణాలు.*** హైదరాబాదు: తెలుగు

అకాడమి.

114. వేంకటేశ్వర్లు, వజ్ఝల. 1982. ***ఆధునిక – ప్రామాణికాంధ్ర వ్యాకరణం***. విశాఖపట్నం.

115. శివరామకృష్ణ శర్మ , చిఱ్ఱావూరి. 1990. ***ఆంధ్రమునిత్రయ తత్త్వదర్శనము***. ఏలూరు.

116. శ్రీనివాసరావు, మైలవరపు. 1976. ***బాలప్రౌఢ వ్యాకరణ కరదీపిక***. రాజమండ్రి : శ్రీ

సూర్యనారాయణ గ్రంథమాల.

117. శ్రీనివాస్, అద్దంకి. 2012. ***తెలుగు భాష – వ్యాకరణం***. హైదరాబాదు.

118. శ్రీనివాస్, అద్దంకి. 2018. ***తెలుగువ్యాకరణాల చరిత్ర***. హైదరాబాదు: తెలుగు అకాడమి.

119. శ్రీహరి, రవ్వా. 2015. ***పాణినీయ అష్టాధ్యాయి*** వామన జయాదిత్య కృత కాశికావృత్తిసహితం.

(అను). హైదరాబాదు: తెలుగు అకాడమి.

120. సంపత్ కుమార్ మాడభూషి, 2011. ***వ్యాకరణం (వ్యాసం). తెలుగుకరదీపిక***. రమణయ్య కడప (ప్ర.సం) కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం.

121. సత్యనారాయణ రాజు, పెన్మెత్స. 1967. **తెలుగురాజ**(శిష్ట వ్యాకరణము). గుడివాడ:

ఆంధ్రనలంద.

122. సీతారామాచార్యులు, బహుజనపల్లి. 1963. ***ప్రౌఢవ్యాకరణము***. తత్త్వబోధినీ వ్యాఖ్య. వేంకటనరసింహ భాష్యకాచార్యులు, శ్రీభాష్యం. ఇచ్ఛాపురం: శ్రీనివాస ప్రచురణములు

123. ---------------2011. ***ప్రౌఢవ్యాకరణము.*** ఘంటాపథవ్యాఖ్యానము. రామకృష్ణారావు, వంతరాం. హైదరాబాదు: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.

124. సుబ్బరాయలు నాయుఁడు, కార్మంచి. కె. . 2013. ***విభక్తి చంద్రిక***. డెక్కన్ ఆర్కియాలాజికల్ అండ్ కల్చరల్ రీసెర్చ్ ఇన్సిస్టిట్యూట్.

125. సుబ్రహ్మణ్యం, పి. ఎస్. 2001. ***పాణినీయం - శాస్త్రలక్షణాలు.*** హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

126. సుబ్రహ్మణ్యం, పి. ఎస్. 2005. ***ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు***. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

127. సుబ్రహ్మణ్యం, పి. ఎస్.2006. ***ద్రావిడ భాషలు*** (చతుర్థముద్రణ). హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

128. సూర్యనారాయణ శాస్త్రి, మల్లాది. 1926. ***ఆంధ్ర భాషానుశాసనము*** (సూర్యనారాయణీయము)

(రెండు భాగములు) రాజమహేంద్రవరము: ఆంధ్రసారస్వ పరిషత్తు.

129. సోమయాజి, గంటిజోగి. 1931. **ద్రావిడ భాషలు**. చెన్నపురి: ఆనందముద్రణాలయము.

130. - - - - - - - - - - - - -. 1968. **ఆంధ్రభాషావికాసము**, మచిలీపట్నం: త్రివేణీ పబ్లిషర్స్.

131. హేమలత, దంటు. 2016. ***అధర్వణుని త్రిలింగశబ్దానుశాసనమ్ – ఒక పరిశీలన***. తెనాలి: హేమప్రచురణలు.

వ్యాసాలు

132. భుజంగరెడ్డి, బాణాల. 2015. ***ఆంధ్రభాషాభూషణము – సమీక్ష*** (అముద్రిత వ్యాసం)

133. రఘునాథశర్మ, శలాక. 2017 (డిశంబర్) ***తెలుగువిభక్తుల తీరు***, సంశోధన పత్రిక.

134. సోమేశ్వరశర్మ, అప్పల్ల. 1974(అక్టోబర్ - డిశంబర్) ***భాష – కారకము***, తెలుగుపత్రిక

సంస్కృతగ్రంథాలు

135. उमाकान्तभट्टः(सं).1995. ***पदशक्तिः***. यादवगिरि, मेल्कोटे: संस्कृत संशोधन संसत्

जयरामन्यायपञ्चानन. 2007. ***कारकवादः***. श्रीनिवास वरखेडि (सं). बेङ्गलूरु: पूर्णप्रज्ञाविद्यापीठम्

136. देवनाथः.का. इ. 2000. ***कारकविभक्त्यर्थनिरूपणम्.*** तिरुपतिः विमला प्रकाशनम्

137. पाणनिः. 2010. पाणिनीय - शिक्षा. दामोदर महतो (सं) वाराणसी: मोतीलाल बनारसीदास

138. पाणनिः. अष्टाध्यायीसूत्रपाठः, ***सिध्दान्तकौमुदी.*** रमाशङ्करमिश्र (सं) वाराणसी: :मोतीलाल बनारसीदास

139. भट्टोजीदीक्षितः. 2008. ***वैयाकरणसिध्दान्तकौमुदी***. शिवप्रसादशर्मा (सं) .वाराणसी: चौखम्बा विद्याभवन् वरदराजाचार्यः.2006. ***लघुसिध्दान्तकौमुदी.*** नारायणदत्त त्रिपाठी (सं). गोरखपूर:

गीताप्रेस

140. भट्टोजीदीक्षितः.1997. ***वैयाकरणसिध्दान्तकौमुदी.*** गोपालशास्त्री(सं) नेने. वाराणसी: ने चौखम्बा अमरभारती प्रकाशन.

141. सुब्रह्मण्यः, कोराड.2012. ***महावाक्यविचारः.*** भाग्यनगरम् : श्रीलक्ष्मणार्य भव्यस्मृति ग्रन्थमाला.

ఆంగ్ల గ్రంథాలు

142. Abhayankar, Kashinatha Vasudev. 1961. ***The Dictionary of Sanskrit Grammar.*** Baroda: Oriental institute.

143. Bhandarkar, R.G. 2014. ***Sankrit Grammar***. Delhi : Bharatiya Kala Prakasan.

144. Bodduppalli, Purushottam. 1996. ***The Theories of Telugu Grammar***. 138. Thiruvanantapuram: Dravidian Linguistics Association.

145. Brown, C.P.1985. ***A Grammar of the Telugu Language***. New Delhi: Asian Educational Services.

146. Chinna suri, Paravastu. 2002. ***Bala Vyakaranamu***. Subrahmanyam. P.S. (Tr). Thiruvanantapuram: Dravidian Linguistics Association.

147. Kale, M.R. 2011. ***A Higher Sanskrit Grammar***. Delhi: Motilal banrsidass publishers.

148. Krishna Sastry, R.V.R. 2008. ***Karaka and the case***. Hyderabad: Jayalakshmi Publications.

149. Krishnamurti, Bhadriraju. 2012***. Papers in Dravidian Linguistics***. Kuppam: Dravidian University.

150. Krishnamurti, Bhadriraju.& Gwynn. J.P.L. 1985. ***A Grammar of Modern***

Telugu. Bombay: Oxford University Press.

151. Kumara swami, V.A. 1990. ***Descriptive Grammar of simple Sanskrit***. Hyderabad

152. Macdonell, Arthur A. 2007. ***A Sanskrit Grammar for students.*** Delhi: Motilal banrsidass publishers.

153. Mahadeva sastri, Korada. 1969. ***Historical Grammar of Telugu***. Tirupati: Sri Venkateswara University.

154. Narayana Rao. C. 1929. ***An Introduction to Dravidian Philolology***. Anantapur: The Sadhana Publishing House.

155. Radhakrishna Budaraju. 1998. ***Occational papers in language and iterature***. Hyderabad: Prachee Publications.

156. Rajendran, C (Ed.). 2002. ***Aspects of Paninian Semantics*** . Delhi: Sahitya Akademi.

157. Ramarao, Chekuri. 2017. ***A reference Grammar of Modern Telugu***. Hyderabad: Emesco Publishers.

158. Sinuruddaha dash. 1995. The ***syntax and semantics of Sanskrit nominal compounds.*** Madras: University of Madras.

159. Speijer, J.S. 2009. ***Sanskrit Syntax.*** Delhi: Motilal banrsidass publishers.

160. Sundaram, R.V.S & Deven M. Patel (Tr) . ***Andhrasabdacintamani.*** Mysuru: CESCT, Central Institute of Indian Languages.

161. William Dwight Whitny. 2008.***Sanskrit Grammar***. Delhi: Motilal banrsidass

publishers.

హిందీ పుస్తకాలు

162. उमाशंकर शर्मा, ऋषि. 2011. ***संस्कृत – व्याकरण में कारकत्त्वानुशीलन*** (पाणिनीयतन्त्र के सन्दर्भ में). वाराणसी: चौखम्बा अमरभारती प्रकाशन.

163. कपिलदेव द्विवेदी, 2006. ***प्रौढ- रचनानुवादकौमुदी.*** वाराणसी: विश्वविद्यालयप्रकाशन

164. कपिलदेव द्विवेदी. 1951. ***अर्थविज्ञान और व्याकरणदर्शन***. इलहाबाद.

चक्रधर, नौटियाल हंस शास्त्री 2009. ***बृहद् अनुवाद चन्द्रिका*** वाराणसी:: मोतीलाल बनारसीदास

165. चक्रधर, नौटियाल हंस शास्त्री.2005. ***नवीन अनुवाद चन्द्रिका.*** जगतीशलाल शास्त्री (सं) वाराणसी: मोतीलाल बनारसीदास

166. ब्रह्मानन्द त्रिपाठी.2005. ***अनुवाद चन्द्रिका.*** वाराणसी:. चौखम्बा सुरभारती प्रकाशन

सत्यकामशर्मा. 1964. ***भाषातत्तव और वाक्यपदीय***. नई दिल्ली: भारतीय प्रकाशन.

నిఘంటువులు

167. ---------. 1997. ***పారిభాషికపదకోశం***. హైదరాబాదు : తెలుగు అకాడమి.

168. కోటమల్లేశ్వరరావు. లక్కింశెట్టి. 2016. ***భాషాశాస్త్ర నిఘంటువు***. కుప్పం: ద్రావిడ

169. పురుషోత్తం, బొడ్డుపల్లి. శ్రీహరి, రవ్వా (సం) 1978. ***వ్యాకరణపదకోశము.*** హైదరాబాదు : తెలుగు అకాడమి.

170. ***శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు***(సంపు. 1-8). 1982. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

171. సీతారామాచార్యులు, బహుజనపల్లి. ***శబ్దరత్నాకరము.*** 2011. విజయవాడ: శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో.

172. Macdonell, Arthur A. 2009. ***Sanskrit – English Dictionary*** New Delhi: Asian Educational Services.

173. Monier monier, Williams. 2008. ***Sanskrit – English Dictionary***. New Delhi: Asian Educational Services.

174. Vaman Shivaram, Apte, 2010. ***The practical Sanskrit – English Dictionary***. Delhi: Motilal banrsidass publishers.

अमरसिंहः, 2010. ***अमरकोशः*** नवदेहली: चौखम्बा सुरभारतीग्रन्थमाला

175. ***तर्कवाचस्पति, तारानाथ***.2006. वाचस्पत्यम्. नवदेहली: राष्ट्रियसंस्कृतसंस्थानम्.

176. राधाकान्तदेव बहदूर्. ***शब्दकल्पद्रुमः***.2015. नवदेहली: चौखम्बा सुरभारतीग्रन्थमाला.

177. हकरि, गुण्डेराव्. 1983. ***प्रत्ययकोशः***. हैदराबाद्

పరిశోధనలో భాగంగా ప్రచురించబడిన వ్యాసాలు



వ్యాస రత్నాలు

(సాహిత్య వ్యాసాలు)

ప్రధాన సంపాదకులు

డా॥ రత్న శేఖర్ కట్టెపోగు

ప్రిన్సిపాల్, యస్.వి.కె.పి. కళాశాల, పొదిలి.

సంపాదక వర్గం

డా॥ కాకాని సుధాకర్,

తెలుగు శాఖ, యస్. యస్. యన్. కళాశాల, నరసరావు పేట.

కె. వి. పద్మావతి,

తెలుగు శాఖ, వి.యస్.ఆర్. & యన్.వి.ఆర్. కళాశాల, తెనాలి.

పి. ఉషారాణి,

ప్రిన్సిపాల్, యస్.జి.వి. ఓ. కళాశాల, తిమ్మసముద్రం.

డా॥ విజయ కుమార్ బండారు,

పోస్ట్ డాక్టోరల్ ఫెలో, హెచ్.సి.యు., హైదరాబాద్.

డా॥ శ్రీనివాసరావు గుండెమెడ,

తెలుగు శాఖ, ఆంధ్ర ముస్లిం కళాశాల, గుంటూరు.

ప్రచురణ :

రోషన్ పబ్లికేషన్స్

2017

VYASA RATNALU (Essays)

First Edition : @ 2017

Copy Right : Chief Editor

Copies 500

Price 550/-

Books Available at :
All Leading Book Shops,
www. vyasasudha2017.org,
www. kinige.org

ISBN : 978 - 93-87540 - 03 - 3

For Communications :
Dr. Ratna Sekhar Kattepogu,
Principal,
S.V.K.P. Degree College,
Podili, Prakasam (Dt).
Phone : 8008933204,
Dr. B. Vijaya Kumar - 9866703130. H.C.U.

Published by : ROSHAN PUBLICATIONS,
Visakhapatanam.

Cover Design : Narasimha, Navya Sai Graphics, Chirala.

Printed at : SRI SRI PRINTERS, VZA.

ISBN:978-93-87540-03-3

31. నానీ కవిత–తెలంగాణ మాండలికం బి. బాలకృష్ణ 229
32. సమకాలీన ప్రాంతీయ కవిత్వం - సమాలోచన - అసిరెడ్డి లక్ష్మీ 234
33. దాశరథి రంగాచార్య చదువు కథానిక - బానిస కాంక్ష
- డా॥ దాలిబాని సుశీల 243
34. అమెరికా తెలుగు కథానిక - ఆంతరంగిక సమస్యలు
- డా॥ పి. చిరంజీవి రావు 250
35. పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి సాహితీ వ్యక్తిత్వం
- డా॥ సంగీతరావు మెడతోటి 257
36. తెలుగు కథాసాహిత్యం - గిరిజన సంస్కృతి
- డా॥ నూనావత్ రాంబాబు 265
37. పిట్ట లేని లోకం (దీర్ఘ కవిత) జీవరాశి పరిరక్షణా ప్రబోధం
- డా॥ మోకా పత్రాప్ 277
38. 'ఉత్తర హరివంశము' - భాషా విశ్లేషణ - డా॥ లింగాల మంగమ్మ 287
39. సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా భీమన్న 'ప్రగతి' - డా॥ ఈశ్వర్ 299
40. భాషానువాదంలో శాస్త్రానువాదం - డా॥ గుంటి రేవతి 303
41. చల్లా 'శ్రమలో స్వర్గం' - కవితా నేపథ్యం - డా॥ కోదండ లక్ష్మణ 309
42. ప్రపంచీకరణ - పాట - డా॥ యం. నాగరాజు 317
43. కొలకలూరి ఇనాక్ "ఆది ఆంధ్రుడు" కావ్యం–రస పోషణ
- డా॥ గిన్నారపు ఆదినారాయణ 323
44. ఆముక్తమాల్యద వర్ణనలు - కర్షక జీవనం
- డా॥ యరగ్రంగు స్వరూపరాణి 334
45. సంప్రదాయ తెలుగువ్యాకరణాలు - వైభక్తిక వైవిధ్యం
- గంగిశెట్టి లక్ష్మీనారాయణ 346
46. పెద్దింటి అశోక్ కుమార్ 'ఎడారి మంటలు' నవల - వస్తు వివేచన
- డి. ఉదయ్ భాను 359
47. ఆధునిక తెలుగు నాటకం - గిరిజనుల సామాజిక జీవన విధానం
- ముడావత్ వెంకటేష్ 375
48. ఉత్తరాంధ్ర కథ - మాండలిక స్వరూపం - ఎమ్.కె.రావు, కిలపర్తి 391

సంప్రదాయ తెలుగువ్యాకరణాలు - వైభక్తిక వైవిధ్యం

- గంగిశెట్టి లక్ష్మీనారాయణ,

విశ్వమంతా విస్తరించిన మానవులు తమ అభిప్రాయాలను ఇతరులతో పంచుకునేందుకు ఉపయోగపడే బలమైన సాధనం భాష. భారతీయ సంప్రదాయ శాస్త్రాలలో భాషని తార్కికంగా విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం. భాషలోని పదజాలం యొక్క ప్రకృతి ప్రత్యయ సంయోజనని విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం.

తెలుగుభాషకి వచ్చిన వ్యాకరణ గ్రంథాల్ని రచనా విధానాన్ని బట్టి పరిశీలిస్తే ప్రధానంగా ఐదురకాలుగా చెప్పవచ్చు.

1. సంస్కృతశ్లోకాత్మకాలు (ఆంధ్రశబ్ద చింతామణి, వికృతి వివేకము)
2. ఆంధ్రపద్యాత్మకాలు (ఆంధ్రభాషా భూషణము, ఆంధ్రకౌముది)
3. సంస్కృతాంధ్రసూత్రాత్మకాలు (త్రిలింగ శబ్దానుశాసనము, బాల వ్యాకరణము, ప్రౌఢవ్యాకరణము)
4. ఆంధ్ర వచనాత్మకాలు (తెనుగు వ్యాకరణము)
5. ఏకదేశి వ్యాకరణాలు (అక్షర గుచ్ఛము, విభక్తి చంద్రిక)

సంప్రదాయ తెలుగు వ్యాకరణాల దృష్ట్యా తెలుగుభాషలోని వైభక్తిక వైవిధ్యాన్ని తెలియజేయడం ప్రస్తుతపత్ర ప్రధానోద్దేశం.

ప్రసుత్త పత్రరచనాసందర్భంలో ఆంధ్రశబ్దచింతామణి, త్రిలింగ శబ్దానుశాసనము, వైకృతచంద్రిక, ఆంధ్రభాషాభూషణము, ఆంధ్రకౌముది,

ముక్తలక్షణకౌముది వంటి వ్యాకరణ గ్రంథాలని, విభక్తుల ప్రయోగాలకు నన్నయ భారతాన్ని పరిధిగా ఉంచుకున్నాను.

భాషావిశ్లేషణలో కారకసిద్ధాంతం వాక్యస్థాయికి చెందినది. కారకత్వాన్ని క్రియాజనకత్వంగా, క్రియాన్వితంగా, సాధనగా, శక్తిగా సంప్రదాయ వ్యాకరణాలు నిర్వచించాయి.

కారకం అర్థస్థాయికి సంబంధించిన ఆంతరిక విషయమైతే విభక్తి బాహిరస్వరూపం. ఆ బాహిర స్వరూపాన్ని తెలియచేసేదే విభక్తి ప్రత్యయం. విభజ్యతే ప్రకృత్యర్థః అనేన ఇతి విభక్తిః- ప్రకృత్యర్థమును విభజించునది అని అర్థం. సుప్పులకు, తిఙ్‌లకు రెండింటికీ విభక్తి అనే సంజ్ఞ ఉంది. సుప్తిఙౌ విభక్తి సంజ్ఞౌ స్త (పాణినీయమ్- 1.4.104). ఈ విభక్తి బాహిరస్వరూపమే విభక్తిప్రత్యయం. అర్థ ప్రతీతిని కలిగించేది ప్రత్యయం.

'ప్రత్యాయతే అర్థః అనేనేతి ప్రత్యయః

అర్థం సంప్రత్యాయతి స ప్రత్యయః' అని మహాభాష్య వచనం.

కారకాలారింటిని చెప్పి ఆయా కారకాలు ఏ ఏ విభక్తులలో వస్తాయనేది సంస్కృతవ్యాకరణాలు, సంప్రదాయ తెలుగువ్యాకరణాలు చెప్తున్నాయి. సంస్కృతాంధ్ర వ్యాకరణ గ్రంథాలలో ఏడు విభక్తులను ప్రధానంగా చెప్పడం జరిగింది. తొలితరం తెలుగు వ్యాకరణ గ్రంథాలు తెలుగు భాషలోని విభక్తి వ్యవస్థ సంస్కృతభాషలోని విభక్తి వ్యవస్థ ఒకే విధంగా ఉంటాయని పేర్కొన్నాయి. ఆంధ్రశబ్ద చింతామణి సర్వవిభక్తిస్సంస్కృత తుల్యా (హలంత-36) అని పేర్కొనింది. ఆంధ్రశబ్ద చింతామణి సంస్కృత కారకాన్ని అనుసరించి తెలుగువిభక్త్యర్థాన్ని తెలిపింది. మండ లక్ష్మీనృసింహ కవి కూడా సంస్కృతవ్యాకరణంలోని కారకాలు తెలుగు వ్యాకరణంలోని కారకాలు సమానమని చెప్పాడు.

కర్తృ కర్మాదికం సమమ్. (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక. 1)

అస్మిన్ త్రిలింగశాస్త్రే కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమం స్యాత్

(త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక. 1వృత్తి)

తెలుగులోని తత్సమాల విషయంలోనే కాక తద్భవ, దేశ్యాల

విషయంలో కూడా సంస్కృతంలోని కారక వ్యవస్థే ఉన్నదని చెప్పాడు.

తత్సాదేశ్చ (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక. 2)

తత్సమతదవేదేశ్యానాం చ సమానం కారకాదికం స్యాత్.

(త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక. 2 వృత్తి)

తెలుగు కారకవ్యవస్థని దృష్టిలో ఉంచుకొని ఒకొక చోట మరొక విభక్తిని విధించుకోవాలి అని ఆంధ్రశబ్ద చింతామణి నిర్దేశించింది.

అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా (హలం- 37)

తెలుగులోని విభక్తి వైవిధ్యాన్ని గ్రహించిన మంచెళ్ళ వాసుదేవ కవి తెలుగులోని విభక్తులు తమ స్వలక్షణాలతో పాటుగా సంస్కృత ప్రాకృత వ్యాకరణ లక్షణాలను కూడా కలిగి ఉన్నాయన్నారు.

బహుళం విభక్తి ర్యథాస్థానమ్ (వైకృత చన్ద్రిక. విభక్త్యర్థ -1)

వృః స్వకారకస్థాన మనతిక్రమ్య సంస్కృతవత్ ప్రాకృతవచ్చ అత్ర బహులం విభక్తిర్భవతి ఆంధ్రభాషాభూషణంలో ఏ ఏ విభక్తులు ఏ ఏ అర్థాలలో ప్రవర్తిల్లుతాయో ఒక వచనంలో వివరించబడింది. అనంతరంబ విభక్తు జెప్పెదఁ బ్రథమయుఁ ద్వితీయయుఁ దృతీయయుఁ జతుర్థియుఁ బంచమియు షష్ఠియు సప్తమియు సంబోధనంబు నన నెనిమిది తెరగుల విభజింపబడుటం జేసి విభక్తు లనంబఁ గె. చేయు వాడు ప్రథమయుఁ జేయంబడినది ద్వితీయయు నుపకరణంబు తృతీయయుఁ జేయించు కొనువాడు జతుర్థియుఁ బాయుటకు న్బుట్టయినది పంచమియు నొడయండు షష్ఠియు నునికి పట్టు సప్తమియు సమ్ముఖంబు సేయునది సంబోధనంబును నగు. వానికి నేకవచన బహువచన భేదంబులన్ బ్రత్యేకంబు రెండు విధంబులఁ జెందు నందు బ్రథమ యెట్లనిన

(ఆంధ్ర భాషాభూషణం - 67)

ప్రథమా విభక్తి

డు, ము, వు, లు అనునవి ప్రథమ విభక్తి ప్రత్యయాలు. వీటిలో డు, ము, వు అనునవి ఏకవచన ప్రత్యయాలు కాగా లు అనేది బహువచన ప్రత్యయం.

డుమువులవః ప్రథమా స్యాత్ (ఆంధ్ర శబ్ద చింతామణి- 3-1)

డుమువులవః ప్రథమాయాః (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-3)

ప్రథమావిభక్తేః డు,ము,వు,లు ఏతే స్యుః

డుమువులు ప్రథమ (బాల. తత్సమ-1)

ప్రథమా విభక్తి ప్రత్యయాలు అయిన డు, ము, వు, లు ప్రాతిపదిక, సంబోధన ఉక్తార్థాలలో ప్రవర్తిల్లుతున్నాయి.

ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు (బాల.కారక-1)

ప్రాతిపదికార్థం ప్రాతిపదికార్థం అనగా నియతోపస్థితికమైన అర్థం. ప్రాతిపదికని ఉచ్చరించగానే ఏ అర్థం స్ఫురిస్తుందో ఆ అర్థాన్ని ప్రాతిపాది కార్థం అంటారు.

విమలాదిత్య తనూజుడు, విమల విచారుడు(ఆది 1-4)

సంబోధనార్థం సంబోధనార్థం అనగా ఆమంత్రణము, పిలుచుట అని అర్థము

భూసురోత్తమ , భార్గవ పుత్రియైన (ఆది 3-97)

ఉక్తార్థం ఉక్తమంటే క్రియావిభక్తిచేత చెప్పబడేది అని అర్థం .

వాలఖిల్యులను నమ్మునినాథుడు చూచి నెమ్మితోన్. ఇక్కడ చూచి అనే క్రియ చేత మునినాథుడు తెలియబడుతున్నాడు కనుక ప్రథమావిభక్తి వచ్చింది.

కాల, అధ్వములు

ద్వితీయావిభక్తి

ని, ను, ల, కూర్చి, గురించి అనునవి ద్వితీయావిభక్తి ప్రత్యయాలు.

కూర్చిలనునయో భవేద్ద్వితీయా తు

(ఆంధ్ర శబ్ద చింతామణి- 3-2)

కూర్చిలనునయో ద్వితీయాయాః

(త్రిలింగ శబ్దానుశాసనమ్- శబ్ద-4)

ద్వితీయావిభక్తేః కూర్చి, ల, ను, ని - ఏతే స్యుః

ను

ను వర్ణంబు ద్వితీయ (బాల.తత్సమ-2)

కర్మార్థంలోద్వితీయా విభక్తి వస్తుంది. కర్మంబున ద్వితీయ యగు.

(బాల.కారక-2)

ధాత్వర్థ ఫలాశ్రయం కర్మ

నన్నపార్యు(ఆటిచి 1-9)

గురించి

నీకునభివాంఛితమమయ్యెది దానిఁ జెపుమ చేయుదనినన్

(ఆది-1-109)

ఉద్దేశార్థమునందు ద్వితీయకు గురించియు ననుప్రయుక్తంబగు

(ప్రౌఢవ్యాకరణ - కారక-2)

కర్మప్రవచనీయ యోగంబున(గూర్చి విభక్తి వాగనుశాసనసమ్మతంబు

(ముక్త-1)

దానిట్టులనియె నప్పాండవులనుగుఱిచి బహువిధంబులగు నిమిత్తముల(ఆది. 7-24). ఇక్కడ గుఱిచి ప్రయోగింపబడింది.

తృతీయావిభక్తి

చేత, తోడ, మై, అరు, పొంటె అనునవి తృతీయావిభక్తి ప్రత్యయాలు

తో చేత తోడ చే స్యుః తృతీయాయాః

(ఆంధ్ర శబ్ద చింతామణి- 3-1)

చేత, మై తృతీయాయాః (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-5)

తృతీయావిభక్తేశ్చేత. మై ద్వావేతౌ స్తః

అరు,తోడ,పొంటె సహార్థే టాసః

(త్రిలింగ శబ్దానుశాసనమ్- శబ్ద-6)

తృతీయావిభక్తేస్సహార్థే అరు, తోడ, పొంటె స్యుః

అరు, తోడ, పొంటె సహార్థంలో ప్రవర్తిల్లుతాయి.

చేత-తోడ తృతీయ(బాల. తత్సమ-3)

చేత వర్ణకంబు కర్తకగు (బాల. కారక-3) ధాత్వర్థ వ్యాపారాశ్రయం కర్త.

చేత

చేత వర్ణకంబు కర్తకగు(బాల.కారక–3), ధాత్వర్థ వ్యాపారాశ్రయం కర్త

శ్రీకృష్ణుని చేత సంజీవితుడయిన పరీక్షితుని జన్మంబు (ఆది. 1–61)

చేత వర్ణకంబు హేతు కరణంబులకు గ్రహ్యాది యోగజంబగు పంచమికి బహుళంబుగానగు. (బాల.కైరక–4)

నీతండు వేల్పుల చేత దివ్యాస్త్రముల్ వడసి విరోధుల నొడుచుఁ గడిమి (ఆది. 5–124). ఇక్కడ పంచమికి బదులుగా చేత వచ్చింది.

తోడ

కరణార్థంలను, సహార్థంలోను, తుల్యార్థంలోను తృతీయా విభక్తి లోనూ తోడ ప్రత్యయం వస్తుంది.

జ్ఞానము వడసెను గురుదయ నణిమాదికాష్టగుణములతోడన్

(ఆది. 1–92).

ఇక్కడ కరణార్థంలో తోడన్ ప్రత్యయం వచ్చింది.

తానును వారితోడన యదృశ్యరూపుండయి వచ్చిన. (ఆది. 1–193)– ఈ పద్యపాదంలో సహార్థంలో అనగా కూడి ఉండుట అనే అర్థంలో తోడన్ ప్రత్యయం వచ్చింది.

బహు తీర్థ సేవనము తోడ సమానము నైమిసంబునందరుదుగ (అరణ్య. 4– 273)– ఇక్కడ తుల్యార్థంలో తోడ ప్రత్యయం ప్రయోగించ బడింది.

వచ్యర్థ అముఖ్య కర్మకి తోడ వస్తుంది. సంస్కృతంలో ఈ సందర్భంలో ద్వితీయ వస్తుంది.

నియమపూర్వక విద్యాస్వీకారంలో ఆఖ్యాతకి అనగా ఉపాధ్యాయుడికి తోడ పత్ర్యయం వస్తుంది

ఉపయోగంబునందాఖ్యాతకుం దోడ వర్ణకంబగు

(బాల. కారక –7)

రామకృష్ణులు సాందీపని తోడ వేదంబులం జదివిరి. ఈ నియమ

పూర్వక విద్యాస్వీకార సందర్భంలో చేత కూడా వస్తుందని వంతరాం రామకృష్ణా రావు గారు పేర్కొన్నారు.

ఉపయోగంబునందాఖ్యాతకుఉజేత వర్ణకంబునకగు. ముక్త-3- అని

చేత నక్షహృదయమున్ విద్య(జేకొనుము (అరణ్య 2-129)

సంస్కృతంలో ఈ నియమపూర్వక విద్యాస్వీకార సందర్భంలో అధ్యాపకుడికి పంచమీ విభక్తి వస్తుంది.

ఆఖ్యాతోపయోగే (అష్టాధ్యాయి - 1-4-29)

కొకు, కై, పొంటెన్ అనునవి చతుర్థీవిభక్తి ప్రత్యయాలు

కొఱకు, కై, చతుర్థ్యాః స్తః (ఆంధ్ర శబ్ద చింతామణి- 3-1)

కై, కొఱకూ చతుర్థ్యాః. (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-9)

కయి చతుర్థి(బాల. తత్సమ-4)

నన్యులకయి యన్యులు జూదంబాడుట(సభా-2-175)

పొంటెన్

చతుర్థికిం బొంటే వర్ణకంబునగు (ప్రౌఢవ్యాకరణం-కారక-9)

సంజీవనోపదేశంబు గరుణ(గశ్యపునకునిచ్చె నఖిల లోక హితంబు పొంటె (ఆది-2-183)

కార్య సంప్రయోగము పొంటెన్ (సభా-1-27)

పంచమీ విభక్తి

ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల, వలన, పట్టి, కంటె అనునవి పంచమీ విభక్తి ప్రత్యయాలు.

పట్టి వలన కంటె ఇతి పంచమీ (ఆంధ్ర శబ్ద చింతామణి- 3-2)

ఉంచ్యుండి, గుండా, వంక, వల్ల, వలనాః పంచమ్యాః

(త్రిలింగ శబ్దానుశాసనమ్. శబ్ద-10)

పంచమీ విభక్తేః ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల, వలన ఏతే స్యుః

నిర్ధారణే కన్న, కంటె (త్రిలింగ శబ్దానుశాసనమ్. శబ్ద-11)

అన్యారాద్యర్థవాచకపదే పరే నిర్ధారణార్థే పంచమీవిభక్తేః కన్న, కంటె

ద్వౌ స్తః పట్టిశ్చ గుణే హేతౌ

గుణే హేతౌ జసిసః పట్టిః స్యాత్

వలన కంటె పట్టి పంచమి (బాల.తత్సమ-5)

వలన

అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామంతర్ధి వారణంబులెద్దాన నగు దానికి వలన వర్ణకంబగు (బాల.కారక-9). ఇక్కడ అపాయమంటే విశ్లేష వేర్పాటు అలాగే ప్రమాదమనగా అజాగ్రత్త అని అర్థం.

బహుజనముల వలన వినుచు (ఆది-1-17),

నా వలన నెక్కథ వినవలతు (ఆది-1-29)

నారదుని వలన లోకపాల సభా శ్రవణంబును (ఆది- 1-37)

వాని వలన రక్షితముగ(జేసి చనుమము రవినిభతేజా

(ఆది-1-98)

కంటె

కంటె అన్యార్థంలోను, నిర్ధారణార్థంలోను వస్తుంది.

తత్పుత శతకంబు కంటె (ఆది -4-94)

షష్ఠీవిభక్తి

కి, కు, లో, లోపల, యొక్క అనునవి షష్ఠీ విభక్తి ప్రత్యయాలు

అథ లోపల కి కు యొక్కాన్యా (ఆంధ్ర శబ్ద చింతామణి- 3-2)

కి, కూ షష్ఠ్యా: (త్రిలింగ శబ్దానుశాసనమ్. శబ్ద-14)

కి,కు

షష్ఠీ విభక్తేః కి,కూ ఏతౌ స్తః.

వానికి నెయ్యుడై యమరవంద్య పదాంబుజు(డంబికా బృహత్పీన పయోధరాగ్ర (సభా- 1-78)

కు వర్ణకంబు కొన్ని యెడల నిర్ధారణ షష్ఠికగు- ముక్త-16

లో, లోపల

నిర్ధారణార్థంలో షష్ఠీవిభక్తి ప్రత్యయాలైన లో, లోపల వస్తాయి.

లో, లోపలౌ నిర్ధారణే (త్రిలింగ శబ్దానుశాసనమ్. శబ్ద-15), నిర్ధారణార్థంలో షష్టి'కి లోపల వర్ణకం వస్తుంది.

అనిన వారలలో(గొందరు బుద్ధిమంతులయిన (ఆది-2-131)

చింతించుచున్న యన్నాగరాజునకు నాగకుమారులత్యుద్ధతులై

యిట్లనిరి (ఆది-2-131)

వీప్సయందును గాలపరిమియందుని నామంబులకుఉగు వర్ణకంబగు

(ప్రౌఢవ్యాకరణం-కారక-14)

యొక్క

శేషే యొక్కః (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-16)

షష్ఠీసమాసవిగ్రహవాక్యే శేషషష్ఠ్యాః 'యొక్క' స్యాత్

కు యొక్క లోపల షష్ఠి(బాల.తత్సమ-6)

శేషషష్ఠికి యొక్క వస్తుంది. శేషమనగా సంబంధంబు.

ప్రయోగానర్హశ్చ (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-17)

కావ్యేషు యొక్క శబ్దః ప్రయోగానర్హః స్యాత్. కావ్యాలలో యొక్క ప్రయోగం నిషేధింపబడింది. నన్నయ భారతంలో చాలా చోట్ల రూప దృష్ట్యా కనిపిస్తున్న యొక్క ఒక్కకి యడాగమ రూపం

సప్తమీ విభక్తి

అందు, న అనునవి సప్తమీవిభక్తి ప్రత్యయాలు

అంద్విందునాస్తు సప్తమీ (ఆంధ్ర శబ్ద చింతామణి- 3-2)

నాందూ చ (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-19)

సప్తమీ విభక్తేః నాందూ స్తః వనమున, ఊరున

అందు న సప్తమి (బాల.తత్సమ-7)

అధికరణార్థం

అధికరణార్థంలో సప్తమి వస్తుంది. అధికరణం మూడు విధాలు.

1.ఔపశ్లేషికం – ఆధార ఆధేయము 2. వైషయికం – లక్ష్యభూతమైన విషయానికి ఆధారమైంది 3. అభివ్యాపకం –వ్యాపించి ఉండటం.

ఉకారాంతమైన జడానికి న ప్రత్యయం వస్తుంది

ద్వైతవనంబున నుండునంత (అరణ్య –1-201)

సంబోధన ప్రథమావిభక్తి

ఓయి, ఓరి, ఓసి అనునవి సంబోధన ప్రథమావిభక్తి ప్రత్యయాలు

ఓయీత్యామంత్రణం చ వికృతౌ స్యాత్

(ఆంధ్ర శబ్ద చింతామణి- 3-2)

ఓదామంత్రణే (త్రిలింగ శబ్దానుశాసనమ్. శబ్ద–16)

వికృతౌ ఓత్స్యాదామంత్రణే. ఓ రామ, ఓ జానకీ

పూజ్యతుచ్ఛానాం చ యసిరయః

పూజ్యతుచ్ఛానాం చ సంబుద్ధౌ ఓకారాత్పరతః క్రమేణ యి, సి, రి స్యుః, ఓయి రామచంద్ర, ఓసి కులద్రోహి, ఓరి దుష్టాత్మ ఇత్యాది.

(త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద–17)

ఓ యామంత్రణంబునందగు (బాల.తత్సమ–1)

ఓ శబ్దంబునకుం బురుష నీచ స్త్రీపురుషామంత్రణంబులందు యి, సి, రి, వర్ణంబులు

విభక్తి విపరిణామం

వ్యాకరణా ఏఏ విభక్తులు ఏఏ అర్థాలలో ఏఏ ప్రత్యయాలతో ఉంటాయనే విషయం చెప్పినప్పటికీ సూత్రీకరణకి లొంగని ప్రయోగాలు చాలానే ఉన్నాయి. అందుకే సంప్రదాయ వ్యాకరణ గ్రంథాలు ఒక విభక్తికి మరొక విభక్తి అగును అని చెప్పాయి.

అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా (ఆంధ్ర శబ్ద చింతామణి – 4- 37)

కొన్నియెడల విభక్తి విపరిణామంబు గ్రాహ్యంబు

(ప్రౌఢవ్యాకరణము–కారక–26)

ఒకానొకచో నొకవిభక్తికి మఱొక విభక్తియునగు

(బాలవ్యాకరణము–కారక–21)

ఈ సూత్రాలు తెలుగులో విభక్తి ప్రత్యయాల ప్రయోగ బాహుళ్యాన్ని తెలియచేస్తున్నాయి. జడవాచకాల మీది తృతీయ, సప్తములకి ద్వితీయ బహుళంగా వస్తుంది.

తృతీయకి ద్వితీయ

భూరి దనంబులను రత్నములను(బూజించెన్ (సభా-2-274)

తృతీయకి సప్తమి

సర్వవేదశాస్త్రముల యశేషసారము ముదంబున బొందను(ఆది 1-20)). ఇక్కడ ముదంబు తోడ అని తృతీయ రావలసి ఉండగా సప్తమి వచ్చింది

తుషార సంహతిందన యుదయప్రభావమున-(ఆది -4-231)

పంచమికి తృతీయ - తక్షకుచేత(గుండలంబులు గొని (ఆది-1-113)

షష్టికి ప్రథమ- రాముడు దండకారణ్యమేగెను.

మెయిన్

మెయిన్ ప్రత్యయము తృతీయావిభక్త్యర్థంలో వస్తుంది.

రచియింపుమధికధీయుక్తి మెయిన్ (ఆది -1-16)

యుద్ధముసేసిరి కడిమిమెయిన్ (ఆది-2-94)

కృష్ణుడయి లీల మెయి(గృష్ణద్వైపాయనుడన (ఆది-3-45)

విహంగావలోకన దృష్టితో పరిశీలించగా సంప్రదాయ తెలుగు వ్యాకరణాల లోని కారకాంశాలకు సంబంధించి అవగతమైన కొన్ని విశేషాలు.

1. సంస్కృతంలో ప్రథమావిభక్తి నుండి సప్తమీవిభక్తి వరకు విభక్తి ప్రత్యయాలు ఒక్కొక్క వచనానికి ఒక్కొక్కటే ఉండగా తెలుగులో మాత్రం రెండు లేదా అంత కంటె ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒక్క ప్రథమా విభక్తి ఏకవచనంలోనే డు, ము, వు అనే మూడు ప్రత్యయాలు ఉన్నాయి. ఇవి ఒకదాని స్థానంలో మరొకటి రావు.

2. సంస్కృతంలో విభక్తి ప్రత్యయాలకు ఆదేశంగా వ్యాకరణ కార్యాలు

జరిగిన తరువాత పదంలో విభక్తి ప్రత్యయాలు మనకు చాలా సందర్భాలలో కనిపించవు. కాని తెలుగులో విధించిన విభక్తి ప్రత్యయాలు పదాలలో కనిపిస్తుంటాయి.

3. సంప్రదాయ వ్యాకరణాలలో ఆంధ్రశబ్ద చింతామణి నుండి ముక్తలక్షణ కౌముది వరకు ఉన్న వ్యాకరణ గ్రంథాలు ఒకే విధమైన విభక్తి ప్రత్యయాలను చెప్పలేదు. మండలక్ష్మీనృసింహకవి తన త్రిలింగ శబ్దానుశాసనంలో పంచమీ విభక్తిప్రత్యయాలుగా ఉంచి, ఉండిట గుండా, వంక, వల్ల, వలనని పేర్కొన్నాడు. అలాగే విభక్తుల అర్థాలలోని మార్పులను కూడా వ్యాకరణాలు సూచించాయి. సంస్కృతకారక సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగు కారక వ్యవస్థని విశ్లేషించినప్పటికీ తెలుగువిభక్తి ప్రత్యయాలనే తెలుగు వ్యాకర్తలు చెప్పారు. లాగే తెలుగు భాషామర్యాదకు పొసగని సంస్కృతవ్యవస్థని చొప్పించలేదు. ఉదాహరణకి సంస్కృతంలో సంప్రదానార్థంలో చతుర్థీ విభక్తి వస్తుంది. తెలుగులో తరచుగా షష్ఠియే కనిపిస్తుందని చెప్పారు. సంప్రదాయ తెలుగు వ్యాకరణాలు తెలుగుబాషలోని వైభక్తిక వైవిధ్యాన్ని నిశితంగా పరిశీలించి విశ్లేషించాయి.

4. తెలుగు వ్యవహార భాష. భారత కవులు తెలుగుభాష యొక్క ద్రవీకరణ స్థితిని గుర్తించి తరువాతి కవులకు మార్గదర్శకులయ్యారు. వ్యవహార భాషకి వ్యాకరణం రాయడం కత్తిమీద సాము లాంటిది. ఎంత రాసినా లక్షణాలకు లొంగని లక్ష్యాలు చాలానే ఉంటాయి. ఈ సందర్భంలో తెలుగుకున్న వ్యాకరణ దీపము చిన్నది అన్న తిరుపతి వేంకట కవుల మాట స్మరించదగ్గది. తెలుగు కారక వ్యవస్థ అర్థం కావాలంటే సంస్కృత వ్యాకరణ నేపథ్యం అవసరమే, ఇక్కడ ఇద్దానికో రెంటఉ దగుల వలయు అన్న మాట అక్షర సత్యమనిపిస్తుంది. మెయిన్, పట్ల, సంది లాంటి విభక్తి ప్రత్యయాలే కాకుండా వ్యవహారంలో ఇంకా విస్తృతంగా విభక్తి ప్రత్యయాలు ఉన్నాయి. భాష మారుతున్నప్పుడు వ్యాకరణం కూడా మారవలసి ఉంటుంది. నేడు మారుతున్నభాషకి అనుగుణంగా వ్యాకరణాల రచన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆధారగ్రంథాలు :

1. అప్పకవి, కాకునూరి. అప్పకవీయము, వావిళ్ళరామస్వామి అండ్ సన్స్ ప్రచురణలు, మద్రాసు, 1939.
2. అధర్వణుడు, త్రిలింగశబ్దానుశాసనమ్, పరిష్కర్త, అంబడిపూడి నాగ భూషణం, 1992.
3. కేతన, ఆంధ్రభాషాభూషణం, ఎమ్మెస్కో ప్రచురణ, హైదరాబాదు, 2014.
4. చిన్నయసూరి, బాలవ్యాకరణం, విశాలంధ్ర ప్రచురణ, హైదరాబాదు, 2005.
5. పురుషోత్తం, బొడ్డుపల్లి, తెలుగు వ్యాకారణ వికాసము, గిరిజాప్రచురణలు, గుంటూరు.
6. రామకృష్ణారావు, వంతరాం, మక్తలక్షణ కౌముది, 1974.
7. లలిత, జి. తెలుగు వ్యాకారణముల చరిత్ర, వెలగపూడి ఫౌండేషన్, చెన్నై, 1996.
8. వాసుదేవకవి, మంచెళ్ళ, వైకృత చంద్రిక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాసంస్థ, 1975.
9. సీతారామాచార్యులు, బహుజనపల్లి ప్రౌఢవ్యాకరణము, విశాలాంధ్ర ప్రచురణ,హైదరాబాదు, 2011.

గంగిశెట్టి లక్ష్మీనారాయణ,
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,
ఫోన్- 9494248348.
మెయిల్- balavalli.65@gmail.com



భాష
BHAASHA
అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్ర పత్రిక
INTERNATIONAL JOURNAL OF TELUGU LINGUISTICS
ISSN-2348-3555
తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక
TELUGU LINGUISTS FORUM
హైదరాబాదు
HYDERABAD
సెప్టెంబరు, ౨౦౧౮.
SEPTEMBER, 2018.
సంపుటి - 11
VOLUME-11
౨౦౧౫ - ౨౦౧౭
2015 - 2017

భాష

BHAASHA

అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్ర పత్రిక

INTERNATIONAL JOURNAL OF TELUGU LINGUISTICS

ISSN 2348-3555

తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక

TELUGU LINGUISTS FORUM

హైదరాబాదు

HYDERABAD

సెప్టెంబరు, ౨౦౧౮.

SEPTEMBER, 2018.

VOLUME-11	౨౦౧౫–౨౦౧౭
సంపుటి-౧౧	**2015 - 2017**

సంపాదక వర్గం/Editorial Team

ఆచార్య కె. రాజ్యరమ/Prof. K. Rajyarama

డా. పమ్మి పవన్ కుమార్/Dr. Pammi Pavan Kumar

డా. వై. సుభాషిణి/Dr. Y. Subhashini

డా. సి. వి. శివరామకృష్ణ/Dr. C. V. Sivaramakrishna

© TELUGU LINGUISTS FORUM (Regd. No. 385/2005)

September, 2018.
(VOLUME-11 - 2015-2017)

ఇతర వివరాలకు సంప్రదించండి/for further details, contact:

ప్రధాన కార్యదర్శి/The General Secretory

తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక/Telugu Linguists Forum

అనువర్తిత భాషాశాస్త్ర, అనువాద అధ్యయనాల కేంద్రం

Central for Applied Linguistics and Translation Studies
హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు – 500 046

University of Hyderabad, Hyderabad – 500046.

ఫోన్ (Ph:) – 040 – 2313 3650

e-mail: secretarytelf@gmail.com

ISSN 2348-3555

ధర/price

విద్యార్థులకు రూ.20/– ఇతరులకు రూ. 100/–

For students Rs.20/- For others Rs.100/-

భాష

BHAASHA

అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్ర పత్రిక

INTERNATIONAL JOURNAL OF TELUGU LINGUISTICS
VOLUME:11 - 2015-2017 – September, 2018.

విషయసూచిక పుట

సంపాదకీయం 5

1. నూతన పదకల్పనలో సమాసాలు: రెండు వ్యాకరణాల సూత్రీకరణలు 7
–ఆచార్య అయినవోలు ఉషాదేవి

2. ప్రాచీన తెలుగు – ఆధునిక తెలుగు: అపసరణాలు (యంత్రానువాద నేపథ్యం) 25
-ఆచార్య గారపాటి ఉమా మహేశ్వర రావు,
-డా. అద్దంకి శ్రీనివాస్, ఆచార్య కె. రాజ్యరమ

3. తెలుగు రాష్ట్రాల్లో భాషా సమస్యలు (తెలుగు భాషా శాస్త్రజ్ఞులు చేయగలిగింది ఏమిటి?)32
–ఆచార్య బి.ఆర్.బాపూజీ

4. తెలుగు భాషకు పాశ్చాత్యులు రాసిన వ్యాకరణాలు–సమీక్ష 46
–డా.పి. సి. వెంకటేశ్వర్లు

5. ఏనుగుల వీరాస్వామి కాశీయాత్రాచరిత్ర – భాషాంశాల పరిశీలన 55
-డాక్టర్ బాణాల భుజంగరెడ్డి, కంపసాటి ఉదయలక్ష్మి

6. ఆధునిక తెలుగు కవిత్వంలో భాష 66
–డా. ధర్మారావు గోనిపాటి,

7. తెలంగాణ మాండలికం : వైభక్తిక వైవిధ్యం 79
–డా. చంద్రయ్య ఎస్, మల్లేశ్ మంత్రి

8. ఎర్రన అరణ్యపర్వశేషము–కారకప్రయోగవైచిత్రి 88
–గంగిశెట్టి లక్ష్మీనారాయణ

9. గోపినాథ వేంకటకవి మారుతి శతకము – భాషా విశేషాలు 96

–హరిత భట్లపెనుమర్తి

10. Verses of Vemana: Different Perspectives 109

-Prof. H. Lakshmi

11. Use of Geographical Information Systems in Telugu Dialectic Studies 115

-Dr. Pammi Pavan Kumar, and Prof. K. P. Rao

12. Segmental and supasegmental phonemes of Arabic and Telugu: Comparative study. 122

-Mohammed Hakeem Masoud

13. Personal pronouns in Arabic and Telugu: A Comparative Study 133

-Bahaa Mustafa Hameed

14. Language Policies for Less Supported Languages: Some Ideas for Telugu Policies 138

-Prof. Gilvan Müller de Oliveira

15. Language Inequality, Multilingualism and Development 144

-Anuradha Kanniganti

౮. ఎఱ్ఱన అరణ్యపర్వశేషము-కారకప్రయోగవైచిత్రి

శ్రీ గంగిశెట్టి లక్ష్మీనారాయణ
పరిశోధకవిద్యార్థి, తెలుగుశాఖ,
హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
<balavalli.65@gmail.com>

1. పరిచయం:

ప్రపంచంలో భావవినిమయ సందర్భంలో మానవాళికి బలమైన సాధనం భాష. భాషను విశ్లేషించే సంప్రదాయ శాస్త్రం వ్యాకరణం. భారతీయ సంప్రదాయ శాస్త్రాలలో భాషావిశ్లేషణకు ప్రాధాన్యం ఎక్కువ. వేదాలకు అంగాలుగా చెప్పబడే వేదాంగాలు ఆరు. అవి శిక్షా, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు, కల్పము, జ్యోతిష్యం.

వీటిలో శిక్షా, వ్యాకరణం, నిరుక్తం,ఛందస్సు అనే నాలుగూ భాషని విశ్లేషించేవి. వర్ణోత్పత్తి, వర్ణోచ్చారణ వంటి అంశాలను వివరించేది శిక్ష. శబ్దాలయొక్క సమగ్ర స్వరూపాన్ని వివరిస్తూ సాధుత్వాసాధుత్వాలను చెప్పేది వ్యాకరణం. పద్యనిర్మాణ నియమాలను తెలియచేసేది ఛందస్సు. వేదశబ్దాల అర్థాన్ని తెలియచేసే వైదిక నిఘంటువు నిరుక్తం. వేదాంగాలలో అధికప్రాధాన్యం వ్యాకరణానికి ఇవ్వబడింది.

ఛన్దః పాదౌ తు వేదస్య కల్పోఽథ పఠ్యతే
జ్యోతిషామయనం చక్షుర్నిరుక్తం శ్రోత్రముచ్యతే
శిక్షా ఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్
తస్మాత్ సాంగమధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే –పాణినీయశిక్ష–41,42

వ్యాకరణశబ్దం వి, ఆఙ్ పూర్వకమైన కృ ధాతువుకి కరణార్థంలో ల్యుట్ ప్రత్యయం చేరగా నిష్పన్నమైంది. వ్యాక్రియన్తే శబ్దా అనేన ఇతి వ్యాకరణం. భాషలోని పదజాలం యొక్క ప్రకృతిప్రత్యయయాలను విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం. వ్యాక్రియన్తే వ్యుత్పాద్యన్తే పృథక్క్రియన్తే అసాధుశబ్దేభ్యః సాధుశబ్దాః అనేనేతి వ్యాకరణమ్ అనే వ్యుత్పత్తి కూడా వ్యవహారంలో ఉంది.

ప్రథమే హి విద్వాంసో వైయాకరణాః వ్యాకరణమూలత్వాత్ సర్వవిద్యానామ్ అని ఆనందవర్ధనాచార్యులు వ్యాకర్తల ప్రాముఖ్యాన్ని చెప్పారు. ఇక్కడ వ్యాకర్తలంటే భాషని వ్యాకరించేవారు, భాషని విశ్లేషించేవారని అర్థం.

కారకసిద్ధాంతం భాషావిశ్లేషణలో వాక్యస్థాయికి చెందినది.

క్రియాయాం నిర్వర్తకమితి కారకమ్(మహాభాష్యమ్-1-4)

క్రియాజనకత్వం కారకత్వమ్. వాక్యంలో క్రియని కలిగించి నిర్వర్తించేది కారకం. క్రియాన్వితత్వమ్ కారకత్వమ్. క్రియని అనుసరించేది కారకమ్. క్రియాన్వయి కారకమ్ అని కూడా నిర్వచనం. కారకానికి చేయువాడు, చేయునది అని అర్థం. క్రియపూర్తి అవటానికి కారకంతో క్రియ అనేక సంబంధాల్ని కలిగి ఉంటుంది. కారకాన్ని భర్తృహరి సాధనమని, శక్తి అని వ్యవహరించాడు.

క్రియాణామభినిష్పత్తౌ సామర్థ్యం సాధనం విదుః(వాక్యపదీయం-3.8.1)

అమరకోశం కారకాన్వితా క్రియా అని నిర్వచించింది.

కారకంబులనం గర్మాదులు (ప్రౌఢవ్యాకరణము.కారక-1)

క్రియాన్వయమును గలిగించునది. అనఁగాఁగ్రియాన్వయము కలది యని కారకశబ్దార్థము.

(ప్రౌఢ వ్యాకరణము. కారక-1వృత్తి)

కర్త కర్మాది కరణం సంప్రదానం తథైవ చ

అపాదాన అధికరణే కారకాణి షడేవహి

కర్తృకారకం, కర్మకారకం, కరణకారకం, సంప్రదానకారకం, అపాదానకారకం, అధికరణకారకం.

కారకాలు ఆరు. షట్ శక్తేర్నాతి వర్తతే అంటాడు వాక్యపదీయకారుడైన భర్తృహరి.

కారకం అర్థస్థాయికి సంబంధించిన అంతరిక విషయమైతే విభక్తి బాహీరస్వరూపం. ఆ బాహీరస్వరూపాన్ని తెలియచేసేదే విభక్తి ప్రత్యయం.

విభజ్యతే ప్రకృత్యర్థః అనేన ఇతి విభక్తిః- ప్రకృత్యర్థమును విభజించునది అని అర్థం సుప్పులకు, తిఙ్లకు రెండింటికీ విభక్తి అనే సంజ్ఞ ఉంది.

సుప్తిఙ్లో విభక్తి సంజ్ఞౌ స్త పాణినీయమ్- 1-4-104

ఈ విభక్తి బాహీరస్వరూపమే విభక్తిప్రత్యయం. అర్థప్రతీతిని కలిగించేది ప్రత్యయం.

ప్రత్యాయతే అర్థః అనేనేతి ప్రత్యయః

కారకచక్రం, విభక్తిచక్రం వెరసి వాక్యావగాహన అని చెప్పవచ్చు. కారకాలారింటిని చెప్పి ఆయా కారకాలు ఏ ఏ విభక్తులలో వస్తాయనేతి సంస్కృతవ్యాకరణాలు, సంప్రదాయ తెలుగువ్యాకరణాలు చెప్తున్నాయి.

ప్రస్తుత పత్రంలో కవిత్రయ భారతంలో ఎర్రన రచించిన అరణ్యపర్వశేషాన్ని పరిధిగా ఉంచుకొని సంప్రదాయ తెలుగు వ్యాకరణాల దృష్ట్యా కారకప్రయోగ పరిశీలన చేస్తున్నాను. తిరుమలతిరుపతి దేవస్థానం వారు 2012లో ప్రచురించిన కవిత్రయవిరచిత శ్రీమదాంధ్రమహాభారత గ్రంథాన్ని ఆకరంగా చేసుకొని విశ్లేషిస్తాను. ఎర్రన రచించిన భారత అరణ్యపర్వశేషంలో ఈ ప్రతి ఆధారంగా మొత్తం 1599 పద్యగద్యాలు ఉన్నాయి. ఇందులోని కారక ప్రయోగాలను, కారక వైచిత్రిని అనగావైభక్తిక వైవిధ్యాన్ని విశ్లేషించడమే ప్రస్తుత పత్ర లక్ష్యం. ఈ వ్యాసాన్ని బాల, ప్రౌఢ వ్యాకరణాలలోని కారకాంశాల ప్రధాన ఆధారంగా రూపొందిస్తున్నాను.

బాల, ప్రౌఢవ్యాకరణాలు ఏడు విభక్తులను ప్రధానంగా చెప్పడం జరిగింది.

2. ప్రథమా విభక్తి

డుమువులు ప్రథమ (బాల.తత్సమ-1)

ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు (బాల.కారక-1)

ప్రథమావిభక్తి ప్రాతిపాదిక, సంబోధన, ఉక్తార్థాలలో వస్తుంది.

ప్రాతిపదికార్థం అనగా నియతోపస్థితికమైన అర్థం. ప్రాతిపదికని ఉచ్చరించగానే ఏ అర్థం స్ఫురిస్తుందో ఆ అర్థాన్ని ప్రాతిపాదికార్థం అంటారు.

వేదవేదాంగ విదుడవు (అరణ్య 4-153)

మోహాంధులు ధార్తరాష్ట్రులు జనాధిప (అరణ్య- 4-159)

ఉక్తమంటే క్రియావిభక్తిచేత చెప్పబడేది అని అర్థం – ఆఖ్యాతం అంటే చెప్పబడేది.

నాళీక జంఘునుండు పేరి ఒక వల్లభుండు వలియించు (అరణ్య 4-363)

సమీర సఖుడు దనదుమేను విడిచె (అరణ్య – 5-171)

3. ద్వితీయావిభక్తి

ను వర్ణంబు ద్వితీయ(బాల.తత్సమ-2)

కర్మంబున ద్వితీయ యగు. (బాల.కారక-2)

నమ్మహాముని మార్కండేయునిం జూచి (అరణ్య- 4-167)

సజ్జనామ్రేడిత కీర్తినిమ్ముని నమిత్రనిషూదను నాశ్రయించెదన్ (అరణ్య- 4-357)

4. తృతీయావిభక్తి

చేత–తోడ తృతీయ(బాల.తత్సమ–3)

విష్ణుని తోడి సఖ్యంబును వరంబులుగా (అరణ్య – 4–414)

పరమ జ్ఞానపరిపక్వంబైన చిత్తంబు తోడం గామక్రోధ (అరణ్య – 5–19)

హలికుండెతయు నోజతో దునఁగ (అరణ్య – 5–84)

మదినత్యంత సంశుద్ధితోన్ (అరణ్య –6–278)

చేత వర్ణకంబు కర్తకగు (బాల.కారక–3)

నా చేత మడియంగఁ దగదు (అరణ్య – 4– 397)

ధరాతలంబు ప్రవేశించుటయు నతని చేత విడువంబడిన (అరణ్య – 5)

నీ దెస తత్ర్పయుక్తి చేన్ (అరణ్య – 5–318)

దనుజులు దద్బలతతిచే సమరమున (అరణ్య – 6–47)

5. చతుర్థీవిభక్తి

కొఱకు కయి చతుర్థి(బాల.తత్సమ–4)

చతుర్థికిం బొంటే వర్ణకంబునగు (ప్రౌఢవ్యాకరణం-కారక–9)

సంప్రదానంలో చతుర్థి వస్తుంది.

వైరిఁ గూల్చితిఁ గాని నీకొఱకుఁ గాదు (అరణ్య 7–147)

త్యాగోద్దేశమే సంప్రదానం. కొన్నిసందర్భాలలో ఉద్దేశంలో కూడా అవుతుంది. కాని తెలుగులో చతుర్థికి బదులుగా షష్ఠీ విభక్తి రావడం గమనించదగిన విషయం.

6. పంచమీవిభక్తి

వలన కంటె పట్టి పంచమి(బాల.తత్సమ–5)

అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామంతర్ధి వారణంబులెద్దాన నగు దానికి వలన వర్ణకంబగు (బాల.కారక–9)

ఇక్కడ అపాయమంటే విశ్లేష, వేర్పాటు అని అర్థం

ఈ పంచమికి కూడా కొన్ని సందర్భాలలో షష్ఠి వస్తుంది.

కంటె అన్యార్థంలోను, నిర్ధారణార్థంలోను వస్తుంది.

ఏనును నీ వలన నిజము గానిది (అరణ్య – 5–292)

మా వలనఁగదరుణ గలిగి తీర్పవె యిందఱ గౌరవేంద్ర(అరణ్య – 6–29)

దన్వియా సుభద్ర తన పుత్త్రుకంటె నీ తనయులందు. (అరణ్య 4–162)

అనఘ ఇంద్రలోకమున కంటె (అరణ్య – 6-132)

తనయుండని మీఅఁ జూచుఁ దానాతని కంటెను (అరణ్య – 7-120)

7. షష్ఠీవిభక్తి

కు యొక్క లోపల షష్ఠి(బాల.తత్సమ-6)

శేషషష్ఠికి యొక్క వస్తుంది. శేషమనగా సంబంధంబు.

నిర్ధారణార్థంలో షష్ఠికి లోపల వర్ణకం వస్తుంది.

వీప్సయందును గాలపరిమియందుని నామంబులకుఁగు వర్ణకంబగు (ప్రౌఢవ్యాకరణం-కారక-14)

కు వర్ణకంబు కొన్ని యెడల నిర్ధారణ షష్ఠికగు- ముక్తలక్షణకౌముది-16

పృథివీ పతికిఁ బుట్టెఁ బృథుఁడనంగఁ (అరణ్య – 4-379)

వారలకుఁబుత్రదీనంబు సేసిన (అరణ్య – 6-273)

దానార్థంలో సంస్కృతంలో చతుర్థీవిభక్తి వస్తుంది.

8. సప్తమీవిభక్తి

అందు న సప్తమి (బాల.తత్సమ-7)

అధికరణార్థంలో సప్తమి వస్తుంది.

గతాగత భ్రమణంబుల నలయం దొడంగి రిట్లు దిరుగుచున్న సంసార చక్రంబునందు. (అరణ్య- 4-169)

నిలిచి బదరికాశ్రమునన్ (అరణ్య- 4-167)

ఔపశ్లేషికము-ఆధార ఆధేయము, వైషయికము-లక్ష్యభూతమైన విషయానికి ఆధారమైంది.

అభివ్యాపకము-వ్యాపించి ఉండటం.

కాలంబున నెట్టి భంగి యగు అరణ్య- (4-239)

సంతోషామృతమునఁదేలి రంతరంగములఁ దగన్ (అరణ్య – 7-306)

మహానుభావతయును నతనియంద కాని యన్యులయందు లేదింత(అరణ్య – 7-181)

ఉకారాంతమైన జడానికి న ప్రత్యయం వస్తుంది. ఘటంబున జలంబున్నది.

పాలిసూనుండు సాలవృక్షంబున (అరణ్య – 7-122)

9. సంబోధన ప్రథమావిభక్తి

ఓ యామంత్రణంబునందగు (బాల.తత్సమ-1)

ఓ శబ్దంబునకుం బురుష నీచ స్త్రీపురుషామంత్రణంబులందు యి,సి,రి, వర్ణంబులు విభాషనంతాగ– మంబులగు.

ఓయి రాముఁడ, ఓ రాముఁడ, ఓసి దుష్టురాల, ఓ దుష్టురాల

మహీవల్లభ! యప్డ రూపఅదె వారక వైరి కులంబు సర్వమున్ (అరణ్య– 4–157)

10. విభక్తివిపరిణామం

వ్యాకరణాలు ఏఏ విభక్తులు ఏఏ అర్థాలలో ఏఏ ప్రత్యయాలతో ఉంటాయనే విషయం చెప్పినప్పటికీ సూత్రీకరణకి లొంగని ప్రయోగాలు చాలానేఉన్నాయి. ఒక విభక్తికి మరొకవిభక్తి అగును అని చెప్తూ

కొన్నియెడల విభక్తి విపరిణామంబు గ్రాహ్యంబు(ప్రౌఢవ్యాకరణము–కారక–26)

ఒకానొకచో నొకవిభక్తికి మఱొక విభక్తియునగు (బాలవ్యాకరణము–కారక–21)

ఈ సూత్రాలు తెలుగులో వాక్యప్రయోగాలలోని బాహుళ్యాన్ని తెలియచేస్తున్నాయి.

జడవాచకాలమీది తృతీయ,సప్తములకి ద్వితీయబహుళంగా వస్తుంది.

ఉదంతజడవాచకంపై తృతీయకి న ప్రత్యయం వస్తుంది.

జడంబైన ద్వితీయి ప్రథమబహుళంగా వస్తుంది.

ఒకానొకచే విశేషంబుల షష్ఠికం బ్రథమ విభాషనకు(బాల.కారక–27)

తృతీయకి ద్వితీయ–

విప్రసభాసీనుం గాంచి యిట్టులనియెనం బ్రీతిన్ (అరణ్య– 4–149)

తృతీయకి షష్ఠి

సముద్రంబునం బెట్టిన నది వానికిట్లనియె (అర–4–221)

ఇక్కడ కి షష్ఠీవిభక్తి ప్రత్యయం.కానీ ఈ కి సంబంధార్థంలోనిది కాదు. వచ్యర్థ అముఖ్య కర్మకు చెప్పిన తృతీయావిభక్తి ప్రత్యయమైన తోడ స్థానంలో వచ్చింది. అందుకే వ్యావహారికంలో అతనితో చెప్పాడు అనే ప్రయోగాన్ని మనం చూడవచ్చు.

వచ్యర్థాముఖ్యకర్మంబునకుం దోడ కువర్ణంబులు ప్రాయికంబుగానగు(బాల. వ్యా. కారక6)

మైత్రుఁడు చైత్రునితోడ నిట్లనియె. ప్రాయికంబనుటచే నొకానొకచో ద్వితీయయునగు–

మైత్రుండు చైత్రునికిట్లనియె

బాల వ్యాకరణంలో చిన్నయసూరి వచ్యర్థ అముఖ్యకర్మకు ద్వితీయా విభక్తి వికల్పంగా వస్తుందని సూత్రవృత్తిలో చెప్పాడు.

తృతీయకి సప్తమి

ద్యూతవ్యాజమునన్ సభాంగణమునన్ (అరణ్య-4-156). ఇక్కడ వ్యాజమునన్ అనగా వ్యాజము చేత అని తృతీయ రావాలసి ఉండగా సప్తమి వచ్చింది

మీకు రక్ష సలిపితిఁ గరుణన్ అరణ్య-(4-231)

సప్తమికి ద్వితీయ – సమభాషణమెవ్వనికిని నెఱింగింపకుండు వాఁడయ్యె మదిన్ (అరణ్య – 6-51)

మెయిన్

మెయిన్ ప్రత్యయము తృతీయావిభక్త్యర్థంలో ప్రయోగింపబడుతుంది.

హవిషాజ్యము దాఁగొనియెదు వాఁడయ్యె నధికగుణయుక్తి మెయిన్ (అరణ్య – 5-154)

తపమెప్పం జేసె సద్భక్తిమైన్ (అరణ్య – 6-254), నరవరయాతనికి నిమ్మననుఁబ్రీతి మెయిన్ (అరణ్య – 7-179)

సంప్రదాయవ్యాకరణాలు చెప్తున్న అర్థాలలోనే కాకుండా వివిధ అర్థాలలో ఎర్రన భారతంలో విభక్తి ప్రత్యయాలు యొక్క ప్రయోగం కనిపిస్తుంది. ఈ ప్రయోగ బాహుళ్యాన్ని దృష్టిలో ఉంచుకొనే సంప్రదాయవ్యాకరణ గ్రంథాలు సైతం విభక్తి విపరిణామంబు గ్రాహ్యంబు అన్నాయి. ఎంతైనా ప్రయోగ శరణం వ్యాకరణం కదా.

11. ఉపయుక్త గ్రంథసూచి:

1. అప్పకవి, కాకుసూరి. మద్రాసు. 1939. *అప్పకవీయము*. వావిళ్ళరామస్వామి అండ్ సన్స్ ప్రచురణలు.
2. కేతన. 2014. *ఆంధ్రభాషాభూషణం*. హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణ.
3. చిన్నయసూరి, పరవస్తు. 2005. *బాలవ్యాకరణం*. హైదరాబాదు: విశాలంధ్ర ప్రచురణ.
4. తిమ్మకవి, కూచిమంచి. 1971. *సర్వలక్షణసారసంగ్రహము*. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ.
5. పురుషోత్తం, బొడ్డుపల్లి, *తెలుగు వ్యాకారణమువికాసము*, గుంటూరు: గిరిజాప్రచురణలు.
6. రామకృష్ణరావు, వంతరాం.1974. *ముక్తలక్షణకౌముది.*
7. లలిత, జి. 1996. *తెలుగు వ్యాకరణముల చరిత్ర*. చెన్నై: వెలగపూడి ఫౌండేషన్.

8. వాసుదేవకవి. 1975. *మంచెళ్ళవైకృత చంద్రిక*. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాసంస్థ.

9. వెంకటరమణకవి, పొత్తపి. 1979. *లక్షణశిరోమణి*. హైదరాబాదు: ఆంధ్రపదేశ్ సాహిత్య అకాడమి.

10. సీతారామాచార్యులు, బహుజనపల్లి. 2011. *ప్రౌఢవ్యాకరణము*. హైదరాబాదు: విశాలాంధ్ర ప్రచురణ.


RNI No. APTEL/2003/12253
భావ వీణ
తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Telugu Literary, Culture & Language Study
Vol : 16 Issue No. 6(2) Monthly June 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-
ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500
ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Telugu Literary, Culture & Language Study

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 16 - Issue. 6(2) - June 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor
PITTA SANTHI
M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,
C/o. Dr. Busi Venkataswamy
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

Contents (విషయ సూచిక)

1. రాయల కాలంలో ఆహార విధానం	- శ్రీగాకోళపు సత్యభగవాన్	5
2. "స్వప్నవాసవదత్త నాటక లక్షణాలు"	- బి. సుజాతమ్మ	8
3. ఆత్రేయ నాటకాలు - ఇతివృత్తం	- వై. దివ్య	13
4. "రాముడినే హేతువడిగిన నార్లవారి సీత"	- డాక్టర్. మండి అన్వర్ హుసేన్	20
5. వేమన - తిరువళ్లువర్ సాహిత్యం - కవితాదృక్పథం	- సి. లక్ష్మీపతి	24
6. షికారీల సామాజిక జీవనం - విశ్లేషణ	- జి. రవీంద్ర	35
7. ప్రపంచీకరణ - తెలుగు సంస్కృతి - భాషలో వస్తున్న మార్పులు	- డా॥ కె.సురేష్ కుమార్	43
8. హంసీ శబరి	- ఇందిర	49
9. మైనారిటీవాద సాహిత్యంలో తొలి పొద్దు సత్యాగ్ని	- పలుకూరు కాంచన	63
10. భారతఫలం	- డా॥ ఎన్. మృదుల	67
11. పిల్లల్లో భాషా వికాస రూపాలు మరియు దృక్పథాలు	- డాక్టర్ రాజు బోళ్ళ & డాక్టర్ బి. ప్రసాద్‌బాబు	73
12. ఆధునిక సాహిత్యం-స్త్రీ చైతన్యం	- బి. వీరన్న	76
13. అన్నమయ్య సాహిత్యం - లక్ష్యసాధన	- డా॥ విస్తాలి శంకరరావు	80
14. బంజారాల తీజ్ పండుగ	- కొర్ర ఝాన్సీ	86
15. వైర భక్తి - నిర్హేతుక కరుణ : పోతన, అన్నమయ్య	- హరిత భట్లపెనుమర్తి	90
16. తెలంగాణ కథలు - విభక్తి స్వరూపం	- భారతి	95
17. విమర్శకునిగా - పరిశోధకునిగా - సవ్వప్పగారి ఈరన్న	- కుంచపోళ్ళు రాము	100
18. శ్రీ బండి నారాయణస్వామి జీవితం - సాహిత్య పరిచయం	-ఎస్. రామాంజనేయులు	107
19. త్రిలింగశబ్దానుశాసనం- వైభక్తిక వైశిష్ట్యం	- గంగిశెట్టి లక్ష్మీనారాయణ	110

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

త్రిలింగశబ్దానుశాసనం- వైభక్తిక వైశిష్ట్యం

- గంగిశెట్టి లక్ష్మీనారాయణ, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

భావవినిమయంలో మానవాళికి భాష బలీయమైన సాధనం భాష. ఈ భాషను విశేషంగా విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం. వేదాంగాలలో శిక్ష, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు అనే నాలుగూ భాషని విశ్లేషించే వేదాంగాలు. వీటిలో వ్యాకరణానికి అధిక ప్రాధాన్యం కల ఇవ్వబడింది. వేదానికి ముఖంగా వ్యాకరణం చెప్పబడుతుంది.

ముఖం వ్యాకరణం స్మృతమ్ (పాణినీయశిక్ష - 42)

భాషలోని పదజాలం యొక్క ప్రక ృతిప్రత్యయ సంయోజనని విశ్లేషించే శాస్త్రమే వ్యాకరణం. వ్యాక్రియన్తే వ్యుత్పాద్యన్తే పృథక్క్రియన్తే అసాధుశబ్దేభ్యః సాధుశబ్దాః అనేనేతి వ్యాకరణమ్ అనే వ్యుత్పత్తి కూడా వ్యవహారంలో ఉంది.

తెలుగు భాషకి విలక్షణమైన వ్యక్తిత్వం ఉంది. నాడు సంస్కృతం మొదలుకొని నేడు ఆంగ్లం వరకు అనేక భాషల ప్రభావానికి లోనైనప్పటికీ తెలుగుభాష తన వైశిష్టితని నిలబెట్టుకుంది. తెలుగులో సంప్రదాయ తెలుగు వ్యాకరణాలన్నీ తమ వాణిని దాదాపు పాణినీయ బాణి లోనే వినిపించాయి. సంస్క ృత వ్యాకరణం వల్ల తెలుగు వ్యాకరణానికి విషయసంగ్రహణ పటుత్వం శక్తివంతమైన సూత్ర రచన అలవడ్డాయనడంలో ఏలాంటి విప్రతిపత్తి లేదు. తెలుగు వ్యాకరణాలు సంస్క ృత వ్యాకరణ పద్ధతిలోనే తెలుగు విభక్తులని దాదాపుగా వింగడించాయి. సంస్కృతంలో కర్త, కర్మ, కరణం, సంప్రదానం, అపాదానం, అధికరణం అని కారకాలు ఆరు. వీటితో పాటు సంబంధార్థం కూడా ఉంది. అయితే సంబంధార్థంలో క్రియతో అన్వయం లేదు కాబట్టి కారకత్వం లేదు అని చెప్పవచ్చు. ఆరు కారకాలు ప్రధానంగా ఆరు విభక్తులలో సంబంధార్థం మరొక విభక్తిలో ప్రవర్తిల్లుతూ మొత్తానికి ఏడు విభక్తులలో ప్రవర్తిల్లుతున్నాయి. కారకానికి విభక్త్యర్థం అని కూడా వ్యవహారం ఉంది. అందుకే కొన్ని వ్యాకరణ గ్రంథాలు కారకప్రకరణానికి బదులుగా విభక్త్యర్థ ప్రకరణాన్ని కలిగి ఉన్నాయి. ఒక విభక్తికి ఒకటి కంటే ఎక్కవ అర్థాలు ఉండవచ్చు.

మండలక్ష్మీన ృసింహకవి త్రిలింగశబ్దానుశాసనంలో వ్యావహారిక భాషలో నేడు కనిపిస్తున్న విభక్తి ప్రత్యయాలను మనం గమనించవచ్చు.18 శతాబ్దానికి చెందిన మండ లక్ష్మీనృసింహకవి సంస్క ృతంలో ఈ గ్రంథాన్ని రచించి నప్పటికీ తెలుగదనాన్ని దూరం చేయలేదు.

కారకం అర్థస్థాయికి సంబంధించిన ఆంతరిక విషయమైతే విభక్తి బాహిరస్వరూపం. ఆ బాహిరస్వరూపాన్ని తెలియచేసేదే విభక్తి ప్రత్యయం

విభజ్యతే ప్రక ృత్యర్థః అనేన ఇతి విభక్తిః- ప్రకృత్యర్థమును విభజించునది అని అర్థం.

సుప్పులకు, తిజ్ లకు రెండింటికీ విభక్తి అనే సంజ్ఞ ఉంది.

సుప్తిజౌ విభక్తి సంజ్ఞౌ స్తః (పాణినీయమ్- 1.4.104)

అర్థ ప్రతీతిని కలిగించేది ప్రత్యయం. ప్రత్యాయతే అర్థః అనేనేతి ప్రత్యయః

అర్థం సంప్రత్యాయతి స ప్రత్యయః అని మహాభాష్యవచనం.

కారకచక్రం విభక్తి చట్రం వెరసి వాక్యం అని చెప్ప వచ్చు. కారకాలారింటిని చెప్పి ఆయా కారకాలు ఏ ఏ విభక్తులలో వస్తాయనేది సంస్కృతవ్యాకరణాలు, సంప్రదాయ తెలుగువ్యాకరణాలు చెప్తున్నాయి.

ఏడు విభక్తులను ప్రధానంగా చెప్పడం జరిగింది.

తొలితరం తెలుగు వ్యాకరణ గ్రంథాలు తెలుగు భాషలోని విభక్తివ్యవస్థ, సంస్క ృతభాషలోని విభక్తి వ్యవస్థ ఒకే విధంగా ఉంటాయని పేర్కొన్నాయి.

ఆంధ్రశబ్ద చింతామణి సర్వవిభక్తిస్సంస్క ృత తుల్యా (హలంత-36) అని పేర్కొనింది. ఆంధ్రశబ్ద చింతామణి

సంస్కృత కారకాన్ని అనుసరించి తెలుగువిభక్త్యర్థాన్ని తెలిపింది.

మండ లక్ష్మీనృసింహ కవి కూడా సంస్కృత వ్యాకరణం లోని కారకాలు తెలుగు వ్యాకరణంలోని కారకాలు సమానమి చెప్పాడు.

ప్రథమావిభక్తి :

డుమువులవః ప్రథమాయాః (త్రిలింగ శబ్దాను శాసనమ్ . శబ్ద-3)

ప్రథమావిభక్తేః డు,ము,వు,లు ఏతే స్యుః

రాముడు, వనము, గురువు , రాములు, వనములు, గురువులు ఇత్యాది

ద్వితీయావిభక్తి :

కూర్చిలనునయెా ద్వితీయాయాః (త్రిలింగ శబ్దానుశాసనమ్- శబ్ద-4)

ద్వితీయోవిభక్తేః కూర్చి, ల, ను, ని ఏతే స్యుః

రాముని కూర్చి, రాముల, భామల, గోవులను, రాముని, కృష్ణుని ఇత్యాది.

తృతీయావిభక్తి :

చేత, తోడ, మై, అరు, పొంటె అనునవి తృతీయా విభక్తి ప్రత్యయాలు

తృతీయావిభక్తేశ్చేత. మై ద్వావేతౌ స్తః

కీర్తిచేత వెలసె. గుణముమై యొప్పె ,

'మై' పదస్య సోమయాజిభారతే

"సింగంబాకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమై నుండి మా

తంగస్ఫూర్జితయూథదర్శనసముద్యత్క్రోధమై వచ్చు"

అరు,తోడ,పొంటె సహార్థే ట సః (త్రిలింగ శబ్దాను శాసనమ్- శబ్ద-6)

తృతీయావిభక్తేస్సహార్థే అరు, తోడ, పొంటె స్యుః

రాముని యరు వచ్చె, సీతతోడ జనె రాముడు. రాముని పొంటె నేగె ఇత్యాది.

ఉతశ్చారుతోడయోః

అరుతోడయోః వికల్పేన 'ఉత' ప్రత్యయః స్యాత్ సహార్థేః అరుత తోడుత. తనయరుత వచ్చెబీ దానితోడుత పోయె, ఆర్వురుతౌ శబ్దౌ కంఠార్థవాచకౌ స్యాతామ్ ఆరు కంఠ ఇత్యర్థః

తయోర్లుక్జి

చేత, తోడయోస్తడయెర్వా లుక్ స్యాత్. చే,తో, సహార్థే తో ఇత్యాది. భీమకవికృతే శతకంఠరామాయణే

"దవసీమన్ విహరింపురామునరు సీతాదేవి సౌమిత్రులు

ద్దవిడిన్ బోవగ మింటనుండి దివిషద్వాదంబు వీక్షించి సం

స్తవముల్ సేసె" ఇత్యాది, బడబాగ్ని భట్టారకృతే రామచంద్రోదయే

ఇనవంశరాజపుడు సొం

పున విశ్వామిత్రమౌని పొంట (జని) య

జ్ఞనకుని యింట హరశరా

సనము విఱిచి పెండ్లియాడె జగతీకన్యన్

ఇత్యాది. పునశ్చ అథర్వణభారతే

"వరధైమ్యాచార్యపుర

స్సరులై స్వాధ్యాయహెూమజపతత్పురులై

యరుపదివేల స-లు ధ

ర్మరాజు మఖమరుత జని రమ్యాంబునకున్"

ఇత్యాదయో మహాప్రయోగాః

అరు, తోడ, పొంటె సహార్థంలో ప్రవర్తిల్లుతాయి.

అరు, పొంటె అని వాటిల్ని తృతీయావిభక్తి ప్రత్యయాలుగా చెప్పిన వైశిష్ట్యం త్రిలింగశబ్దానుశాసనానికి దక్కుతుంది.

చతుర్థీవిభక్తి :

కై, కొఱకూ చతుర్థ్యాః. (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-9)

చతుర్థీవిభక్తేః కై, కొఱకూ ఏతౌ స్తః రామునికై, వనము కొఱకు ఇత్యాది

పంచమీవిభక్తి :

ఉంచ్యుండి, గుండా, వంక, వల్ల, వలనాః పంచమ్యాః (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద - 10)

పంచమీవిభక్తేః ఉంచి, ఉండి, గుండా, వంక, వల్ల, వలన ఏతే స్యుః

నిర్ధారణే కన్న, కంటె (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-11)

అన్యాద్యర్థవాచకపదే పరే నిర్ధారణార్థే పంచమీవిభక్తేః కన్న, కంటె ద్వౌ స్తః రామునికన్న వేఱొక రాజు లేడు. అంతకంటె దూరము లేదు ఇత్యాది.

పట్టిశ్చ గుణే హేతౌ

గుణే హేతౌ జసిసః పట్టిః స్యాత్ భక్తిపట్టి, జ్ఞానముపట్టి ముక్తి

పారుడి :

దేశ్యే జసిసః పారుడిః స్యాత్. లచ్చిపారుడి వచ్చె కలిమి, రామునిపారుడిని వీచె ధర్మము

పారుడి నిలిచె ధర్మము ఇత్యాది. అథర్వణభారతే ఆది (అరణ్య)పర్వణి అజగరనహుషవాక్యమ్.

నేనిదిగొ మత్కులోద్భవుఉడైన జముని
పట్టి పారుడి శాపంబు వాసితింక
సొర్గమునకేగెదను మీరు సుఖము జెంది
యుండుడనుచు విమానంబునొత్తి చనియె

షష్ఠీవిభక్తి :

కి,కు :

షష్ఠీవిభక్తేః కి,కూ ఏతౌ స్తః రాజులలో రాముడు ఎక్కుడు, చెలులలోపల సీత మేటి

నిర్ధారణార్థంలో షష్ఠీవిభక్తి ప్రత్యయాలైన లో, లోపల వస్తాయి.

లో, లోపలౌ నిర్ధారణే (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-15)

నిర్ధారమే షష్ఠీవిభక్తేః ఏతౌ స్తః - రాజులలో రాముడు ఎక్కుడు, చెలులలోపల సీత మేటి

నిర్ధారణార్థంలో షష్ఠికి లోపల వర్ణకం వస్తుంది.

యొక్క :

శేషే యొక్కః (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-16)

షష్ఠీసమాసవిగ్రహవాక్యే శేషషష్ఠ్యాః 'యొక్క' స్యాత్ ప్రయోగానర్హశ్చ (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-17)

కావ్యేషు యొక్కశబ్దః ప్రయోగానర్హః స్యాత్. రామునియొక్క చరిత్ర ఇత్యత్ర రామునిచరిత్ర, దేవతలయొక్క వీడు ఇత్యత్ర దేవతల వీడు ఇత్యాది.

సప్తమీవిభక్తి :

సప్తమీవిభక్తౌ విషయనిమిత్తే ప్రథమావిభక్తిసమే స్తః. వెలది విషయము రాముడు విల్లు విఱిచెబీ గోవుల నిమిత్తమాహరి గోవిందుఉడు కేలనెత్తె గోవర్ధనమున్

నాందూ చ (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-19)

వనమున, ఊరున, రామునందు, భామయందు ఇత్యాది

సంబోధన ప్రథమావిభక్తి :

ఓదామంత్రణే (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-16)

వికృతౌ ఓత్స్యాదామంత్రణే. ఓ రామ, ఓ జానకీ

పూజ్యతుచ్ఛానాం చ యిసిరయః

పూజ్యతుచ్ఛానాం చ సంబుద్ధౌ ఓకారాత్పరతః క్రమేణ యి, సి, రి స్యుః, ఓయి రామచంద్ర, ఓసి కులద్రోహి, ఓరి దుష్టాత్మ ఇత్యాది. (త్రిలింగ శబ్దానుశాసనమ్ . శబ్ద-17)

కర్తృ కర్మాదికం సమమ్. (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక.1)

అస్మిన్ త్రిలింగశాస్త్రే కర్తృకర్మాదికం సర్వం పాణినీయ సమం స్యాత్ (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక.1 వ ృత్తి)

తెలుగులోని తత్సమాల విషయంలోనే కాక తద్భవ, దేశ్యాల విషయంలో కూడా సంస్క ృతంలోని కారక వ్యవస్థే ఉన్నదని చెప్పాడు.

తత్సాదేశ్చ (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక.2)

తత్సమతద్భవదేశ్యానాం చ సమానం కారకాదికం స్యాత్. (త్రిలింగ శబ్దానుశాసనమ్-కారక.2 వ ృత్తి)

వలెయోగే వికల్పేన ప్రథమా ద్వితీయా విభక్తీ స్తః. నీ వలె. వినువలె. మీవలె. మమువలె, నా కరణి. ననుకరణి, రాముడివలె, రామునవలె ఇత్యాది.

విభక్తి విపరిణామ చర్చ త్రిలింగశబ్దానుశాసనంలో కూడా చేయబడింది.

షష్ఠీవిభక్తేశ్చతుర్థీవిభక్తిః స్యాత్, నీ కిచ్చెద, నీకొఱకిచ్చెద, కృష్ణునికిమ్మనె, కృష్ణుని కొఱకిమ్మనె ఇత్యాది. ఇక్కడ షష్ఠికి బదులు చతుర్థీవిభక్తి కనిపిస్తుంది. ఇది తెలుగుభాషకి సహజమైన విషయం.

పంచమీ తృతీయాయా :

తృతీయావిభక్తేఃపంచమీవిభక్తిః స్యాత్. తృతీయా విభక్తికి పంచమీవిభక్తి వస్తుంది. నీవలన నేమయ్యాని.

నపుంసకే సప్తమీపంచెవ్యోః ప్రథమా స్యాత్. రథమెక్కె, రథమునందెక్కె, కొండదిగె, కొండనుంచి దిగె, ప్రాతఃకాలమందే లేచిపోయిరి.

అరు, తోడ, పొంట, గుండ, వలన వంక వంటి విభక్తి ప్రత్యయాలు తెలుగువిభక్తుల వైచిత్రిని పట్టి చూపిస్తున్నాయి. సంస్కృతంలో రాసినప్పటికీ ఈ గ్రంథంలో వ్యావహారికభాషకి దగ్గరగా ఉన్న విభక్తి ప్రత్యయాలు కనిపిస్తున్నాయి.చర్వితచర్వణంగా, పిష్టపేషణంగా కాకుండా విభక్తి ప్రత్యయాల చర్చలో వైలక్షణ్యం, విశిష్టత చూపించిన మండ లక్ష్మీనృసింహకవి శ్లాఘనీయుడు.

ఆధారగ్రంథాలు :

1. పురుషోత్తం, బొడ్డుపల్లి, తెలుగు వ్యాకారణమువికాసము, గిరిజాప్రచురణలు, గుంటూరు.
2. లక్ష్మీనృసింహకవి, మండ, త్రిలింగ శబ్దానుశాసనమ్, రవ్వా శ్రీహరి (సం), హైదరాబాదు, 1988.
3. లక్ష్మీనృసింహకవి, మండ, సారస్వత త్రిలింగ శబ్దానుశాసనమ్, అంబటిపూడి నాగభూషణం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాసంస్థ, 1990.
4. లలిత, జి.తెలుగు వ్యాకారణముల చరిత్ర, వెలగపూడి ఫౌండేషన్, చెన్నై,1996.

Presented Seminar Papers related with Thesis



తెలుగు భాషా శాస్త్రజ్ఞుల వేదిక: 7వ జాతీయ సదస్సు

మార్చి 11-12, 2016

అనువర్తిత భాషాశాస్త్ర మరియు అనువాద అధ్యయనాల కేంద్రం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక, హైదరాబాదు

భారతీయ భాషా సంస్థ, మైసూరు

సంయుక్త నిర్వహణ

ధ్రువీకరణ పత్రం

ఆచార్య/ డా./ శ్రీ/ శ్రీమతి/ కుమారి G Lakshmi Narayana

తెలుగు భాషా శాస్త్రజ్ఞుల వేదిక: 7వ జాతీయ సదస్సులో Telugu Vyākarnālu Vaibhaktika Vaividhyam

అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.

సదస్సు సంచాలకులు:

ఆచార్య జి. ఉమామహేశ్వర రావు	డా. జి విజయసారథి	డా. హరిబండి లక్ష్మి
హైదరాబాదు విశ్వవిద్యాలయం	భారతీయ భాషా సంస్థ	తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక
హైదరాబాదు	మైసూరు	హైదరాబాదు

SOUTHERN REGIONAL LANGUAGE CENTRE

(Central Institute of Indian Languages)

Manasagangotri, Mysuru - 570 006

सत्यमेव जयते

in collaboration with

DEPARTMENT OF LEXICOGRAPHY

SCHOOL OF LANGAUGE DEVELOPMENT

POTTI SREERAMULU TELUGU UNIVERSITY, *Hyderabad - 500 004.*

Certificate

This is to certify that Prof./Dr./Sri/Smt./Kum. G. Lakshmi Narayana

has participated / presented a paper entitled తెలుగు భాష - వైభక్తిక వైలక్షణ్యం

*in the National Seminar on **"Sublimity of Telugu Language and Variations"** Conducted by Southern Regional Language Centre, CIIL, Mysuru and Dept. Lexicography, School of Language Development, Potti Sreeramulu Telugu University, Hyderabad from 11th to 12th January, 2018*

G.S. Gabriel	Y.R. Syamala	
Prof. G.S. Gabriel	***Prof. Y. Reddy Syamala***	***Dr. G. Prabhakar***
Dean, SLD	Local Coordinator	Coordinator

9th National Conference of TeLF

March 07-08, 2018

Organized by

Department of Dravidian & Computational Linguistics
Dravidian University, Kuppam - 517426

in collaboration with

Telugu Linguists' Forum (TeLF), Hyderabad &
Central Institute of Indian Languages (CIIL), Mysore

सत्यमेव जयते

CERTIFICATE

This is to certify that Mr/~~Ms/Dr.~~ G. Lakshminarayana. **has** **~~participated~~/~~chaired a session~~/ presented a paper entitled** Trilinga Sabdanusasanam Vibhakti Vaichitri.

in the Two - Day 9th *National Conference of TeLF* organized by the Department of Dravidian and Computational Linguistics, Dravidian University, Kuppam, Andhra Pradesh, from 07/03/2018 to 08/03/2018.

08/03/18	8/3/2018	8/3/18	8/3/18
Prof. Ganesan Ambedkar	Prof.P. Perumal Samy	Prof. M.S. Hayat	Dr.M.C.Kesava Murty
Head	Professor cum Deputy Director	Secretary TeLF	Conference Coordinator
Dept. of Dravidian & Computational Linguistics	Central Institute of Indian Languages, Mysore	Hyderabad	Dept. of Dravidian & Computational Linguistics